534

సంపుటము - X
నెం. 9

21 డిసెంబరు, 1995,
గురువారము,
(శక సం. 1917,
అగ్రహాయన - 30).

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

## అధికార నివేదిక

## విషయ సూచిక

| | | పేజి నెం. |
|---|---|---|
| 1. | సభా కార్యక్రమము. | 967 |
| 2. | ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు | 973 |
| 3. | స్వల్పవ్యవధి ప్రశ్న - వాగ్రూప సమాధానములు. | 1008 |
| 4. | సంతాప ప్రతిపాదన: ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీసభ్యులు శ్రీ కిలార్రి గోపాలనాయుడు మృతిపట్ల సంతాపము. | 1018 |
| 5. | జీరో అవర్ | 1019 |
| 6. | అర్జీల సమర్పణ | 1027 |

(తరువాయి 3వ కవరులో)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్రణాలయ కమీషనరుగారిచే శాసనసభ ముద్రణాలయము, హైదరాబాదునందు ముద్రించబడినది.

1996.

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధానాధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ యనమల రామకృష్ణుడు |
| ఉప సభాపతి | : | శ్రీ మహమ్మద్ ఫరూక్ |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ బి. గోపాలకృష్ణారెడ్డి |
| | | శ్రీ ఎం. రాజయ్య |
| | | శ్రీమతి వై. సీతాదేవి |
| | | శ్రీ జి. అప్పలసూర్యనారాయణ |
| | | శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ |
| | | శ్రీ డి. రాజగోపాల్ |
| ప్రత్యేక కార్యదర్శి | : | శ్రీ సి. వెంకటేశన్ |
| కార్యదర్శి | : | శ్రీ ఎ.వి.జి. కృష్ణమూర్తి |
| సంయుక్త కార్యదర్శి | : | శ్రీ ఎ.డి. భాస్కరరెడ్డి |
| | | శ్రీ ఎస్. స్కైలాస్ |
| ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ | : | శ్రీ డి. సుబ్రహ్మణ్యం |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ బి. సుబ్బారావు |
| | | శ్రీ ఎస్.డి. కమలాకర్ |
| | : | శ్రీ టి.వి. శర్మ |
| | : | శ్రీ ఎం.హెచ్. కేశవరావు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ కె. తుల్జానంద్‌సింగ్ |
| | | శ్రీ అహమ్మద్ అతావుల్లా |
| | | శ్రీమతి టి. అంజనీబాయి |
| | | శ్రీ టి.వి. సత్యనారాయణ |
| | | శ్రీ కె.వి. డేవిడ్ జ్ఞానకన్ |
| | | శ్రీ ఎన్. సువర్ణరాజు |
| | | శ్రీ ఖాజా మొయినుద్దీన్ |
| | | శ్రీ ఆర్. భాస్కరన్ |
| | | శ్రీ ల్కైకూర్ రెహమాన్ అన్సా |
| | | శ్రీ ఆర్. అంజయ్య |
| చీఫ్ రిపోర్టర్: | | పి. కాశిరాజు |

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

అధికార నివేదిక

(పదవ శాసనసభ)

(ఐదవ సమావేశము : తొమ్మిదవ రోజు)

---

గురువారము, డిశంబరు 21, 1995)

---

(సభ ఉదయం 9.30 గంటలకు సమావేశమైనది)

(సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు).

సభా కార్యక్రమము.

శ్రీ పి. రామయ్య(నిడుమోలు):- అధ్యక్షా, అధ్యక్షా . . .

శ్రీ జక్కా వెంకయ్య(అల్లూరు):- అధ్యక్షా,...

శ్రీ పి. నాగేశ్వరరావు(ఖమ్మం):- అధ్యక్షా, తమరు నవ్వు ముఖంతో వస్తున్నారు. 11 యూనివర్శిటీలు మూతపడ్డాయి. ఇది చాలా ముఖ్యమైన ఇష్యూ. You must give us permission to speak Sir. There are Eleven Universities throughout Andhra Pradesh, there is injustice to the teaching and non-teaching persons by the State.

Mr. Speaker:- Let me say onething pleasle. Let me say.

Sri P. Nageswara Rao:- Sir, they are on the streets.

Mr. Speaker:- I have received your Adjournment Motion notices. Please hear me.

Sri P. Nageswara Rao:- Sir, we want to explain everything and please allow us.

(Interruptions)

Mr. Speaker:- Please allow me to read it. Please take your seats. Whatever you want to mention, you can mention after the Question Hour is over.

(Interruptions)

(Majority of Opposition Members were on their legs.)

---

*An asterisk before the name indicates confirmation by the Member.

Please take your seats. I will read out the notices. Please listen to me. Notice given by Sri G. Butchayya Chowdhary and Others on the following matters, i.e., nomination of outsiders as Members in the Land Assignment Committees along with the M.L.A's has been disallowed. Second one is, "Nomination of outsiders as Members in the Sub-station-wise Committes to scrutinise the electricity supply, has been disallowed.

Third one about Allotment of Houses in the Constituencies of non-ruling party M.L.As., by the Chairman, D.D.Cs has been disallowed.

Fourth one is about Nomination of outsiders as Members in the Food Advisory Committee along with the sitting M.L.As., has been disallowed.

(Interruptions)

Adjournment Motion Notice given by Sri G. Butchayya Chowdhary, Sri P. Nageswara Rao and others and another one given by Sri P. Janardhan Reddy and others; regarding nomination of outsiders to various Committees such as Land Assignment Committees etc., alongwith the M.L.As., has been disallowed.

Adjournemnt Motion notice given by Sri Bodepudi Venkateswara Rao, Sri P. Nageswara Rao and others, regarding agitation by all Universities Employees including teaching and non-teaching in the matter of discrimination in granting D.A. etc., by the State Government - has been disallowed.

(Interruptions)

Some Opposition Members were shouting to allow the Adjournment Motions and permission to speak. If you want to mention anything about the notices, I will allow after the Question Hour please. You can mention and as a special consideration, I will allow. One Member can mention. If there is a special mention, one Member only can mention. For that, if you can come in another form I can allow please. I will allow under rule 304. Please give notice. I will post it for tomorrow. Then, it is left to the Members to discuss. Please give the notice.

Sri P. Nageswara Rao:- Sir, we have given already.

Mr. Speaker:- O.K. then - I will allow it tomorrow and the Members can discuss.

శ్రీ పి· నాగేశ్వరరావు:- ఆంధ్రప్రదేశ్ మొత్తంలో 11 యూనివర్సిటీలు మూత పడ్డాయి· ఈ విధంగా అయితే ఎన్ని లక్షల మంది విద్యార్థులు బయటపడతారో చెప్పండి· and it will reflect on the policies of this Government also. Please give priority.

Mr. Speaker:- I am giving priority to everything. The priority to speak has to be chosen only by the Members.

(Interruptions)

What can I do? You have given so many notices under 304. I am posting them and it is left to the Hon'ble Members to utilise. It is your business. It is not my business. I am allowing and posting it on priority and it is left to you to discuss.

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి (ఖైరతాబాద్):- చంద్రబాబునాయుడుగారు క్రొత్తగా ముఖ్యమంత్రి అయిన తరువాత ఎం·ఎల్·ఎ·లకు ఎస్సైన్‌మెంట్ కమిటీలో ఛైర్మన్‌లుగా ఇస్తామని చెప్పడం జరిగింది· కానీ ఛైర్మన్‌లను పేరుకు మాత్రమే చేసి వాళ్ళకు కావలసిన వాళ్ళను సోషల్ వర్కర్ పేరుమీద వేసుకుంటున్నారు· ఎస్సైన్‌మెంట్ కమిటీలలో కానీ, హౌసింగ్ ఎలాట్‌మెంట్స్‌లో కానీ ప్రతిపక్ష సభ్యుల హక్కులను కాలరాస్తున్నారు·

Mr. Speaker:- That has been disallowed please. You can given a notice in another form. I am not disallowing now. I will allow it tomorrow, because it pertains to the whole House. You can discuss tomorrow please.

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:- ఏమిటి ఎలా చేస్తారు?

మిస్టర్ స్పీకర్:- మీరు నోటీస్ ఏ షేప్‌లో ఇస్తే ఆ షేప్‌లో ఎలా చేస్తాను· 304 కానీ కాలింగ్ ఎటెన్షన్ కానీ యివ్వండి· ఎలా చేస్తాను·

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:- కాలింగ్ అటెన్షన్ ద్వారా వస్తే·····

Mr. Speaker:- Yes, I will allow it. I will allow it under 304. Let us go to the Question Hour please.

శ్రీ సిహెచ్· విద్యాసాగర్‌రావు(మెట్‌పల్లి):- మాది 304 వున్నది సర్· మాది నేషనల్ పార్టీ· అది దృష్టిలో వుంచుకోవాలి· మాది ఇప్పటివరకు ఒక్కటి కూడా రాలేదు· ప్రయారిటీ యివ్వండి·

Mr. Speaker:- That will also come. That is why I am saying that it is the property of the House. It is the business of the House. As far as I am concerned, I am not disallowing any 304. So, I am posting all the 304 and as per the priority they have been allowed. If you show me the priority I will post it.

(Interruptions)

Sri P. Nageswara Rao:- Sir, I want to go on record. ఇక్కడ కొంతమందికి తమరు మైక్ ఇస్తారు. మాకు మైక్ ఇవ్వరు. We are discriminated here. మేము మాట్లాడడానికి లేచి నిలబడినా మాకు యివ్వకుండా తతిమా వాళ్లకు మైక్ ఇస్తారు. We want to protest. What is this??

Mr. Speaker:- Please let us save the time. నాగేశ్వరరావుగారు ముందు మాట్లాడింది మీరే. టైమ్ వేస్టు చేయవద్దు.

(Interruptions)

When the Leader of your party is on his legs, please take your seats.

Sri P. Nageswara Rao:- Sir, this, I want to go on record. మేము గట్టిగా అరిచి మాట్లాడాలా? నిన్న కూడా సి.పి.ఐ., సి.పి.ఎం. కలిసి 34 ఎం.ఎల్.ఎ.ల తరపున మెమోరాండం ఇచ్చాము. మాకు సరైన టైమ్ ఇక్కడ కేటాయించడం లేదు. మేము చట్టబద్ధమైన అంశాలను లేవనెత్తాము. 'మెత్తటి వాళ్లను చూస్తే మొట్ట బుద్ధి అయింది' అన్నట్లుగా తమరుకూడా మా ఎడల వివక్షత చూపించే పరిస్థితి రాకూడదు.

Mr. Speaker:- I have answer for you. Yesterday, one Calling Attention and one 304 were on your name.

శ్రీ పి. నాగేశ్వరరావు:- తమరు క్వశ్చన్స్ చూడండి. మా టైమ్ ప్రకారం మాకు క్వశ్చన్స్ యివ్వండి. హౌస్ ప్రొసీడింగ్స్‌కు ఇబ్బంది కల్గజేసే పరిస్థితిలో మేము లేము. ఆవేదనతో అడుగుతున్నాము.

Mr. Speaker:- O.K. If you feel like that, I will set it right in future. Please take your seat.

(Interruptions)

Sri P. Nageswara Rao:- Sir, I want to go on record. మా మిత్రులకు ఎక్కువ టైమ్ ఇచ్చినా మాకు అభ్యంతరం లేదు. We are 19 here. They are 15 here. మాకు కూడా క్వశ్చన్స్ ఎన్నిరావాలి? రెండు రోజులకు రెండు రావాలి గదా

What scientific basis you have taken? Even here, when somebody rises, automatically mike వస్తుంది· మేము మాత్రం అరవవలసి వస్తున్నది· ఈ విషయం పదే పదే తమరి దృష్టికి తీసుకువస్తున్నాము· దయచేసి కంట్రోల్ చేయండి· టైమ్‌ను కూడా అందరికి రేషనలైజ్ చేయండి· ఎవరి టైమ్‌ను వాళ్ళం ఉపయోగించుకుంటాము·

Mr. Speaker:- I will set it right. That we will discuss in the B.A.C. I will set it right. Let us not waste time. We have got a busy agenda today. What all you have felt, I will get it examined and set it right.

(Interruptions)

Mr. Speaker:- Please,let us not waste the time.

శ్రీ పి· రామయ్య:- ఈ విధమైన డిస్క్రిమినేషన్ చూపడం ఏమీ బాగోలేదండీ·

Mr. Speaker:- I will get it examined and set it right.?

శ్రీ సిహెచ్· విద్యాసాగర్‌రావు:- సార్, మా పార్టీ నుండి ముగ్గురు సభ్యులు ఉన్నా, మాది నేషనల్ పార్టీ· గతంలో కూడ ప్రెసిడెంట్స్ ఉన్నాయి· కనీసం ఒక క్వశ్చన్ అయినా ఉండేది·

Sri P. Ramaiah:- Our's is also a national party sir.

శ్రీ సిహెచ్· విద్యాసాగర్‌రావు:- సి·పి·ఐ·, సి·పి·ఎం·లు ఒక బ్లాక్‌గా కూర్చొని ఉంటే They will be the main opposition party. I request both the Communist Parties to unite. Let them unite. They can unite and become the main Opposition Party and replace the Congress-I. వారిద్దరూ కలిసి మీకు నోటీసు ఇవ్వడం ఏమిటి అర్థంకావడం? How best it can attract the attention of the House?

(ఈ దశలో ఉభయ కమ్యూనిస్టు పార్టీల శాసనసభ్యులు మరియు
బి·జె·పి· శాసనసభ్యులు తమ తమ స్థానాలవద్ద
నిలబడిరి)·

Mr. Speaker:- Please take your seats. I am not allowing like this. It can be discussed in the Business Advisory Committe meeting.

Sri Ch. Vidyasagar Rao:- Not even one question is coming Sir.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి(కార్వాన్):- మా పార్టీ తరఫున రోజుకొక క్వశ్చన్ కూడా రావడం లేదు·

Mr. Speaker:- When your leader is on his legs, please take your seat.

శ్రీ జి. బుచ్చయ్యచౌదరి(రాజమండ్రి):- అధ్యక్షా, తమరిలాగా, అందరి శాసన సభ్యుల మాదిరిగా, మేము కూడ ఎలక్టు అయి వచ్చాం. మేము అత్యంత ప్రాధాన్యత కల్గిన విషయం గురించి అడ్జర్న్మెంట్ మోషన్ గురించి అడిగాం. ఇందులో రెండు ప్రధాన విషయాలున్నాయి. వాటిని మీ దృష్టికి తీసుకొని వస్తున్నాను.

Mr. Speaker:- Your Adjournment Motion is sallowed.

(Interruptions)

శ్రీ జి. బుచ్చయ్యచౌదరి:- ఇంత ప్రాధాన్యత కల్గిన విషయాన్ని కూడ అలో చేయకపోతే ఎట్లా?

Mr. Speaker:- No please, I do not allowed it.

(Interruptions)

శ్రీ జి. బుచ్చయ్యచౌదరి:- లేదు అధ్యక్షా,....

Mr. Speaker:- Tomorrow it is coming up. You discuss Now I will take up the Question, please Question No. 853.

Sri Ch. Vidyasagar Rao:- Sir, that must attract the attention of the House and it should attract the attention of the Hon'ble Speaker.

(Interruptions)

Mr. Speaker:- That is a different question. It can be discussed in the Business Advisory Committee meeting. Now it has been brought to my notice. I will get it examined. It will be discussed in the B.A.C. Please sit down and I will get it discussed in the B.A.C., Please take your seat. This is not good please.

Sri P. Ashok Gajapathi Raju:- Mr. Speaker Sir, through you, I want to make an appeal to the House Sir.

Particularly, to the Floor Leaders, it is accepted Parliamentary practice that the time of the House is divided by the strength of the political parties concerned including Minister's time. It has nothing to do with regional parties, nation parties or international parties! This theory is laid

down in Parliamentary democracy and that according to the strength in the House, including the Ministers and the Government, the time is divided according to the proportion of the strength of each party. Sir, this is an accepted simple in Parliamentary democracy and that I want to bring it to the notice of the Hon'ble Members.

(Interruptions)·

Mr. Speaker:- Since it has been brought to my notice, it will be discussed in the Business Advisory Committee meeting. Mr. Butchayya Chowdhary, your Adjournment motion is disallowed and it has been admitted under Rule 304.

## ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

### మోటారు వాహనాల పొగ కాలుష్యము

71–

*853–సర్వశ్రీ ఎం· శశిధర్‌రెడ్డి(సనత్‌నగర్), జి·ఎస్·ఎస్· శివాజి(సోంపేట):– ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) మోటారు వాహనాలు వదలుతున్న పొగ వాయు కాలుష్యానికి కారణమౌతున్న విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, దానిని అరికట్టుటకు ప్రభుత్వం తీసికొన్న చర్యలేవి?

ముఖ్యమంత్రి తరఫున సాంఘిక సంక్షేమ శాఖమంత్రి(శ్రీ కె· శ్రీహరి):– (అ) అవునండీ·

(ఆ) మోటారు వాహనాల సంబంధమైన కాలుష్యం విషయంలో కేంద్రప్రభుత్వం రూపొందించిన నియమావళిని రాష్ట్ర కాలుష్యనియంత్రణ మండలి సమగ్ర సమన్వయం క్రింద ట్రాఫిక్ పోలీసులు, రవాణా శాఖవారు అమలుపరుస్తున్నారు· "కాలుష్యం అదుపులో వుందన్న 'ధ్రువపత్రాలను జారీ చేయడానికి హైదరాబాదు నగరంలో 26 ప్రయివేటు పరీక్షా కేంద్రాలకు అధికారమివ్వడమయింది· ప్రజల్లో చైతన్యాన్ని పెంపొందించి, మోటారు వాహనాల కాలుష్యాన్ని అదుపు చేసేందుకుగాను 15·12·1995 తేదీలోగా తమ వాహనాలకు కాలుష్య పరీక్షలను చేయించవలసిందిగా వాహనాల స్వంతదారులను కోరుతూ, కాలుష్యాన్ని కలుగజేస్తున్న వాహనాలను రోడ్లపై చూడగానే ఆ వాహనాల రిజిస్ట్రేషను నెంబరుకు అధికారులకు తెలియబరచవలసిందిగా సాధారణ ప్రజలకు విజ్ఞప్తిచేస్తూ ప్రకటనలను జారీ చేయడం జరిగింది· అయితే 15·12·93వ తేదీన 20·12·1995 వరకు పొడిగించడం జరిగిందని తమరిద్వారా గౌరవ సభ్యులకు తెలియచేసుకొంటున్నాను·

శ్రీ ఎం· శశిధర్‌రెడ్డి:– స్పీకర్ సార్, శ్రీ విజయభాస్కరరెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు, ఈ రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా పర్యావరణ పరిరక్షణ యొక్క ప్రాధాన్యతను గుర్తించి···

Mr. Speaker:- Mr. Sasidhar Reddy, please wait for a minute.

I want to inform all the Members that today and for tomorrow, we have the Session. We have got a lot of business. So many 304s are there. So Many Calling Attention notices are there. So many questions are there which have to be answered on the floor of the House. So, you should co-operate in this. If you co-operate today and tomorrow, we can finish all the business, because this is the business of the House. It is not mine. If you co-operate, I can complete it otherwise you will lose the time.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- ఇంకొక 5 రోజులు ఎక్స్‌టెండ్ చేయండి.

Mr. Speaker:- It is left to the Government.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- రైతులకు సంబంధించిన విషయాలు ఉన్నాయి. ప్లానింగ్ కోత విషయం గురించి చర్చించాలి.

Mr. Speaker:- On the request at the B.A.C., it has been extended to.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- ప్లానింగ్‌లో కోత పెట్టిన విషయం గురించి కూడ మాట్లాడాలి. వాటి అన్నిటి గురించి డిస్కస్ చేయాలండి. టైమ్ ఇవ్వండి.

Mr. Speaker:- That is a different issue please. That is a separate issue please. I will convey your feelings to the Government. Only at the request of the Oppsosition in the B.A.C., the Session has been extended by five days. I will inform the Government about your feelings.

శ్రీ ఎం. శశిధర్‌రెడ్డి:- అధ్యక్షా, పర్యావరణ సమస్య ఏర్పడబోతున్న విషయాన్ని దృష్టిలో పెట్టుకొని, బహుశా, మన రాష్ట్రంలోనే కాకుండా, దేశమంతటా, మొట్టమొదటి సారిగా ఒక ప్రత్యేకమైన మినిస్ట్రీని ఏర్పాటుచేసి, ఒక మినిస్టర్‌కు ఇండిపెండెంట్ ఛార్జ్ ఇచ్చిన విషయాన్ని మీద్వారా గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను. ఇటీవల మీరు కూడ ఒక స్వచ్ఛంద సంస్థను ఇనాగరేట్ చేస్తూ, పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని చెప్పిన విషయం చాల సంతోషకరమైనది.

ఇప్పుడు మంత్రిగారు ఏమి చెప్పారంటే పర్యావరణ పరిరక్షణ విషయంలో సెంట్రల్ గవర్నమెంట్ ఇచ్చిన రూల్స్‌ను స్టేట్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఎన్‌ఫోర్స్ చేస్తుందని అన్నారు. ఈ జవాబు వాస్తవానికి చాల దూరంగా ఉంది. వాహనాల వల్ల కలిగే కాలుష్యాన్ని

నియంత్రించడంలో ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందింది అన్న మాట మీకు మనవి చేస్తున్నాను. 15.12.1995వ తేదీన 20.12.1995 వరకు పొడిగించినట్లు ఇప్పుడు ఈ శాసనసభలో చెప్పారు కాని, ఈ అసెంబ్లీలోని 294 మంది సభ్యులు ఉన్నారు. ఈ డేట్స్‌ను పొడిగించిన విషయం ఏ ఒక్కరికైనా, ప్రజల సంగతి అటు పెట్టండి. చెప్పారా? పబ్లిసిటీ ఎక్కడైనా ఇచ్చారా? శాసనసభ్యులకు తెలిసేవిధంగా అటువంటి ప్రచారం జరిగిందా అని మీద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను. 26 సెంటర్స్ ఏర్పాటు చేశామని చెప్పారు. హైదరాబాద్ వంటి మహానగరంలో వెహికల్స్ టెస్ట్ చేయాలంటే, కనీసం 50 నుండి 100 సెంటర్స్ అయినా ఉండాలని ఆ రోజున మేము ఆలోచన చేశాం. ఆ 26 సెంటర్స్ కూడ మేము అధికారంలో ఉన్నప్పుడు ఏర్పాటు చేసినవే తప్ప, మీరు కొత్తగా ఏర్పాటు చేసిన సెంటర్స్ ఏవి? కాలుష్య నియంత్రణకు తీసుకొన్న చర్యలేవి? వాటిని తెలియచేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కె. శ్రీహరి:– అధ్యక్షా, ప్రత్యేకమైన శాఖ మరియు ప్రత్యేకమైన మంత్రిని నియమించిన మాట వాస్తవమే అయినా, పొల్యూషన్ కంట్రోల్ మాత్రం వారు చేయలేక పోయారు. అయితే, 1993లో జారీచేసిన జి.ఓ. నంబర్ 190 ప్రకారం ఒక హైలెవెల్ కమిటీ ఏర్పాటు చేశారు.

9.50 ఉ. ఆ కమిటీలో పొలిటికల్ అండ్ నాన్‌పొలిటికల్ మెంబర్స్‌ను సభ్యులుగా ఏర్పాటు చేశారు. వారు కొన్ని సిటింగ్స్ వేసుకుని ఒక సబ్‌కమిటీని ఏర్పాటు చేశారు. ఎ.పి. కాలుష్య నియంత్రణ మండలి సెక్రటరీని ఛెయిర్మన్‌గా చేశారు. వారందరూ గత నవంబరు, 1995లో 8వ తేదీన సమావేశమై కొన్ని నిర్ణయాలు చేశారు. ఆ నిర్ణయాలు ఈ కొత్తప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారు వచ్చేక చేసినవి. ఆ నిర్ణయాలే మేముందు చెప్పాను. వాటి ప్రకారం 26 పొల్యూషన్ టెస్టింగ్ స్టేషన్స్‌ను ఐడెంటిఫై చేశారు. పత్రికలలో బహుళంగా ప్రకటించారు. ఆ పేపర్ కటింగ్స్ నావద్ద వున్నాయి. ఆ ప్రచారం యింకా చేయాల్సివుంది. అందువల్ల దానిని డిసెంబరు 15వ తేదీనుంచి డిసెంబరు 20వ తేదీ వరకూ పొడిగించడం జరిగింది.

శ్రీ జి. ఎస్.ఎస్. శివాజి:– అధ్యక్షా, మంత్రిగారు చెప్పిన సమాధానంలో...

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– ఏంటండీ యిదీ? వాళ్ళేం చేస్తున్నారో చెప్పమనండి. భజనెందుకు? అప్పుడు రామారావుగారిని, యిప్పుడు చంద్రబాబుగార్ని భజన చేస్తున్నారు. కొంచెం జాగ్రత్తగా మాట్లాడమనండి.

మిస్టర్ స్పీకర్:– నేను శివాజీగారిని పిలిచాను. మీకు తర్వాత ఛాన్సు వస్తుంది.

(కాంగ్రెసు పక్షానికి చెందిన గౌరవసభ్యులు అందరూలేచి నిలబడి గట్టిగా తమ అభ్యంతరం తెలిపారు).

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– శశిధర్‌రెడ్డిని చెప్పనివ్వండి.

మిస్టర్ స్పీకర్:– శివాజీ మాట్లాడేక మీకిస్తాను. ఒకసారి శశిధర్‌రెడ్డి అడిగేరు. మళ్ళీ యిస్తాను.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- మంత్రిగారు మాట్లాడిన తీరు బాగాలేదు.

Mr. Speaker:- I have told him already. I have told the Minister also not to go into the past. I have already told him. శశిధర్‌రెడ్డికి పర్మిషను యిస్తాను. శివాజీ కూడా అడిగేరు. ప్లీజ్. శివాజీని నేను ఆల్‌రెడీ పిలిచాను.

శ్రీ జి. ఎస్.ఎస్. శివాజి:- మంత్రిగారు తమ సమాధానంలో...

Mr. Speaker:- I will permit him again. I will ask him again. I will give permission to him.

(Mr. Kanna Lakshminarayana was on his legs).

Mr. Speaker:- This is not good. You please take your seat.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- మేము చేయలేదని అన్నారు. ఏం చేశామో చెబుతాం.

శ్రీ జి.ఎస్.ఎస్. శివాజీ:- అధ్యక్షా, మీద్వారా మంత్రిగారిని అడిగేదేమంటే వారిచ్చిన సమాధానంలో 26 ప్రైవేటు టెస్టింగ్ సెంటర్సు ఆల్‌రెడీ పని చేస్తున్నాయని అన్నారు. ఈ 26 టెస్టింగ్స్ సెంటర్సూ...

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- ఒక మెంబరు అడిగారు. ఆయన అడిగేక వేరికి మళ్ళీ యిస్తాను. నేను యివ్వకపోతే అనుకోవచ్చు. నేనిస్తానంటున్నాను. శివాజీగారు ప్రసంగం మధ్యలో వున్నారు.

శ్రీ జి.ఎస్.ఎస్.శివాజీ:- అధ్యక్షా, తమద్వారా అడిగేది, మంత్రిగారు తమ సమాధానంలో 26 టెస్టింగ్ పాయింట్స్ ఓ.కె. సర్టిఫికెట్సు యిస్తున్నాయన్నారు. తమరు కూడా పట్నంలో తిరుగుతూ వుంటారు. ఈ 26 సెంటర్సు వారిచ్చిన ఓ.కె. సర్టిఫికెట్ పెట్టుకుని కూడా కొందరు పొల్యూషన్‌కు కారణం అవుతూ తిరుగుతున్నారు. పోలీసులు ద్విచక్రవాహనాలను ఎక్కువగా చూపిస్తున్నారు. ఓ.కె. సర్టిఫికెట్సు వుండి కూడా పొల్యూషనుకు కారణమైతే ఎవరూ యాక్షను తీసుకోవడం లేదని అంటున్నాను. పోలీసులు మాస్కులు ధరించి నిలబడి వుంటున్నారు. దీనిని పకడ్బందీగా అమలు చేయాల్సిన అవసరం వుందని మనవిచేస్తున్నాను. ఇలా సరిగ్గా లేకున్నా ఓ.కె. సర్టిఫికెట్సు జారీ చేసేవారిపై చర్య తీసుకుంటారా?

శ్రీ కె. శ్రీహరి:- ట్రాఫిక్ పోలీసులు, ఆర్.టి.ఎ. వారు ఈ పొల్యూషన్ చెక్స్ చేస్తూ ఉంటారు. డిసెంబరు 20వ తేదీ వరకు చూస్తారు. ఆ తర్వాత రెగ్యులర్ చెక్సు వుంటాయి. ఆ విధంగా ఆటోమోబైల్సు పొల్యూషన్ కంట్రోల్ చేయడానికి మేము ప్రయత్నం చేస్తున్నాం.

శ్రీ ఎం. శశిధర్‌రెడ్డి:– అధ్యక్షా, నేను జరిగినటువంటి విషయాన్ని ప్రస్తావించాను. ఈ రాష్ట్రంలో ప్రత్యేకమైన విభాగాన్ని ఏర్పాటు చేసిన విషయాన్ని మీ దృష్టికి, రాష్ట్ర ప్రజల దృష్టికి తెస్తూ చెప్పడం జరిగింది. దురదృష్టవశాత్తూ అవగాహన లేకుండా మంత్రిగారు సమాధానం యిచ్చినందుకు పర్యావరణ పరిరక్షణ గతి ఏమవుతుందోనని అనుమానం కలుగుతోంది. మీకు కూడా తెలుసు, మీరు కూడా ఒక సంస్థను ప్రారంభించి నపుడు, ఒక సంవత్సర కాలంలో పొల్యూషను కంట్రోలు అవుతుందని నేను కూడా భావిస్తూ ఆ విషయం చెప్పాను. ఎవరూ కూడా అలా చెప్పరు. మంత్రిగారు మాత్రం అలా ప్రస్తావించడం దురదృష్టకరం. గతంలో మేము ఏమి చేసిందీ చెప్పుకోడానికి, చర్చించడానికి మేము తయారుగా వున్నాము. చాలా విషయాలిందులో వున్నాయి. ఆటోమోబైల్సు విషయంలో జరిగే పొల్యూషను ఒక్క హైదరాబాదులోనే కాదు. విశాఖపట్నం వంటి పెద్ద పట్టణంలో కూడా ఏమి జరిగిందో మీద్వారా మంత్రిగారిని ప్రశ్నించదలచుకున్నాను. ప్రత్యేకించి హైదరాబాదులో 50 నుంచి 100 టెస్టింగ్ సెంటర్సు అవసరం వుంటుంది. ఆ విధంగా ఏర్పాటు చేయడానికి మంత్రిగారిని ఏమి చర్య తీసుకున్నారని ప్రశ్నిస్తున్నాను. హైదరాబాదులో వాహనాలు ఎన్ని? ప్రతి సంవత్సరం ఎన్ని పెరుగుతున్నాయి? విశాఖపట్నం వంటి పట్టణాలలో స్థిరంగా వున్న వాహనాలెన్ని? అవి కాకుండా ట్రాన్సిట్‌లో వచ్చే వాహనాలు ఎన్ని? వీటిగురించి ఏమేమి చర్యలు తీసుకోబోతున్నారో తెలుపవలసిందిగా మీద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ కె. శ్రీహరి:– అధ్యక్షా, వాస్తవాలు చెప్పడానికి ప్రయత్నం చేస్తున్నాను. ఒక విషయం మాత్రం చెప్పాను. 1993లో ఒక హైలెవెల్ కమిటీని వేశారు. వారు పలు సిటింగ్సు వేసుకుని సబ్‌కమిటీని వేశారు. ఈ నవంబరు 8వ తేదీన కూర్చుని కొన్ని గైడ్‌లైన్సు యిచ్చారు. కాలుష్య నియంత్రణ కార్యక్రమానికి అనుగుణంగా యిచ్చిన ఈ వివరాలను ఇండియన్ ఎక్స్‌ప్రెస్, ఈనాడు పత్రికలలో ప్రకటనలు యివ్వడం జరిగింది. హైదరాబాద్‌లో 26 టెస్టింగ్స్ సెంటర్సును ఐడెంటిఫై చేయడం జరిగింది. విశాఖపట్నంలోను, యిక్కడ వేసిన సెంటర్సు సరిపోవని చెబుతున్నారు. ఆలోచించడం జరుగుతుంది.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ(పెదకూరపాడు):– అధ్యక్షా, వీరు వచ్చి ఎన్ని సెంటర్సు పెంచారు? 100 కావాలని అంటే పెంచదలచుకున్నవి ఎన్ని?

శ్రీ కె. శ్రీహరి:– 26 సెంటర్సు ఐడెంటిఫై చేశారు. ఈ 26కు అదనంగా ఆటోమోబైల్ పొల్యూషన్‌ను దృష్టిలో ఉంచుకుని యింకా అదనంగా ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. మేజర్ పట్టణాలైన విశాఖపట్నం, విజయవాడ వంటి పట్టణాలలో టెస్టింగ్ ఏర్పాటు చేయడానికి ప్రయత్నం చేస్తామని మీద్వారా మనవిచేస్తున్నాను.

10.00 ఉ. శ్రీ జి. బుచ్చయ్యచౌదరి:– తమద్వారా మంత్రిగారిని కోరేది ఏమిటంటే, జంట నగరాలలో అనేక బిన్నతరహా వాహనాలు దాదాపు ప్రతి జంక్షన్‌లోనూ పొగ వెదలడం చూస్తున్నాము. 24 టెస్టింగ్ సెంటర్స్ పెట్టినా వాటిపై నియంత్రణగా ఉండే బ్రేక్ ఇన్‌స్పెక్టర్లు సరైన చర్య తీసుకోలేదు. ఇంకొక విషయం తమదృష్టికి తెచ్చేది ఏమిటంటే, అమెరికాకు చెందిన ఫోర్డ్ ఎలక్ట్రానిక్స్ మెకానికల్ డివైస్‌వారు తయారుచేసిన మిషన్‌ద్వారా బెంగుళూరులో వెహికల్స్‌ను టెస్ట్ చేయిస్తున్నారు. దానిని మన ఆంధ్రప్రదేశ్‌లో ప్రవేశ పెట్టడానికి ప్రయత్నిస్తారా?

Sri K. Srihari:- We will examine and take necessary action.

Sri Vanka Satyanarayana (Penugonda):- Sir, "a notification has been issued asking the vehicle owners to get their vehicles pollution tested before 15.12.1995." అని మీరు స్టేట్‌మెంట్‌లో ఇచ్చారు. ఇంతవరకు మీరు ఎంతమందికి నోటీసు ఇచ్చారు? ఎంతమందికి టెస్ట్ అయింది? వివరాలు లేకుండా జనరల్‌గా చెప్పారు కాబట్టి వివరాలు ఇస్తారా? ఇది ఒక్క హైదరాబాద్‌లో మాత్రమేనా లేక రాష్ట్రవ్యాప్తంగా ఈ విధంగా మన్న వెహికల్స్‌కు నోటీసు ఇచ్చారా? ఎన్ని టెస్ట్ చేశారు? వివరాలు చెబుతారా?

మిస్టర్ స్పీకర్:- మీ దగ్గర వివరాలు ఉంటే చెప్పండి. లేకపోతే మెంబర్‌కు పాసాన్ చేయండి.

శ్రీ కె. శ్రీహరి:- సభ్యులకు తరువాత ఆ వివరాలు తెలియజేస్తాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగర్‌రావు:- మోటారు వాహనాల కాలుష్యానికి సంబంధించి కేంద్ర ప్రభుత్వ గైడ్‌లైన్స్ కానివ్వండి. కాలుష్య నియంత్రణ మండలి, అధ్యక్షా, ఆ కాలుష్యం ఎలాగున్నా, ఇక్కడ శబ్దకాలుష్యం మాత్రం వస్తోంది.

Mr. Speaker:- I request all the Members to maintain silence. I am requesting all the Treasury Benches Members. It is not good on your part Mr. Narasimhulu. I am requesting once again please. If I point out any Member, he should go out. It is not for chit-chating. I am warning everyday. You should observe the procedure. If you are not interested to observe the procedure, please leave the House.

శ్రీ సిహెచ్. విద్యాసాగర్‌రావు:- మోటారు వాహనాలకు సంబంధించి కాలుష్యాన్ని అదుపుచేయడంకోసం ట్రాఫిక్ పోలీసువారు, ఆర్.టి.ఏ.వారు ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఇంతవరకు ఈ రాష్ట్రం అలాంటి వాహనాలమీద చర్య తీసుకున్నారా? తీసుకుంటే ఎలాంటి చర్య తీసుకున్నారు? మంత్రిగారి జవాబులో అంటున్నారు. ఏదన్నా వాహనం కాలుష్యంతో పోతుంటే అధికారులకు తెలియజేయమని ప్రజలకు విజ్ఞప్తి చేశాము అన్నారు. అధికారులు అంటే ఎవరు? వారిని మీరు ఫిక్సప్ చేశారా?

శ్రీ కె. శ్రీహరి:- ప్రజలందరికీ, ఆర్.టి.ఏ. వారికి, ట్రాఫిక్ పోలీసువారికి టెలిఫోన్ నెం. కూడా ఇచ్చి, ఆ నెం. 100కు తెలియజేయాలని నోటిఫికేషన్ ఇచ్చాము. ఈనాడు పేపర్లో 25 నవంబరు, 1995న ప్రకటించడం జరిగింది. ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌లో కూడా ప్రకటించాము. విద్యాసాగర్‌రావుగారు అడిగిన మరొక ప్రశ్నకు డిసెంబరు 20, 1996 వరకు వాహనాల యజమానులకు అవకాశం ఇచ్చాము. ఆ లోపల కాలుష్య నియంత్రణ సర్టిఫికెట్ పొందవలసి ఉంది. తరువాత ఆర్.టి.ఏ. ట్రాఫిక్‌వారు చెక్‌చేయడం జరుగుతోంది. ఆ తరువాత కేసులు బుక్‌చేసి చర్య తీసుకుంటాము.

శ్రీ సిహెచ్. విద్యాసాగర్‌రావు:- ఎటువంటి చర్య తీసుకుంటారు?

శ్రీ కె. శ్రీహరి:- డిసెంబరు 20వ తేదీ తరువాత మోటారు వాహనాలను చెక్ చేయడం జరుగుతుంది. అప్పటివరకు సమయం ఇచ్చాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగర్‌రావు:- ఏమి చేస్తారు? చెప్పండి.

శ్రీ కె. శ్రీహరి:- చట్టప్రకారం చర్య తీసుకుంటాము.

శ్రీ సిహెచ్. విద్యాసాగర్‌రావు:- కాలుష్య నియంత్రణ మండలిద్వారా వాహనాలను సీజ్ చేస్తారా? డ్జైలీలో ప్రకటించారు. లేకపోతే ఊరుకుంటారా?

మిస్టర్ స్పీకర్:- చట్టం కాపీ విద్యాసాగర్‌రావుగారికి ఇవ్వండి.

శ్రీ సిహెచ్. విద్యాసాగర్‌రావు:- మంత్రిగారు నోటిఫికేషన్ ఇచ్చారు. ఏదో చివరి తేదీ అని 'ఈనాడు పేపర్లో' ఎడ్వర్‌టైజ్‌మెంట్ ఇచ్చారు. ఫోన్ నెం. ఇచ్చారు. ఆ లోపల సర్టిఫికెట్ పొందకపోతే ఎలాంటిచర్యలు తీసుకోబోతున్నారు? మొత్తం కాలుష్య నియంత్రణ మండలిని క్లోజ్ చేస్తారా?

శ్రీ కె. శ్రీహరి:- 20 డిసెంబరు తరువాత, చెక్‌చేసిన వాటికి 7రోజులు టైం ఇస్తాము. పొల్యూషన్ కంట్రోల్ సర్టిఫికెట్ పొందకపోతే కాంపోండింగ్ చేయడం జరుగుతుందని తమద్వారా సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి(నక్రెకల్):- గత 5 సంవత్సరాలుగా ఏదయినా వాహనాల మీద కేసులు పెట్టారా? 5 సంవత్సరాల నుండి డిసెంబరు వరకు అవకాశం ఇచ్చారు. పొల్యూషన్ చేస్తున్నా వాహనాలమీద చర్య తీసుకుంటున్నారు. పరిశ్రమలు ఇష్టం వచ్చినట్లు కాలుష్యం విడుస్తుంటే పర్యావరణ కాపాడాలని ప్రజలకు చెబుతున్నారు. ప్రజలారా చెట్లు పెంచండని చెబుతున్నారు. పరిశ్రమలు కాలుష్యం చేస్తాయి. ప్రజలు చెట్లు పెంచాలి. వారు పొల్యూషన్ విడుస్తున్నారు కాబట్టి చెట్లుపెంచే విధంగా పర్యావరణ కంట్రోల్ చేసేవిధంగా ప్రభుత్వం వారికి ఆదేశాలు ఇస్తారా? లేకపోతే ఇది ప్రజలపాలిట శనిలాగా వదిలిపెట్టదు.

Sri K. Srihari:- Sir, that question pertains to Industrial area. Let them give a separate question and set them come in a separate form. I will definitely answer it. గౌరవ సభ్యులు ఇండస్ట్రీస్‌కు సంబంధించిన పొల్యూషన్ గురించి అడుగుతున్నారు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- ఇప్పుడు ఆటోమొబైల్ పొల్యూషన్ గురించి అడుగుతున్నారు. దానిపేరు చెప్పి ఇదికూడా బయటపెడదామని చూస్తున్నాను. నేను క్యాటగరికల్‌గా అడిగాను. పరిశ్రమలకు కూడా ఈ విధంగా చెట్లు పెంచడానికి ఆదేశాలు ఇస్తారా?

మిస్టర్ స్పీకర్:- ఆ ప్రశ్న సెపరేట్‌గా అడగండి. You have to observe the time also. 40 minutes are already over.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– మంత్రిగారు ఇష్టంవచ్చినట్లు మాట్లాడుతున్నారు. నోటికి హద్దుపద్దు లేకుండా మాట్లాడుతున్నారు.

(అంతరాయం)

Sri K.R. Suresh Reddy(Balkonda):- Sir, the Hon'ble Minister in his statement has requested the general public to report any such incidents. I would like to draw the attention of the Hon'ble Minister to this Sir, with due apologies to the Minister - if the general public start reacting to it, the first person whose vehicle is polluting will be the Hon'ble Minister. It is the Minister's Vehicle. Sir, as you are aware today 90% of the Government vehicles, including R.T.C. buses, they are the main contributors to the pollution in twin cities. What has the Government done in this regard? That is one thing Sir. The second point is how the pollution is being tested. There are lot of petrol banks where a lot of illegal mixing is done. That also is contributing to this pollution. What has the Government done about this? Has the Government conducted any raids on these petrol bunks? Sir, as you are aware of the seriousness of the subject, will the Hon'ble Minister or the Government allow half an hour discussion so, that an awareness can be agreed.

Mr. Speaker:- There is no time at all. How many Half an Hour discussions will take place on the floor of the House?

10.10 ఉ. Sri K.R. Suresh Reddy:- Was the Minister's vehicle tested?

Sri K. Srihari:- I agree with the opinion of the Hon. Member. We have given clear instructions to all Government Departments to get pollution control certificates for their vehicles before 28th December, 1995.

(అంతరాయం)

శ్రీ ఎ.జె.వి.బి. మహేశ్వరరావు(అల్లవరం):– అధ్యక్షా, కాలం చెల్లిన వాహనాలు కిరసనాయిలు కలుపుకుని తిరగడంవల్ల పొల్యూషన్ వస్తోంది అవి పెట్రోలు వెహికల్స్ అయినప్పటికీ, కిరసనాయిలుతో నడపడంవల్ల ఎక్కువ పొగ వస్తోంది. మంత్రివర్యులు దీనిపై ఎటువంటి చర్య తీసుకుంటారు?

శ్రీ కె. బాపిరాజు(అత్తిలి):- అధ్యక్షా, 28వ తారీఖు లోపల సిర్టిఫికెట్ కావాలని అంటున్నారు. ఈ 28వ తారీఖు లోపల వెహికల్స్ అన్నిటికి సర్టిఫికెట్ కావాలంటే ఎవర్నైనా టెస్ట్ చేసి ఇస్తారనే నమ్మకం లేదు. పూర్వం రోడ్డు ప్రక్కన చాలా కార్లు ఉంటే ఏమిటో అనుకున్నాను. అవి సర్టిఫికెట్ కోసమని అక్కడ ఉన్నాయి. ఇది రెవిన్యూ కోసం తప్ప, సర్టిఫికెట్ స్పెసిఫికేషన్ ప్రకారం టెక్నికల్‌గా పర్మిషన్ ఉంటుందా అనే డౌట్ ఉంది. దయచేసి Let him categorically answer my point. క్యాటగిరికల్‌గా ఆన్సర్ చెప్పాలి.

శ్రీ టి. పండరి(జుక్కల్):- అధ్యక్షా, ఇప్పుడు కొన్ని పెట్రోలు బంకులలో కిరసనాయిలు కలిపి పెట్రోలు అమ్ముతున్నారు. దానివల్ల పొగ హైదరాబాదు సిటీనే కబళించేస్తున్నది. తరువాత, మనరాష్ట్రంలో కొన్ని స్కూటర్లు, మారుతి కార్లు, ఫియట్ కార్లు కిరసనాయిలు పోసి నడిపిస్తున్నారు. దానికి గవర్నమెంటు పర్మిషన్ ఇచ్చిందా? దీనిని బ్యాన్‌చేసే ప్రతిపాదన ఏమైనా ఉందా?

శ్రీ కె. శ్రీహరి:- సభ్యులందరి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని రాష్ట్రంలో కాలుష్యనియంత్రణ కొరకు కృషిచేయడం జరుగుతుందని మనవి చేసుకుంటున్నాను.

(ప్రతిపక్ష సభ్యులనుండి అంతరాయం)

శ్రీ కె. బాపిరాజు:- ఈ సమాధానానికి అసెంబ్లీకి రానక్కరలేదు. నేను మంత్రిగా ఉన్నపుడు అసెంబ్లీలో ఎప్పుడూ ఇటువంటి సమాధానం ఇవ్వలేదు. స్పెసిఫిక్‌గా చెప్పాను.

(ప్రతిపక్ష సభ్యులనుంచి తీవ్ర అంతరాయం)

Mr. Speaker:- Already 45 minutes are over. If you don't cooperate, we cannot finish the business. He has given the reply.

శ్రీ కె. బాపిరాజు:- నేను స్పెసిఫిక్‌గా అడిగాను. టెక్నికల్‌గా ఇది సాధ్యమా? మీరు ఇచ్చే సర్టిఫికెట్ టెక్నికల్‌గా సాటిస్‌ఫై చేయగలదా? లక్షలాది వాహనాలకు ఎవరు సర్టిఫికెట్ ఇస్తారు? ఎన్ని వెహికల్స్ ఉన్నాయి? మీకు స్టాఫ్ అంతమంది ఉన్నారా?

శ్రీ కె. శ్రీహరి:- సభ్యులు గమనించవలసిందిగా కోరుతున్నాను. పొల్యూషన్ టెస్ట్ సెంటర్స్ గవర్నమెంటు సెంటర్స్ కావు. అవి ప్రైవేటు ఇన్‌స్టిట్యూషన్స్, రెవిన్యూ గవర్నమెంటుకు రాదు. సర్టిఫికెట్ మాత్రం ఉంటుంది. ప్రైవేటు పొల్యూషన్ సెంటర్లను ఆథరైజ్ చేసేందుకుగాను 6 సెంటర్లను మాత్రం ఐడెంటిఫై చేశాము. వారికే ఇస్తున్నాము. ఎవరి దగ్గరా ఫీజు తీసుకోవడం లేదు. గవర్నమెంటుకు రెవిన్యూ ఏమీ రాదు.

## ఐ.టి.డి.ఎ. వారి సహాయంతో అడవి ఆముదం పంటను వేయించుట.

72-

*1171-శ్రీ పి. పురుషోత్తమరావు(సిరిపూర్):- గిరిజన సంక్షేమ శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) రాష్ట్రంలో, 1993–94, 1994–95 సంవత్సరాలలో ఐ·టి·డి·ఎ·వారి ఆర్థిక సహాయంతో గిరిజన ప్రాంతాలలో గిరిజనులతో అడవి ఆముదం పంటను వేయించిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, సదరు పంటపై వెచ్చించిన మొత్తమెంత, సదరు పంటను ఎంత విస్తీర్ణముగల భూమిలో పెంచినారు;

(ఇ) ఆ పంటలో 10 శాతం పంటనయినా పెంచలేకపోయిన విషయం, లక్షలాది రూపాయలు దుర్వినియోగమైన విషయం వాస్తవమేనా;

(ఈ) అయినచో, అందుకు బాధ్యులైన వ్యక్తులెవరు, వారిపై తీసికొన్న చర్య ఏమి?

గిరిజన సంక్షేమ శాఖమంత్రి(శ్రీ జి· నగేష్):– (అ) అవునండీ·

1993–94 సంవత్సరంలో, ఆదిలాబాదు జిల్లాలోని గిరిజన ప్రాంతాలలో నామమాత్రపు ఫలసాయమిచ్చే భూములలోని 5934 ఎకరాల విస్తీర్ణంలో "జట్రోఫ్" అనే అభివృద్ధిపరచిన అడవి ఆముదం పంటను వేయడం జరిగింది· సీతంపేట ఐ·టి·డి·ఎ· ప్రాంతంలో గట్లుల మీద పంటగా "జట్రోఫ్" పంటను వేయడానికి గిరిజన రైతులను ప్రోత్సహించడం జరిగింది· 1994–95లో ఖమ్మంజిల్లా ఐ·టి·డి·ఎ· ప్రాంతంలో, గిరిజనులకు చెందిన నామమాత్రపు ఫలసాయమిచ్చే భూములలో పంటవేయడానికి "జట్రోఫ్" విత్తనాలను పంపిణీ వేయడం జరిగింది·

(ఆ) 1993–94 సంవత్సరంలో, ఉట్నూరులోని 5934 ఎకరాల విస్తీర్ణంలో ఈ పంటను వేయడానికి రూ·64·14 లక్షలు ఖర్చువేయడం జరిగింది· సీతంపేటలో జట్రోఫ్ మొక్కలు కంచెగా పెంచటానికి రూ·95,801·90ల మొత్తం ఖర్చుచేయటం జరిగింది· 1994–95 సంవత్సరంలో భద్రాచలం ఐ·టి·డి·ఎ· ప్రాంతంలో 1266 ఎకరాల విస్తీర్ణంలో పెంచటానికి రూ·1,01,280/– ఖర్చు చేయడం జరిగింది·

(ఇ) కాదండీ·

(ఈ) ఈ ప్రశ్నకు తావులేదు·

శ్రీ పి· పురుషోత్తమరావు:– అధ్యక్షా, 1993–94, 1994–95 సంవత్సరాలలో రాష్ట్రంలో దాదాపు 8,000 ఎకరాలలో "జట్రోఫ్" అడవి ఆముదం మొక్కలను మనం ఐ·టి·డి·ఎ· ద్వారా వేయడం జరిగింది· 8,000 ఎకరాలలో వేయడానికి దాదాపు రు·65·00 లక్షలు ఖర్చువేయడం జరిగింది· మా ఆదిలాబాదు జిల్లాలో 6,000 ఎకరాలలో వేయడం జరిగింది· ఈ 6,000 ఎకరాలలో ఆ పంట వేయడానికి సుమారు రు·64·00 లక్షలు ఖర్చువేయడం జరిగింది· మంత్రిగారికి తెలుసు· ఈ 6,000 ఎకరాలకుగాను, 600 ఎకరాలలో కూడా ఆ పంట సర్వైవల్ లేదు· 'సి' ప్రశ్నకు సమాధానం 'లేదు' అని చెప్పడం జరిగింది· 6,000 ఎకరాలలో 10 శాతం కూడా సర్వైవల్ కాలేదు· మనం దీనిపై ఇంత డబ్బు పెట్టాము కదా, ఎంత సర్వైవల్ అయింది? 8,000 ఎకరాలకు, వారి లెక్క

ప్రకారం సర్వైవల్ ఎంత? దీనిపైన ఖర్చు ఎంత? సర్వైవల్ చాలా తక్కువ ఉంది. అధికారుల నిర్లక్ష్యం, డబ్బు దుర్వినియోగం ఈ విషయంలోని వాస్తవాలు. ఖమ్మం, సీతంపేట ఐ.టి.డి.ఎ. లలో వచ్చిన ఆదాయం గురించి అడిగితే, 10 సంవత్సరాల పంట రావాలని అంటారు. ఈ రు.65.00 లక్షలు దుర్వినియోగం జరిగింది. సరియైన విధంగా అధికారులు రైతులకు చెప్పకుండా, సరియైన భూములను గుర్తించకుండా, ఇష్టం వచ్చిన భూములలో వేసి ఈ రు.65.00 లక్షలు దుర్వినియోగం చేశారు కాబట్టి దీనిపై ప్రభుత్వం విచారణ జరిపి, అవసరమైతే హౌస్‌కమిటీ వేసి విచారణ జరిపి చర్యలు తీసుకుంటారా అని మీద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ జి. నగేష్:- అదిలాబాదు జిల్లాలో ఈ పంటకు 5,934 ఎకరాలలో, 1993వ సంవత్సరంలో నాటడం జరిగింది. అయితే 1994 జూలైలోగా, దాదాపుగా 64 శాతం మొక్కలు పంటవేసిన విస్తీర్ణంలో ఉన్నాయి. ఇంక దుర్వినియోగం సంగతి సభ్యులు అడిగి ఉన్నారు. ఐ.టి.డి.ఎ. ప్రాంతాలలో వి.టి.డి.ఎ. అనే ఒక సంస్థను ప్రభుత్వం ప్రత్యామ్నాయంగా ఏర్పాటుచేయడం జరిగింది. ఈ సంస్థకు డబ్బులు ఇవ్వడం జరిగింది. ఇదేకాకుండా అక్కడ ఉన్న సబ్ అసిస్టెంట్, లయెజన్ వర్కర్లకు ఈ డబ్బులు ఇవ్వడం జరిగిందని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ పి. నాగేశ్వరరావు:- అధ్యక్షా, ఖమ్మంజిల్లాలో ఎక్కడ వేశారో ఆ ప్లేస్ చెప్పండి నేను చూసి వచ్చి మంత్రిగారికి రిపోర్టు ఇస్తాను.

శ్రీ టి.ఎస్.ఎల్.నాయకర్(సంపర):- అధ్యక్షా, ఒక్క అదిలాబాదు జిల్లాలోని భూములలో 6,000 ఎకరాలలో రు.64.00 లక్షల ఖర్చుతో జట్రోఫ్ పంటను వేసినమాట వాస్తవమేనా? అందులో 6400 చెట్లు కూడా లేవనే మాట కూడా వాస్తవమేనా? పండించిన పంటలో కిలోకు కనీసం పావలాకు కూడా కొనడం లేదనే విషయం కూడా వాస్తవమేనా? దయచేసి మంత్రిగారు సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ జి. నగేష్:- అధ్యక్షా, ఈ జట్రోఫ్ మొక్కలను ఎకరానికి 1742 మొకకలను నాటడం జరిగింది. ఇంతకు ముందే నేను చెప్పడం జరిగింది. 60 శాతం వరకు 94 జూలై లోగా యున్నాయనీ, ఫలసాయం ఎంతవరకు వచ్చింది గౌరవసభ్యులు అడిగారు, దానియొక్క పీరియడ్ 3 సంవత్సరాలు, 3 సంవత్సరములలో దీనియొక్క రాబడి వస్తుందని గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను.

శ్రీ కె. బొజ్జి(భద్రాచలం):- ఖమ్మం జిల్లాలో అడవి ఆముదం విత్తనాలు వేశాము అన్నారు. ఖమ్మంజిల్లాలో ఏ మండలంలో వేశారో మంత్రిగారు వెంటనే చెప్పాలని కోరుతున్నాను.

10.20 ఉ.

శ్రీ జి. నగేష్:- అధ్యక్షా, భద్రాచలం ఐ.టి.డి.ఎ. ప్రాంతంలో ఎక్కడయితే పంటలు పండని వ్యవసాయ భూములు ఉన్నాయో అక్కడ ఇతర హార్టికల్చర్ రాని ప్రాంతంలో ఈ జెట్రోఫాని వేయడం జరిగిందని గౌరవసభ్యులకు తమద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ కె. చిట్టినాయుడు(పాడేరు):- అడవి ఆముదం చెట్లు విశాఖపట్టణం ఐ.టి.డి.ఎ. ప్రాంతంలో ఎన్నివేల ఎకరాలు వేశారు, ఇంతవరకూ దానివల్ల ఎంతమంది గిరిజనులు లబ్ధిపొందారు?

శ్రీ డి. నగేష్:- విశాఖపట్టణం జిల్లా పాడేరులో ఈ జెట్రోఫా మొక్కలునాటే కార్యక్రమం చేపట్టలేదు. ఇకముందు నాటే కార్యక్రమం లేదని గౌరవసభ్యులకు తమద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ వి. అబ్బయ్య(ఎల్లందు):- ఈ జెట్రోఫా ఏ ఏ మండలాలలో ఎక్కడెక్కడ వేశారనేది చెబితే సరిపోతుంది. కాని అసలెక్కడా ఈ జెట్రోఫా వేయలేదని మేము చెబుతున్నాము.

శ్రీ కె. భీక్షం(బూర్గంపహాడ్):- ఈ ఐ.టి.డి.ఎ.కి ఇచ్చే డబ్బు చాలావరకు దుర్వినియోగం అవుతోంది. ఆంధ్రప్రదేశ్‌లో అసలే జెట్రోఫా మొక్కలను పెంచినట్లు ఎక్కడా దాఖలాలు లేవు. ఆ డబ్బంతా దుర్వినియోగం అవుతోంది. కాబట్టి మంత్రిగారు సమగ్రమయిన విచారణ జరిపించి, అవి ఏ ఏ పరియాల్లో ఎక్కడ పెంచారో వివరాలు చెబితే బాగుంటుందని తమద్వారా వారిని కోరుతున్నాను.

శ్రీ డి. నగేష్:- జిల్లాలవారీగా ఆయా మండలాలకు సంబంధించిన సమాచారం ప్రస్తుతం నావద్ద లేదు. గౌరవసభ్యులకు విలేజ్‌వైజ్, మండల్‌వైజ్ వివరాలు పంపడం జరుగుతుంది.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- భారీ ఎత్తున అవకతవకలు జరిగాయని, ఎంక్వయిరీ వేస్తారా అని సభ్యులంతా అడుగుతున్నారు, దీనికి మంత్రిగారు సమాధానం చెప్పాలి.

శ్రీ డి. నగేష్:- అధ్యక్షా, వి.టి.డి.ఎ. ఫార్మ్‌చేయడం జరిగింది. దానికి ఆ గ్రామం నుండి అధ్యక్షులను వేయడం జరిగింది. వారూ ఆ కమిటీలో ఉండే మెంబర్స్ ఏ రైతుకు ఇవ్వాలని సూచిస్తారో వారికి ఇవ్వడం జరుగుతుంది. బ్యాంకులో సబ్ అసిస్టెంట్, వి.టి.డి.ఎ. అధ్యక్షుల పేర్లతో జాయింట్ అకౌంట్ ఉంటుంది. దానిలో దుర్వినియోగం జరగదని. గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను.

(అంతరాయం)

శ్రీ సిహెచ్. విద్యాసాగర్‌రావు:- అడవి ఆముదాన్ని ఎన్ని సంవత్సరాలనుండో వేస్తున్నారు. ఎన్నో లక్షల రూపాయలు ఖర్చు పెడుతున్నారని ఎంతోమంది గౌరవసభ్యులు చెప్పారు. రాష్ట్రంలో ఏ షెడ్యూల్ ఏరియాలో వేశారనేది తెలియదు కాని మన రాష్ట్రంలో మాత్రం లేదనే అంటున్నారు. డబ్బుకోసం కాదు. ట్రైబల్ ఏరియాకి సంబంధించిన అంశం.

కాబట్టి అసలు ఆ చెట్లు ఉన్నాయో లేదో పరిశీలించుటకుగాను హౌస్ కమిటీ వేసినట్లయితే ఈ సమస్య పరిష్కారం అవుతుందని మంత్రిగారు దీనికి ఒప్పుకోవాలని తమద్వారా వారికి కోరుతున్నాను.

శ్రీ పి. రామయ్య:– గౌరవసభ్యులు ఆయా ప్రాంతాల గురించి చెప్పారు. ఎక్కడా ఒక చెట్టు కూడా లేదని అందరూ అన్నారు. లక్షల రూపాయలు ఖర్చు చేయబడిందని అన్నారు. కాని దీనికోసం కాలేదని అందరూ అన్నారు. మంత్రిగారు చెప్పేది మాత్రం వేరుగా ఉంది. అధికారులు ఇచ్చిన రిపోర్ట్ మంత్రిగారు చదివారు తప్ప వేరేది కాదు. సీనియర్ అధికారులతో ఒక ఎంక్వయిరీ వేయమనండి లేదా హౌస్ కమిటీ వేయమనండి. ఏది ఏమయినా సమగ్రంగా జరిపించవలసిన అవసరం ఎంతయినా ఉంది. దీనికి కాదని మొండికేస్తే సమస్య పరిష్కారం ఎలా అవుతుంది?

శ్రీ పి. రాములు(అచ్చంపేట):– శ్రీశైలం ఐ.టి.డి.ఎ. ప్రాంత పరిధిలో అచ్చంపేట అడవిలో ఈ అడవి ఆముదం పంట పండించడానికి ఏమయినా చర్యలు ఇంతకుముందు తీసుకున్నారా? ఒకవేళ తీసుకున్నట్లయితే ఎన్ని ఎకరాలలో పండించడం జరిగింది. భవిష్యత్తులో ఎన్ని ఎకరాలలో ఈ చెట్లను పెంచడానికి ఏ చర్యలు తీసుకుంటారో మంత్రిగారు తెలపవలసిందిగా తమద్వారా కోరుతున్నాను.

శ్రీమతి కె. ప్రతిభా భారతి(ఎచ్చెర్ల):– అధ్యక్షా, శ్రీకాకుళం జిల్లాలో సీతంపేట ఏరియాలో వేయడం జరిగిందని అన్నారు. ఎన్ని ఎకరాలలో వేశారు. ఎంతమంది లబ్ధి దారులకు ఇవ్వడం జరిగింది. ఎంత ఖర్చుచేశారో గౌరవ మంత్రిగారు తెలపవలసిందిగా కోరుతున్నాను. చాలామంది గౌరవ మంత్రిగారు తెలపవలసిందిగా కోరుతున్నాను. చాలా మంది గౌరవసభ్యులు ఎంతో ఫ్రాడ్ జరిగిందని చెప్పారు. దాదాపు 70 లక్షల రూపాయల పైచిలుకు జరిగింది. గౌరవసభ్యులంతా తమ ఆవేదనను వ్యక్తపరచారు. మంత్రిగారు ఈ విషయాన్ని అర్థం చేసుకోవాలి. ఇందుకుగాను హౌస్‌కమిటీ వేసినట్లయితే ఖర్చు అవుతుందని అనుకుంటే ప్రిన్సిపల్ సెక్రటరీ, ట్రైబల్ వెల్ఫేర్‌గారిని అక్కడకి పంపించి ఎంక్వయిరీ చేయించి ఆ రిపోర్ట్‌ని సబ్మిట్ చేయమనండి. ఆ విధంగా చర్య తీసుకుంటామని చెప్ప వలసిందిగా మంత్రిగారిని తమద్వారా కోరుతున్నాను.

శ్రీ డి. చినమల్లయ్య(ఇందుర్తి):– మంత్రిగారు ఫ్రాడ్ జరగలేదని అంటున్నారు. జరిగింది, జరగనిది పరిశీలించడానికి అంటే ఏ ఏ మండలంలో ఎక్కడెక్కడ ఈ మొక్కలు సరఫరా చేశారనేది తెలుసుకోవాలి.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:– అంతా పర్ఫెక్ట్‌గా ఉందని అన్నారు. కాని మెంబర్స్ ఒప్పుకోవడం లేదు. వారంతా ఎంక్వయిరీ కావాలని అడుగుతున్నారు.

శ్రీ గాదె వెంకటరెడ్డి(పర్చూరు):– ఐ.టి.డి.ఎ.లో ఈ మొక్కలు ఎక్కడ పండించారు. అసలు ఎన్నిచోట్ల వేశారు అంటే దానికి రు.70 లక్షలు ఖర్చు పెట్టారని అన్నారు. కాని సభ్యులందరి అభిప్రాయమూ విన్నారు. సభ్యులందరూ అసలు లేదని

రు. 70 లక్షలు వృధా అయ్యిందనే పద్ధతిలో చెబుతున్నారు. అన్ని పార్టీల సభ్యులు అదే అభిప్రాయాన్ని వ్యక్తపరచారు. ఈ ఇర్రెగ్యులారిటీస్‌మీద చర్య తీసుకునేందుకుగాను వ్యక్త పరచారు. ఈ ఇర్రెగ్యులారిటీస్‌మీద చర్య తీసుకునేందుకుగాను హౌస్‌కమిటీని వేయ వలసిందిగా మా పార్టీ తరఫున మేమంతా కోరుకుంటున్నాము.

శ్రీ ఎస్. వెంకటేశ్వరరావు(ఎల్లవరం):– రంపచోడవరం ఐ.టి.డి.ఎ.లో జెట్రోఫా పేరుమీద 'నేపాళ' గింజలను బాగా పండించడం జరిగింది. అనేక లక్షల రూపాయలు ఖర్చు పెట్టారు. కాని ఈ నేపాల మొక్కలు ఎక్కడా మొలవ లేదు. దీనికిగాను అక్కడ ఎంత ఖర్చు పెట్టారు. ఆదాయం ఎంత వచ్చిందనేది తెలపవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– చెట్లు కాగితంమీద మొలిచాయి. వీరు చూపించినది కాగితాల మీదనే. డబ్బు కూడా కాగితాల మీదనే ఖర్చు అయ్యింది. అసలే చెట్లు నిజంగా భూమిమీద ఉన్నాయా? అసలు ఎక్కడ ఇవి ఉన్నాయో చూడడానికిగాను ఒక హౌస్ కిమటీ వేసినట్లయితే తెల్లుస్తుంది. సభ్యులందరూ అదే అభిప్రాయంతో ఉన్నారు. ఒట్టి కాగితాలమీదనే చెట్లు కనబడుతున్నాయి. ఈ విధంగా ఎక్కడివక్కడే మింగేస్తే రాష్ట్ర అభివృద్ధి జరగదు.

10.30 ఉ.

(అంతరాయం)

శ్రీ జి. నగేష్:– అధ్యక్షా, గౌరవసభ్యులు రాములుగారు శ్రీశైలం ఐ.టి.డి.ఎ.లో ఈ కార్యక్రమాన్ని చేపట్టారా అని అడిగారు. అక్కడ ఈ కార్యక్రమాన్ని చేపట్టలేదండీ. అలాగే రంపచోడవరంలో కూడా గౌరవసభ్యులు అడిగినట్లు ఈ కార్యక్రమాన్ని చేపట్టలేదు.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:– మినిస్టర్‌గారిని చెప్పనివ్వండి.

శ్రీ జి. నగేష్:– శ్రీరాములుగారు అడిగారు. శ్రీకాకుళం గౌరవసభ్యురాలు అడగారు. ఇంతకు ముందు చెప్పాను. దీనికోసం రు.95,801.90 ఖర్చు పెట్టాము. అయితే శ్రీకాకుళంలో కేవలం క్యాజూనట్స్ వేయబడిన గట్లపైన భూమిలో మాత్రమే దీనిని వేయడం జరిగింది. గౌరవసభ్యులు అక్కడ ఏదో జరిగింది అని చెపుతున్నారు. అలాంటిదేదైనా వుంటే తప్పకుండా అఫీషియల్ ఎంక్వయిరీ వేస్తామని చెపుతున్నాను.

(అంతరాయం)

శ్రీ పి. పురుషోత్తమరావు(సిరిపూర్):– అక్కడ దాదాపు 70 లక్షల రూపాయలదాకా దుర్వినియోగం జరిగింది. దాని గూర్చి....

మిస్టర్ స్పీకర్:– ఎంక్వయిరీ వేయిస్తామన్నారు.

Sri P. Ashok Gajapathi Raju:- Mr. Speaker Sir, the Hon'ble Minister for Tribal Welfare informed the House that he would send a Senior Officer to enquire into the matter if it deserved to be enquired. This is where the matter stands.

(Interruptions)

Mr. Speaker:- We cannot help. The Government has come forweard to get the matter enquired by a Senior Officer. Leave it at that stage. take your seats.

## మార్కెట్‌యార్డుల నుండి చెత్తను తొలగించుట

73-

*1727-శ్రీ కె. ఎర్రన్నాయుడు(హరిశ్చంద్రాపురం), శ్రీమతి ఎర్రన్నేని సీతాదేవి (ముదినేపల్లి), సర్వశ్రీ ఎన్. ఆంజనేయులు(ఎల్లారెడ్డి), ఎ. బ్రాహ్మణయ్య(బందర్), బి. లక్ష్మణరావు(నర్సన్నపేట):- పురపాలక శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) హైదరాబాదు నగరంలోని గడ్డిఅన్నారం, మహబూబ్‌మాన్షన్, గుడిమల్కాపూర్, మోండా, మాదన్నపేట, న్యూ ఉస్మాన్‌గంజ్, మీరాలం మార్కెట్లనుండి చెత్తను తొలగించేందుకు గాను, కాంట్రాక్టర్లకు లక్షలాది రూపాయలను చెల్లిస్తున్న విషయం వాస్తవమేనా; అయినచో అందుకొరకు సంవత్సరానికి అవుతున్న ఖర్చు ఎంత;

(ఆ) సదరు చెత్తను ఎరువుగా మార్చవచ్చునా;

(ఇ) సదరు చెత్తను ఎరువుగా మార్చుకొనుటకుగాను దానిని రైతులు తీసికొని పోవుటకు అనుమతించినచో, మార్కెట్లు నికరమైన ఆదాయం పొందవచ్చుననే విషయం వాస్తవమేనా;

(ఈ) అయినచో, నివారింపదగిన ఆ భారంనుండి మార్కెట్లను విముక్తం చేయుటకు తీసికొనదలచిన చర్యలేవి?

మునిసిపలు పరిపాలన మరియు పట్టణాభివృద్ధిశాఖమంత్రి (శ్రీ బి. సీతారాం):- (అ) లేదండీ. 1.6.1995 నుండి 22.7.1995 కాలానికి మోండా మార్కెట్‌లో చెత్తను తొలగించేందుకు హైదరాబాదు మునిసిపలు కార్పొరేషను ఒక ప్రయివేటు కాంట్రాక్టరుకు రూ.50,323/-ల మొత్తాన్ని చెల్లించడం జరిగింది.

(ఆ) అవునండీ.

(ఇ) అవునండీ.

(ఈ) చెత్తను ఆర్గానిక్ ఎరువుగా మార్చడంకోసం బొంబాయికి చెందిన ఎక్సల్ ఇండస్ట్రీ అభివృద్ధిపరచిన ఒక ప్రక్రియద్వారా బయోకన్వర్షన్ చేసే విషయం చురుకుగా పరిశీలించవడం జరుగుతున్నది.

శ్రీ కె. ఎర్రన్నాయుడు:– అధ్యక్షా, ఇది చాలా ముఖ్యమైన విషయం. ఒక్క హైదరాబాదు కార్పొరేషన్‌లోనే కాకుండా ప్రధానమైన పట్టణాలలో, గ్రేడ్ వన్ మునిసిపాలిటీలలో ఈ చెత్తవల్ల దుర్గంధం ప్రబలుతున్నది. అందువల్ల అంటురోగాలు వచ్చే ప్రమాదం కూడా ఉంది. నా మనవి ఏమంటే ఒక మోండా మార్కెట్‌లో ఈ చెత్త తీయడానికి 40 రోజులకు గాను 50వేల రూపాయలు ఇచ్చారు. రాష్ట్రం మొత్తంమీద ఈ పరిస్థితి ఉంది. అందుకుగాను మీరు ఎంత ఖర్చు పెడుతున్నారు? హైదరాబాదు కార్పొరేషను నుంచి మీరు ఎంత చెత్తను సేకరించారు? అంటే ఎన్ని టన్నులు? దీనిని ఆర్గానిక్ ఎరువుగా మార్చడానికి ఎంత చెత్త అవసరం అవుతుంది? మనదగ్గర వున్నది చాలుతుందా? మరి యితర రాష్ట్రాలవారు కూడా ఈ విధంగా ఎరువును తయారుచేసుకునే విధానాన్ని మీరు పరిశీలిస్తారా?

శ్రీ టి. సీతారాం:– హైదరాబాదులో ఈ గార్బేజ్ అన్నది 200 మిలియన్ టన్నులు కలెక్షను అవుతున్నది. దీనిద్వారా ఎరువులు తయారుచేయడం జరుగుతుంది. హైదరాబాదు, విజయవాడ, విశాఖపట్టణం కార్పొరేషన్లు ముందుగా ఈ విధానం అడాప్ట్ చేస్తున్నాము. ఇందుకు సంబంధించి 5 కంపెనీలకు ఫైనల్‌గా ఎన్‌ట్రీస్ట్ చేయడం జరిగింది. రెండు ఫారిన్ కంపెనీల టెండర్స్ ఫైల్ చేయడం జరిగింది. అవి, Messers Global Business Development Consultants, Virginia and Messers Quantum Technological INC Texas. ఈ రెండు కంపెనీల వయబిలిటీని బట్టి వీటిని ప్రారంభిస్తున్నాము. కనుక ప్రధానంగా మూడు కార్పొరేషన్స్‌కు యివ్వడం జరిగింది. అలాగే గ్రేడ్‌వన్ మునిసిపాలిటీలకు, వైజాగ్, విజయవాడ, కర్నూలు, రాజమండ్రి, గుంటూరు, వరంగల్ ఐదింటికి ఇంకా నిజామాబాద్, అనంతపూర్, నెల్లూరు, ఏలూరు, కాకినాడలో కూడా ఈ చెత్తద్వారా ఎరువులు తయారుచేసే ప్రక్రియ ప్రవేశపెట్టాలనే ఆలోచన ఉంది.

శ్రీమతి వై. సీతాదేవి:– అధ్యక్షా, మీద్వారా మంత్రిగారిని అడిగేది ఏమిటంటే ఇంత వరకూ యిందుకోసం ఎం.ఓ.యులు ఇచ్చారో లేదో తెలియదు. అంతకుముందు టెండర్స్ ద్వారా యిస్తాం అన్నారు. ఇప్పుడు ఎం.ఓ.యులు ఇచ్చారు. టెండర్స్ ద్వారా అసలు ఖరారు చేశారా? విజయవాడలో 1985–89లో యిందుకోసం ఒక మిషన్‌ను తెచ్చారు.

10.40 ఉ. | ఆ మిషన్ నిరుపయోగంగా పడి ఉంది. దాదాపు కోటి రూపాయలు ఖర్చుపెట్టి అది వాడకుండా పడేసి ఉంచారు. దాని పరిస్థితి ఏమిటని అడుగుతున్నాను. టాటా కన్సల్టెన్సీ ఎరువును కొనుక్కోడానికి అంగీకారం ఇచ్చినట్లు తెలిసింది. అది ఎంతవరకు వాస్తవం అని మీద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ టి. సీతారాం:– అధ్యక్షా, ఈ ఎరువులను కొనుక్కోడానికి అటువంటిదేమీ అసలు ఫైనలైజ్ కాలేదు. రెండు ఫారిన్ కంపెనీలను పిలిచాము. వాళ్లు ఫైలు చేశారు. Messers Global Business Development Consultants, Virginia. Messers Quantum Technological Agency, Texas. ఈ రెండు కంపెనీలు మాత్రమే ఇక్కడ

టెండర్లు వేశారు. విజయవాడ మిషినరీ విషయం సీతాదేవిగారు అడిగారు. రెండు టెండర్లను ఫైనలైజ్ చేయడం జరిగింది. ఒకటి యాక్సిల్ ఇండస్ట్రీస్ బాంబే, రెండవది పి.సి.ఎ.ఎల్. మద్రాసు. టెండర్లు ఫైనలైజ్ చేశాము. విత్ఇన్ షార్టు టైమ్‌లో వాళ్ళు మా దగ్గరకు వచ్చి మరి కొన్ని టర్మ్స్ అండ్ కండిషన్సు ఫైనలైజ్ చేసుకోవలసినటువంటి అవసరం ఉంది. అవి వెంటనే పని ప్రారంభించడం జరుగుతుంది.

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్(చాంద్రాయణగుట్ట):– అధ్యక్షా, హైదరాబాదు, సికిందరాబాదు జంటనగరాలలో చెత్తను తొలగించే కార్యక్రమం ప్రయివేటు కాంట్రాక్టర్లకు ఇచ్చారు. చెత్తను తొలగించకపోవడం వలన మురికి సిటీ అయిపోయింది. సిటీలో ఏమూల చూసినా ఆ విధంగానే ఉన్నది. ప్రయివేటు కాంట్రాక్టర్లు టైము అయిపోయింది. ఈ చెత్తను తీసుకువెళ్ళి గోల్కొండ కోట వెనుకకు వేస్తున్నారు. అక్కడ హైజనిక్ ప్రాబ్లమ్ వచ్చి లక్షలాది మంది అనారోగ్యం పాల్పై చనిపోతున్నారు. సిటీకి 30, 40కిలోమీటర్లు దూరం చెత్తను తీసుకువెళ్ళి మ్యాన్యూర్ చేయండి.

శ్రీ టి. సీతారాం:– అధ్యక్షా, మెయిన్‌టెనెన్సు అనేది డైరక్టర్ ఆఫ్ మార్కెట్ డిపార్టుమెంటువారిది. పోస్ లొకల్టీస్‌కు సంబంధించి మాత్రం ప్రయివేటు వాళ్ళకు ఇవ్వడం జరిగింది. మిగిలినటువంటిది ఇప్పుడు ఉన్న కార్పొరేషన్ సిబ్బందితోనే మొత్తం శానిటేషన్ చేయడం జరుగుతున్నది. తాము ప్రతి రోజు మునిసిపల్ కమీషనర్, సర్కిల్ ఆఫీసర్సుతో మానిటర్ చేయడం జరుగుతున్నది. కంపోస్టు యార్డు సిటీకి ఏ డైరెక్షన్సులో ఉన్నాయో అక్కడకి తీసుకెళుతున్నారు. స్పష్టంగా శిక్షణ చేయమని వాళ్ళకి ఆదేశాలు ఇవ్వడం జరిగింది. She (Commissioner, Municipal Corporation of Hyderabad) has been touring different parts of the Twin Cities every day. పనిచేయనివంటి వారిమీద చర్యలు తీసుకోమని ప్రభుత్వం ఆదేశాలు కూడా ఇవ్వడం జరిగిందని తమద్వారా గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను.

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:– అధ్యక్షా, బార్కాస్ డివిజన్‌లోని కాంట్రాక్టు టైము అయిపోయి ఎన్ని రోజులు అయినది. మళ్ళీ బార్కాస్ డివిజన్‌లో చెత్త తీసివేస్తున్నారా? లేదా?

శ్రీ టి. సీతారాం:– అధ్యక్షా, వాలంటరీ ఆర్గనైజేషన్సుకు మేము స్వయంగా సిటీలో ఉన్న వాళ్ళందరికి లేఖలు రాయడం, చర్చించడం జరిగింది. వాళ్ళను ఇన్‌వాల్వ్ చేయడం జరిగింది. కాలనీలో ఉన్న ఆర్గనైజేషన్ వాళ్ళుకూడా ముందుకు వస్తున్నారు. సులభ్‌లాంటి వాలంటరీ ఆర్గనైజేషన్స్ కాంట్రాక్టు కొన్నికొన్ని చోట్ల యాక్టివేట్ చేయడం జరిగింది. స్లమ్సుకు సంబంధించి ఖచ్చితంగా లొకాలిటీస్‌లో ఉన్నవాళ్ళను ఇన్‌వాల్వు చేయడం జరుగుతున్నది.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– అధ్యక్షా, మహబూబ్‌మేన్షన్, గుడిమల్కాపూర్, గడ్డి అన్నారం, మోండా మార్కెట్లు, మాదన్నపేట, న్యూఉస్మాన్‌గంజ్, మీర్యాలమండీలలో ఈ రోజు చెత్త కుప్పలు, కుప్పలుగా ఉన్నటువంటి పరిస్థితి ఉంది. డైరెక్టర్ ఆఫ్ మార్కెటింగ్

వాళ్లను అడిగితే మునిసిపల్ కార్పొరేషన్ వాళ్ళు అని అంటారు. మునిసిపల్ కార్పొరేషన్ వాళ్లను అడిగితే మార్కెటింగ్ శాఖ వాళ్ళు అని చెబుతారు. అసలు చెత్త ఎవరు తీయాలో స్పష్టంగా చెప్పమంటున్నాను.

శ్రీ టి. సీతారాం:– అధ్యక్షా, మెయిన్‌టెనెన్సు ఖచ్చితంగా మార్కెటు డిపార్టుమెంటు వాళ్లది. శానిటేషన్ మాత్రం మునిసిపల్ కార్పొరేషన్ వాళ్ళు చేస్తారు.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– అధ్యక్షా, రైతులకు ఈ యొక్క చెత్తను ఎరువుగా తీసుకు పోవడానికి అనుమతి ఇవ్వాలనేటటువంటి ఆలోచన ఉందా? రైతులు తీసుకుపోవడానికి మీరు ఏమి చర్యలు తీసుకొన్నారు? ఇప్పుడు చెత్తను గోల్కొండ ప్రాంతానికి మిగతా ప్రాంతాలకు తీసుకుపోతున్నారు. అక్కడ మురికిగా తయారు అవుతున్నది. ఇప్పుడు సిటీ పెరిగింది కాబట్టి ఇంకా దూరప్రాంతాలకు తీసుకుపోవడానికి ప్రభుత్వం ఏమి చర్య తీసుకొంటుంది

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– అధ్యక్షా, ఇప్పుడు చెత్తను కలక్టు చేసేందుకు సిబ్బంది లేరు. చాలా కాలనీలలో ఇబ్బంది అవుతున్నది. హైదరాబాదు సిటీలో క్లీన్‌లేని సంగతి మీకు తెలుసు.

మిస్టర్ స్పీకర్:– శ్రమదానం ఉంది కదా. శ్రమదానం చేయండి.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– ముఖ్యమంత్రిగారిని శ్రమదానం చేసుకొంటూ ఉండమని చెప్పండి, కరెంటు సంగతి మరిచి పోయారు. వేరే కార్యక్రమాలు మరచిపోయారు. ముఖ్యమంత్రిగారు మంత్రులు అందరూ తలపైన గంపపెట్టుకొని చేతిలో చిప్పపెట్టుకొని భిక్షవేయమని తిరగమనండి.

(అంతరాయం)

హైదరాబాదు సిటీలో శుభ్రం చేయడానికి కాంగ్రెస్‌పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కాంట్రాక్టు ఇవ్వడం రిక్షాలుపెట్టడం, ఇటువంటి కార్యక్రమాన్ని తీసుకోవడం జరిగింది. ఇప్పుడు చెత్త ఎత్తడం సరిగా జరగడం లేదు. మార్కెటింగ్ డిపార్టుమెంటువాళ్ళు చెత్త తీయాలని మునిసిపల్ కార్పొరేషన్ వాళ్ళు, మునిసిపల్ కార్పొరేషన్ వాళ్ళు చెత్త తీయాలని మార్కెటింగ్ డిపార్టుమెంటువాళ్ళు ఈ విధంగా ఒకరిపై ఒకరు చెప్పుకొని ఆ చెత్తను తీయడం లేదు. హైదరాబాదు నుండి గాంధీ హాస్పిటల్‌కు పోతుంటే మోండా మార్కెటు దగ్గర సద్వివాసన వస్తుంది. ఈ చెత్తనుంచి పవర్ తీయాలని పవర్‌స్టేషన్ పెట్టాలని ఈ ప్రభుత్వానికి ఆలోచన వచ్చిందని పేపర్లలో వార్తరావడం జరిగింది. అది వాస్తవమా? యూసఫ్‌గూడా దగ్గర మధురానగర్ ఉన్నది. అక్కడ చెత్తవేసి మంట పెడుతున్నారు. అక్కడ కాల్చడం వలన ఆ కాలనీలో దుర్వాసన వస్తున్నది. అక్కడ ఉండలేని పరిస్థితి ఉన్నది. ఆ కాలనీ చుట్టు ప్రక్కల 50వేల మంది ప్రజలు ఉంటారు. వారికి ఇబ్బంది అవుతుంది? ఆ చెత్తను క్లియర్ చేయడానికి ఏమైనా చర్య తీసుకొంటారా? చెత్త నుంచి పవర్ స్టేషన్ నిర్మించే ఉద్దేశ్యం ప్రభుత్వానికి ఉందా?

శ్రీ సి. కృష్ణయాదవ్(హిమాయత్‌నగర్):– అధ్యక్షా, ఈ రోజు జంటనగరాలలో బస్తీల నుంచి తీసివేసిన చెత్తను కొన్ని ఖాళీ ప్రదేశాలలో వేయడం జరుగుతున్నది. బతుకమ్మకుంటలో సుమారు 40 ఎకరాల ఖాళీ స్థలం ఉన్నది. సిటీలో ఉన్న మునిసిపల్ కార్పొరేషన్‌కు చెందిన వాహనాలు అన్నీ చెత్తను తీసుకువచ్చి అక్కడ వేయడం జరుగుతున్నది. దీనివలన ప్రజలకు అసౌకర్యం కలుగుతున్నది. అక్కడ చెత్తను వేయకుండా ఆపడానికి ప్రయత్నం చేస్తారా? స్లమ్ ఏరియాస్‌లోని కాలనీవాసులకు రిక్షాలు ఎలాట్ చేశారు.
10.50 ఉ. ఈ మధ్యనే కమిషనర్‌గారు ఒకటి పత్రికా ప్రకటన చేశారు. రిక్షాలు గార్బేజీని ఎక్కడయితే లిఫ్టు చేస్తున్నాయో, ఆ కాలనీవారే డబ్బులు చెల్లించాలనే ప్రతిపాదన ద్వారా ప్రభుత్వమువారు ఆదేశాలిచ్చారా? కార్పొరేషన్‌వారు ఇచ్చే రు.350లు దాన్ని ఆపు చేయాలని అన్నారు. దీనివల్ల కాలనీవాసులు "ప్రజల వద్దకు పాలన" కార్యక్రమం క్రింద అధికారులు వెళ్ళినప్పుడు ప్రజలందరూ కూడా చెప్పడం జరిగింది. రిక్షా గార్బేజీని కంటిన్యూ చేయాలని కోరుతున్నాను.

మరొక విషయం ఏమిటంటే, చీఫ్ ట్రాన్స్‌ఫోర్ట్ ఆఫీసులో మనయొక్క వాహనాలు నెలల తరబడి పండడంవల్ల, గార్బేజీని లిఫ్టు చేయడంలో పెద్ద ప్రాబ్లంగా తయారైంది. దానికి ప్రభుత్వము తగిన చర్యలు గైకొనవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎం. రంగారెడ్డి(మలక్‌పేట):– అధ్యక్షా, ఈ రోజు హైదరాబాదు నగరములో ఉండే చెత్తను పూర్తిగా ముఖ్యంగా వనస్థలిపురంలో వుండే గార్బేజీని అంతా కూడా – దాదాపు 200 కాలనీస్‌కు సంబంధించిన ప్రాంతం మధ్యలో చెత్తను పడేస్తున్నారు. అక్కడి గార్బేజీని గురించి నేను కమీషనర్‌గారికి, మంత్రిగారికి చెప్పడం జరిగింది. అక్కడ ఇకమీదట చెత్తను వేయకుండా మంత్రిగారు గట్టి ఇన్‌స్ట్రక్షన్స్ వెంటనే ఇవ్వవలసిందిగా కోరుతున్నాను. కొన్ని సంవత్సరాల నుండి కాలనీ మధ్యలో చెత్తను పడేస్తున్నారు. డెడ్‌బాడీస్‌ను కూడా పడేస్తున్నారు అక్కడ. మునిసిపల్ అధికారులు ఏమీ పట్టించుకోలేదు. దీనిమీద గట్టి చర్యలు తీసుకోవలసిందిగా మరొకసారి కోరుతున్నాను.

శ్రీ పి. రామస్వామి(మహారాజ్‌గంజ్):– అధ్యక్షా, అసలు విషయం మరచి పోయారు. ఏదో వేరే విషయం గురించి మాట్లాడుతున్నారు. హైదరాబాదు సిటీ విపరీతంగా పెరిగి పోతున్నది. నేను 1964లో కార్పొరేటర్‌గా వున్నాను. స్కావెంజర్స్, కామాటీస్, స్వీపర్స్ అప్పుడు ఎందరయితే వున్నారో. ఇప్పుడు 60 శాతం కంటె ఎక్కువగానే రిటైర్ అవడం, చనిపోవడం జరిగింది. ఇప్పటివరకు వాళ్ళ ప్లేస్‌లో సిబ్బందిని ఎపాయింట్ చేయడం జరగ లేదు. సిబ్బంది కొరత వున్నప్పుడు పని సక్రమంగా ఎట్లా సాగుతుందని అడుగుతున్నాను.

మిస్టర్ స్పీకర్:– అందువల్లనే ప్రయివేటువారికి ఇస్తున్నారు.

శ్రీ పి. రామస్వామి:– ప్రయివేటువారు వట్టి గార్బేజి మాత్రమే తీసుకొని పోతారు. స్వీపింగ్ చేయరు. అందువల్ల మంత్రిగారు కామాటీస్, స్వీపర్స్, స్కావెంజర్స్‌ని వెంటనే ఎపాయింట్ చేసే ప్రతిపాదన వుందా లేదా అని మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ టి. సీతారాం:– అధ్యక్షా, రామస్వామిగారు చెప్పిన దానికి సంబంధించినంత వరకు మొత్తం స్టేట్‌లోనే ఈ ప్రాబ్లం వుంది. ఖాళీ అయిన పోస్టులను ప్రభుత్వము

త్వరలోనే భర్తీ చేయటానికి ఒక డెసిషన్ తీసుకోబోతున్నదని తమద్వారా గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను. కాలనీస్ మధ్యలోనే చెత్తను వేయడం, అక్కడనే కాల్చివేయడం జరుగుతున్నదని గౌరవసభ్యులు జనార్ధన్‌రెడ్డిగారు, కృష్ణాయాదవ్‌గారు చెప్పారు. సిటీకి సంబంధించినంతవరకు చెత్తను కంపోస్టుకొరకు షిఫ్ట్‌చేయడం జరిగింది. కొన్ని నిర్ధిష్టమైన ప్రదేశాలలోనే చెత్తనువేసి పూడ్చిపెట్టాలని ప్రభుత్వ ఆదేశాలున్నాయి. ఒకవేళ దానికి భిన్నంగా జరిగివుంటే రిపోర్ట్ ఇస్తే తప్పకుండా చర్యలు తీసుకొంటాను.

వాహనాలు స్టాగ్నెట్ అవుతున్నాయని కృష్ణయాదవ్‌గారు అన్నారు. వారు రెప్రజెంటేషన్ ఇచ్చినట్లయితే చర్యలు తీసుకుంటానని మనవిచేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:- చెత్తను పవర్ జనరేషన్‌కు యూజ్ చేస్తారా అని అన్నారు.

శ్రీ టి. సీతారాం:- పవర్ జనరేషన్ అనేది కొంతమంది పెట్టడం జరిగింది కానీ ప్రభుత్వము దానిపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. ఇప్పుడు మనం దానిని ఎరువులకొరకు తీసుకోవడం జరిగింది. దానికి సంబంధించిన స్టేట్‌వైడ్ కమిటీని వేయడం జరిగింది. దానికి చీఫ్ సెక్రటరీగారు అధ్యక్షులుగా వ్యవహరిస్తారు. ఆ కమిటీ అన్నీచర్చించిన మీదట నిర్దిష్టమైన గైడ్‌లైన్స్ ఫిక్స్‌చేసి, స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం జరుగుతుందని మనవి చేస్తున్నాను. విజయవాడకు సంబంధించి ఇదివరకే ఫైనలైజ్ అయింది. నెలలోపల ఆ యాక్టివిటీని ప్రారంభించడం జరుగుతుందని మనవిచేస్తున్నాను.

### సింగూర్ ప్రాజెక్టు నుండి అందోల్ నియోజకవర్గానికి నీటివిడుదల

74-

*1542-శ్రీ ఎం. రాజయ్య(ఆందోల్):- భారీ, మధ్యతరహా నీటిపారుదల శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలెపెదరా:

(అ) మెదక్‌జిల్లా అందోల్ నియోజకవర్గంలో 40,000 ఎకరాల భూమికి పారుదల చేయుటకుగాను సింగూర్ ప్రాజెక్టు నుండి 2 టి.ఎం.సి.ల నీటిని సరఫరా చేయుటకు ఏదైనా అవగాహన కలదా;

(ఆ) అయినచో, అందోల్ నియోజకవర్గానికి 2 టి.ఎం.సి.ల నీటిని సమకూర్చుటకు ఇప్పటివరకు తీసుకున్న చర్యలేమి?

భారీ మధ్యతరహా నీటిపారుదల శాఖామంత్రి (డా. కె. శివప్రసాదరావు):- (అ) సింగూరు ప్రాజెక్టునుండి మెదక్ జిల్లాలోని 40,000 ఎకరాల సాగుకోసం నీటిని సరఫరా చేసేందుకు ప్రస్తుతం ఎట్టి ప్రతిపాదనలేదు.

(ఆ) 31.10.1980 తేదీగల సాగునీరు, విద్యుచ్ఛక్తి (సాగునీరు-5) శాఖ ఎం.ఎస్. నెం. 455 జి.ఓ.ద్వారా, మెదక్ జిల్లాలోని 40,000 ఎకరాల ఆరుతడి ఖరీఫ్ పంటకు సాగునీటి సౌకర్యాలను కల్పించడానికై 2 టి.ఎం.సి.ల సింగూరు జలాలను వినియోగించుకోవడానికి ప్రభుత్వం మంజూరును ఇచ్చింది. జంటనగరాల మంచినీటి అవసరాలను తీర్చడానికి

ప్రాధాన్యతను ఇవ్వడమయింది. 6వ రేడియల్ గేట్ 11.10.90 తేదీన కొట్టుకుపోయింది. దరిమిలా 1991, మే నాటికి దీనిని మరమ్మతు చేయడమయింది. పూర్తి రిజర్వాయరు మట్టంవరకు నీటిని నిల్వచేయడానికి, గేట్లకు, మట్టి డ్యామ్‌కు కొన్ని అభివృద్ధిపనులను డ్యామ్ రివ్యూ ప్యానల్ సూచించింది. ఈ పనులు పూర్తి అయ్యాయి. గేట్లకు, మట్టి డ్యామ్‌కు డ్యామ్ రివ్యూ ప్యానల్ సూచించిన పరీక్షలు పూర్తిఅయిన పిదప, 1996–97లో పూర్తి రిజర్వాయరు మట్టంవరకు రిజర్వాయరును నింపాలని ప్రతిపాదించడమయింది. సింగూరు రిజర్వాయరు సామర్థ్యాన్ని పరిశీలించి, జంటనగరాల మంచినీటి అవసరాలను తీరిన తరువాత, సింగూరు ప్రాజెక్టు క్రింద 40,000 ఎకరాల ఆరుతడి పంటకు 2 టి.ఎం.సి.ల నీటిని అందించే ప్రతిపాదనను పరిశీలించవచ్చును. జంటనగరాలకు ప్రత్యామ్నాయ నీటిసరఫరా ఏర్పాట్లను చేసిన తరువాత మరమే ఈ విషయాన్ని తిరిగి పరిశీలించవచ్చును.

శ్రీ ఎం. రాజయ్య:– మంత్రిగారు ప్రస్తుతం నీరు ఇచ్చే ప్రపోజల్ లేదని అంటున్నారు. 2వ ప్రశ్నకు ఇచ్చిన జవాబులో అక్కడున్న ప్రజలకు కొంత ఆశ కల్పించారు. జి.ఓ. ఇస్యూ చేశారు. అప్పటినుండి ఇప్పటివరకు దానిని గురించి ఏమి ప్రపోజల్ తయారు చేయలేదు. ఎన్నో లక్షల ఎకరాల సారవంతమైన భూమి మునిగిపోయింది. అక్కడ నుండి ప్రజలను పరిసరప్రాంతాలలో రీహాబిలిటేట్ చేశారు. అక్కడున్న భూములు సారవంతమైన భూములు కానందువల్ల ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రభుత్వము దయచేసి జి.ఓ. ఇస్యూ చేశారు. ఇప్పటివరకు ఏ ఆలోచనా లేదు. ప్రతిసారి చెబుతున్నాను. కృష్ణా వాటర్ సిటీకి వస్తే అప్పుడు నీరు వ్యవసాయానికిస్తామని అంటున్నారు. శంకుస్థాపన జరిగింది. డ్రామా సంగతి తెలుసు. ఇప్పటివరకు ఏమీ జరగలేదు. మంత్రిగారు స్పెసిఫిక్‌గా నీరు ఎప్పుడు ఇస్తారో తెలియజేస్తే, ధన్యవాదాలు తెలియజేస్తాను.

11.00 ఉ.

డాక్టర్ కె. శివప్రసాదరావు:– 1980వ సంవత్సరములో 40వేల ఎకరాలకు ఆరుతడి పంటలకోసం 2 టిఎమ్‌సిలు కేటాయిస్తూ జి.వో ఇచ్చిన మాట వాస్తవమని గౌరవసభ్యులకు మీద్వారా మనవిచేస్తున్నాను. ఆ మేరకు సింగూరు డామ్‌లో హెడ్ రెగ్యులేటర్ దగ్గర 2 స్ల్యూయిస్‌లు ఏర్పాటుచేయడం అయింది. భవిష్యత్తులో ఇబ్బంది ఉంటుంది కాబట్టి, అయితే ఉన్నటువంటి వాటర్‌ను ఎలకేషన్ చేసిన ప్రకారం సిటీకి వాటర్ సప్లయి చేయడానికి ఇబ్బంది అవుతోంది. అందుకని ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసిన తరువాత ఈ 40వేల ఎకరాలకు ఆరుతడి పంటలకు నీరు ఇచ్చే అవకాశాన్ని పరిశీలిస్తామని మీద్వారా గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను.

Q.No. 1973

Mr. Speaker:- Postponed to tomorrow.

(Interruptions from Sri P. Janardhan Reddy and others)

Mr. Speaker:- I thought you all would talk...You can ask in detail tomorrow.

## పోలీసు మైత్రి క్యాంపులు

76-

*906-సర్వశ్రీ కె. సదాశివరెడ్డి(సంగారెడ్డి), జి. విజయరామారావు (గజ్వేల్), డి. వాసుదేవరావు(రామాయణ్‌పేట), ఇ. పెద్దిరెడ్డి(హుజూరాబాద్):- హోం శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) రాష్ట్రంలో పోలీసు మైత్రి క్యాంపులను నిర్వహించుటకు ఏద్కైనా ప్రతిపాదన కలదా;

(ఆ) ఐనచో అందుకు సంబంధించిన మార్గదర్శక సూత్రాలేవి?

హోమ్‌శాఖమంత్రి ( శ్రీ ఎ. మాధవరెడ్డి):- (అ) లేదండీ.

(ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ కె. సదాశివరెడ్డి:- మైత్రి కేంప్స్ ఏమైనా ఏర్పాటు చేస్తున్నారా అని మీద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- అటువంటివి ఏమీ లేదని సమాధానం చెప్పాను.

Q.No. 1593.

Mr. Speaker:- Q.No. 1593 is postponed to tomorrow at the request of the Member.

## రసాయనిక పరిశ్రమలలో భద్రతా యంత్రసాధనాల సరఫరా

78-

*2233-సర్వశ్రీ ఎ.ఎ. గఫూర్(కర్నూల్), జె. రంగారెడ్డి(మిర్యాలగూడ), కె. రాములు (ఇబ్రహీంపట్నం), సి.హెచ్. రాజారెడ్డి(జనగాం), ఎస్. వెంకట వీరయ్య (పాలేర్), బి. వెంకటేశ్వరరావు(మధిర):- కార్మిక, ఉపాధికల్పనా శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) హైదరాబాద్ సమీపంలోని నాచారం, మల్లేపల్లి, చర్లపల్లి, కుషాయిగూడ, కూకట్‌పల్లి, జీడిమెట్ల, పటాన్‌చెరువు, కాటేదాన్, రామచంద్రాపురం, బాలానగర్ మున్నగు పారిశ్రామిక ప్రాంతాలలో గల అనేక రసాయనిక పరిశ్రమల యాజమాన్యాలు పనివారలకు కనీస భద్రతా యంత్ర సాధనాలను సమకూర్చడంలో విఫలమయ్యాయను విషయం ప్రభుత్వమునకు విదితమేనా;

(ఆ) పనివారలకు భద్రతా యంత్రసాదనాలను సమకూర్చడంలో యాజమాన్యాల వైఫల్యం కారణంగా గత రెండు సంవత్సరాల కాలంలో సంభవించిన పనివారల మరణాల సంఖ్య ఎంతో ప్రభుత్వమునకు విదితమేనా;

(ఇ) పనివారలకు భద్రత ఉండేటట్లు ప్రమాదములో చిక్కుకున్న వారికి పరిహారం చెల్లించునట్లు చూడటానికి ప్రత్యేక ప్రయత్నాలు ఏవైనా చేశారా; అయినచో అందుకు సంబంధించిన వివరములెవ్వి?

కార్మిక, ఉపాధికల్పన శాఖమంత్రి (శ్రీ టి. శ్రీనివాసయాదవ్):– (అ) అవునండి. కొన్ని సంఘటనలు ప్రభుత్వ దృష్టికి వచ్చాయి.

(ఆ) అవునండి.

(ఇ) అవునండి. 1994, 1995 సంవత్సరాలలో స్వయం సంరక్షక సామగ్రి ఇవ్వనందున రసాయనిక పరిశ్రమలలో జరిగిన ప్రాణాంతక ప్రమాదాల వివరాలు – రంగారెడ్డిజిల్లాలో ఒకటి, మెదక్ జిల్లాలో మూడు.

శ్రీ ఎం. ఎ. గఫూర్:– ఇప్పుడు మంత్రిగారు వాస్తవ విషయాలు చెప్పడం లేదు. పత్రికలలో వచ్చింది. నాచారంలో ఒక ప్రమాదములో ఒక కార్మికుడు మృతి చెందాడు. అట్లాగే మల్లాపూర్ పారిశ్రామిక వాడలో ఒక ఏక్సిడెంట్ జరిగి ఒక కార్మికుడు చనిపోయాడు. ఈ ఏక్సిడెంట్స్ ఎందుకు జరిగింది అంటే అక్కడ రసాయనాల నుంచి మంటలు వచ్చి కార్మికుడు క్రింద పడిపోయాడు. పటాన్‌చెరువులో గేస్ లీక్ అయి 8 మంది హాస్పిటల్ పాలయితే ఒకరు చనిపోయారు. ఐ.డి.పి.ఎల్.లో ఒకరు చనిపోయారని పత్రికలలో వచ్చింది. ఈ రకంగా నగర పరిసరాలలో ఉండేటటువంటి ఈ చిన్నచిన్న పారిశ్రామిక వాడలలో రసాయనిక పరిశ్రమలు పెడుతున్నారు. ఈ పరిశ్రమల యాజమాన్యాలు అక్కడ ప్రికాషన్స్, సేఫ్టీ ఎక్విప్‌మెంట్ పెట్టకపోవడంవల్ల, వీటిని చూడవలసిన ఫ్యాక్టరీ ఇన్‌స్పెక్టరేట్ కాని అధికారులు కాని వీరితో కుమ్మక్కు కావడంవల్ల చాలా ప్రమాదాలు జరుగుతున్నాయి. కార్మికులు చనిపోతున్నారు. ఇప్పుడు ఈ రసాయనిక పరిశ్రమలలో ఈ రకంగా కార్మికులు ప్రమాదాలకు గురికాకుండా, ఏక్సిడెంట్స్ అయి చనిపోకుండా ఏక్సిడెంట్స్ జరగకుండా ప్రికాషన్స్ ఏమి తీసుకుంటున్నారు. చాలామంది చనిపోయారు. చనిపోయినటువంటి ఇన్సిడెంట్స్ కేవలం ఒకటి రెండు చెప్పారు. ఫ్యాక్ట్స్ అవి కాదు. తప్పుడు రిపోర్ట్స్ వ్రాయించి, హాస్పిటల్స్‌లో వ్రాయించి ఏక్సిడెంట్స్ కాకుండా వాటిని చూపిస్తున్నారు. వాటి మీద ఎంక్వయిరీ జరిపిస్తారా? చనిపోయిన కార్మికుల కుటుంబాలకు నష్టపరిహారం ఇప్పిస్తారా. లేదా? విధులు నిర్వహించకుండా యాజమాన్యాలతో కుమ్మక్కయిన లేబర్ లేదా ఈ ఫ్యాక్టరీ ఇన్‌స్పెక్టర్స్ మీద ఏమి చర్యలు తీసుకున్నారు, తీసుకోబోతున్నారు?

శ్రీ టి. శ్రీనివాసయాదవ్:– మరి గౌరవసభ్యులు చెప్పినట్లుగా రసాయనిక కర్మాగారాలలో స్వయం సంరక్షక సామగ్రి ఇవ్వనందున గతములోనే కాకుండా, గత మూడు నెలల నుంచి ఈ ఫ్యాక్టరీ ఇన్‌స్పెక్టర్స్‌ను అక్కడికి పంపించడం జరిగింది. అక్కడ వారి కోసం ప్రత్యేకంగా ఈ స్వయం సంరక్షక భద్రతకోసం అని చెప్పి ఈ భద్రత ఏర్పాట్లు చేయడం జరిగింది. మరి గౌరవసభ్యులు కొన్ని ఏక్సిడెంట్స్ జరిగాయని చెప్పడం జరిగింది. అవి మా దృష్టికి రాలేదు. నేను వాటిని పరిశీలించి తప్పకుండా సరయిన చర్యలు తీసుకుంటానని మనవిచేస్తున్నాను.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- ఎంక్వయిరీ చేయిస్తారా అని అడిగారు.

శ్రీ టి. శ్రీనివాసయాదవ్:- తప్పకుండా ఎంక్వయిరీ చేయిస్తాము.

(Interruptions)

Mr. Speaker:- If anything is there, you can go to the Chamber of the Minister for Labour and discuss with him. Minister for Labour, you discuss with them in the chamber.

(Interruptions)

I asked the Minister to call you to his chambers.

**FILING UP OF A.P.P.O. POSTS**

79-

1119-Q.-Sarvasri A.V. Satyanarayana (Palakol) and D. Raja Gopal (Achanta):- Will the Chief Minister be pleased to state:

(a) whether it is a fact that the vacancies of Assistant Public Prosecutors in the District Munsif Magistrate Courts in the State have not been filled up; and

(b) if so, the time by which the vacant posts of Assistant Public Prosecutors will be filled up?

Minister for Finance on behalf of Chief Minister (Sri P. Ashok Gajapathi Raju):- (a) Yes, Sir.

(b) A list has been received by the Government for issue of orders. At the time of issue of orders, certain Advocates have filed O.As. in the Andhra Pradesh Administrative Tribunal, challenging the list. The Andhra Pradesh Administrative Tribunal have passed interim orders that appointments cannot be made. Counter Affidavit has been filed in the Tribunal. As soon as the O.As. are finalised, the posts of Assistant Public Prosecutors will be filled-in the District Munsif Magistrate Courts.

శ్రీ అల్లు వెంకట సత్యనారాయణ:- ఈ అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ పోస్టులు చాలాచోట్ల ఖాళీగా ఉన్నాయి. ఆ పోస్టుల విషయములో మంత్రిగారు చెప్పినది సరిగా వినపడలేదు. ఒకసారి చెప్పమని కోరుతున్నాను. అలాగే ఖాళీలు ఉండడంవల్ల ఇతర చోట్ల నుంచి ఏమైనా కేసులు లేటు అవడం. జామీనులు కావాలంటే వీలుకావడం లేదు. ఎప్పటిలోగా పూర్తిచేస్తారని అడుగుతున్నాను.

Sri P. Ashok Gajapathi Raju:- The total number of Vacancies are about 30. For about 41 vacancies final selections have been made. There are additional vacancies. As on date, nine more got added. That takes it up to 50. We could not recruit because this matter is under litigation. In a way it is sub-justice. It has been posted for final hearing today. If the Court gives some decision, then we will be free to go ahead and complete the recruitment, Sir.

'రస్తా కుంటుబాయి' వద్ద చక్కెర కర్మాగారము

80–

*1195 – శ్రీ నిమ్మాక జయరాజు(నాగూరు):– ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) విజయనగరం జిల్లా, కురుపాం మండలం 'రస్తా కుంటుబాయి' వద్దగల చక్కెర కర్మాగారమును మూసివేసిన విషయం వాస్తవమేనా, ఐనచో, అందుకుగల కారణాలేమి;

(ఆ) సదరు కర్మాగారాన్ని తెరిచెదరా లేక ఇతర ప్రాంతానికి తరలించెదరా;

(ఇ) సదరు కర్మాగారాన్ని ఏర్పాటుచేయుటకు అయిన వ్యయం ఎంత?

గిరిజన సంక్షేమ శాఖమంత్రి (శ్రీ జి· నగేష్):– (అ) అవునండి· విజయనగరం జిల్లా, కురుపాం మండలంలోని 'రస్తా కుంటుబాయి' వద్ద ఖండసారి చక్కెర ఫ్యాక్టరీని 1977 సంవత్సరంలో అప్పటి గిరిజనాభివృద్ధి ఏజెన్సీ ప్రారంభించింది· ఈ ఫ్యాక్టరీకి చుట్టు ప్రక్కల వున్న గిరిజన నివాస ప్రాంతాలనుండి ముడిసామాగ్రి అంటే చెరకు లభ్యం కాక పోవడంవల్ల, ఇది మూత పడింది·

(ఆ) లేదండి·

(ఇ) 1977లో రూ·14·89 లక్షలను ఖర్చు చేయడం జరిగింది·

11·10 ఉ· శ్రీ నిమ్మాక జయరాజు:– అధ్యక్షా, రస్తా కుంటుబాయి వద్ద గల చక్కెర కర్మాగారం చాలా కాలంనుంచి మూతపడి ఉంది· కేవలం చుట్టుప్రక్కల వున్న గిరిజన ప్రాంతాలనుండి చెరకు పంట లభ్యంకాకపోవడంవల్ల ఆ ఫ్యాక్టరీ మూతపడిందని మంత్రిగారు సమాధానం చెప్పారు· పల్లపు ప్రాంతాలనుంచి చెరకును సరఫరాచేస్తే మళ్ళీ ఆ ఫ్యాక్టరీని తెరుస్తారా అని మంత్రిగారిని అడుగుతున్నాను· ఇక దానికి రు·14·89 లక్షలు ఖర్చు చేయడం జరిగిందని చెప్పారు· గిరిజనుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని, గిరిజన ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలనీ, వారికి ఉపాధి కల్పించాలన్న ఉద్దేశంతో ఆ ఫ్యాక్టరీని స్థాపించడం జరిగింది· అది కేవలం ఒక సంవత్సరంపాటు రన్ అయి

మూతపడడం జరిగింది. ఆ ఫ్యాక్టరీని పున: ప్రారంభించడానికి ప్రభుత్వం ఏమైన ప్రత్యేక చర్యలు తీసుకోదలచుకొందా?

శ్రీ జి. నగేష్:– అధ్యక్షా, 1977లో ఆ ఫ్యాక్టరీ ప్రారంభించబడింది. ప్లెయిన్ ఏరియాస్‌నుంచి చెరకును సరఫరాచేస్తే ఆ ఫ్యాక్టరీని పున: ప్రారంభిస్తారా అని గౌరవ సభ్యులు అడిగారు. గిరిజన ప్రాంతాలలో చెరకు పంట అభివృద్ధికోసం 1979–80 సంవత్సరాలలో 5 లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్స్‌ను కూడా చేపట్టడం జరిగింది. వారు చెప్పిన సలహాగురించి ఆలోచించడం జరుగుతుందని మనవిచేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:– క్వశ్చన్‌అవర్ పూర్తి అయిపోయింది. పోస్ట్‌పోన్డ్ క్వశ్చన్ నెం. 551.

## సెట్విన్‌లో ఆర్థిక సంక్షోభం

54–

*551–(ఎ)–సర్వశ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్(చాంద్రాయణగుట్ట), మహమ్మద్ ముమ్‌తాజ్‌ఖాన్ (యాకుత్‌పురా):– హోంశాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) సెట్విన్‌లో తీవ్ర ఆర్థిక సంక్షోభం ఉన్న విషయం వాస్తవమేనా;

(ఆ) నిధులకొరత కారణంగా సుమారు 27 ట్రేడులను మూసివేసిన విషయం కూడా వాస్తవమేనా;

(ఇ) అయినచో, ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచడానికి ట్రేడుల పునరుద్ధరణకు తీసికొన్న చర్యలేవి?

హోం, స్వయం ఉపాధికల్పనా పథకాల శాఖమంత్రి (శ్రీ ఎ. మాధవరెడ్డి):–(అ) అవునండీ. మునుపటి, సెట్విన్ ఛెయిర్‌మన్, మేనేజింగ్ డైరెక్టరు ప్రభుత్వం ఆమోదించిన సిబ్బందికంటే అధిక సంఖ్యలో ఉద్యోగులను నియమించడంవల్ల సెట్విన్ సంస్థలో ఆర్థిక సంక్షోభం ఏర్పడింది.

(ఆ) లేదండీ. అభ్యర్థులు తగినంతగా ఆసక్తిని కనబరచలేనందున కేవలం 24 ట్రేడ్‌లను మూసివేయడం జరిగింది.

(ఇ) ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచి, శిక్షణా కార్యక్రమాలు స్వయంభరణ శక్తి కలిగి వుండేటట్లు రూపొందించడానికి ఈ క్రింది చర్యలను చేపట్టడమయింది.

(I) శిక్షణా యూనిట్లను, స్వయం సమృద్ధమైనవిగా రూపొందించే నిమిత్తం సెట్విన్ సంస్థలో శిక్షణ గరపినందుకై ఫీజులను వసూలు చేసే విధానాన్ని ప్రవేశపెట్టడం జరిగింది.

(II) తక్కువ ఫీజులతో కంప్యూటర్ ఎడ్యుకేషన్‌లో అడ్వాన్సు కోర్సులలో శిక్షణ గరపడానికి సెట్విన్ సంస్థకు బ్రాంచిగా ఉన్న సింకో 18 ప్రయివేటు కంప్యూటర్ శిక్షణా సంస్థలను తన అనుబంధ సంస్థలుగా నియమించేందుకు అనుమతించింది. ఇట్టి

నియామకపు ఏర్పాటు మూలంగా శిక్షణ పొందే అభ్యర్థులద్వారా ఆ సంస్థలు వసూలు చేస్తున్న ఫీజులనుండి సింకోకు 25 శాతం ప్రైకం అందుతున్నది.

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:- స్పీకర్ సర్, హోం మినిస్టర్‌గారి సమాధానంలో ఫైనాన్షియల్ క్రైసిస్ ఉందా అని అడిగితే 'యస్' అని చెప్పారు. మరోవైపు due to appointments of staff over and above approved by the Government అన్నారు. అప్రూవ్డ్ బై ది గవర్నమెంట్ అంటే ఎక్కువ స్టాఫ్ ఎట్లా అవుతుంది? గవర్నమెంట్ ఎప్రూవల్ తీసుకొన్నాకే ఎపాయింట్ చేశారుకదా? 70 పర్సెంట్ స్టాఫ్‌ను 18, 20 సంవత్సరాల నుంచి పనిచేస్తున్న స్టాఫ్‌ను ఇప్పుడు ఫైనాన్షియల్ క్రైసిస్ వుందని తీసివేశారు. అన్ని ట్రైనింగ్ సెంటర్స్‌నూ క్లోజ్ చేశారు. ట్రైనింగ్ సెంటర్స్‌ను క్లోజ్ చేశారా అని అడిగితే 'నో' అని సమాధానమిచ్చి మరోవైపు ఓన్లీ 24 ట్రేడ్స్ క్లోజ్ అయ్యాయని చెప్పారు. 'ఓన్లీ 24' అంటే అర్థం ఏమిటి? 24 ట్రేడ్స్‌ను క్లోజ్ చేస్తే 'ఓన్లీ' అవుతుందా? స్టాఫ్‌ను గవర్నమెంట్ అప్రూవ్ చేశాకే అపాయింట్ చేశారు, ట్రేడ్స్ ఉన్నాయి కాబట్టి గవర్నమెంట్ ఆనాడు ఎప్రూవ్ చేసింది...

మిస్టర్ స్పీకర్:- ప్రశ్న వేయండి...

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:- ఇందులో చాలా క్రైసిస్ ఉంది. నేను పాయింట్ టు పాయింట్ చెపుతున్నాను. They told something about the training programmes. సెట్విన్‌కు మీరు 1994-95లో, 1995-96లోఎంత బడ్జెట్‌ను కేటాయించారు? అక్కడ ఛైర్మన్ ఉన్నారా? ఎం.డి. ఉన్నారా? ట్రైయినింగ్ జరుగుతోందా?....

మిస్టర్ స్పీకర్:- క్వశ్చన్ వేయండి...

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:- సెకండ్ సప్లిమెంటరీకి అవకాశం లేదు. కాబట్టి డిటెయిల్‌గా అడుగుతున్నాను. డాక్టర్ చెన్నారెడ్డిగారి హయాములో సెట్విన్‌ను ప్రారంభించారు. సెట్విన్‌లో ఫైనాన్షియల్ క్రైసిస్ ఉందా అంటే 'యస్' అని సమాధానమిచ్చారు. కాని మీరు ఏం చర్యలు తీసుకొంటారు? స్టాఫ్‌ను గవర్నమెంట్ అప్రూవల్‌తోనే నియిమించినప్పుడు ఎందుకు తీసివేశారు? సెట్విన్ సంస్థలో 27 ట్రేడ్స్ క్లోజ్ చేశారా అంటే 'నో' అని సమాధానం ఇచ్చి వెంటనే ఓన్లీ 24 ట్రేడ్స్‌ను క్లోజ్ చేశామన్నారు. ఏమిటిది? డాక్టర్ చెన్నారెడ్డిగారు చీఫ్ మినిస్టర్‌గా వున్నప్పుడు ఓల్డ్‌సిటీవారికొరకు దీనిని ఏర్పాటుచేశారు. అలాంటప్పుడు తెలుగుదేశం ప్రభుత్వం వచ్చి ఒకవైపు 'ప్రజల వద్దకు పాలన' అంటూ ఏమేమో ప్రోగ్రామ్స్ ఏర్పాటుచేస్తూ ఇట్లా ముఖ్యమైన సెట్విన్ సంస్థన్ క్లోజ్ చేయడం ఏమిటి? సెట్విన్ సంస్థ ఎంతో బాగుందని గుజరాత్‌నుంచి, మహారాష్ట్రనుంచి వచ్చిన అధికారులు సెట్విన్‌ను చూసి మెచ్చుకొని వారి రాష్ట్రాలలోకూడా ఇలాంటి సంస్థలను ఏర్పాటు చేస్తామని చెప్పారు. అలాంటప్పుడు మీరు వున్నదానినే క్లోజ్ చేస్తామంటున్నారు.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- గౌరవసభ్యులు ఎంప్లాయీస్ గురించి అడిగారు, వివరాలు చెపుతాను. ఆ రోజున కేడర్ స్ట్రెంత్ 105, అదే విధంగా ఇండస్ట్రీస్ డిపార్ట్‌మెంట్‌నుంచి వచ్చినవారు 120 మంది. అంటే మొదట్లో మొత్తం సంఖ్య 385 మాత్రమే. తదుపరి

1983లో మరో 164 మందిని రిక్రూట్ చేయడంవల్ల, అదేవిధంగా 1985లో మరో 30 మందిని రిక్రూట్ చేయడంవల్ల మొత్తం సంఖ్య 499కు పెరిగింది. తరువాత 1991–92 వరకు మరో 293 మందిని అపాయింట్ చేయగా మొత్తం సంఖ్య 792కు పెరిగింది. అందులో రిటైర్ అయినవారు, రిట్రెంచ్ కాబడినవారు 299 మంది పోతే ప్రస్తుతం 493 మంది ఉన్నారు. అందులో ఫుల్ స్కేల్ ఉన్నవారు 196 మంది, ఇండస్ట్రీస్ డిపార్ట్మెంట్ నుంచి డిప్యుటేషన్పై పనిచేస్తున్నవారు 85 మంది, 75 పర్సెంటు స్కేలు వున్న ఎంప్లాయీస్ 66, కన్సాలిడేటెడ్ పే ఎంప్లాయీస్ 121, పార్ట్‌టైం ఎంప్లాయీస్ 25 మంది. అయితే అసలు కేడర్ స్ట్రెంత్ 185 అయితే ఈ రోజు స్కేల్‌లో వున్న ఎంప్లాయీస్ 308 మంది. అదే విధంగా ఫండ్స్ పొజిషన్ చూస్తే ఇప్పటివరకూ గ్రాంట్–ఇన్–ఎయిడ్ క్రింద 12 కోట్ల 8 లక్షల 56వేల రూపాయలు ఇవ్వడం జరిగింది. అదేవిధంగా గ్రాంట్–ఇన్–ఎయిడ్ నాన్–ప్లాన్ క్రింద 3 కోట్ల 83 లక్షల 52 వేలు ఇవ్వడం జరిగింది. అట్లాగే మార్జిన్‌మనీ క్రింద 4 కోట్ల 28 లక్షల 60వేలు ఇవ్వడం జరిగింది. అంటే ఇప్పటివరకూ టోటల్‌గా 25కోట్ల 20 లక్షల 68వేలు ఇవ్వడం జరిగింది.

11.20 ఉ. అదేకాకుండా 1994–95 సంవత్సరానికి వస్తే రు.1,47,50,000 ఇచ్చాము. 1995–96 సంవత్సరంలో రు.41 లక్షలు ఇచ్చాము. ఈ విధంగా పరిస్థితి చూస్తే వాస్తవంగా 24 ట్రేడ్స్ మాత్రమే క్లోజ్ చేశాము. సర్‌ప్లస్ స్టాఫ్ ఉంది. మార్జిన్ మనీ బెనిఫిషియరీస్‌కి ఇవ్వలేకుండా, జీతాలకే ఇచ్చే పరిస్థితి ఉంది. కోట్లరూపాయలు ఇచ్చినా ఈ పరిస్థితి ఉంది. "సింఫోకి" ఇచ్చి కొన్ని ట్రేడ్స్‌ని ఐడెంటిఫై చేసి, కొందరికి ఆథరైజ్ చేసి ఇవ్వడం జరుగుతుంది. 25 శాతం వారికి బెనిఫిషియరీస్‌కి ట్రైనింగ్ ఇచ్చేందుకు చర్యలను తీసుకుంటున్నాము.

శ్రీ సి. కృష్ణయాదవ్:– అధ్యక్షా, ఈ సెట్విన్ సంస్థద్వారా ట్రెయినింగ్ ఇచ్చి లోన్స్ ఇచ్చారు. లోన్ రికవరీకి ఏమైనా చర్యలు తీసుకున్నారా? ఈ సంస్థలో సుమారు 26మంది లేడీస్ ఉన్నారు. వారంతా కూడా ఈ రోజు వెనక్కిపోయే పరిస్థితి వచ్చింది. అక్కడ పని చేసే ఉద్యోగులకు ఉద్యోగ భద్రత ఉండాలి. 15 సంవత్సరాల నుంచి వారు అక్కడ పని చేస్తున్నట్లు చెబుతున్నారు. అక్కడ నుంచి తొలగిస్తే వారంతా ఎక్కడికి పోవాలనేది ఉంది. మంత్రిగారు ఆలోచించాలి.

శ్రీమతి కె. ప్రతిభా భారతి(ఎచ్చెర్ల) :– అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు మహిళలకు ఎన్నో చెయ్యాలనే ఉద్దేశంతో ఉన్నట్లు చెబుతున్నారు. చౌకధరల దుకాణాలు లేడీస్‌కు ఇస్తామన్నారు. జాబ్స్‌లో 30శాతం లేడీస్‌కి రిజర్వేషన్ ఉందంటున్నారు. 33 1/2శాతం పొలిటికల్ రిజర్వేషన్ అన్నారు. హోంమంత్రిగారు 24 ట్రేడ్స్‌ని క్లోజ్ చేశామనడం ఎంత వరకు సమంజసం? పాత నగరానికి సంబంధించి ఈ సెట్విన్ ప్రధానంగా ఉంది. అక్కడ చాలా మంది ముస్లిం మైనారిటీ మహిళలున్నారు. జాబ్స్ లేకుండా వారంతా రోడ్లమీద ఉన్నారు. 30 శాతం వుమెన్ రిజర్వేషన్ ఉంది. జాబ్ లేకుండా ఉన్న వారందరికీ తిరిగి ఉద్యోగాలు ఇచ్చే అవసరం ఉంది. జీతాలకే పోతోంది అంటే అదనంగా డబ్బు ఇచ్చి జీతాలే కాకుండా కార్యక్రమాలు కూడా అమలు చెయ్యండి. 24 ట్రేడ్స్ క్లోజ్ చెయ్యకండి. మహిళలు ఇన్‌వాల్వ్ అయి ఉన్నారు. ముస్లిమ్ మైనారిటీవారు ఆర్థికంగా వారిని బాగుచేసే బాధ్యత ప్రతి ప్రభుత్వానికి ఉంది. 24 ట్రేడ్స్‌ని తిరిగి ఓపెన్ చెయ్యాలి. వారందరికీ ఉద్యోగాలివ్వాలి.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– అధ్యక్షా, సెట్విన్‌ను చెన్నారెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉండగా, పాతనగరం వెనుకబడింది. మైనారిటీస్ చాలామంది ఉన్నారనే ఉద్దేశంతో ఏర్పాటు చేశారు. ఇప్పుడు 24 ట్రేడ్స్‌ను మూసివేశారు. సెల్ఫ్ ఎంప్లాయిమెంట్‌కోసం ట్రైనింగ్ ఇచ్చి, వారిని బయటకు పంపాలనే ఉద్దేశంతో ఈ సెంటర్స్ ఏర్పాటుచేశారు. 24 ట్రేడ్స్‌ని తీసి వేయడం వల్ల ట్రెయినింగ్ ఇచ్చేవారిని తీసేస్తున్నారు. ట్రెయినింగ్ తీసుకునేందుకు ఎవరూ రానే రారు. సెట్విన్‌లో మహిళలకు ఎక్కువ అవకాశం ఉంది. ఈ 24 ట్రేడ్స్‌లో మహిళలు ఎక్కువగా పనిచేసేవారు. ప్రతిభా భారతిగారు చెప్పారు. అవి దృష్టిలో పెట్టుకుని 24 ట్రేడ్స్ మూసేయకుండా, తిరిగి తెరిపించే ఏర్పాటు చేస్తారా? ఎక్సెస్ స్టాఫ్ అన్నారు. 300మందిని కూడా తీసివేసే ఉద్దేశం ఉంది. ఇప్పుడు పనిచేస్తున్న వారిని తియ్యకుండా, అదనంగా డబ్బు కేటాయించి, 24 ట్రేడ్స్ రన్ చేసే ఆలోచన ఉందా?

శ్రీ ఎ. మాధవరెడ్డి:– అధ్యక్షా, కృష్ణయాదవ్‌గారు, ప్రతిభా భారతిగారు, జనార్ధన్‌రెడ్డిగారు కొన్ని ప్రశ్నలు వేశారు. ముఖ్యంగా ఎంతమందికి లోన్స్ ఇచ్చారు, రికవరీ ఎంత అన్నారు. ఇప్పటివరకు రు.2,38,00,000 సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ క్రింద మార్జిన్ మనీ ఇచ్చాము. రికవరీ రు.48,16,000 ఉంది. రు.1,89,84,000 ఇంకా బాకీ ఉంది. 24 ట్రేడ్స్‌ని క్లోజ్ చెయ్యడం జరిగింది. 20 ట్రేడ్స్ ఈ రోజు నడుపుతున్నాము. ఆ క్లోజ్ చేసిన ట్రేడ్స్ కూడా మా ప్రభుత్వంలో క్లోజ్ చెయ్యలేదు. జనార్ధన్‌రెడ్డిగారు మంత్రిగా ఉండగా వారి ప్రభుత్వంలో క్లోజ్ చేశారు.

శ్రీమతి కె. ప్రతిభా భారతి:– మీరు ఓపెన్ చేస్తే పేరు తెచ్చుకుంటారు కదా?

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– క్లోజ్ చెయ్యడం వలనే మేము ఇక్కడికి వచ్చాము. మీరు తెరిపించండి. లేకపోతే మళ్లీ ఇటే వస్తారు.

## UNLAWFUL CUTTING OF STONES IN GUNADALA

68-

*1950-Q-Sri K. Subbaraju (Vijayawada West):- Will the Chief Minister be pleased to state:

(a) whether it is a fact that private individuals are un-lawfully making money by cutting stones from the hills in Gunadala and other areas of Vijayawada; and

(b) if so, the steps taken to check the same?

Dr. K. Siva Prasada Rao:- (a) No, Sir.

(b) Does not arise.

శ్రీ కె. సుబ్బరాజు:– అధ్యక్షా, మంత్రిగారు సమాధానంలో లేదు. ఉత్పన్నం కాదు అన్నారు. ఇది పూర్తిగా అవాస్తవమైన విషయంగా నేను మనవి చేస్తున్నాను. ఈ సమాధానం చాలా ఆశ్చర్యకరంగా ఉంది. గత 10 సంవత్సరాల కాలంలో విజయవాడ వద్ద గుణదల ఇంకా అనేక ప్రాంతాలు ఇందులో ఉన్నాయి. ఈనాడు కొండలు కరిగిపోతున్నాయి. ఆ ప్రాంతంలో ఇళ్ళు కూడా వచ్చాయి. కొందరు ప్రయివేటు వ్యక్తులు ఈ కొండలను కొట్టి కోట్లాది రూపాయలు స్వాహా చేస్తున్న విషయం బహిరంగమైన సత్యం. ఒక సామెత ఉంది. 'రాజుల సొమ్ము రాళ్ళ పాలు' అంటారు. కానీ విజయవాడలో రాళ్ళ సొమ్ము రాబందుల పాలు అని మనవిచేస్తున్నాను. 26.12.81న ఒక యాక్సిడెంట్ జరిగింది. కొంప కూలిపోయి ఆరుగురు చనిపోయారు. అక్కడ గల మండల రెవెన్యూ అధికారి కానీ, మైనింగ్ డిపార్ట్‌మెంట్‌వారుకానీ దీంతో కొండలు కొట్టడానికి వీలులేదని నిషేధం పెట్టారు, నిషేధాన్ని ఉల్లంఘించి, పర్మిషన్ తెచ్చుకున్నారు. కొందరు వ్యక్తుల సొసైటీల పేరుతో, కాంట్రాక్టు లేబర్ పేరుతో లక్షలు, కోట్ల రూపాయలు వసూలు చేస్తున్నారు. రికార్డ్ చూస్తే కేవలం నెలకు రు.2000 మాత్రమే లీజు కడుతున్నారు. రోజుకు కొన్ని వేల రూపాయలు విలువగల రబ్బిష్ బయటకు వస్తుంది. బహిరంగంగా దోపిడీ జరుగుతోంది. 1994తో లీజు టైం అయిపోయింది. లీజు ఇచ్చే అవకాశం లేదని అక్కడి కలెక్టరుకూడా వాటర్ రిజర్వాయర్ కట్టాలనే పేరుతో ఇవ్వడానికి లేదు అన్నారు. కానీ పలుకుబడి ఉపయోగించి 1994 డిసెంబరులో టెంపరరీ పర్మిట్ పేరుతో వచ్చారు. ఆ తరువాత కూడా తీవ్రంగా ఆ పని కొనసాగిస్తూనే ఉన్నారు. ఇది చాలా దారుణమైనది. చనిపోయిన వ్యక్తుల పేరుతో లీజు కొనసాగుతున్న పరిస్థితి ఉంది. కనుక వీటిని దృష్టిలో పెట్టుకుని తీవ్రమైన విషయంగా భావించి, చర్య తీసుకోవాలి. మొత్తం కుంభకోణాన్ని....

మిస్టర్ స్పీకర్:– క్వశ్చన్‌పై సప్లిమెంటరీ అడగాలి కానీ స్పీచ్ ఇస్తే ఎట్లా? ముగించండి.

శ్రీ పి. నాగేశ్వరరావు:– రుజువు చేస్తాము, హౌస్ కమిటీ వెయ్యమని అంటున్నారు.

శ్రీ కె. సుబ్బరాజు:– రేషన్ కార్డులు, బస్సులు ఏవి అడిగినా డబ్బులేని పరిస్థితి ఉంది. గవర్నమెంటు డబ్బు కోట్లాది రూపాయలు దుర్వినియోగం అవుతోంది. దీనిని అదుపు చేయాలి. హౌస్ కమిటీ వేస్తే ఖచ్చితంగా అక్కడి పరిస్థితులు తెలుస్తాయి. దుర్వినియోగం జరగకుండా ఉపయోగపడుతుంది.

డా. కె. శివప్రసాదరావు:– గుణదల రాళ్ళగనులలో జాతీయ క్వారీ ఆర్గనైజేషన్ లేబర్ కాంట్రాక్టు వర్కర్స్ పేరుతో లీజుకు ఇవ్వడం జరిగింది. 1981లో అక్కడి గని కూలి
11.30 ఆరుగురు చనిపోయిన మాట వాస్తవం. లీజుకి ఇవ్వడానికి వీలు లేదని గనుల
ఉ. శాఖ అంటే వెంకటరామ అనే వ్యక్తి కోర్టుకి వెళ్ళారు. కోర్టు నుంచి పర్మిషన్ తెచ్చి, గనులశాఖ ఆధ్వర్యంలో క్వారీచేస్తున్న మాట నిజమే. 1994వరకు కూడా కూలి పోయిన గని కాకుండా, వేరే దానిని లీజుకి తీసుకున్నారు. దానిద్వారా పర్మిట్ రూపంలో 5 సంవత్సరాలలో రు.1,69,000 ఆదాయం వచ్చింది. అనధికారికంగా గనులు త్రవ్వుతున్నట్లు గౌరవసభ్యులు చెబుతున్నారు. వీటిని అరికట్టడానికి గనులశాఖ అధికారిని ఏర్పాటు చేసి, ఎలాంటి ఇలిసిట్ ట్రాన్స్‌పోర్టేషన్ జరగకుండా, అరికట్టడానికి ప్రయత్నం

చేస్తున్నాము. గౌరవసభ్యులు ప్రత్యేకంగా తమ దృష్టికి ఏదయినా వస్తే, మాకు తెలియ చేస్తే, అక్రమ క్వారీని అరికట్టే ప్రయత్నం చేస్తాము. టెంపరరీ పర్మిట్స్ ఇవ్వడానికి లేదని గనులశాఖాపరంగా ఆదేశాలు ఇచ్చాము.

శ్రీమతి వి. రత్నకుమారి(విజయవాడ–తూర్పు):– అధ్యక్షా, లైసెన్సులు ఏ సంవత్సరంలో ఇచ్చారో మాకు చెప్పాలి. 1984లో రెడ్ హ్యాండెడ్‌గా కృష్ణాజిల్లా కలెక్టరు, అన్‌లైసెన్స్ క్వారీ జరుగుతున్నది పట్టుకున్నట్లు, అనాథరైజ్డ్‌గా జరుగుతోందని పత్రికా ప్రకటన ఇచ్చారు. గత 5 సంవత్సరాలలో – కాంగ్రెస్ గవర్నమెంట్‌లోనే నేను చాలాసార్లు చెప్పాను. రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్న దానికి ఫొటోలతో సహా ఇచ్చినా, చర్య ఏమీ లేదు. ఆ తరువాత కోఆపరేటివ్ సొసైటీ పెట్టి లీగలైజ్ చేసి నడుపుతున్నారు. అక్కడకు అఫిషియల్స్ వెళ్ళి, ఈ విధంగా అనాథరైజ్డ్‌గా చేస్తున్నారు అని పట్టుకోడానికి వెళ్ళే పరిస్థితి కూడా లేదు. 1984లో పేపర్‌లో వేస్తే, బహిరంగంగా అక్కడ ఏ పార్టీ నాయకుడు క్వారీ చేస్తున్నారో – వాళ్ళు ఎ.డి. వెడితే మ్యాన్‌హాండ్లింగ్ చేసిన సంఘటన ఉంది. మేము ఎ.డి.ని. ఏదయినా అడిగితే, మేము అక్కడకు వెళ్ళము, మాకు భయం, మా ఆఫీసు మీద దాడిచేసి, ఏం చేస్తారో మాకే అర్థం కాని పరిస్థితి ఉంది. అని అంటున్నారు. కోఆపరేటివ్ సొసైటీని ఇప్పుడు ఫార్మ్ చేశారు. 1984లోనే పట్టుకుంటే, అప్పటి నుంచి గవర్నమెంట్ తీసుకున్న చర్యలేమిటి?

డా. కె. శివప్రసాదరావు:– కృష్ణాజిల్లా కలెక్టరు 1976వ సంవత్సరంలో 6.47 ఎకరాలకు జాతీయ లేబర్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్‌కి క్వారీ లీజుని మంజూరు చేశారు. అప్పటి నుంచి వివిధ రూపాలలో ఇది కంటిన్యూ అవుతోంది. 1989 నుంచి 1994 వరకు కాంట్రాక్టులు జరిగాయి. 1994లో రెన్యువల్‌కి కాకుండా ఫ్రెష్‌గా అప్లికేషన్ పెట్టారు. దానిని హడ్కో మునిసిపల్ కార్పొరేషన్, రెవెన్యూ డిపార్ట్‌మెంట్‌లకు పంపాము. ఆ ప్రాసెసింగ్ ఉంది. ఇది ఉండగా టెంపరరీగా పర్మిట్‌ద్వారా చేస్తున్నారు. కొంతవరకు చేశారు. ఇది ప్రభుత్వం దృష్టికి వస్తే, ఉన్నతాధికారులు టెంపరరీగా చెయ్యడానికి వీలు లేదని క్రింద అధికారులు ఆదేశాలు ఇచ్చారు. గౌరవసభ్యులు స్పెసిఫిక్‌గా ఏదయినా మా దృష్టికి తెస్తే, అరికట్టే చర్య తీసుకుంటాము.

శ్రీమతి వి. రత్నకుమారి:– మెటీరియల్ ఇస్తాను.

మిస్టర్ స్పీకర్:– నాకు పిటిషన్ ఇవ్వండి.

శ్రీ పి. నాగేశ్వరరావు:– అధ్యక్షా, విజయవాడ పరిసర ప్రాంతాలలో ముఖ్యంగా గుణదల వద్ద అక్రమ త్రవ్వకాలు జరుగుతున్నాయి. అక్కడ నేను కూడా 1978లో స్టూడెంట్‌గా ఉన్నాను. ఇప్పుడు అక్కడ కొండలు లేవు. పిండి అవుతున్నాయి. సొసైటీవారు తీసుకున్నారు. అక్రమంగా త్రవ్వకాలు జరుగుతున్నాయి. గవర్నమెంటుకి రావలసిన రెవెన్యూ రావడం లేదు. మధ్యదళారులు కోట్లాది రూపాయలు భోంచేస్తున్నారు. సభాసంఘం వెయ్యండి. రుజువు చేస్తాము. విజయవాడ అంతా ఉంది. ప్రత్యేకించి గుణదలలో జరుగుతోంది. సభా కమిటీ వెయ్యండి. లేదా మనం వెడదాం. గవర్నమెంటుకి ఆదాయం రావలసింది రానివ్వకుండా ఇల్లీగల్‌గా చేస్తున్నారు. వాటిని ఆపడానికి, సరైన చర్య తీసుకోడానికి సూచన చేస్తున్నాము. ముందుకు రావాలి. ఎందుకు దాచడం?

డా. కె. శివప్రసాదరావు:– మైన్స్ డిపార్ట్‌మెంట్‌లో అక్రమ త్రవ్వకాలకు, ఇలిసిట్ ట్రాన్స్‌పోర్టేషన్‌కి అనుమతించే ప్రసక్తే లేదు.

శ్రీ పి. నాగేశ్వరరావు:– రంగురాళ్ళ, ముగ్గురాళ్ళ త్రవ్వకాలు జరుగుతూనే ఉన్నాయి. సారీ ఫర్ ది ఇంటరప్షన్. మంత్రిగారు ఆ మాట చెబుతూనే ఉన్నారు. రంగురాళ్ళ, ముగ్గురాళ్ళ, బెరైటీస్ త్రవ్వకాలు జరుగుతూనే ఉన్నాయి. ఈ సభలోనే అనేకసార్లు చర్చించాము. అనుమానమేమీ లేదు. ఇదే చెబుతున్నారు. చట్టబద్ధంగా ఏం చెప్పాలో అదే చెబుతున్నారు. ఎవరయినా చెబుతారు. కానీ వాస్తవ పరిస్థితి వేరు. అక్రమ క్వారీ విషయంలో ప్రూవ్ చేస్తాము. గవర్నమెంటుకి ఆదాయం వస్తుంది. దయచేసి సభా సంఘాన్ని వెయ్యండి. ఇదంతా ఎందుకు? టైం సేవ్ అవుతుంది. కాంగ్రెస్‌వారు అడిగారు. అందరూ అడుగుతున్నారు. హౌస్ కమిటీ వెయ్యండి.

డా. కె. శివప్రసాదరావు:– ప్రభుత్వానికి ఆదాయం వచ్చేదయితే సంతోషంగా తీసుకుంటాము. గనులరూపంగా వచ్చే ఆదాయం అంటే వారి సూచనలు తప్పకుండా ఆచరిస్తాము. అక్కడ లా అండ్ ఆర్డర్ ప్రాబ్లమ్ ఉందన్నారు.

(ఇంటరప్షన్స్)

చెప్పేది వినండి.

శ్రీ పి. నాగేశ్వరరావు:– ఆరుగురు వ్యక్తులు చనిపోయారు. రత్నకుమారిగారు చెప్పారు. అక్కడికి వెడితే కాళ్ళు చేతులు విరగగొట్టే పరిస్థితి ఉంది.

డా. కె. శివప్రసాదరావు:– లా అండ్ ఆర్డర్ ప్రాబ్లమ్ కానీ, ఇలిసిట్ ట్రాన్స్‌పోర్ట్ కానీ ఇలిసిట్ క్వారియింగ్ కానీ అరికట్టడానికి పోలీసు అధికారులతో, గనులశాఖ అధికారులతో కమిటీ వేసి అరికడతాము. రంగురాళ్ళు అన్నారు. దానికి ఫ్లోర్ లీడర్స్ కమిటీ ఉంది.

మిస్టర్ స్పీకర్:– ఇది సంబంధం కాదు.

డా. కె. శివప్రసాదరావు:– ఫ్లోర్‌లీడర్స్ కమిటీ ఉంది కనుక ఇలిసిట్ క్వారీ కూడా వెరిఫికేషన్ చెయ్యవచ్చు. సలహాలు ఇవ్వవచ్చును.

శ్రీ పి. నాగేశ్వరరావు:– హౌస్ కమిటీ వేస్తే తప్పుకాదు.

డా. కె. శివప్రసాదరావు:– ఫ్లోర్ లీడర్స్ ఆధ్వర్యంలో రంగురాళ్ళకు సంబంధించి కమిటీ ఉంది.

శ్రీ పి. నాగేశ్వరరావు:– ఈ కమిటీ ఫంక్షనింగ్‌లో లేదు. మీట్ కావడం లేదు. దానికి ఈ బాధ్యత పెట్టవద్దు. మేము అంగీకరించము.

డా. కె. శివప్రసాదరావు:– ప్రభుత్వపరంగా జి.వో. ద్వారా ఫ్లోర్ లీడర్స్ ఆధ్వర్యంలో వేశారు. ఆ పరిధికి దీనిని కూడా తీసుకువెడతాము.

శ్రీ పి. నాగేశ్వరరావు:- అది ఫంక్షన్ కావడం లేదు.

మిస్టర్ స్పీకర్:- అయ్యేట్లు చేద్దాము.

శ్రీ పి. నాగేశ్వరరావు:- దాంట్లో మేము మెంబర్స్‌గా ఉన్నాము. అది మీట్ కావడం లేదు. దాని పరిధికి ఇది వద్దు.

11.40 ఉ. శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:- అధ్యక్షా, ఇప్పుడు రంగురాళ్ల సమస్యతోటి దీనిని ముడిపెట్టకుండా చూడాలి. లోకల్‌గా వున్న శాసనసభ్యులందరు కలసి అక్కడ ఇలిసిట్ మైనింగ్ జరుగుతూ ఉన్నదని అంటూ వున్నాకూడా మంత్రిగారు ఎందుకు వెనక్కు పోతున్నారో మాకు అర్థం కావడం లేదు. ఎవరిని షీల్డ్ చేయాలని ఉన్నారో, ఎవరిని కాపాడాలని ఉన్నారో అర్థం కావడం లేదు. అక్కడ కోట్లాది రూపాయల విలువచేసే ఇలిసిట్ మైనింగ్ జరుగుతూ ఉన్నది. సభా కమిటీని వేస్తే దానిని ప్రూవ్ చేస్తాము. అందుచేత సభా కమిటీని వేయమనండి. ఇప్పుడు ప్రతిదానికి డబ్బు లేదని అంటున్నారు గదా, మరి ప్రభుత్వానికి ఆదాయం వచ్చే పరిస్థితి వున్నది. ప్రతి చిన్నదానికి ప్రభుత్వం కమిటీని వేస్తున్నది గదా? మరి కోట్లాది రూపాయలు ఇన్వాల్వ్ అయిందని చెబుతూ ఉంటే సభా కమిటీని వేయడానికి ఎందుకు భయపడుతున్నారో మాకు అర్థం కావడం లేదు. తమరు అయినా కనీసం ప్రభుత్వానికి డైరెక్షన్ ఇచ్చి సభాకమిటీని వేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కె. ఎర్రన్నాయుడు:- అధ్యక్షా, ప్రతిపక్ష నాయకులు అందరు చెప్పారు. అది సంతోషించదగ్గ విషయమే. గత సమావేశాలలో రంగురాళ్ల విషయంలో ఫ్లోర్ లీడర్స్‌తో ప్రభుత్వం ఒక కమిటీని కానిస్టిట్యూట్ చేసింది. ఆ రోజు అమానుల్లాఖాన్‌గారు, విద్యాసాగర రావుగారు, విఠల్‌రెడ్డిగారు, నేను అక్కడికి వెళ్లి వచ్చాము. జనార్ధన్‌రెడ్డిగారు ముందురోజే వెళ్లి వచ్చారు. ఆ కమిటీ ప్రస్తుతానికి ఫంక్షన్ చేయలేదని అన్నారు. దానితో నేను ఏకీభవిస్తున్నాను. హౌస్‌కమిటీ తాలూకు విషయం మనకు తెలుసు గదా. ఇప్పుడు ఎన్ని హౌస్ కమిటీలు ఎంత వేగంగా రిపోర్టు ఇస్తున్నది చూస్తున్నాము. ఆ కమిటీ ద్వారా చేస్తే బాగుంటుందని నేను ప్రభుత్వానికి సూచిస్తున్నాను. కమిటీకి ఛైర్మన్‌ను నామినేట్ చేయండి. మేము మీటింగ్ కండక్ట్ చేస్తాము. రిపోర్టు ఇస్తామని మొన్ననే జనార్ధన్ రెడ్డిగారు, ప్రతిపక్ష నాయకులు చెప్పారు. ప్రభుత్వం పరిశీలించి దాని టర్మ్స్ ఆఫ్ రిఫరెన్స్‌లో పెట్టాలని కోరుతున్నాను.

శ్రీమతి వై. సీతాదేవి:- అధ్యక్షా, ఈ విషయంలో హౌస్‌కమిటీ సంగతి ఎలా వున్నా నేను ఒక్కటే సింపుల్ స్ట్రెయిట్ క్వశ్చన్‌ను తమద్వారా మంత్రివర్యులను అడుగుతున్నాను. అసలు అర్బన్ ఎగ్లామరేషన్‌లో ఈ కాలజీ ఇంబ్యాలెన్సెస్ దీనివలన వస్తున్నాయి. కాబట్టి అర్బన్ ఎగ్లామరేషన్‌లో మటుకు ఖచ్చితంగా దీనిని బ్యాన్ చేయాలి. మనం ఏదో పర్యావరణ రక్షణ అంటూ మనం ఎన్నో రూల్స్, ఎక్స్ పాటిస్తున్నాము. అలాంటప్పుడు ఎందుకు బ్యాన్ చేయరు? అన్నిచోట్ల జరుగుతూ ఉన్నది. ప్రభుత్వం అరికట్టలేదు. డిపార్ట్‌మెంట్ కొల్యూడ్ అయింది. ఖచ్చితంగా బ్యాన్‌చేయండి. తరువాత రూల్స్ పాటించండి.

డాక్టర్ కె. శివప్రసాదరావు:- అధ్యక్షా, గుణదల ప్రాంతంలో క్వారీ సక్రమమని నేను మనవిచేస్తున్నాను. అక్రమమని వారు చెబుతున్నారు. అక్రమమయితే ఎవరినీ షీల్డ్ చేయవలసిన అవసరం లేదు. ఈ ప్రభుత్వానికి ఆ ఉద్దేశ్యం లేదు. ప్రభుత్వానికి వచ్చే ఏ ఆదాయాన్ని అయినా సరే సక్రమమార్గంలో తీసుకోడానికి ఎప్పుడు కూడా ముందు వుంటారని గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను. అయితే సభ్యులు ఇది ఈ నాటిది కాదు, 1984వ సంవత్సరం నుంచే అని అంటున్నారు. మరి ఇంతవరకు ఎన్నో ప్రభుత్వాలు మారినప్పటికి కూడా చర్యలు ఎందుకు తీసుకోలేదో నాకు తెలియదు. ప్రభుత్వపరంగా, అధికారికంగా ఫ్లోర్ లీడర్స్‌తోటి కమిటీని ఏర్పాటుచేసింది. రంగురాళ్ళు అనేది కూడా మైన్ అండ్ జియాలజీ క్రిందకు వస్తుంది. నేను మనవిచేసేది ఒక హౌస్ కమిటీని ఏర్పాటుచేస్తే లక్షలాది రూపాయలు ఖర్చు అవుతుంది. నిజంగా అవసరం అయితే ఏర్పాటు చేయడానికి అభ్యంతరం లేదు. కానీ మైన్స్ అండ్ జియాలజీకి సంబంధించి ఒక కమిటీని వేశాము కాబట్టి దాని పరిధిలోకి దీనిని తీసుకువస్తే వారు చెప్పే సూచనలు తీసుకుని కల్‌ప్రిట్స్ మీద చర్య తీసుకుంటాము.

శ్రీ పి. నాగేశ్వరరావు:- మంత్రిగారు మా మీద గౌరవం వుంచినందులకు వారికి ధన్యవాదాలు. కానీ ఒక విషయం మేము చెప్పదలచుకున్నాం. మాకున్న పనులు మాకు బాధ్యతారీత్యా వున్నాయి. ఈ రంగు రాళ్ళ కమిటీ ఎవరు కన్వీన్ చేయాలనే తగవుతో ఇప్పటివరకు కన్వీన్ కావడం లేదు. మీటింగ్ పెట్టే వాళ్ళే అక్కడ లేరు. మేము రెండు, మూడుసార్లు వెళ్ళాము. మేము రెండు, మూడుసార్లు అక్కడకు వెళ్ళినప్పుడు ఎవరో ఒక ఆఫీసర్ వచ్చారు. పేథటిక్ సీన్ ఏమిటంటే కమిటీవేస్తే టి.ఎ. డి.ఎ.లు వస్తాయి. అది ఏదో కమిటీ వేశాము అన్నారు. టి.ఎ. డి.ఎ.లు కూడా లేవు. తరువాత మేము మినిట్స్ మీద సంతకం చేయడానికి ఎవరు మినిట్స్ తీసుకురావడం లేదు. Nobody is there to preside over the meeting. That is the plight of the committee. I do not know why you have appointed like that. ఇప్పుడు దానిని దీనితో మిక్స్ చేయవద్దు. దాని పనిని అది చేయనీయండి. దానిని స్ట్రెంగ్తెన్ చేయడానికి ఏమి చేస్తారో తెలియదు. ఎందుకంటే 'రంగురాళ్ళు చాలా విలువైనవని చెప్పారు. కోటాన కోట్ల రూపాయలు అన్నారు. తీసుకొచ్చి మా దగ్గర పెట్టారు. విప్పడానికి ఎవ్వరయినా పోలీసు ఆఫీసర్ కావాలని అన్నారు. ఎందుకంటే ఎవ్వరయినా వున్నవాళ్ళు తీసుకుంటారు' అన్నారు. ఇంకా ఎక్కడెక్కడికో పోయామని చెప్పారు. అది అబ్జర్వ్ చేయడానికి ఆ కమిటీ ఏదో వున్నది. దానిని స్ట్రెంగ్తెన్ చేయండి. అది ఫంక్షన్ చేయడం లేదు. ఇది స్పెసిఫిక్‌గా కేసుగా విజయవాడ పరిసర ప్రాంతాలలో వచ్చింది. ప్రతిపక్ష నాయకులంతా ఖాళీగా లేరు. మెంబర్స్ అంతా ఖాళీగా ఉన్నారు. మా మీద గౌరవం ఉన్నందుకు సంతోషమే. అందుచేత మేము తమద్వారా మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ ఇష్యూకు మాత్రం సెపరేట్‌గా హౌస్‌కమిటీ వేయండి.

శ్రీ కె. బాపిరాజు:- మనకు వచ్చే కోట్లాది రూపాయలు పోతూ వున్నాయని హౌస్ కమిటీని అడుగుతున్నారు. హౌస్ కమిటీ వేస్తే కేవలం రు.10 లక్షలు మాత్రమే ఖర్చు అవుతుంది. ఇప్పుడు కోట్లాది రూపాయల్లు పోతూ ఉన్నాయి కాబట్టి తప్పనిసరిగా చర్య

తీసుకోవాలి. హౌస్ కమిటీ వేస్తే డబ్బులు ఖర్చు అవుతాయని హౌస్ కమిటీని కించపరచ వద్దు. మన అసెంబ్లీ చాలా సుప్రీం. హౌస్‌కమిటీ ద్వారా న్యాయం జరుగుతుందనే విశ్వాసం సభ్యులకు వున్నది. గతంలో ముఖ్యమంత్రిగారు కూడా దాదాపు 10 లక్షల రూపాయల వరకు ఖర్చు అవుతుందన్నారు. అది కూడా నేను ఒప్పుకుంటాను. ఇక్కడ డబ్బు క్వశ్చన్ కాదు. క్వశ్చన్ ఆఫ్ క్వాలిటీ కాబట్టి దయచేసి హౌస్‌కమిటీకి మంత్రిగారు ఒప్పుకోవాలని మనవిచేస్తున్నాను.

డాక్టర్ కె. శివప్రసాదరావు:- అధ్యక్షా, సమస్య తీవ్రతను బట్టి హౌస్ కమిటీని వేయడానికి నాకు అభ్యంతరం లేదు. కానీ ఒకటి నేను అప్పీల్ చేస్తున్నాను. రెండు సిమిలర్ ప్రాబ్లమ్స్ కాబట్టి దీనిని స్ట్రీమ్‌లైన్ చేసుకుని రెండింటినీ కలిపి ఫ్లోర్ లీడర్స్‌తో సమావేశం ఏర్పాటుచేస్తే బాగుంటుందని నా అభిప్రాయం.

(అంతరాయం)

శ్రీ పి. రామయ్య:- అధ్యక్షా, సిమిలారిటీ లేదండి.

డాక్టర్ కె. శివప్రసాదరావు:- రెండు మైన్స్ అండ్ జియాలజీకి సంబంధించినవే. దానికి గైడ్‌లైన్స్ ఇచ్చి స్ట్రీమ్‌లైన్ చేద్దాము. వారి ఆధ్వర్యంలోనే విచారణ చేద్దాము. వారు చేసిన సూచనలను కానీ, వారు ఇచ్చే రిపోర్టును కానీ అమలుజరుపుదామని మనవి చేస్తున్నాను.

(అంతరాయం)

శ్రీ పి. రామయ్య:- అధ్యక్షా,

Mr. Speaker:- Please, let us save the time.

శ్రీ పి. రామయ్య:- మైనింగ్ దానిలో చాలా లోప భూయిష్టంగా జరుగుతున్నది. ప్రభుత్వానికి రావలసిన కోట్లాది రూపాయల రాయల్టీస్ రాకుండా పోతున్నాయి. హౌస్ కమిటీని వేస్తే దీనిని దీర్ఘంగా, లోతుగా ఆలోచించి గవర్నమెంట్‌కు మంచి సూచనలు చేసే దానికి అవకాశం ఉంటుంది కాబట్టి దానికి డిమాండ్ చేస్తున్నాము.

డా. కె. శివప్రసాదరావు:- అధ్యక్షా, రంగురాళ్లకు సంబంధించి కమిటీ వేస్తే టి.ఎ. డి.ఎ.లు రావడం లేదని, ఛైర్మన్‌లు లేరని గౌరవసభ్యులు చెబుతున్నారు.

(అంతరాయం)

శ్రీ పి. నాగేశ్వరరావు:- టి.ఎ. డి.ఎ.ల కోసం కాదు.

Mr. Speaker:- That is not a House Committee.

డా. కె. శివప్రసాదరావు:– అధ్యక్షా, నేను ఒక సూచన చేస్తున్నాను. ఆ కమిటీని రెగ్యులరైజ్ చేసి ఒక ఛైర్మన్‌ను అప్పాయింట్‌చేసి అన్ని స్టాట్యుటరీ పవర్స్ వారికి ఇచ్చి దాని పరిధిలోకి ఈ రెండు ఐటంలు తీసుకువద్దామనేది నా మనవి.

(అంతరాయం)

శ్రీ పి. నాగేశ్వరరావు:– అలా వద్దని చెబుతున్నాను. ఆ కమిటీ క్వయిట్ డిఫరెన్స్.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– ఒక కేసు జరిగింది. ఆ కేసు విషయంలో ఇన్వెస్టిగేషన్ చేయడానికి ఒక అధికారిని నియమిస్తాననని మంత్రిగారు చెబుతున్నారు. మేము ఉండమని చెబుతుండగా మరల ఫ్లోర్ లీడర్స్ వుండాలని అనడం ఏమిటి? నేను మనవిచేసేది ఏమిటంటే రంగురాళ్ల విషయం వేరు. దాని ఫాక్ట్స్ అండ్ ఫైండింగ్ విషయంలో కమిటీ వేసింది కానీ ఫాక్ట్స్ బైటకు రావాలనే ఉద్దేశ్యం ప్రభుత్వానికి లేదు. మైనింగ్ డైరెక్టర్‌ను దానికి కన్వీనర్‌గా వేశారు. కమిటీకి ఛైర్మన్‌గా ఎవ్వరిని పెట్టలేదు. ఎవ్వరినయిన లెజిస్లేచర్ మినిస్టర్‌నో, ఎవ్వరిని అయినా కమిటీకి ఛైర్మన్‌గా పెట్టినట్లయితే త్వరగా దానిమీద చర్య తీసుకోవచ్చు. ఎంక్వయిరీ రిపోర్టు సబ్‌మిట్ చేయవచ్చు. ఫ్లోర్‌లీడర్స్ తోటి కమిటీని వేయడానికి మాకు ఇష్టంలేకుంటే ఆయన ఎలా వేస్తారు?

11.50 ఉ. శ్రీ కె. ఎర్రన్నాయుడు:– ఒకసారి ఆత్మపరిశీలన చేసుకోమని అంటున్నాను. మీతో ఏకీభవిస్తున్నాను. స్మాల్, సింపుల్ మ్యాటర్ అయిన పుష్పతోట – తిరుపతికి సంబంధించింది, దానిని విచారణ చేసి రిపోర్టు యివ్వవచ్చు. కాని ఇప్పటివరకు యివ్వలేదు. ప్రతిదానికి హౌసు కమిటీ అంటే ఎలా?

డా. కె. శివప్రసాదరావు:– అధ్యక్షా, ఈ ప్రభుత్వం యొక్క చిత్తశుద్ధిని శంకించ వలసిన అవసరం లేదు. ఎవరినీ షీల్డుచేసే ఉద్దేశ్యం లేదు. అవసరం కానే లేదు. ఫాక్ట్సు ఫైండింగ్‌లో, కల్ప్రిట్స్‌ను పట్టుకోవడంలో ముందుఉంటామని తెలియచేస్తున్నాను. ఫ్లోర్ లీడర్స్‌తో ఉన్న కమిటీని ఫుల్ ఫ్లెడ్జ్‌డ్ హౌసు కమిటీని మీరు ఎనౌన్స్ చేయవచ్చునని మనవిచేస్తున్నాను. వి ఆర్ ఏక్సెప్టింగ్ ఎ హౌస్ కమిటీ.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:– హీ హాజ్ ఏక్సెప్టెడ్ ఫర్‌దీ హౌస్ కమిటీ.

శ్రీ కె. ఎర్రన్నాయుడు:– మెదక్‌లో జరిగిన సంఘటనలో విచారించడం జరిగింది.

మిస్టర్ స్పీకర్:– గవర్నమెంటు హాజ్ ఎగ్రీడ్. వుయ్ విల్ ఎప్పాయింటు యిట్.

## స్వల్పవ్యవధి ప్రశ్న – వాగ్రూప సమాధానములు

2363–వి–సర్వశ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి (నర్సాపూర్), డి. చినమల్లయ్య (ఇందుర్తి), కె. సుబ్బరాజు (విజయవాడ–పడమర), ఎం. టి. చౌహాన్ (దేవరకొండ), కె. రామకృష్ణ (అనంతపురం), ఎం. ఆంజనేయులు (పెందుర్తి), సిహెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల), వి. అబ్బయ్య (ఎల్లందు), కె. భిక్షం, ఎం.ఎల్.ఎ.లు:– గౌరవనీయులైన రెవిన్యూశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది విషయములు తెలియచేస్తారా?

(అ) కర్నూలు జిల్లా, పాణ్యం గ్రామంలో భూసంస్కరణల క్రింద సరెండరు చేసిన 101 ఎకరాల విస్తీర్ణంగల భూమిని పేద హరిజనులకు, బడుగువర్గాలవారికే పంపిణీచేయని విషయం నిజమేనా?

(ఆ) అయితే, అందుకుగల కారణాలేమిటి?

(ఇ) బోగస్ జాబితాను తయారుచేసి, ఈ భూముల పంపిణీకి అడ్డంకులను సృష్టించిన పాణ్యం మండల రెవిన్యూ అధికారిపై తీసుకున్న చర్య ఏమిటి?

(ఈ) ఈ భూములను వెంటనే పంపిణీ చేయవలసిందని ఆదేశాలు జారీ చేస్తారా?

ముఖ్యమంత్రి తరఫున రెవిన్యూ శాఖమంత్రి (శ్రీ టి. దేవేందర్‌గౌడ్) :– (అ) అవునండీ, ఈ 101 ఎకరాల 24 సెంట్ల విస్తీర్ణంగల భూమిలో నుంచి, 93 ఎకరాల, 90 సెంట్ల భూమి పాణ్యం గ్రామంలో ఉంది. అలమూరు గ్రామంలో 2 ఎకరాల 68 సెంట్ల భూమి, చిలకార గ్రామంలో 4 ఎకరాల 66 సెంట్ల భూమివుంది.

(ఆ) కర్నూలులోని భూసంస్కరణల అప్పిలేటు ట్రిబ్యునలు 28.3.94 తేదీనాటి తమ ఉత్తరువులో సదరు భూముల విషయంలో తదుపరి ప్రొసీడింగులన్నిటికి స్టే ఉత్తరువులు జారీ చేసినందున, ఈ భూములను పంపిణీ చేయడానికి వీలుకాలేదు.

(ఇ) ఈ కేసులో ప్రమేయం ఉన్న రెవెన్యూ అధికారులను గుర్తించడానికి ఈ విషయం గురించి నంద్యాలలోని సబ్ కలెక్టర్ విచారణ జరుపుతున్నారు. ఈ విచారణ పూర్తి అయిన తర్వాత, ఇందుకు ఎవరైనా వ్యక్తులు బాధ్యులైనట్లయితే అట్టి వ్యక్తులపై చర్య తీసుకోవడమవుతుంది.

(ఈ) కర్నూలులోని భూసంస్కరణల అప్పిలేటు ట్రిబ్యునలు సమక్షంలో పెండింగులో వున్న ఈ అప్పీలు పరిష్కారమవడానికి లోబడి మరియు ఈ అప్పీలు పరిష్కారమైన తర్వాతనే, ఈ భూమిని పంపిణీ చేసేందుకు చర్య తీసుకోవడమవుతుంది.

శ్రీ సి.హెచ్. విఠల్‌రెడ్డి :– అధ్యక్షా, భూసంస్కరణల చట్టం క్రింద 101 ఎకరాల 28 సెంట్లు ఏ డేటున సరెండర్ చేశారు? ఏ భూస్వామి సరెండర్ చేశారు? ఆ వివరాలు తెలపాలి? యీ కేసులో వున్న రెవిన్యూ అధికారులను గుర్తించడానికి సబ్ కలెక్టర్‌గారిని నియమించారా? ఆయన మన స్టేట్‌లో ఉన్నారా? స్టేట్ నుంచి పలాయనం అయ్యారా? దొరకడం లేదా? రెవిన్యూ అధికారులు ఎవరు? వారిపేర్లు వున్నాయా లేవా? వారిపైన ఏమి చర్య తీసుకుంటారు? మూడవది – ఇది ఎప్పిలేట్ ట్రిబ్యునల్‌కు పోయింది. సరెండరు ఎప్పుడు చేశారు? అప్పుడే పేదవారికి పంచివుంటే బాగుండేది. మళ్లీ ఆ భూస్వామి అప్పిలేట్ ట్రిబ్యునల్‌కు పొమ్మని అవకాశం కల్పించారు మీరు. ఆ రెవిన్యూ అధికారులకు వ్యతిరేకంగా ఏమి చర్య తీసుకుంటారు? మంత్రిగారు యిప్పుడు చెప్పాలి. ఆ భూమిని ఎవరు సరెండరు చేశారు. ఆ భూస్వామి పేరు చెప్పాలి. ఎప్పుడు సరెండరు చేశారు? ఏ సంవత్సరంలో చేశారు ఆ సంవత్సరం చెప్పాలి అని మీద్వారా మంత్రిగారిని కోరుచున్నాను.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:–(ముఖ్యమంత్రి తరఫున అధ్యక్షా), యిది గౌరవసభ్యులు చెప్పినట్లు 1993లో పాణ్యం రెవిన్యూ ఇన్‌స్పెక్టరు, శ్రీ పి.వి. శ్రీధర్ అనే భూస్వామి దగ్గర పొజిషన్ తీసుకున్నారు. తరువాత ఆ భూమిని అంతా కూడా పేద ప్రజలకు పంచాలని ఆనాడున్న ఎస్సైన్‌మెంటు కమిటీలో నిర్ణయించి దీనిని లాటరీ పద్ధతిలో చేయాలని అనుకున్నారు. ఆ లాటరీ పద్ధతిలో చేసిన తరువాత అందులో ఎవరు అయితే బెనిఫిషరీస్ ఉన్నారో వారు అంతా కూడా యీ రెవిన్యూ అధికారులకు, మిగతా వారికి సంబంధించిన వారు అంతా చేసుకున్నారని పేపర్లో వార్త రాగానే కలెక్టరుగారు ఇమ్మీడియట్‌గా దానిని క్యాన్సిల్ చేసి సబ్ కలెక్టరును ఎంక్వయిరీ చేయాలని చెప్పడం జరిగింది. సర్‌ప్లస్‌లాండు 10.11.93న పొజిషన్ తీసుకున్నారు. 26.11.93న ఎస్సైన్‌మెంటు కమిటీ మీటింగు జరిగింది. 28.11.93న బెనిఫిషరీస్‌యొక్క లాటరీ తీశారు. 24.2.94న న్యూస్ ఐటమ్ వచ్చింది. 27.2.94న సబ్ కలెక్టర్‌గారు క్యాన్సిల్ చేశారు. 1.3.94న కలెక్టరుగారు మొత్తం ఎస్సైన్‌మెంటు మీద సబ్‌కలెక్టర్‌గారు ఎంక్వయిరీ ఆఫీసర్‌గా వేసి ఎంక్వయిరీ చేయమన్నారు. ఇంతలో 28.3.94న యీ డిక్లరెంటు ఎవరు అయితే సరెండు చేశారో, శ్రీధర్ అనే వ్యక్తి అతను అప్పిలెంటు ట్రిబ్యునల్‌కు వెళ్ళి స్టే తెచ్చుకున్నారు. ఇప్పుడు అది స్టేలో ఉన్నది.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:– భూసంస్కరణల చట్టంలో ఉన్న నిబంధనావళి ప్రకారంగా సగంభూమి హరిజనులకు యివ్వాలి. యీ లాటరీ సిస్టమ్ ఏమిటండీ? ఎక్కడైనా ప్రపంచంలో ఏ దేశంలో అయినా లాటరీ సిస్టమ్ ఉంటుందా? ఎక్కడ వుంది? నిబంధనావళి ప్రకారంగా హరిజనులకు సగం యివ్వాలి? బలహీనవర్గాలకు ఇంకా వేరేవారు భూమిలేని వారికి సగం యివ్వాలి? ఎస్సైన్‌మెంటు కమిటీలో లాటరీ సిస్టమ్ ఏమిటండీ? లాటరీ సిస్టమ్ అడ్వయిజ్‌చేసిన అధికారికి వ్యతిరేకంగా ఏమి చర్య తీసుకుంటారు, మీరు ఖచ్చితంగా చెప్పగలుగుతారా? నిబంధనావళిని ధిక్కరించిన అధికారులు డిప్యూటీ కలెక్టరు కావచ్చు. ఎస్సైన్‌మెంటు కమిటీ ఛైర్మన్‌గా డిప్యూటీ కలెక్టరుగారుంటారు. ఎందుకు సస్పెండు చేయరండి? పేదవారికి దొరికే భూమిని లాటరీ సిస్టమ్‌లో నిబంధనావళికి వ్యతిరేకంగా చేస్తారా? కాబట్టి, మీరు వెంటనే డిప్యూటీ కలెక్టరును సస్పెండు చేయండి? అప్పిలేట్ ట్రిబ్యునల్ నుంచి యీ భూమిని రాబట్టడానికి ఎన్నిరోజులలో ప్రయత్నం చేస్తారో మంత్రిగారు ఖచ్చితంగా చెప్పాలి?

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:– అధ్యక్షా, యిది అప్పటి గౌరవ ముఖ్యమంత్రిగావున్న శ్రీ విజయభాస్కరరెడ్డిగారి యొక్క నియోజకవర్గం, వారి పీరియడ్‌లో యిది జరిగింది. దీనికి 700 మంది ఎస్సైన్ చేయాలని అప్లికేషన్స్ పెట్టుకున్న సందర్భంలో ఏ విధంగా నిర్ణయం తీసుకున్నారో గాని ఎస్సైన్‌మెంటు కమిటీలో లాటరీ తీయాలని నిర్ణయం తీసుకున్నారు. లాటరీ తీసిన తరువాత కనీసం వారికి యివ్వకుండా రెవిన్యూ అధికారులు తప్పుదోవ పట్టించి వారికి సంబంధించిన వ్యక్తులకు కొంతమందికి యిచ్చారు అని ప్రిలిమినరీ రిపోర్టులో తేలింది. న్యూస్ పేపర్‌లో వార్తలు వచ్చాయి. చాలావరకు కరక్టు

12.00 మ. అని తేలింది. అది సబ్ కలెక్టర్ గారి దృష్టికి రాగానే యిమీడియట్‌గా కలెక్టర్ గారి దృష్టికి తెచ్చారు. కలెక్టర్‌గారు క్యాన్సిల్ చేశారు. దానిపైన ఎంక్వయిరీ జరుగుతోంది.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:- ఆ రెవిన్యూ అధికారి దొరకడం లేదా? దయచేసి మంత్రిగారిని అయినా చిక్కించుకోమనండి.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:- ఆయన యిక్కడే వున్నారు. కేసు మొత్తం నేను చూశాను. నేను చిక్కించుకుంటాను.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:- ఆ రెవిన్యూ అధికారి ఎవరో తెలుసు కదా. తెలిసినా కూడా ఆయన యిప్పటికీ దొరకడం లేదా?

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:- సబ్ కలెక్టర్‌ను ఎంక్వయిరీ ఆఫీసర్‌గా వేశారు. ఇంకా ఎంక్వయిరీ కంప్లీట్ కాలేదు. ఎంక్వయిరీ కంప్లీట్‌కాలేదు కాబట్టి, నేను దోషిని కాదు కాబట్టి నా పనులు నేను చూసుకుంటున్నాను అని ఆయన అంటున్నారు. ఎంక్వయిరీ రిపోర్టు త్వరలో తెప్పిస్తాను. పూర్తి డిటెయిల్స్ తెప్పించి వారిపైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేస్తున్నాను. సభకు హామీ యిస్తున్నాను.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:- భూమి ఏమైంది?

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:- అధ్యక్షా, అది యల్.ఆర్.ఎ.టి.లో. పెండింగ్‌లో ఉంది. అతి త్వరలో నేను మాయొక్క అధికారులతో మాట్లాడి, అది కూడా తప్పకుండా తెప్పిస్తాను.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:- వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో అయినా ఏమి చర్య తీసుకుందీ చెబుతారా?

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:- మూడు రోజుల్లో మీకు తెలియజేస్తాను.

శ్రీ డి. చినమల్లయ్య:- అధ్యక్షా, మంత్రిగారు మూడు రోజుల్లో చెబుతాననీ, విచారణ పూర్తిచేయిస్తాననీ అన్నారు. విచారణను పెండింగ్‌లో పెట్టిన అధికారిని తొలగించి యిమీడియట్‌గా చేయగలిగిన మరొకరిని నియమించి త్వరగా పూర్తి చేయడానికి ప్రభుత్వం ఏమి నిర్ణయం తీసుకుంటుంది? విచారణను ఎన్నిరోజుల్లో పూర్తిచేస్తారు. అవి లేట్ ట్రిబ్యునల్‌లో వున్న కేసు ఎన్ని రోజుల్లో అయ్యేలా వుంది? ఎప్పటికి కేసు పరిష్కారం చేసి భూమిని పేదలకు పంచడానికి నిర్ణయం తీసుకుంటారు?

శ్రీ కె. బాపిరాజు:- అధ్యక్షా, ఆ 101 ఎకరాల భూమిని దళితులకు ఎప్పుడు యిస్తారో తెలియదు. ఒక విషయం తమద్వారా మంత్రిగారి దృష్టికి క్లారిఫికేషన్‌కొరకు తీసుకువస్తున్నాను. 101 గంటల క్రితం మన ముఖ్యమంత్రిగారు స్టేట్‌మెంట్ యివ్వడం జరిగింది. హరిజన్ అనే పదం వాడడానికి వీలులేదు. దళితులు అనే పదం ఉపయోగించి గౌరవించాలని అన్నారు. అటువంటిది ఈ సెషన్ కాకముందే ఆ పదం ఉపయోగించడం జరిగింది. Whether it is a fact that an extent of 101 acres of land surrendered under Land Reforms in Panyam Village, Kurnool District has not been distributed to the poor harijans and weaker sections till now? అసెంబ్లీకి వచ్చిన కాగితంలో హరిజన్ అనే పదం వాడబడింది. మామూలుగా పాత అలవాటున అన్నాను అంటే ఎవరిన్నైనా వదలివేస్తారా? ఏళ్ళ

తరబడి ఉపయోగించడంవల్ల హరిజన్ అనే పదం అనడం అలవాటు అయిందంటే వదిలివేస్తారా? we are speaking and what we are spelling out. అనేదానికి నిదర్శనంగా యిది చెబుతున్నాను. స్టేట్‌మెంట్ ఇచ్చిన తరువాత ప్రతివారూ చాలా జాగ్రత్తగా నడుచు కోవాలని తమద్వారా చెబుతున్నాను.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:– ఇలా కాలం వృథా చేయడం ఎందుకు?

శ్రీ సిహెచ్. విద్యాసాగర్‌రావు:– అధ్యక్షా, ఈ యొక్క సరండర్ కాబడిన మిగులు భూమిని పంపకం చేయకుండా వున్నారు. కేసు అప్పిలేట్ ట్రిబ్యునల్ ముందు వుందని అన్నారు. ఈ కేసు విషయంలో పట్టేదారు స్టే తెచ్చారా, లేక కన్‌ఫ్యూజన్‌లో వున్న లబ్ధి దారులు రిప్రజెంట్ చేసే స్టే తెచ్చుకున్నారా?

2. రాష్ట్రవ్యాప్తంగా సీలింగ్ చట్టం వచ్చిన తరువాత లక్షలాది ఎకరాల సర్‌ప్లస్ ల్యాండ్ వచ్చింది. వీటిని అర్హులైన దళితులకు యితర వెనుకబడిన తరగతుల వారికి, కోర్టులో వున్న యిటువంటి కేసులవల్ల పంచలేకపోతున్నట్లుగా చెబుతున్నారు. మీద్వారా మంత్రిగారికి మనవిచేస్తున్నాను. సీలింగ్ చట్టం 9వ షెడ్యూల్‌లో చేర్చబడింది కాబట్టి ఎక్కడయితే సర్‌ప్లస్ ల్యాండ్ వుంటుందో, ఆ ల్యాండ్‌ను ప్రభుత్వం స్వాధీనంలోకి తీసుకొని దాన్ని ఏక్‌సాల్‌గా గానీ, మరోవిధంగా గానీ అర్హులైన లబ్ధిదారులకు పట్టాలు యిచ్చి, కేసు నిర్ణయం అయిన తరువాత, ఒక నిర్ణయం తీసుకోవచ్చు. భూమి వృథాగా వుంది. ఈ రకంగా చట్టం ప్రభుత్వం తీసుకువస్తుందా?

శ్రీ ఎం.ఎ. గఫూర్:– అధ్యక్షా, పాణ్యం గ్రామానికి సంబంధించినంతవరకు క్లియర్‌గా ఒక విషయం అర్థం అవుతోంది. క్రిందిస్థాయి రెవిన్యూ అధికారులు భూస్వాములతో లాలూచీపడినందువల్ల ఈ వ్యవహారం అంతా జరిగింది. కర్నూలు జిల్లాలో యిటువంటి కేసులు అనేకం వున్నాయి. క్రిందస్థాయి రెవిన్యూ అధికారులు భూస్వాములతో మిలాకత్ కావడంవల్ల, కోర్టు తీర్పు యిచ్చిన తరువాత కూడా మిగులు భూములను పంచడం లేదు. అప్పిలేట్ ట్రిబ్యునల్ పరిధిలోలేని భూముల పంపకంకూడా జరగడం లేదు. నేను కొన్ని ఉదాహరణలు చెబుతాను. కేతవరం గ్రామంలో భూస్వామియే వి.ఎ.వోగా ఉన్నారు. అతనికి మిగులు భూమి ఉంది. జాయింట్ కలెక్టర్‌గారు భూమిని పంపకం చేయమని కోరగా, ఆ విధంగా పంపకం చేయనందువల్ల అతన్ని సస్పెండ్ చేయడం జరిగింది. రెవిన్యూ మినిస్టర్‌గారు సస్పెన్షన్ లిఫ్ట్‌చేసి వారికి తిరిగి ఉద్యోగం ఇచ్చారు. క్రిందిస్థాయి రెవిన్యూ అధికారులు, భూస్వాములు కుమ్మక్కయితే దళితులు, నిరుపేదలు ఏమికావాలి? ఇటువంటి కేసులన్నింటినీ విచారణ జరిపి, నెలరోజుల్లో భూముల పంపకం చేయిస్తారా?

శ్రీ కె. రామకృష్ణ:– అధ్యక్షా, మంత్రిగారు సమాధానంలో 22.3.94నాడు స్టే యిచ్చినట్లుగా చెప్పారు. ఈ స్టేను తొలగించడానికి ప్రభుత్వపరంగా ఏమైనా ప్రయత్నం చేశారా? మేము కూడా కర్నూలు జిల్లాకు చెందినవారమే. ఆలూరు నియోజకవర్గంలో మొలగవల్లి, హోలగుంద గ్రామాలలో 1,200 ఎకరాల మిగులు భూమి ఉంది. ట్రిబ్యునల్ స్టే మూలంగా పంపకం జరగలేదు. అటువంటి మిగులు భూమి అన్ని గ్రామాలలో ఉంది. కాని పేదలకు పట్టాలు యివ్వడం లేదు. పట్టాలు యిచ్చిన చోట్ల కూడా భూస్వాములు వారిని పొలాల్లోకి రానివ్వడం లేదు. తరాలు మారినా తలరాతలు మారడం లేదు. కర్నూలు

జిల్లాలో భూస్వాముల పట్టు ఎక్కువగా ఉన్నందున, అధికారులు, భూస్వాములు కుమ్మక్కయి వందలాది ఎకరాల భూమి తమచేతిలో పెట్టుకొని పంచకుండా వుంటున్నారు· పాణ్యంలో సామాన్య ప్రజలు ఓటువేసే పరిస్థితి కూడా లేదు· నేను మంత్రిగారికి మనవి చేసేది ఏమంటే, ఏదో విఠల్‌రెడ్డిగారు గట్టిగా పట్టుపట్టారు· కాబట్టి చేస్తామనే ధోరణి కాకుండా భూస్వాములతో లాలూచీపడిన అధికారులందరిపై చర్య తీసుకోవలసిందిగా కోరుతున్నాను· ఈ భూముల సక్రమ పంపిణీ జరగాలంటే ఆల్ పార్టీస్ వారిని పొమ్మంటే, అక్కడ ఉండేవారము పోయి సక్రమంగా పంపిణీ చేయించడానికి చర్యలు తీసుకుంటామని తమద్వారా రెవిన్యూ మంత్రిగారికి మనవిచేస్తున్నాను·

శ్రీ టి· దేవేందర్‌గౌడ్:- అధ్యక్షా, గౌరవసభ్యులు తెలియజేసినట్లు అక్కడ వున్నటువంటి భూస్వామి స్టే తెచ్చుకున్న విషయం వాస్తవం· యం·ఆర్·వో·ను అక్కడి నుండి ట్రాన్స్‌ఫర్ చేయడం జరిగింది· సబ్‌కలెక్టరుగారు లేరు· కలెక్టర్‌గారితో మాట్లాడి అతి త్వరలో ఎంక్వయిరీ రిపోర్టు తెప్పిస్తాను· ఆ తరువాత బాధ్యులపైన తప్పకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుంది· అదేవిధంగా ఎల్·ఆర్·ఎ·టి· దగ్గర లిటిగేషన్‌లో వున్న భూముల విషయంలో యిమ్మీడియట్‌గా ఎక్స్‌పెడైట్ చేయడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుంది·

12·10 మ· | విద్యాసాగరరావుగారు చెప్పిన ఈ భూమి సంగతి పరిశీలన చేసి, ఏ విధంగా చేయాలో అందరితో చర్చించాక, చర్యలు తీసుకొంటామని మీకు తెలియచేస్తున్నాను· ఈ విషయంలో మాత్రం కొంతవరకు అధికారుల అలసత్వం, వారియొక్క పొరపాటు ఉన్నట్లు అర్థమవుతున్నది· కాబట్టి విషయాలన్నింటిని ఖచ్చితంగా పరిశీలన చేసి చర్య తీసుకోవడం జరుగుతుంది·

బాపిరాజుగారు మాట్లాడుతూ, ఆన్సర్‌లో "హరిజన" పదం వాడినట్లు చెప్పారు· ఆ ఆన్సర్ వచ్చి చాల రోజులయింది· పొరపాటున దొర్లిపోయింది· ఇకముందు అటువంటి పొరపాట్లు లేకుండా జాగ్రత్తలు తీసుకొంటాం·

Sri Gade Venkat Reddy:- The M.R.O. is responsible for land assignment transactions. That is an established fact as per the report given by the Hon'ble Minister. He is the person who is responsible for inclusion of ineligible people in the list. Is it a fact? Yes, if it is a fact what is the action against the M.R.O.? Why the Government has not suspended him so far inspite of knowing fully well that he had committed irregularities by way of inclusion of ineligible persons in the list? Another fact which I would like to explain is that there is a judgement delivered by the Hon'ble Supreme Court in 1985 suggesting the State Government to amend the Land Ceiling Act. Communist Parties as well as our party is demanding to bring an amendment to the Land Ceiling Act. Now, is there any proposal before the Government to bring an

amendment to that effect? These are very important questions. I request the Hon'ble Minister to answer these questions.

శ్రీమతి వై. సీతాదేవి:– అధ్యక్షా, తమరి ద్వారా రెవెన్యూ మినిస్టర్‌గారిని అడుగుతున్నాను. మిగులు భూమి విషయంలో అప్పిలేట్ ట్రిబ్యునల్ కూడ స్టేలు ఇస్తున్నది. వాటిని పరిష్కారం చేస్తామని మంత్రిగారు తమ సమాధానంలో చెప్పారు. ఎప్పటిలోగా చేస్తారు? ఎందుకంటే స్టేలు ఇవ్వడంవల్ల భూములు భూస్వాముల చేతుల్లోనే 20, 25 సంవత్సరాలు వరకు ఉంటున్నాయి. ఇక్కడ భూములకన్నా, మా వైపు భూములు చాల విలువైనవి, అయితే స్టేల వల్ల భూస్వాముల చేతుల్లోనే ఉండిపోతున్నాయి. హైకోర్టులో కేసులను డిస్పోజ్ చేసినా, తిరిగి సుప్రీంకోర్టుకు వెళ్తున్నారు. మీరు పరిష్కారం చేస్తామంటున్నారు. కాని What are they going to do? They must tell to the House.

శ్రీ ఎం. ఆంజనేయులు:– అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పినట్లుగా submision pending enquiry is not a punishment. ఎంక్వయిరీ జరగలేదని, ఎంక్వయిరీ రిపోర్టు రాలేదని మంత్రిగారు చెబుతున్నారు. ఎప్పుడయితే ప్రైమా–ఫేసీ ఉందో, అప్పుడే, పెండింగ్ ఎంక్వయిరీ అధికారులను సస్పెండ్ చేయవచ్చు కదా! కేసులో ప్రైమా ఫేసీ కేసు ఉందని మంత్రిగారే చెపుతున్నప్పుడు, అధికారులయొక్క పొరపాటు ఉందని అంగీకరించినపుడు, వారిని వెంటనే సస్పెండ్ చేయడం, ఎంక్వయిరీ పూర్తి చేసిన తరువాత చర్య తీసుకోవచ్చు. ఆ విధంగా చేయకపోతే, వారికి మద్దతు ఇచ్చినట్లే అవుతుంది. కాబట్టి మీద్వారా మంత్రిగారిని అభ్యర్థించేది ఏమిటంటే, ఎవరైతే ప్రాథమికంగా తప్పుచేశారని ప్రభుత్వం భావిస్తున్నదో, వారందర్నీ సస్పెన్షన్‌లో పెట్టాలని, ఆ ప్రకటన ఇక్కడే చేస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:– అధ్యక్షా, 1-3-1994వ తేదీన ఈ విషయంపైన కలెక్టర్‌గారు ఎంక్వయిరీ వేశారు. న్యూస్‌పేపర్లో వచ్చిన న్యూస్ ఐటెమ్‌ను కంప్లైంట్‌గా చదివిన తరువాత దానిని ఆధారంగా చేసుకొని ఎంక్వయిరీ వేశారు. సబ్–కలెక్టరు ఎంక్వయిరీ చేస్తున్నాడు. ఈ విషయంలో నాకు కూడా కొన్ని అనుమానం ఉందని మీద్వారా సభ్యులకు తెలియచేస్తున్నాను. ఇప్పుడు ఎంక్వయిరీ జరుగుతున్నది. ఎంక్వయిరీ పూర్తి చేయడానికి కూడ ఎందుకు ఇంత ఆలస్యం అవుతున్నదో అర్థం కావడం లేదు. ఇది లాస్ట్ గవర్నమెంటులో జరిగిన విషయం...

(కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యులనుండి అంతరాయం)

నేను చెపుతున్నాను వినండి. ఆ గవర్నమెంట్ బాధ్యత వహించాలని నేను అనడం లేదు. ఎంక్వయిరీ ఎందుకు చాల నిదానంగా జరుగుతున్నదో అనే విషయం గురించి చెపుతున్నాను. న్యూస్ ఐటెమ్‌నుబట్టి, రెవెన్యూ అధికారులు భూస్వాములతో కొల్యూడ్ అయ్యారని అర్థం అవుతున్నది. నేను మూడు రోజుల్లో కలెక్టరుతో మాట్లాడి, ఇమ్మీడియెట్‌గా ఎంక్వయిరీ రిపోర్టు పంపించమని అడుగుతాను. దాన్నిబేస్ చేసుకొని యాక్షన్ తీసుకొంటాము.

శ్రీ ఎం.ఎ. గఫూర్:- వెంటనే ఎం.ఆర్.ఓ.ను సస్పెండ్ చేయండి.

శ్రీ ఎం.బి. చౌహాన్:- సార్, ...ఇప్పుడు మంత్రిగారు మూడురోజులలో రిపోర్టు సబ్మిట్ చేస్తానని అన్నారు. ఏమి చేస్తారు సార్ ఇప్పుడు వదిలేసిందే అప్పుడు చెబుతారు. కాబట్టి ఆంజనేయులుగారు చెప్పినట్లు, భూమి పంపకం విషయంలో భూబకాసురులతో చేతులు కలిపిన రెవెన్యూ అధికారిని మీరు ఎందుకు సస్పెండ్ చేయరు? అప్పిలేట్ ట్రిబ్యునల్ స్టే ఇచ్చిందన్నారు. స్టే ఎందుకిచ్చిందండీ? భూబకాసురుడు కోర్టుకు వెళ్లితే స్టే ఇచ్చింది. కాని ఎం.ఆర్.ఓ.ను సస్పెండ్ చేయవద్దని స్టే ఇవ్వలేదే. మరి ఎందుకు సస్పెండ్ చేయరు? నిన్ననే ఒక భూబకాసురుడి మీద ఒక హౌస్‌కమిటీని వేశాం. ఇటువంటి భూబకాసురులు ఈ రాష్ట్రంలో చాలమంది ఉన్నారు. కాబట్టి వీరి ఆటలు కట్టించేందుకు, సుప్రీంకోర్టు తీర్పుకు అనుగుణంగా మీరు చట్టాన్ని ఎప్పుడు తీసుకొని వస్తారు? మార్చి లోపల ముఖ్యమంత్రి మొత్తం మిగులు భూములను పంచుతామని ప్రకటనలు చేస్తున్నారు. దానికి అభినందిస్తున్నాము. మీకేమి తక్కువ ఉందండీ. మీకు థంపింగ్ మెజారిటీ ఉంది. మీతోబాటు భూసంస్కరణల చట్టాన్ని తీసుకొని వస్తే సి.పి.ఐ.కి చెందిన 19 మంది సి.పి.ఎం.కి. చెందిన 15 మంది శాసనసభ్యులం కూడ మిమ్మల్ని బలపరుస్తాం. చట్టాన్ని ఎప్పుడు తీసుకొనివస్తారు? చట్టం తీసుకొని వచ్చినప్పుడు ఈ భూబకాసురుల భాగోతం బయటకు వస్తుంది.

శ్రీ జి. బుచ్చయ్యచౌదరి:- అధ్యక్షా, తమరిద్వారా మంత్రిగారిని రెండు ప్రశ్నలు వేయదలిచాను. ఒకటి, తప్పు జరిగిందని సభకు తెలిసిన తరువాత కూడ అక్కడ స్థానిక అధికారులమీద ఈ రోజువరకు చర్య తీసుకోకపోవడానికి కారణం ఏమిటి? రెండవది, ఈ చిన్న విషయంలో ఎంక్వయిరీ పూర్తిచేయడానికి 21 నెలలు ఎందుకు పట్టింది? క్రిందిస్థాయి అధికారులను రక్షించడానికి జిల్లా యంత్రాంగం చేస్తున్న కుట్ర ఇది. మీరు తీసుకోబోయే చర్యలు ఏమిటి? భూసంస్కరణల చట్టం క్రింద మిగులు భూములను స్వాధీనం చేసుకొని, దళితులకు, బలహీనవర్గాల పునరావాసానికి ఆ భూములు కేటాయించే సమయంలో రిజర్వేషన్ విషయంలో ఇబ్బంది ఉందని సి.ఎల్.ఆర్. గవర్నమెంటుకు లెటర్ వ్రాసినా ఇంతవరకు దానిప్పైన చర్య తీసుకోలేదు. రిలాక్సేషన్ ఇవ్వకపోతే "అబ్జెక్షనబుల్ ఎన్‌క్రోచర్స్"కు సరైన న్యాయం చేసే అవకాశం ఉండదు. దయచేసి దానిప్పైన చర్యలు తీసుకొంటారా?

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:- అధ్యక్షా, ఇది రెండు సంవత్సరాల క్రితం జరిగిన వ్యవహారం. ఆ తరువాత ఎంక్వయిరీకి ఆర్డర్ చేశారు. కేవలం న్యూస్ ఐటమ్‌ను ఆధారంగా చేసుకొని, ఇక్కడే, ఇప్పుడే ఆ అధికారిని సస్పెండ్ చేయడం భావ్యంగా ఉండదు. మూడు రోజులలో రిపోర్టు తెప్పించుకొని చర్య తీసుకొంటాను.

(ఉభయ కమ్యూనిస్టు పార్టీలు మరియు కాంగ్రెస్‌పార్టీ శాసనసభ్యులనుండి అంతరాయం)

Sri Gade Venkat Reddy:- You have agreed that there were some irregularities in this deal.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:- నేను ఇమ్మీడియెట్‌గా ఎంక్వయిరీ కంప్లీట్ చేయించి, వారి మీద ఖచ్చితంగా యాక్షన్ తీసుకొంటామని మీద్వారా తెలియచేస్తున్నాను.

శ్రీ ఎం.టి. చౌహాన్:- ఆ ఎం.ఆర్.ఓ. మీద ప్రేమ చూపి, సస్పెండ్ చేయకపోతే, మీరు బదనాం అవుతారు. మీరు ఎందుకు బదనాం అవుతారు?

శ్రీ ఎం.ఎ. గఫూర్:- ఎంక్వయిరీ ఆఫీసర్‌ను మార్పించండి.

12.20 మ. శ్రీ ఎం.ఎ. గఫూర్:- గవర్నమెంటుకు వ్యక్తిగత నిర్ణయం లేదా? మీకు చిత్తశుద్ధి వుంటే ఆయనను సస్పెండు చేయండి.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్(డోర్నకల్):- అధ్యక్షా, గౌరవ మంత్రిగారికి చెప్పేదేమంటే, ఇంతమంది వివిధ పక్షాలవారు, గౌరవసభ్యులందరూ ఈ కేసులో ఆధారం ఉందని, ఎమ్మార్వో కావాలని చేసినట్లు వుందని అంటున్నారు. ఇంతమంది గౌరవసభ్యులు అడిగింది కాదని, బ్యూరోక్రాట్స్ చెప్పేదానికే విలువ ఇస్తున్నారంటే, యిటువంటి కార్యక్రమాలు చేయాలని పరోక్షంగా ఆదేశాలు యిస్తున్నట్లు దీని అర్థం. గౌరవ మంత్రిగారిని అడుగుతున్నాను. గౌరవసభ్యుల గౌరవాన్ని కాపాడుతూ వారిని సస్పెండు చేస్తే, యికముందు రాష్ట్రంలో వుండే ఎమ్మార్వోలు, రెవెన్యూ అధికారులు పొరపాటేద్కైనా చేస్తే చర్య తీసుకుంటారనే భయంతో వుంటారు. కాబట్టి, మరల యిటువంటివి జరిగే అవకాశం వుండదని మనవిచేస్తున్నాను. సభలో యింతసేపు చర్చ జరిగేక కూడా ఆ ఎమ్మార్వోని వెనకేసుకుని వస్తున్నారంటే ఎందుకో అర్థం కావడం లేదు. ఈ రోజున రాష్ట్రంలో ఆర్.ఓ.ఆర్. పట్టా సర్టిఫికెట్లు యిచ్చినప్పటికీ ఎన్నో ఎకరాల భూములు హరిజనులకు, వెనుకబడిన వర్గాలకు అప్పగించకుండా భూస్వాముల చేతుల్లోనే ఉన్నాయి. ఆధారాలతో సహా యిస్తాను. లెజిస్లేటర్సు స్వయంగా రిప్రజెంట్ చేసినప్పటికీ చర్య తీసు కోవడం లేదు. దీనినిబట్టి విషయాలు ఎంత పటుత్వంగా వున్నాయో రెవెన్యూ మంత్రిగారి సమాధానం బట్టి అర్థం అవుతోంది. కాబట్టి, దయచేసి యిందులో వెనకా ముందూ కాకుండా తప్పకుండా వారిని సస్పెండు చేసి, ఒకవేళ విచారణలో వారి తప్పు లేదంటే రీయిన్‌స్టేట్ చేయండి. మంత్రిగారు వెనకేసుకు రావాల్సిన అవసరం లేదని, అలా చేస్తే సమర్థించినట్లు వెనకేసుకు వస్తున్నారని రాష్ట్ర ప్రజానీకం కూడా ఊహిస్తారని కాబట్టి మంత్రిగారు తప్పకుండా వారిని సస్పెండుచేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎం.టి. చౌహాన్:- చట్టం ఎప్పుడు తీసుకువస్తారు? అదికూడా చెప్పండి.

శ్రీ జి. బుచ్చయ్యచౌదరి:- భూసంస్కరణల చట్టం క్రింద పేదవారికి పంచేటప్పుడు పేదవర్గాలకు యిచ్చే రిలాక్సేషను యివ్వనందువల్ల పేదలు నష్టపోతున్నారు. దయచేసి రిలాక్సేషను యివ్వండి.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:– అధ్యక్షా, ఈ రోజు వివిధ అంశాలమీద ఈ ప్రశ్న విషయంలో చాలా దూరం వెళ్లాము. నేను స్పష్టంగా చెప్పాను. తేదీలవారీగా ఏం జరిగిందో చెప్పాను. ఎంక్వయిరీ జరుగుతోంది. న్యూస్ రిపోర్ట్సులో వచ్చిందే తప్ప, వేరే రిపోర్ట్సు లేదని చెప్పాను. అక్కడ ప్రస్తుతం ఎమ్మార్వో లేడు. ట్రాన్స్‌ఫర్ చేశారు. న్యూస్ ఐటమ్‌లో 'ఎం.ఆర్.ఐ. మరియు వి.ఎ.ఓ.' చేశారని ఎలిగేషను ఉంది. మీద్వారా తెలియజేసేదేమంటే ఎం.ఆర్.ఐ. వి.ఎ.ఓ.లను సస్పెండు చేస్తున్నాం.

(అంతరాయం)

తమరు ఒకటి ఆలోచించండి. ఎంక్వయిరీ రిపోర్టు నావద్ద లేదు. ఎంక్వయిరీకి ఆఫీసరును వేశారని, ఎంక్వయిరీ జరుగుతోందని కలెక్టరు తెలిపారు. రిపోర్టు లేకుండా ఎవరు బాధ్యులో ఎలా చెబుతాను.

(అంతరాయం)

శ్రీ ఎం.ఎ. గఫూర్:– శాసనసభ్యులు చెప్పేది వినరా? ఎమ్మార్వో కల్‌ప్రిట్ అని చెబుతున్నాం కదా?

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:– ఎం.ఆర్.ఐ. వి.ఎ.ఒ.లు. అక్కడ వున్నారు.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:– మినిస్టరుగారు ఫలానాకాలంలో ఆ అధికారి వున్నాడని వారి పేరు కూడా చెప్పారు.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:– ఆ ఎమ్మార్వోను ట్రాన్స్‌ఫర్ చేశారు. మేము చేసింది కాదు.

శ్రీ ఎం.టి. చౌహాన్:– ట్రాన్స్‌ఫర్ పనిష్మెంట్ కాజాలదు.

(అంతరాయం)

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:– రెవెన్యూ అధికార్లకు ఆయన చుట్టమా?

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:– ఎం.ఆర్.ఐ., వి.ఎ.ఓ.లను సస్పెండు చేస్తున్నాం. నేనొక్క విషయం చెబుతాను.

శ్రీ గాదె వెంకటరెడ్డి:– ఏ బేసిస్‌మీద మీరు ఆ ఎం.ఆర్.ఐ., వి.ఎ.ఓ.లను సస్పెండ్ చేశారు.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:– సస్పెండు చేయమని అడుగుతారు. చేస్తే వాట్ బేసిస్ అంటారు.

(అంతరాయం)

శ్రీ గాదె వెంకటరెడ్డి:– స్పీకర్ సార్. వేసిన ప్రశ్నకు ఖచ్చితంగా సమాధానం చెప్పారు. వారిచ్చిన సమాధానం ప్రకారం లొసుగులు, తప్పులు జరిగాయి. ఎంక్వయిరీ వేశామన్నారు. దానిలో డిస్‌ప్యూట్ లేదు. దానిని బేస్ చేసుకుని, ఎమ్మార్వోను సస్పెండు చేయమని అన్నిపక్షాలవారూ అడుగుతున్నారు. నేను మనవిచేసేది, ఎమ్మార్వోను సస్పెండు చేయకుండా వి.ఎ.ఓ.ను, ఎం.ఆర్.ఐ.లను మాత్రమే చేశామన్నారు. ప్రైమాఫేసీ ఉంది

కాబట్టి వారిని సస్పెండు చేశారా? M.R.O. is responsible for all these transactions. He is the man who was the Membr of the Assignment Committee. He is the man who has convened the meeting of Assignment Committee. He is the person who has placed the entire records before the Assignemnt Committee. He has necessarily to be held responsible for this. The Government has so far not taken action against the M.R.O. for inclusion of eligible persons in the list. When you have decided to suspend the R.I. and V.A.O. I request the Government to suspend the M.R.O. also, otherwise, it amount to protecting one individual with ulterior interest...that is why I have to pass adverse remarks against the Hon'ble Minister. Since the entire House is of the opinion. I request the Hon'ble Speaker also to suggest to the Government to suspend the M.R.O.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:- అధ్యక్షా, గౌరవసభ్యుల అభిప్రాయాలతో నేను ఏకీభవిస్తున్నాను. లేదని అనను. ఎంక్వయిరీ త్వరగా టోటల్‌గా చేయడానికి చూస్తామని అన్నాను. కాబట్టి పెండింగ్ ఎంక్వయిరీ, సంబంధిత ఎమ్మార్వోతో కలిసి ఆ ముగ్గురు అధికారుల్ని సస్పెండు చేస్తున్నాం.

## సంతాప ప్రతిపాదన

12.30 మ. | మిస్టర్ స్పీకర్:- ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీసభ్యులు శ్రీ కిలారి గోపాల నాయుడు మృతిపట్ల సంతాపము.

ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభ్యులు శ్రీ కిలారి గోపాలనాయుడుగారి మరణంపట్ల ఈ సభ తమ ప్రగాఢ సానుభూతిని వెలిబుచ్చుతూ, శోకార్తులైన వారి కుటుంబసభ్యులకు తమ సంతాపం తెలియజేస్తున్నది.

శ్రీ కిలారి గోపాలనాయుడుగారు 1967-72 మరల 1972-78 నగర నియోజకవర్గం నుండి ప్రాతినిధ్యం వహించారు. 1971వ సంవత్సరంలో శ్రీ పి.వి. నరసింహారావుగారి మంత్రివర్గంలో మంత్రిగా ఉన్నారు. స్వాతంత్ర్య పోరాటంలోనూ, 1972లో ప్రత్యేకాంధ్ర ఉద్యమంలోను పాల్గొని ప్రజలకు అత్యంత సేవ చేశారు. వీరు మద్రాసు అపోలో హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ 1995 డిసెంబరు 18 సాయంత్రం మరణించారు. వారి వయస్సు 81 సంవత్సరాలు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తూ, రెండు నిమిషాలు మౌనం పాటిద్దాము.

(శాసనసభ్యులందరూ రెండు నిమిషాలు మౌనం పాటించారు).

## జీరో అవర్

శ్రీ గాదె వెంకటరెడ్డి:- అధ్యక్షా, స్వర్గీయ మాగుంట సుబ్బిరామిరెడ్డిగారి దారుణమయిన హత్య అన్ని పక్షాలవారు ఏకకంఠంతో ఖండిస్తూ మాట్లాడిన విషయం. శాసన సభలో చర్చించి, కండోలెన్స్ రిజల్యూషన్ పాస్‌చేసిన విషయం తమకు తెలుసు. మొట్టమొదట ప్రభుత్వంవైపునుంచి మాధవరెడ్డిగారు అక్కడికి వచ్చారు. చీఫ్ మినిస్టర్‌గారు వచ్చారు. అన్ని రాజకీయపార్టీలు, తెలుగుదేశం, సిపిఐ, సిపిఐ(ఎం), కాంగ్రెస్‌పార్టీలు వారి దుర్మరణాన్ని తీవ్రంగా ఖండించడం జరిగింది. అయినప్పటికీ, అక్కడక్కడ, విపరీతమయిన ఆలోచనలు, విపరీతమయిన ఎలిగేషన్స్ పత్రికలలో వస్తున్న విషయం మనవి చేస్తున్నాను. నక్సలైట్స్ అనే పాయింట్‌మీద, పోలీసులు నక్సలైట్లమీద వేస్తూ చంపారనే వార్త ప్రబలంగా వచ్చింది. సి.ఎం. గారి స్టేట్‌మెంట్ కూడా గన్‌మ్యాన్ ఫైర్ ఓపెన్‌చేశారని, తరువాత వాళ్ళ కాల్పులు జరిపారనే మాట మాట్లాడారు. అయినప్పటికీ నేను మనవిచేసేది ఏమిటంటే, అన్ని వర్గాలవారు అనుమానం వ్యక్తం చేస్తున్నది మీ దృష్టికి తెస్తున్నాను. ఇదేదో రాజకీయంతో వ్యక్తులు కొంతమంది చేయించారనే పాయింట్‌మీద విపరీతమయిన అర్థాలు ప్రచారంలో ఉన్నాయి. పత్రికలలో కూడా వస్తున్నవి. వీటిని ప్రభుత్వంవారు చూచే ఉంటారు. ఇది చిన్న విషయం కాదు. 30 మంది ఎం.పి.లు తీర్మానం చేశారు. నేను గవర్నమెంటును శంకించడం లేదు. కానీ ప్రభుత్వాన్ని కూడా, ఈనాడు నాయకులను తప్పుదోవ పట్టించేవిధంగా పత్రికాముఖంగా స్టేట్‌మెంట్స్ వస్తున్నాయి. అన్ని రాజకీయ పక్షాలవారు మాట్లాడుతున్నారు. పార్లమెంటు సభ్యులు దీనిని సి.బి.ఐ.కి అప్పగించితే బాగుంటుందని కోరుతున్నాను. సి.బి.ఐ.కి. అప్పగించాలంటే రాష్ట్రప్రభుత్వ అనుమతి కావలసి ఉంటుంది. అందువలన మీ దృష్టికి తెస్తున్నాను. పార్లమెంటు సభ్యులందరూ కూడా దీనిని సి.బి.ఐ.కి అప్పగించితేనే నిష్పాక్షికంగా న్యాయం జరగడానికి అవకాశం ఉంటుంది అంటున్నారు. కాబట్టి ఇతర ఎంక్వయిరీలు కాకుండా, సి.బి.ఐ.తోనే ఎంక్వయిరీ జరపాలని ముఖ్యమంత్రిగారికి విజ్ఞప్తి చేశారు.To dispel all these and in the interest of the Government and in the interest of the political parties, I request the Government to consider this point and send this to C.B.I. for enquiry.

(ఉపసభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు).

సి.బి.ఐ.కి అప్పగించాలని రిక్వెస్ట్ చేస్తున్నాను. ఈ విషయంలో అన్ని రాజకీయ పక్షాలకు బేధాభిప్రాయం ఉండదనే నమ్మకం నాకుంది. మీరేదో అసమర్థులు కాబట్టి సిబిఐకి అప్పగించమంటున్నామని అనుకోవలసిన అవసరం లేదు. డౌట్స్ అన్నీ క్లియర్ అవుతాయి. To clear all doubts from the minds of the public, it is better if the matter is referrede to C.B.I. తమద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాము. లా అండ్ ఆర్డర్ హోంమినిస్టరుగారి వద్ద ఉందో. చీఫ్ మినిస్టర్‌గారివద్ద ఉందో, మరి చీఫ్ మినిస్టరుగారు వచ్చారో లేదో తెలియదు. I request the Government and request the House to recommend to the Government to hand it over to the C.B.I. అనే పద్ధతిగా తమద్వారా మనవిచేస్తున్నాను. ముఖ్యమంత్రిగారిని

సంప్రదించి గానే, సంప్రదించకుండానే సమాధానం రెస్పాండ్ చేస్తే అందరికీ సంతోషం అని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- అధ్యక్షా, గౌరవసభ్యులు వెంకటరెడ్డిగారు విషయాలు చాలా విపులంగా చెప్పడమే కాకండా, సి.బి.ఐ.కి ట్రాన్స్‌ఫర్ చేస్తే బాగుంటుందని చెప్పారు. వారికి తెలుసు. మర్డర్ అయిన తరువాత నేను ముఖ్యమంత్రిగారు వెళ్ళాము. ఆ జిల్లానే కాక ప్రక్క జిల్లాల పోలీసు అధికారులను కూడా అప్రమత్తంచేసి వెంటనే యాక్షన్ తీసుకోమని సి.బి.ఐ.కి అప్పగించడం జరిగింది. ఎడిషనల్ డి.జి.దొరగారు రెండురోజులు అక్కడే ఇన్వెస్టిగేషన్ ఉన్న విషయం మీకు తెలుసు. ఇది ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువెడతాను. నాకు కొంత సమయం ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ గాదె వెంకటరెడ్డి:- ముఖ్యమంత్రిగారు కూడా లేరు కదా. సమయం తీసుకొని చెప్పండి. ఎం.పి.లు అందరూ యునానిమస్‌గా డిమాండు చేశారు. మేము కూడా రాష్ట్ర ప్రభుత్వం అటుచేసింది. సక్రమంగా పోలీసులు చేయడంలేదు అనే నిందలు రాకుండా, ఆరోపణలు రాకుండా ఈ విషయాన్ని మీ దృష్టికి తెచ్చాను. లేకపోతే we are not doubting the sincerity or the capability of the Chief Minister and the Home Minister, but certain doubts have arisen in the minds of the public and they have to be dispelled. చాలా ప్రధానమయిన సమస్య ఇది. హత్యచేయబడిన ఎం.పి. చాలా మంచివ్యక్తి. పేరుప్రఖ్యాతులు ఉన్న వ్యక్తి. ఎవరికీ నష్టం చేయని వ్యక్తి. అందరికీ సహాయం చేసే వ్యక్తిని దారుణహత్య చేశారనే అభిప్రాయం ఉంది. వాస్తవాలు తెలియాలంటే సి.బి.ఐ. ఎంక్వయిరీకి వేస్తే, అది గవర్నమెంట్ ఆఫ్ ఇండియా కండక్టు చేస్తారు. ఏదో ఒక నిర్ణయానికి వస్తారు. న్యాయం జరగడానికి అవకాశం ఉందనే అభిప్రాయం ప్రజలలో ఉంది. అది కన్సిడర్ చేయమని కోరుతున్నాను. ఇది ప్రభుత్వ అసమర్థత అని చెప్పడంలేదు. ఆ వెర్షన్ వద్దు. చీఫ్ మినిస్టర్‌గారి స్టేట్‌మెంట్‌లో నక్సలైట్స్ కంటె ముందు గన్‌మ్యాన్ ఫైర్ ఓపెన్ చేశారని తెలిసి అన్నారో, తెలియక అన్నారో తెలియదు. అది కరక్టు స్టేట్‌మెంట్ అవునో కాదో తెలియదు.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- గౌరవసభ్యులు చెప్పినదానికి నాకు కొంత సమయం ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- రేపు చెప్పండి ఈ విషయం. రేపు చెప్పమని చెప్పండి సార్.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- జనార్ధనరెడ్డిగారూ, వెంకటరెడ్డిగారికి అన్ని విషయాలు తెలుసు. పోలీసులు ఏమిచేసింది తెలుసు. మేము చర్యలు తీసుకుంటున్నది కూడా తెలుసు. రాష్ట్రపోలీసు మీద అనుమానం లేదు. మాగుంట సుబ్బరామిరెడ్డిగారి విషయానికి వస్తే వారికి అన్ని పార్టీలతో సంబంధాలు ఉన్నాయి. ఎవరికీ దీనిలో వేరే అభిప్రాయం లేదు. అదే ఉద్దేశ్యంతో నిందితులప్పై చర్యలు తీసుకోవాలని అరెస్టు చేయడం జరిగింది. మిగిలిన వారిని కూడా పట్టుకోడానికి చర్యలు తీసుకుంటున్నాము. మీరు రిక్వెస్టు చేశారు కాబట్టి నాకు టైమ్ ఇవ్వమని కోరుతున్నాను.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- టైమ్ తీసుకొని రేపు చెప్పుమని అంటున్నాము గదా?

శ్రీ ఎ. మాధవరెడ్డి:- జనార్ధనరెడ్డిగారూ, మీరు అన్నదానికి స్పందిస్తూనే ఉన్నాము. గతంలోకి ఒకసారి చూడండి. మాతోలు పల్చగానే వుంది. మందం లేదు. తొందరగానే స్పందిస్తున్నామని తెలియజేస్తున్నాను.

(అంతరాయం)

12.40 మ. మీరు జీరో అవర్‌లో రెయిజ్ చేశారు. గౌరవసభ్యులు గాదె వెంకటరెడ్డిగారు ఉన్న విషయాలు చెప్పారు. దానిమీద నేను వెంటనే సమయం ఇవ్వండని అడిగాను. మీరు దానిని పొలిటికలైజ్ చేయకండి. మాగుంట సుబ్బిరామిరెడ్డిగారిపైన మాకు కూడా గౌరవం ఉంది. కాని దానికి మీరు ఇన్‌సిస్ట్ చేసి ఇప్పుడు చెబుతారా? రేపు చెబుతారా, నిమిషంలో చెబుతారా అంటే ఎట్లా? నా బదులు మీరే సమాధానం చెప్పండి.

శ్రీ గాదె వెంకటరెడ్డి:- ఇటువంటి విషయాలలో రాజకీయం చేయాలని, రాజకీయ లబ్ధి పొందాలనే వాటిని మేము ఎప్పుడూ అంగీకరించేవారం కాదు. ఇది అందరికీ సంబంధించిన సమస్య. ఒక మంచి వ్యక్తి దుర్మరణం చెందారు. మాధవరెడ్డిగారు వచ్చారు. సి.ఎం. చంద్రబాబునాయుడుగారు వచ్చారు. వారికి సిన్సియారిటీ ఉందని చెప్పాను. దాని గురించి ఆలోచించవలసిన అవసరం లేదు. మీరు వచ్చారు. చూశారు, పోలీసు డిపార్టుమెంటుకూడా యాక్టివ్‌గా పనిచేసింది, ఇద్దరిని అరెస్టు చేశారు. The information that is furnished to the Hon'ble Minister, at the time of making the statement was not correct.. నేను ఎందుకు మనవిచేస్తున్నానంటే, ఏదో మాధవరెడ్డిగారు, చంద్రబాబునాయుడుగారూ చేయలేదని అనడం లేదు. We are requesting the Hon'ble Minister to contact the Hon'ble Chief Minister and let us know the opinion of the Government in this regard by tomorrow. Sir, it is the prerogative of the Government to concede to the request and agree to send it to the CBI. We request on behalf of our party. Sir, the M.Rs have requested and the Public has requested to entrust this to the C.B.I. Sir, let that announcement be made tomorrow. We will be happy if it is made tomorrow Sir.

శ్రీ జి.ఎం.ఎస్.వి. ప్రసాద్(తాడికొండ):- అధ్యక్షా, నేను ప్రస్తావించబోయే విషయం గుంటూరు జిల్లా తాడేపల్లిలో 2 సంవత్సరాల క్రితం మూసివేయబడిన ఒక సిమెంటు ఫ్యాక్టరీ గురించి. అక్కడ 500 మంది కార్మికులు పనిచేసేవారు. అంతకుముందు ఇది ఎ.సి.సి. వారి యాజమాన్యం క్రింద ఉండేది. సబ్‌సీక్వెంట్‌గా వారు హెచ్.ఎం.టి., కలకత్తా వారికి అమ్మారు. ఆ రోజున ఉన్న క్లాజు ప్రకారం ఈ తాడేపల్లి నుంచి 90 కి.మీ. దూరంలో ఉన్న సీతానగరంలోని క్వారీలు కూడా అగ్రిమెంటు ప్రకారం వారికి స్వాధీనం చేయడం జరిగింది. తరువాత హెచ్.ఎం.టి. వారు దానిని నడపకూడా లాకౌట్ చేశారు. లాకౌట్ చేసిన తరువాత కొందరు ఉద్యోగస్థులతో మాట్లాడుకుని 'గోల్డెన్ హ్యాండ్ షేక్' క్రింద వాలంటరీ రిటైర్‌మెంట్‌లో ఇచ్చే బెనిఫిట్సులో 1/3వ వంతు ఇచ్చారు. తరువాత

సంవత్సరంలోగా క్లియర్ చేస్తామని అన్నారు. పోయినవారు పోగా, మిగిలినవారు 350 మంది సిమెంటు ఫ్యాక్టరీలో ఉన్నారు. హెచ్.ఎం.టి. కంపెనీ ఎ.సి.సి. వారి నుంచి ఫ్యాక్టరీని తీసుకున్ననాటినుంచి నేటివరకు ఓపెన్ చేయలేదు. 350 మంది కార్మికులకు పని లేని పరిస్థితి వచ్చింది. అంతటితో ఆగలేదు. వారు ఉన్న క్వార్టర్సుకు ఎలక్ట్రిసిటీ, వాటర్ లేవు. అంతా బంద్ అయిపోయింది. లేబర్ కమీషనర్ దగ్గర నిన్న కూడా చర్చలు జరిగాయి. లేబర్ కమీషనర్‌గారు ఈ సమస్యను సెటిల్ చేయలేకపోయారు. ఈ మధ్యకాలంలో, గౌరవ ముఖ్యమంత్రిగారు గుంటూరు జిల్లా వచ్చినపుడు ఆ కార్మికులు కలిస్తే, కార్మికులందరినీ పిలిచి తప్పకుండా సెటిల్ చేస్తామని ముఖ్యమంత్రిగారు హామీ ఇవ్వడం జరిగింది. అయినా ఈ రోజు వరకు 350 మంది కార్మికులకు ఇంటిలో దీపంలేక, త్రాగడానికి నీరు లేక, జీత భత్యాలు లేక కుటుంబాలను పోషించలేని పరిస్థితి వచ్చింది.

శ్రీ పి. రామస్వామి:- అధ్యక్షా, ప్రసాద్‌గారు ఇంత తీవ్రమైన విషయం చెబుతున్నా మంత్రులెవరూ నోట్ చేసుకోవడం లేదు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- లేబర్ మినిస్టర్‌గారున్నారు. వారు నోట్ చేసుకుంటు న్నారు.

శ్రీ జి.ఎం.ఎస్.పి. ప్రసాద్:- ఈ నేపథ్యంలో అక్కడ ఒక విచిత్రమైన పరిస్థితి ఏర్పడింది. ఎ.సి.సి. వారు హెచ్.ఎం.టి. వారికి అమ్మిన క్వారీలు తీసుకున్నారు. క్వారీలు లేకుండా కంపెనీని నడపడం సాధ్యం కాదు. ప్రభుత్వంవారు కూడా ఎ.సి.సి.వారికి, క్వారీలు ఖాళీగా ఉంచుకున్నారు కనుక దానిని మేము స్వాధీనం చేసుకుంటామని నోటీసు ఇచ్చారు. లేబర్ కమీషనర్‌గారి దగ్గర చర్చలు జరుగుతున్నాయి కాని కార్మికులకు ఉద్యోగాలు లేవు. కంపెనీని తెరిపించడానికి ప్రభుత్వం కూడా ఎటువంటి చర్య తీసుకోలేదు. ఇది 350 మంది కుటుంబాలకు సంబంధించిన సమస్య కాబట్టి, ముఖ్యమంత్రిగారు హామీ ఇచ్చారు కాబట్టి, ఎ.సి.సి.వారు, హెచ్.ఎం.టి. వారూ కార్మికులనూ, ప్రభుత్వాన్ని మోసం చేశారు కాబట్టి వెంటనే ప్రభుత్వం దీంట్లో జోక్యం చేసుకుని ఉద్యోగస్థులద్వారా కాకుండా డైరక్టుగా ప్రభుత్వం దానిని టాకిల్ చేసి ముఖ్యమంత్రిగారు ఇచ్చిన హామీ మేరకు అక్కడ ఉన్న కార్మికులతో, మేనేజిమెంటుతో కూడా మాట్లాడి, ఈ సమస్యకు సత్వర పరిష్కారం చేసి ఆ కుటుంబాలను కాపాడతారని మీద్వారా కోరుతున్నాను.

శ్రీ టి. శ్రీనివాసయాదవ్:- అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పిన విషయంలో నేను మనవి చేయదలచుకున్నదేమిటంటే, అటు ఎ.సి.సి. మేనేజిమెంటువారూ, ఇటు కార్మికులూ కూడా లేబర్ కమీషనర్‌గారితో మాట్లాడడం జరిగింది. అందరినీ సమావేశపరచి, వారందరి తోనూ మాట్లాడి, ఈ సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని మీద్వారా తెలియజేసుకుంటున్నాను.

శ్రీ పి. రామయ్య:- అధ్యక్షా, ఇది స్మాల్‌స్కేల్ ఇండస్ట్రీస్‌కు సంబంధించిన సమస్య. దానికి ఎవరు బాధ్యత వహిస్తున్నారో తెలియదు కాని, సంబంధిత మంత్రిగారు నోట్ చేసుకుంటారని అనుకుంటున్నాను.

'లిడ్‌క్యాప్' సంస్థలో అప్పుడుగున్న ఉన్న దళితులు ఎక్కువగా పనిచేస్తూ ఉంటారు. గత 15, 20 సంవత్సరాల నుంచి పీస్ రేట్ చేసుకునే దళిత కుటుంబాలు 150 నుంచి

200 వరకు ఉన్నాయి. ఈ మధ్యకాలంలో పనిలేదు. ఇప్పుడు పని వచ్చింది. డి.జి.పి.గారు దయతో పని ఇప్పించారు. వారు 1 కోటి 62 లక్షల విలువగల ఆర్డర్లు ఇచ్చారు. పని దొరకగానే ఆ 150 మంది కుటుంబాలవారికి పని కల్పించకుండా వారి పొట్టలు మాడుస్తూ యాజమాన్యం ప్రైవేటు కాంట్రాక్టర్లకు ఇచ్చింది. ఇదెక్కడైనా న్యాయంగా ఉందా? మీరే చెప్పండి. కాని ఇది న్యాయం కాదు. ఆ 150 మందికి పని ఇవ్వకుండా, వారి పొట్టలు మాడుస్తూ, ప్రైవేటు కాంట్రాక్టర్లకు ఇచ్చారు. ఇందులో ఏమి పరమార్థముందో తెలియదు. ఆ ప్రైవేటు కాంట్రాక్టర్లకు ఇస్తే, యాజమాన్యంలో ఎం.డి. ఇతర ఉద్యోగులకు కమీషన్లు ఇస్తారు. కమీషన్లకు పాల్పడి పనిలేకుండా చేసే దుర్బుద్ధి యాజమాన్యాలకు ఉంటే ఇక ఉపాధి ఎట్లా కల్పిస్తాము అనేది ప్రభుత్వం ఆలోచించవలసిన అవసరం ఉంది. వెంటనే వారికి పని కల్పించాలి. మేనేజ్‌మెంటు పైన చర్య తీసుకోవాలని నేను కోరుతున్నాను.

ఆ విషయమై నినాదాలు చేస్తూ ఎం.డి. ఆఫీసుముందు మా గోడు వినండని వారు అడిగితే పోలీసులను పంపిస్తారా, చితక బాదిస్తారా, చిత్రహింసలు పెడతారా? ఏమి న్యాయమండీ ఇది. దీనిని పరిశీలించవలసిన అవసరం ఉంది. వారిమీద ఉన్న నిర్బంధాన్ని ప్రభుత్వం తొలగించాలి. వారికి పని కల్పించాలి. మంత్రిగారు స్పందించి, ప్రభుత్వం తరఫున ఏమైనా ఒక మాట చెబితే సంతోషిస్తాను.

శ్రీ టి. శ్రీనివాస యాదవ్:-- అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పిన విషయాలు విన్నాను. వారు వివరాలు ఇస్తే తప్పకుండా, .....

శ్రీ పి.రామయ్య:-- ఓపెన్‌గా హౌజ్‌లో చెబితే ఇంకా వివరాలు ఏమి కావాలి? 150 మందిని పని లేకుండా ప్రైవేటు కాంట్రాక్టర్లకు 1 కోటి 50 లక్షల రూపాయల పని ఇస్తూంటే, వారు కమీషన్లు కొట్టేస్తూ ఉంటే, ఇంకా వివరాలు ఏమి కావాలి?

శ్రీ టి. శ్రీనివాస యాదవ్:-- ఈ విషయం నోట్ చేసుకున్నాను, తప్పకుండా పరిష్కరిస్తామని గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగర్‌రావు:-- అధ్యక్షా, రాష్ట్రంలో తెలుగు బాలల విజ్ఞాన పారితోషికం అనే పథకం ఒకటి ఉంది. ఈ పథకంలో ప్రతిభ కలిగిన విద్యార్థులను 7వ తరగతిలో ఎంపిక చేసి, వారు 10వ తరగతికి చేరేసరికి ప్రతి సంవత్సరం రు.500/-- ఇచ్చే అవకాశం ఉంది. ఆ కార్యక్రమం అమలు అవుతోంది. రాష్ట్రంలో ప్రభుత్వాలు మారితే మారతాయి. కాని రాష్ట్రవ్యాప్తంగా అనేకమంది పేద, ప్రతిభ కలిగిన విద్యార్థులు ఈ పథకం వల్ల లబ్ధిపొందే వారున్నారు. కొంతమంది ధనికులు ఉంటే ఉండవచ్చు. కట్టుకోవ డానికి బట్టలేని, కడుపునిండా తినడానికి తిండిలేని ఈ పిల్లలు పాలకుల, అధికారుల అజ్ఞానంవల్ల రాష్ట్రవ్యాప్తంగా బాధ పడుతున్నారు. దీనికి నెల్లూరు తాజా ఉదాహరణ. 7వ తరగతి తరువాత 8వ తరగతిలో ఒకసారి ఇచ్చారు రు. 500/-- దాని తరువాత 10వ తరగతి చేరేవరకు ఎటువంటి డబ్బులు ఇవ్వడంలేదు. జిల్లాలకు చెందిన ఎడ్యుకేషన్

డిపార్టుమెంటు బడ్జెట్‌లో కేటాయింపులున్నప్పటికీ కూడా దానిని డైవర్టు చేస్తున్నారు.
12.50 | రాష్ట్రంలో పిల్లలకు చెందవలసిన ఈ బడ్జెట్ కోత కోసినా ఫరవాలేదు. రివైజ్డ్
మ. | ఎస్టిమేట్స్ ఉన్నాయి. ప్రభుత్వ శాఖలలో దీనిని సవరించుకోవచ్చు. కాని ప్రతిభ
కలిగిన విద్యార్థులకు సంబంధించిన ఈ అంశం మీద ప్రభుత్వం నిర్లక్ష్యం చూపడం దారుణమయిన విషయం. కాబట్టి ఈ పథకం వెంటనే అమలుజరిగేటట్లు చేయవలసిందిగా కోరుతున్నాను. ఇది రాష్ట్రవ్యాప్త సమస్య. ఆర్థిక సహాయం ఇప్పించేందుకుగాను ఎవరికి డైరెక్టు చేస్తారో వారికి చేయమనండి. దీనిని నోట్ చేసుకుంటే కాదు. మంత్రిగారు అస్యూరెన్స్ ఇవ్వవలసిందిగా కోరుతున్నాను. ఎందుకంటే ప్రతిభ కలిగిన విద్యార్థులు సంతోషిస్తారు. వారికి ఊరట కలుగుతుంది. Let the Minister take the responsibility.

శ్రీ కె. శ్రీహరి:– ఇది తెలుగు బాలల పారితోషికం కాదు. తెలుగు విజ్ఞాన పారితోషికం. గౌరవసభ్యులు చెప్పిన విషయం కరెక్టు. నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రిగారికి తెలియజేస్తాను.

Sri Asaduddin Owaisi(Charminar):-Sir, fixing of street lights in the Twin Cities has been taken over by the Municipal Corporation four months back. Once this City was known as city of lights and now it is city of darkness. The MCH has completely failed and that too in a pathetic way. They did not fix a single light ever since they had taken over. Through you, I request the Minister to look into this matter. It is a very serious matter. So many accidents are occurring every day. Despite so many representations, no action has been taken. The MCH people say that they don't have funds to buy street lights and poles, why was this subject transferred to them? If they cannot handle it, let it be given back to the Electricity Department. It is a very serious matter.

(అంతరాయం)

శ్రీ టి. సీతారాం:– అధ్యక్షా, గౌరవసభ్యులందరూ వ్యక్తపరచిన ఆవేదనను అర్థం చేసుకున్నాను. అది కొంతవరకూ యదార్థం. ఈ మధ్యనే హెవీ రైన్స్, ఫ్లడ్స్ నుండి కొంత ఫండ్స్ మన కార్పొరేషన్‌కి అలోకేట్ చేయడం జరిగింది. అందులో ఎలక్ట్రిఫికేషన్‌కి కొంత డైవర్టు చేయమని చెప్పాము. అందులో డైరెక్షన్స్ స్పష్టంగా ఇచ్చాము. Certainly that will be rectified.

శ్రీ ఎం. శశిధర్‌రెడ్డి:– ఈ మునిసిపల్ కార్పొరేషన్ పరిధికి స్ట్రీట్‌లైట్స్ ట్రాన్స్‌ఫర్ చేసినందువల్ల ప్రజలకు చాలా ఇబ్బందిగా ఉంది. వారు సూచించిన ఆఫీస్‌కి వెళ్ళి కంప్లయింట్ చేయాలంటే అది సాధ్యమయ్యేది కాదు. దీనిని ఎలక్ట్రిసిటీ బోర్డువారికి అప్పజెబితే బాగుంటుందని తమద్వారా మంత్రిగారికి తెలియజేస్తున్నాను.

Sri T. Sitaram:- Certainly we will examine. We will take necessary steps.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- హైదరాబాదు నగరంలో వీధి దీపాలు వెలగకపోవడంవల్ల ప్రజలందరూ అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. ముఖ్యంగా ఇళ్ళలో పవర్‌కట్, ఇండస్ట్రీస్‌లో పవర్‌కట్, అగ్రికల్చర్‌కి సంబంధించి పవర్ కట్. ఇక బయట రోడ్డుమీదకు వచ్చేసరికి అక్కడా వీధి దీపాలు ఉండవు. ఈ స్ట్రీట్‌లైట్ మెయిన్‌టెనెన్స్ ఇంతకుముందు ఎలక్ట్రిసిటీ బోర్డువారు చేసేవారు. ఇప్పుడు మునిసిపల్ కార్పొరేషన్ తీసుకున్నప్పటి నుండి మెయిన్‌టెనెన్స్ సరిగ్గా లేదు. ఎలక్ట్రిసిటీ బోర్డువారి దగ్గర ఎక్విప్‌మెంట్, ఆ మెటీరియల్ అన్నీ ఉంటాయి. కాబట్టి వెంటనే దీనిని ఆ ఎలక్ట్రిసిటీ బోర్డువారికే అప్పజెబితే బాగుంటుందని, ఆ విధంగా చేయడానికి అవకాశం ఉందని మంత్రిగారిని తమద్వారా కోరుతున్నాను.

శ్రీ టి. సీతారాం:- గౌరవసభ్యులు జనార్ధన్‌రెడ్డిగారు చెప్పారు. మునిసిపల్ కార్పొరేషన్‌వారు చేస్తున్న ఈ పనిని ఎ.పి.ఎస్.ఇ.బి.కి ఇవ్వవలసిందిగా వారు అడుగుతున్నారు. ఆ విషయాన్ని తప్పకుండా పరిశీలిస్తాము. ఈ మధ్యనే రెవ్యూ మీటింగ్ కండక్టు చేయాలని అనుకున్నాము. ఆ సమావేశానికి సంబంధిత అధికారులను, అన్ని రాజకీయ పార్టీల నాయకులను, సిటీకి చెందిన శాసనసభ్యులను పిలిచి సమీక్షించిన తదుపరి చర్యలు గైకొనాలని అనుకున్నాము.

శ్రీ పి. పురుషోత్తమరావు:- అధ్యక్షా, నిరుద్యోగులైన పి.ఇ.టి. ట్రైనింగ్ అయినవారు నిరాహార దీక్ష చేస్తున్నారు. గత 12 సంవత్సరాలుగా ఈ పి.ఇ.టి. ట్రైనింగ్ పూర్తిచేసినవారు ఉద్యోగం లేకుండా ఈ నిరాహార దీక్షను 12 రోజులనుండి చేస్తున్నారు. దాదాపు 25,000 మంది ట్రైనింగ్ పూర్తి చేసినవారు ఈనాడు ఖాళీగా ఉన్నారు. 1994లో 22,000 మంది టీచర్స్‌ని అపాయింట్ చేస్తామని నోటిఫికేషన్ ఇస్తే అందులో పి.ఇ.టి.లను మెన్షన్ చేయడం జరగలేదు. 5,000 మంది స్త్రీలు ట్రైనింగ్ అయినవారు ఉన్నారు. ఆంధ్రప్రదేశ్ ఎడ్యుకేషన్ ఆర్టికల్ 74 ప్రకారం 250 మంది విద్యార్థులకు ఒక పి.ఇ.టి.ని నియమించాలని ఉంది. 2 సంవత్సరాల నుండి ఒక్కరినీ కూడా నియమించలేకపోయారు. వారంతా ఆందోళన చేస్తున్నారు. మంత్రులు, ముఖ్యమంత్రులు హామీ ఇస్తున్నా ఏమీ జరగడం లేదు. గత ముఖ్యమంత్రి ఎన్.టి. రామారావుగారు హామీ ఇచ్చారు. ఇప్పుడు చంద్రబాబునాయుడుగారు హామీ ఇచ్చారు. ఎన్ని హామీలు ఇచ్చినా 12 సంవత్సరాల నుండి ఒక్క పోస్టు కూడా భర్తీ కాలేదు. ప్రతి సంవత్సరం 5,000 మందికి ట్రైనింగ్ ఇస్తున్నాము. వారంతా ఎంతో ఆశతో ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజీలలో రిజిస్టర్ చేయించుకుంటున్నారు. ఈనాడు మన భారతదేశంలో జాతీయ స్థాయిలో మన క్రీడాకారుల ప్రతిభను కనపరిచే పరిస్థితి లేదు. మనరాష్ట్రం పేరు ప్రతిష్ఠలు మంటకలుస్తున్నాయి. ఈ ఖాళీ పోస్టులలో ఎంప్లాయిమెంట్‌లోని సీనియారిటీని బట్టి నిరుద్యోగులను తీసుకొని భర్తీ చేయవలసిందిగా తమద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

డా. ఎస్. వేణుగోపాలాచారి:- సంబంధిత మంత్రిగారికి సమాచారాన్ని అందచేస్తాను.

శ్రీమతి ఎ· అన్నపూర్ణాదేవి(ఆర్మూరు):– అధ్యక్షా, ఇది మద్యనిషేధం అమలుశాఖ మంత్రిగారికి సంబంధించినది· రాష్ట్రంలో మద్యనిషేధం పకడ్బందీగా చేయాలనే కృత నిశ్చయంతో ఉన్న మన ప్రభుత్వాన్ని నీరు కార్చాలన్న అభిప్రాయంతో కొందరు ప్రముఖులు, స్వార్థ ప్రయోజనాలకోసం నా నియోజకవర్గంలో మద్యం దొంగరవాణా చేస్తున్నారు· మొన్ననే కొత్తగా వచ్చిన ఏ·ఎస్·పి·గారు కొంతమందిని ఆధారాలతో, మహిళల అభ్యర్థనల మేరకు అరెస్టు చేసి ఇంటరాగేట్ చేయడం జరిగింది· కొంతమందిని చేశారు, కొంతమంది తప్పించుకొని పోయారు· ఈ విషయంలో పెద్ద పెద్ద నాయకుల హస్తం ఉందని తెలిసింది· ఈ విషయమ్మై మద్యనిషేధం శాఖామాత్యులకు కోరేదేమంటే ఏ పెద్ద పెద్ద నాయకులు బాధ్యులో వారిని అరెస్టుచేసి వారిమీద చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను·

1·00 మ· డా· ఎన్· జనార్ధన్‌రెడ్డి:– గౌరవ సభ్యురాలు చెప్పిన దానిని నోట్ చేసుకున్నాను· దీనివెనుక ఎంత పెద్దవాళ్ళు వున్నా సరే తప్పకుండా వారిని అరెస్టు చేస్తామనీ, తప్పకుండా వారిపై చర్య తీసుకుంటామనీ తమద్వారా తెలియజేస్తున్నాను·

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:– సంపూర్ణ మద్యనిషేధం ఏవిధంగా వుందో వాళ్ళు చెపుతున్నారు· ముఖ్యమంత్రిగారూ చెపుతున్నారు· అసలు దేనికి మద్యపాన నిషేధం పెట్టారు?

డా·ఎన్· జనార్ధన్‌రెడ్డి:– మైదుకూరులో 30 మంది చనిపోయినపుడు మీరు ఏమి చర్య తీసుకున్నారు? మీరు అధికారంలో ఉండి అప్పుడు ఏం చేశారు? మీ మంత్రిగారుగానీ, ముఖ్యమంత్రిగారు గానీ రాజీనామా చేశారా? అది చెప్పండి·

(అంతరాయం)

శ్రీ టి·ఎస్·ఎల్·నాయకర్(సంపర):– అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్‌లో చరిత్రలో ఒక విపత్కర సంఘటన జరిగిందని నేను తమద్వారా తెలియజేస్తున్నాను· 8·11·1995న తుఫాను సంభవించింది· అందులో శ్రీకాకుళం జిల్లాలో, ప్రకాశం జిల్లాలో, వైజాగ్ జిల్లాలో, ఈస్టు గోదావరి జిల్లాలో యిలా అనేకచోట్ల అనేకమంది మత్స్యకారులు చనిపోవడం జరిగింది· శ్రీకాకుళంలో 12 మంది, వైజాగ్‌లో 99 మంది ఈస్టు గోదావరిలో 10 మంది చొప్పున చనిపోవడం జరిగింది· మేము శ్రీకాకుళం నుండి, కాకినాడ నుంచి ఫోన్ చేశాము· ఆ ప్రజలను రక్షించవలసిందిగా అధికారులను కోరాము· ఒక హెలికాప్టరును పంపవలసిందిగా కూడా కోరాము· అయితే ఆ సంబంధితాధికారులు సరైన సమయంలో తగు చర్య తీసుకోక పోవడంతో అనేకమంది మత్స్యకారులు చనిపోవడం జరిగింది· ఈ విషయమ్మై మేము సి·యం·గారిని అడుగుతున్నాము· వారు లెటర్‌లో 28 మంది మాత్రమే చనిపోయారని చెపుతున్నారు· వారి కుటుంబాల వారికి ఎక్స్‌గ్రేషియా చెల్లించవలసిందిగా కోరితే, 15వేల రూపాయలు ఇవ్వవలసిందిగా ఆదేశాలందితే 5వేల రూపాయలను మాత్రమే యిచ్చి వారి కళ్ళ నీళ్ళు తుడిచారు· ఇందులోనే ఎన్నో అవకతవకలు జరిగినాయి· కనుక మంత్రిగారికి మా మనవి ఏమంటే 15వేల రూపాయలను వారికి రెవిన్యూ మంత్రిగారు యిప్పించేలా చేయాలనే, ఫారిన్ ఎక్స్చేంజ్ చాలా వస్తున్నది· కనుక ఈ 15 వేల రూపాయలను యివ్వడంలో వెంటనే·

తగుచర్యలు తీసుకోవాలనీ, ఈ అన్యాయంలో పాలుపంచుకున్నవారిని ఎంక్వయిరీచేసి వాస్తవాలను మంత్రివర్యులు గమనించి వెంటనే బాధితుల కుటుంబాలకు రిలీఫ్ ఫండును యిచ్చే ఏర్పాటుచేయాలని కోరుతున్నాను·

శ్రీ బి· వీరారెడ్డి:— మొన్న స్టైక్లోన్‌లో చనిపోయిన వారికి అందరికీ ఎక్స్‌గ్రేషియా యివ్వాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది· మిస్ అయిన వారికి 5వేల రూపాయల చొప్పున యివ్వాలని కూడా చెప్పడం జరిగింది· అలా యివ్వడం జరిగింది· ఎక్కడ్నైనా ఒకటి రెండు చోట్ల యివ్వడం జరుగకపోయినట్లయితే వివరాలను మాకు యివ్వండి· వెంటనే తగు చర్యలు తీసుకుంటాము·

## అర్జీల సమర్పణ·

శ్రీ డి· చినమల్లయ్య:— అధ్యక్షా, గుంటూరు జిల్లా, నర్సరావుపేట మండలం, దొండపాడు గ్రామానికి చెందిన 80మంది సంతకాలు చేసి యిచ్చిన పిటిషను యిది· ఇందులో వృద్ధులు, వితంతువులు తమకు నెలకు యివ్వబడే 30 రూపాయల పెన్షన్ జనవరి, 95 నుండి డిసెంబరు 95 వరకూ యివ్వబడలేదు· దానితో వాళ్ళు చాలా యిబ్బందులు పడుతున్నారు· అంతేకాకుండా యిస్తున్న పెన్షన్ నేడు పెరిగిన ధరలకనుగుణంగా 100 రూపాయలు చేయవలసిందిగా కూడా వారు కోరుతున్నారు· ఇందులో 80 మంది సంతకాలు చేశారు· కనుక వారికి జనవరినుంచీ డిసెంబరు వరకూ పెన్షన్ మంజూరు చేయడము, మరియు పెన్షన్‌ను 100 రూపాయలకు పెంచడము చేయవలసిందిగా తమద్వారా కోరుతూ పిటిషనును తమకు పంపుతున్నాను·

(గౌ· డెప్యూటీ స్పీకర్‌గారికి పిటిషనును అందజేశారు)·

శ్రీ జె· రంగారెడ్డి:— నా నియోజకవర్గం మిర్యాలగూడాలో కె·ఎస్·ఎం·డిగ్రీ కళాశాల ఉంది· ఇక్కడకు 150 కి·మీ దూరంలో ఎక్కడా ప్రభుత్వ డిగ్రీ కళాశాల లేదు· ఈ ప్రాంతం దినదినం అభివృద్ధిని చెందుతున్నా యిక్కడ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లేకపోవడం శోచనీయం· అందువల్ల ఈ ప్రాంతంలోని అనేకమంది విద్యార్థినీ విద్యార్థులు, చదువు మానుకోవలసి వస్తున్నది· ఈ విషయం గురించి గతంలో ముఖ్యమంత్రిగారికి విన్నపం చేసుకోవడం జరిగింది· అనేకమంది విద్యార్థులు, గ్రామసర్పంచులు కూడా యిందులో సంతకాలు పెట్టారు· విద్యార్థులు 4, 5 రోజుల నుంచీ రిలే నిరాహార దీక్ష చేస్తున్నారు· అందువల్ల వెంటనే ఈ విషయాన్ని ముఖ్యమంత్రిగారికి తెలుపవలసిందిగా తమ ద్వారా కోరుకుంటున్నాను·

(గౌ· డెప్యూటీ స్పీకర్‌గారికి పిటిషనును అందజేశారు)·

శ్రీ కె· సుబ్బరాజు:— అధ్యక్షా,. రాష్ట్రంలోని వికలాంగ · నిరుద్యోగులకు సంబంధించిన విషయం యిది· వారికి నిరుద్యోగ భృతి యివ్వని కారణంగా వారు చాలా బాధలు పడుతున్నారు· 1992 నుంచీ వారికి నిరుద్యోగభృతి యివ్వడం లేదు· 977 మంది నిరుద్యోగులున్నారు· అలాగే బాల బాలికల హాస్టల్స్‌లో స్టైఫండు, కేవలం దినసరి

5 రూపాయలు మాత్రమే యిస్తున్నారు. యిది కూడా వారికి చాలదు కనుక, వాటిని పరిశీలించి వారి సమస్యలను పరిష్కరించవలసిందిగా విద్యార్థులు సమర్పించిన పిటీషను యిది. దీనిని తమకు పంపుతున్నాను.

(గౌ. డిప్యూటీ స్పీకరుగారికి పిటీషనును అందజేశారు).

శ్రీ ఎన్. నరసింహారెడ్డి(నల్గొండ):- అధ్యక్షా, రాష్ట్రంలో జాతీయ విద్యా విధానంలో భాగంగా 23 జిల్లాలలో డైట్ కేంద్రాలు వున్నాయి. అందులో బోధనా సిబ్బంది వున్నారు. వారికి సర్వీసు రూల్స్ కావాలని గతంలో ఈ శాసనసభలో విజ్ఞప్తి చేయడం జరిగింది. కానీ దానిపై ఎటువంటి చర్య తీసుకోలేదు. హామీ యిచ్చినా యింతవరకూ అమలు చేయలేదు. కనుక వాటిని వెంటనే అమలుచేయాలని కమిటీకి తమద్వారా పిటీషనును అందజేస్తున్నాను.

(గౌ. డిప్యూటీ స్పీకరుగారికి పిటీషనును అందజేశారు).

శ్రీ వై.ఎస్. వివేకానందరెడ్డి(పులివెందుల):- అధ్యక్షా, 1983-84, 1984-85 నుండి ప్రైవేటుగా టీచర్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూషన్స్‌లో టీచర్స్‌కు ట్రైనింగు యివ్వబడుతోంది. అందులోని విద్యార్థులకు 12.2.1985లో పరీక్షలకు హాజరు అయ్యేందుకుగాను అప్పటి ప్రభుత్వం అనుమతించింది, వారు ఫీజులు పే చేసినప్పటికీ వారిని పరీక్షలకు కూర్చోనివ్వకుండా చేశారు. గత 12 సంవత్సరాలుగా యిలా జరుగుతున్నది. ప్రతిసారీ ఆ విద్యార్థులు ఫీజులు కట్టడము, పరీక్షలకు హాజరుకాలేక పోవడం జరుగుతున్నది. చాలా ప్రైవేట్ ఇన్‌స్టిట్యూషన్స్‌లో పద్ధతి యిలాగే ఉంది. కనుక వెంటనే వారిని ఈ సంవత్సరమైనా పరీక్షలకు అనుమతించేలా ప్రభుత్వం తగు చర్యలు చేపట్టాలని తమద్వారా కోరుతున్నాను.

(గౌ. డిప్యూటీ స్పీకరుగారికి పిటీషనును అందజేశారు).

1.10 మ. శ్రీ గాదె లింగప్ప(గుత్తి):- అధ్యక్షా, గుంతకల్ కోఆపరేటివ్ స్పిన్నింగ్‌మిల్ 26.7.91 నాడు మూతపడడంవలన దాదాపు 1200 మంది కార్మికులు చాలా ఇబ్బందుల పాలు అవుతున్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు హామీ ఇచ్చింది. సక్రమంగా హామీ నెరవేరకపోవడం వలన దాదాపు 26 మంది కార్మికులు ఆకలి చావులతో చనిపోయినారు. దానిమీద కార్మిక సంఘాలు, అన్ని రాజకీయపార్టీలు ఆందోళనలు కూడా చేశాయి. కేంద్రప్రభుత్వం 7కోట్ల రూపాయలు కేటాయిస్తామని వాగ్దానం చేయడం జరిగింది. 3.5కోట్ల రూపాయలు ఇచ్చినట్లు చెప్పారు. ఇంతవరకు ఒక్క పైసా అయినా ఇవ్వలేదు. రాష్ట్రప్రభుత్వం అయినా దీనిపైన చర్య తీసుకోవలసిందిగా కోరుతున్నాను. గతంలో తమ్మినేని సీతారాంగారు ఇదే సభలో ఈ ప్రభుత్వం చెప్పేది కాదు చేతల ప్రభుత్వం అని చెప్పారు. ఈ రోజువరకు మిల్లును తెరిపించలేదు. అందువల్ల ఈ మిల్లును వెంటనే తెరిపించాలని తమద్వారా పిటీషన్ అందచేస్తున్నాను.

(గౌ. డిప్యూటీ స్పీకర్‌గారికి పిటీషన్ అందచేశారు.)

శ్రీ ఇ. దయాకరరావు(వర్ధన్నపేట):– అధ్యక్షా, వర్ధన్నపేట నియోజకవర్గంలో పర్వతగిరి మండలంలో అన్నారం గ్రామంలో దాదాపు 30 మంగళ కుటుంబాలు ఏళ్ళతరబడి దర్గాకు సంబంధించిన దానిమీద ఆధారపడి ఉన్నారు. ఒక్కొక్కరికి 2 రూపాయలు, 3 రూపాయల పద్ధతిలో ఉండే దానిని కూడా తొలగించి పూర్తిగా తీసివేయడం జరిగింది. తిరిగి వాళ్ళను తీసుకొనే ఏర్పాటు చేసి వారికి జీతభత్యాలు కూడా ఇచ్చేవిధంగా ఏర్పాటు చేయాలని మీద్వారా వారికి తెలియచేస్తున్నాను.

## రూలు–304 క్రింద సభదృష్టికి తెచ్చిన విషయాలు:
## (1) అటవీశాఖ అధికారులు శ్రీ జి. నారాయణరెడ్డి నివాసంపై దాడిచేసి కలపను స్వాధీనం చేసుకొనుట గూర్చి.

శ్రీ జి. హనుమంతరావు(లక్సెట్టిపేట):– అధ్యక్షా, ఈ మధ్యనే ఆంధ్రా వీరప్పన్‌గా పేరుపొందినటువంటి నాయకుని ఉదంతం ఇది. అదిలాబాదు జిల్లాలోని కడెం మండలంలోని పాండాపూర్ గ్రామానికి చెందినటువంటి నాయకుడు, మాజీ రాజ్యసభ సభ్యుడు, మాజీ జిల్లా పరిషత్తు ఛైర్మన్, ప్రస్తుతం జడ్‌పిటిసి మెంబర్‌గా ఉన్నారు. తన ఇంటికి కాపలాగా పోలీస్ వాళ్ళను 6, 7 సంవత్సరాలుగా పెట్టుకొని ఉన్నారు. మొన్న అదిలాబాదు జిల్లాలో కొందరు కంప్లైంటు ఇచ్చిన తరువాత దాదాపు 18 లక్షల రూపాయల విలువగల కలప దుంగలను తన ఇంటి గొడౌన్‌లో పట్టుకొన్నారు. అక్కడ కలప స్టాక్ చేసిపెట్టినప్పుడు ఫారెస్టు అధికారులు ఏమి చేశారు? అతని ఇంటిలోని కిటికీల నుంచి చూస్తే కలప కనపడిందని చెప్పి 5, 6 లారీల కలప పట్టుకొన్నారు. ఎన్నో లక్షల రూపాయల కలపను ఇక్కడ నుంచి హైదరాబాదు పట్టణానికి పంపారని ప్రజలందరూ చెప్పుకొంటూ వుంటే ఫారెస్టు డిపార్టుమెంటు వారు ఏమి చేస్తున్నారు? దీనిపైన సమగ్రమైన విచారణ జరిపించాలి. పోలీసును విత్‌డ్రా చేసిన తరువాత మళ్ళీ కోర్టుకుపోయి 1 ప్లస్ 8 మంది పోలీసులను అతని ఇంటికి కాపలా పెట్టుకొన్నాడు. అతని ఇల్లు కూడా కొండపైన ప్రభుత్వ భూమిలో కట్టినారు. ప్రజలను పూర్తిగా భయభ్రాంతులు చేసేవారని చెప్పి పేపర్లో తెలపడం జరిగింది. ఈ విషయమై పూర్తిగా సమగ్ర విచారణ జరిపించాలి. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు 50 లక్షల రూపాయలు రెవెన్యూ బాకీ ఉన్నట్లు ఐ.ఎ.ఎస్. ఆఫీసర్లు రిపోర్టు ప్రభుత్వానికి సబ్‌మిట్ చేశారు. శ్రీ గడ్డం నారాయణరెడ్డిగారు, జడ్‌పిటిసి మెంబరుగా ఉన్నారు. చాలా పలుకుబడిగల వ్యక్తి. ఈ ప్రభుత్వం ఆయనపై విచారణ జరిపించి మొత్తం కుంభకోణాలు బయటకు తీయాలని ఈ సభాముఖంగా మనవిచేస్తున్నాను.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– అధ్యక్షా, ఈ నారాయణరెడ్డిగారు అదిలాబాదు జిల్లానుంచి పార్లమెంటు సభ్యునిగా ఎన్నికైన వ్యక్తి. ఇప్పుడు జడ్‌పిటిసి మెంబరుగా ఉన్నారు. గౌరవ సభ్యులు ఆయనను ఆంధ్ర వీరప్పన్ అనో లేక కడప వీరప్పన్ అనో చెబుతున్నారు. మాకు ఆశ్చర్యకరంగా ఉంది. నారాయణరెడ్డిగారు హైదరాబాదులోనే ఉన్నారు. ఆయన వీరప్పన్‌లాగా

ఎక్కడికి పరుగెత్తుకొని పోలేదు. శ్రీ నారాయణరెడ్డిగారు ఎం.పిగా ఉన్నారు. ఇప్పుడు జడ్‌పిటిసి మెంబరుగా ఎన్నిక కాబడ్డారు. అంబారీపేటలో ఆయన నివాసం ఉంది. వారు ఇప్పుడే కాదు, తాతముత్తాతల నుంచి అక్కడే ఉండడం జరిగింది. వారి కుమారుడు రాజేంద్రరెడ్డిగారు పశువులశాలను, ఫార్మ్ హౌస్‌ను నిర్మించడం జరిగింది. ప్రభుత్వంవారు ఇచ్చిన స్టేట్‌మెంట్ ప్రకారం 2.12.1995 నాడు సమాచారం వచ్చింది అని డివిజనల్ ఫారెస్టు ఆఫీసర్, ఫ్లైయింగ్ స్క్వాడ్, నిర్మల్, సబ్ డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్, ఖానాపూర్, వీళ్ళు ఇద్దరు కలసి 2వ తారీఖున సమాచారం వచ్చిన తరువాత ఈ రాజేంద్రరెడ్డి ఇంటికి వెళ్ళడం జరిగింది. 3వ తారీఖునాడు అక్కడ ఉన్న ఫార్మ్ హౌస్‌ను, క్యాటిల్ షెడ్‌ను చెక్ చేయడం జరిగింది. మళ్ళీ 4వ తారీఖున ఫర్దర్ సమాచారం వచ్చిందని అధికారులు వారి ఇంటికి వెళ్ళడం జరిగింది. ఈయన గౌరవప్రదమైన సభ్యుడు, వారి ఇంటిపైన రెయిడ్ చేయడం జరిగింది. తరువాత సుమారు 103.21 సిఎఫ్‌టి సీజ్ చేసినట్లు చెప్పడం జరిగింది. శ్రీ నారాయణరెడ్డిగారు 1982 సంవత్సరంలోనే 800 మీటర్ల కలప, వారి సొంత భూమిలోని కలప ఇంటికి తీసుకుపోవాలనుకొన్నప్పుడు ఫారెస్టు డిపార్టుమెంటువారు అభ్యంతరం చెబితే ఆయన హైకోర్టుకు వెళ్ళి ఆర్డరు తీసుకొని కలపను నరుక్కొని ఆయన ఫార్మ్‌హౌస్‌కు, క్యాటిల్‌షెడ్‌కు తీసుకురావడం జరిగింది. తీసుకొచ్చి వాళ్ళ ఇంటిలో పెట్టడం జరిగింది.

శ్రీ సిహెచ్. విద్యాసాగర్‌రావు:– అధ్యక్షా, ఇప్పుడు జనార్ధన్‌రెడ్డిగారు ఎన్ని అయినా చెప్పమనండి, దానికి అభ్యంతరం చెప్పడం లేదు. వారు ఏ పార్టీకి చెందినప్పటికి ఇప్పుడు ఉన్న ప్రభుత్వం, ఇప్పుడు ఉన్నటువంటి ప్రభుత్వ యంత్రాంగం 304లో దీనికి సంబంధించిన సమాచారం ఇచ్చి జరిగినటువంటి నేరం గురించి చెప్పడం జరిగింది. శ్రీ జనార్ధన్‌రెడ్డిగారు దానిని డిఫెండు చేసేవిధంగా చేయడం సమంజసంగా కాదు, గౌరవప్రదంగా ఉండదు. దీని గురించి సమాచారం మటుకే చెప్పాలి. వారు డిఫెండు చేసేవిధంగా చేస్తే దానికి అర్థం ఉండదు.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– అధ్యక్షా, విద్యాసాగరరావుగారు, వారి పార్టీకి సంబంధం ఉన్నవారు, శ్రీ నారాయణరెడ్డిగారు చేసే కార్యక్రమాలు చూసి ఓర్వలేక వారిమీద బిజెపి వాళ్ళే కంప్లయింటు చేయడం జరిగింది. అందుకని పార్టీ పేరు చెప్పలేదు, మాకు కావలసింది నిజానిజాలు చెప్పడం.తరువాత ఎంక్వయిరీ చేయమనండి. తప్పు ఉంటే వారికి శిక్ష వేయమనండి. మేము కాదనడం లేదు. కాంగ్రెస్‌పార్టీ మీద బురద చల్లాలని ఇన్‌టెన్షనల్‌గా చేయడం జరిగింది. అదేవిధంగా 1992–93లో డి.ఎఫ్. కన్సర్‌వేటర్ పర్మిషన్ ఇచ్చిన తరువాతనే మళ్ళీ 500 మీటర్ల కలప కడెం మండలంలోని మైసంపేట నుంచి తీసుకు రావడం జరిగింది. ఇట్లా వారు ఒకసారి 800 మీటర్స్, ఒకసారి 500 మీటర్స్,

1.20 మ. 600 మీటర్స్ వుడ్‌కొరకు పర్మిషన తీసుకొని చేయడం జరిగింది. వారికుండే ఫారంలో గుడిసెలుండేవి. అవి వారి తాత ముత్తాతల కాలం నాటివి, అక్కడ

మండేవి. కావాలంటే ఎవరితోనైనా ఎంక్వయిరీ చేయించండి. మేము కాదని అనటం లేదు.

హైదరాబాద్‌లో బంజారాహిల్స్‌లో వారు ఒక ఇల్లు కడుతున్నారు. 2.3.94న వారు ఫారెస్టు మినిస్టరుగారికి ఒక లెటరు పెట్టుకొన్నాడు. వారు బంజారాహిల్స్‌లో ప్లాట్ నెం. 8-2-674/ /బి/2/20, రోడ్డు నెం. 15లో ఒక ఇల్లు కడుతున్నారు. ఆ ఇంటి ఫర్నిచర్ కొరకు టేక్‌వుడ్ అవసరం వచ్చినదని చెప్పడం జరిగింది. అదంతా లిస్టు ఉంది. తమరికి పంపిస్తున్నాను అఫిషియల్‌గా వ్రాసి ఉంది. అక్కడున్న సి.సి.ఎఫ్. రేంజి ఆఫీసరుకు ఒక లెటరు వ్రాసుకొన్నాడు. మీరు కూడా దానిని చదవండి. He is requested to examine the said representation with reference to the guidelines issued from this office from time to time. మంత్రిగారిని కూడా చూడమనండి. కావాలని ఉద్దేశపూర్వకంగా ఒక గౌరవముగల వ్యక్తిపైన ఈ ఆరోపణలు చేసి, వారికి చెడ్డపేరు తీసుకొని రావడానికి ప్రయత్నం జరిగింది. మీరు ఏమేమి ఎంక్వయిరీ కావాలన్నా పెట్టుకోమనండి. నేను కాదని అనటంలేదు. అంతా పేపరుమీద నుండి. చూసుకోవచ్చు. వారికి అక్కడ ప్రొటెక్షన్ ఉండె, నారు జెడ్.పి.టి.సి. మెంబరుగా, ఎక్స్ ఎం.పి.గా ప్రొటెక్షన్ వుండె, వారిపై లైఫ్ త్రెట్ ఉండడంవల్ల ప్రొటెక్షన్ ఇచ్చారు. ఇది జరిగిందని ప్రొటెక్షన్ విత్‌డ్రా చేశారు. వారికున్న సెక్యూరిటీని కంటిన్యూ చేయండి సార్. మొన్ననే ఎం.పి. సుబ్బరామిరెడ్డిగారిని చంపారు. ఇప్పుడు వీరికి సెక్యూరిటీ లేకుండాపోతే, ప్రభుత్వమే బాధ్యత వహించవలసి ఉంటుందని మీద్వారా మనవిచేస్తున్నాను.

శ్రీ జి. మల్లేష్(అసీఫాబాద్):- అధ్యక్షా, కడెం నారాయణరెడ్డిగారు మా అదిలాబాదు జిల్లాలో మా ప్రక్క నియోజకవర్గంలో వుండేవారు. ఇప్పుడు అదిలాబాదు జిల్లాలో చాలా పెద్ద తీవ్రమైన సమస్యగా ప్రజలంతా వీరుచేస్తున్న వుడ్ స్మగ్లింగ్‌పై చర్చించుకొంటూ, నారాయణరెడ్డి, 'ఆంధ్ర వీరప్ప'గా వారి హృదయాలలో నామకరణం పొందడం జరిగింది. పత్రికల వరకు ఈ ఘనత ఎక్కింది. వారు స్వయంగా ఫారెస్టు కంట్రాక్టరు, వారి తండ్రి కూడా ఫారెస్టు కంట్రాక్టరుగా ఉన్నారు. కోట్ల విలువచేసే కర్రను స్మగ్లింగ్ చేసే కార్యక్రమాన్ని వారు అనేక సంవత్సరాల నుండి కొనసాగిస్తూ, అధికారులు, ప్రభుత్వమూ వారిదే వుండడంవల్ల వారు నిరాటంకంగా జరుపుతూ వస్తున్నారు. ఈ రకమైనవి అనేకం వున్నాయి. ఇప్పుడు రు. 30 లక్షల విలువచేసే కర్రను ఫారెస్టు అధికారి పసికట్టి పట్టుకోవడంవల్ల ఆ కలప బయట పడింది. ఆయన ఎక్స్ ఎం.పి. మంచి పలుకుబడి కలిగిన సంపన్న వర్గాలకు సంబంధించిన వ్యక్తి. ఆయన ఈ నేరం నుండి తప్పించుకొనడానికి చట్టములో వున్న లొసుగులను యూజ్ చేసుకొని ఢిల్లీలో మొన్నటివరకు వుండె. కేంద్ర మంత్రి అయిన మన రాష్ట్రానికి సంబంధించిన వెంకటస్వామి ఇంట్లో వుండి, ఈ కేసుకు సంబంధించిన రికార్డ్సు తెప్పించుకొని తప్పించుకొనుటకు చాలా ప్రయత్నం చేయడం జరిగింది.

(ఇంటరప్షన్స్)

రూలు–304 క్రింద సభ దృష్టికి తెచ్చిన విషయాలు: (1) అటవీశాఖ అధికారులు శ్రీ జి. నారాయణరెడ్డి నివాసంపై దాడిచేసి కలపను స్వాధీనంన చేసుకొనుట గూర్చి.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– అధ్యక్షా, వారు హైదరాబాదులోనే వున్నారు. వారు చెప్పేది తప్పు. ఇక్కడే వున్నారు. ఎక్కడో వుండడం కాదు.

(ఇంటరప్షన్స్)

శ్రీ జి. మల్లేష్:– మన ప్రతిపక్ష నాయకుడి గారికి ప్రజల ఆవేదన అర్థం కావడం లేదు. ఇది దురదృష్టకరం. వారు ఏ పార్టీకి సంబంధించిన వారైనా కావచ్చు. వారు పలు బాధ్యతలు నిర్వహించిన వ్యక్తిగా ఎక్స్ ఎం.పి. వారు. వారికి సంబంధించినది ఈ కుంభకోణము. ఈ కేసులో తన తప్పు లేకుండా చేసుకోవడానికి ఢిల్లీ నుండి పైరవీలు చేస్తున్నారు. కలపను రెడ్‌హాండెడ్‌గా పట్టుకొన్నారు. ఆయనమీద కేసు రిజిస్టరు చేశారు. అయితే ఆయనను అరెస్టు చేయలేదు. అరెస్టు చేయవలసిన అవసరముంది. ఫారెస్టు రూల్సు ప్రకారం ఆయనపై క్రిమినల్ చర్యలు తీసుకోవలసిన అవసరముంది. పదిరెట్లు డబ్బులు వసూలు చేయాలి. పెనాల్టీ ఆయనకు ఒక లెక్క కాదు. కోట్లు ట్రాన్సాక్షన్ చేసే పెద్దమనిషి ఆయన. ఆయనను ఆంధ్ర వీరప్పన్‌గా వర్ణిస్తూ, ముసలి పులి పట్టుబడిందని బస్సులలో ప్రజలు అనుకొంటున్నారు. దీనిమీద రాష్ట్రప్రభుత్వము కఠినంగా వ్యవహరించాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ ఎన్. నరసింహారెడ్డి:– అధ్యక్షా అదిలాబాదు జిల్లాలో ఈ కలపను కడెం– నారాయణరెడ్డి ఆయన కుమారుడు...

(ఇంటరప్షన్స్)

శ్రీ పి. రామస్వామి:– బి.జె.పి.వారు కాంగ్రెసు వారిపైన బురద చల్లుతున్నారని

(ఇంటరప్షన్స్)

లక్షల విలువచేసే కలపను పట్టుకొన్నారు...

శ్రీ ఎన్. నరసింహారెడ్డి:– ప్రభుత్వము చిత్తశుద్ధితో దాడులు చేసి కలపను పట్టుకోవడం జరిగింది. జాతి సంపదను, అటవీ సంపదను కొల్లగొట్టుకొని కోట్లు సంపాదించారు. ఈ విధంగాకోట్ల విలువచేసే కలప దుర్వినియోగమైంది. వారిపైన కఠినమైన చర్యలు అంటే ఇకమీదట ఇటువంటివి జరగకుండా వుండేవిధంగా తీసుకోవాలని మనవిచేస్తున్నాను. అటవీసంపదను కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వంపై వుంది. అందుకు తగిన చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– అధ్యక్షా, ఈ మధ్యన ఫారెస్టు అధికారులు ఇంత పెద్ద మొత్తంలో కలపను స్వాధీనం చేసుకోవడంలో వారి చిత్తశుద్ధిని చాటుకొన్నారు. కలప

విలువ రు. 30 లక్షలు. నారాయణరెడ్డిగారి స్వగ్రామంలో అంబారుపేటలో 2.12.95నుండి ధారావాహికంగా దాడులు జరుపుతూ చివరకు 12.12.95 నాడు హైదరాబాదులో దాడిచేసి కలపను స్వాధీనము చేసుకొన్నారు. ఇందులో ఇన్ని రోజులు దాడి చేస్తున్నారు అధికారులు,
1.30 మ. కలపను స్వాధీనం చేసుకొంటున్నారు. పేపర్స్‌లో ప్రకటనలు వస్తున్నాయి కాని ఫారెస్టు అధికారులు కాని, పోలీసు అధికారులు కాని ఇంకా ఈ నారాయణరెడ్డి గారిని, ఆయన కుమారుడిని, ఇంకా ఇతరులను అరెస్టు చేయడములో అధికారులు ఘోరంగా విఫలమైనారు అంటే అసలు తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉందా లేకపోతే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉందో నాకు అర్థం కాకుండా ఉంది. ఇది ఏమైనప్పటికి రాష్ట్ర శాసనసభలో 304 ద్వారా ఒక పెద్ద మనిషిగా చెలామణి అవుతున్న వారిమీద, నేను కావచ్చు, ఇంకా ఎవరైనా కావచ్చు, మన బంధువులు కావచ్చు, రాష్ట్ర శాసనసభలో చర్చ వస్తే ప్రభుత్వం ఏదయినా అధికారులు చాలా స్పష్టముగా శాసనసభలో ఉంచారు. రు. 30 లక్షల విలువైనటువంటి కలపను దాడిచేసి పట్టుకొని సీజ్ చేసినాము ఎన్నో కేసులు పెట్టామని చెప్పారు. కాని ప్రతిపక్షముగా 26 మంది సభ్యులు గల కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు దానిని డిఫెండుచేయడం ఈ నేరం నుంచి తప్పించే ఉపాయం చేయడం ఇది నేరం చేయలేదని చెప్పడం రాష్ట్ర శాసనసభను వేదికగా ఉపయోగించుకొని ఒక నేరస్థుని సమర్థించే ప్రయత్నం కంటె నేను మేసినట్లుగా గాకుండా ప్రతిపక్ష పార్టీలయొక్క విద్యుక్త ధర్మాన్ని కించపరచినట్లుగా ఉంటుందని మనవిచేస్తున్నాను. ప్రజలు క్షమించరు, because it is on record.

(అంతరాయం)

నారాయణరెడ్డిగారు నిర్దోషులని తేలితే మేము అతనికి ధన్యవాదాలు తెలుపుతాము. ఆయన నిర్దోషిగా కావాలి అని మేము కోరుకుంటున్నాము నేరం రుజువు కానంతవరకు ఎవరైనా కూడా నిర్దోషులే. రేపు భవిష్యత్తులో నేర నిరూపణ కాకపోతే అందరికి సంతోషమే. కాని శాసనసభలో ఇప్పుడు ప్రభుత్వం - అధికారులు చాలా స్పష్టముగా నిరూపణ చేస్తే మనము దానిని అదుకొనే పరిస్థితి చేస్తే ప్రతిపక్ష పార్టీలను ప్రజలు క్షమించరని మీద్వారా మనవి చేస్తున్నాను.

(అంతరాయం)

మరి ఆ అభ్యర్థి వెంకటస్వామిగారి దగ్గర ఢిల్లీలో లేరు ఇక్కడే ఓపెన్‌గా ఉన్నారు, మా దగ్గరే ఉన్నారని జనార్ధనరెడ్డిగారు చెపుతున్నారు. మరి మీ దగ్గరే ఉన్నారని అంటున్నారు. ఈనాడు రాష్ట్ర పోలీసు ఏమి చేస్తోంది? ఇది చాలా విచిత్రమైనటువంటి విషయం. కడెం మండలములో మూసాపేట విలేజ్‌లో వారికి ఎన్నో పట్టా లాండ్స్ ఉన్నాయి. ఈనాడు అదిలాబాదులో, ఇతర ప్రాంతాలలో కలప, కోట్లాది రూపాయలు విలువైనటువంటి కలప ధ్వంసం అవుతూ ఉంటే కేవలం ఇటువంటి భూస్వాములు, పెద్ద పెద్దవారే ఈ కార్యక్రమాలు

రూల్-304 క్రింద సభ దృష్టికి తెచ్చిన విషయాలు: (1) అటవీశాఖ అధికారులు శ్రీ జి. నారాయణరెడ్డి నివాసంపై దాడిచేసి కలపను స్వాధీనంన చేసుకొనుట గూర్చి.

చేస్తున్నారు కాని అక్కడ ఉన్నటువంటి నిరుపేదలు ఏమీ చేయడం లేదు. ఈనాడు రాష్ట్రములో నిరుపేదలు నేరం చేస్తే పిట్టల కింద కాల్చబడుతున్నారు. ఎంతోమందిని జైళ్ళల్లో పెడుతున్నారు. కాని అధికారులు, వైట్‌కాలర్స్ ఎవరైతే కలపను నరికేస్తున్నారో వారికి సంకెళ్ళు తగిలించడములో అధికారులు అవలంబిస్తున్నటువంటి పద్ధతి మీకు తెలుసు. ఇటువంటి అధికారులు, ఈ కేసులో ఎవరైతే అరెస్టు చేయడములో మరి జాప్యం చేస్తున్నారో ఆ అధికారులకు ఈనాడు సంకెళ్ళు వేయవలసిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను. మారినటువంటి పద్ధతిలో మొత్తం దేశవ్యాప్తంగా పద్ధతులు మారుతున్నాయి. ఇప్పటికీ కూడా ఇటువంటి దారుణమైన సంఘటనలు గ్రామాలలో జరుగుతూ ఉంటే దీనిని క్షమించి కూర్చోవడం మంచి పద్ధతి కాదు. వెంటనే సంబంధిత అధికారులు, ఈ కేసుకు సంబంధించినటువంటి వారినందరిని అరెస్టు చేయాలని మీద్వారా ప్రభుత్వానికి మనవిచేస్తూ, అంతేకాకుండా అదిలాబాద్ జిల్లాలో ట్రయిబల్స్‌కి చెందినటువంటి పట్టా లాండ్స్‌ను వీరు తీసుకొని దానిలో కలపను కొట్టడమే కాకుండా మిగతా ఫారెస్ట్‌ను ధ్వంసం చేస్తున్నారు. ఇప్పటికైనా కోట్లాది రూపాయలు విలువ కలిగిన ఫారెస్ట్‌ను కాపాడుకోవాలంటే ఇటువంటి పర్మిట్స్ ఇవ్వకుండా, ఈ పర్మిట్స్‌ను వెంటనే నిలుపుదల చేయాలి. దీనిమీద ఒక ఖచ్చితమైన ఆలోచన చేస్తే తప్ప ఖచ్చితముగా ఈ దొంగలు అడవులను ఉంచరని చెప్పి ప్రభుత్వానికి మనవిచేస్తూ వెంటనే అరెస్టు చేయాలని మంత్రిగారికి మనవిచేస్తున్నాను.

శ్రీ కె. శ్రీహరి:- అధ్యక్షా, ఈ కేసుకు సంబంధించిన వివరాలు అన్నీ కూడా సభ్యులకు అందచేయడం జరిగింది. ప్రధానంగా మాజీ పార్లమెంటు సభ్యులు, ప్రస్తుత కడెం మండల ప్రాదేశిక సభ్యులు అయిన శ్రీ జి. నారాయణరెడ్డి, వారి కుమారుడు శ్రీ జి. రాజేందర్‌రెడ్డి నివాసములో ఫారెస్టు అధికారులు దాడులు జరిపిన సందర్భముగా 3.12.95 నుండి 12.12.95 వరకు నిర్వహించిన దాడుల సందర్భముగా దాదాపు 103 క్యూబిక్ మీటర్స్ కలప స్వాధీనం జరిగింది. అందులో 4 క్యూబిక్ మీటర్లు శాండల్‌వుడ్ మిగతాది అంతా టేకు కలప, ఇతర కలప లభించింది. మరి దానిలో 8 కేసులను బుక్ చేయడం జరిగింది నారాయణరెడ్డిగారి పైన 5 కేసులు నారాయణరెడ్డిగారి కుమారుడు రాజేందర్‌రెడ్డిపైన 3 కేసులు మొత్తం 8 కేసులు బుక్‌చేయడం జరిగింది. మరి ఈ దాడుల వల్ల లభించిన మొత్తం కలప విలువ దాదాపు రు.30 లక్షలు ఉంటుందని అంచనా వేయడం జరిగింది. అయితే వెంటనే ఎందుకు అరెస్టు చేయలేకపోయారని చెప్పారు. ఫారెస్టు ఆక్టు ప్రకారం అతను అబ్‌స్కాండ్ అవుతాడని అనుమానం ఉన్నప్పుడు, లేకుంటే అతను మనకు అందుబాటులో ఉండడనే అనుమానం ఉన్నప్పుడు మాత్రమే అరెస్టు చేయడానికి అవకాశం ఉంది. అయితే ఆయనను రక్షించాలని కాని, లేకుంటే ఆయనను నేరం నుంచి తప్పించాలనే ప్రయత్నం గాని జరగడం లేదు. అతనిపైన చట్టరీత్యా తప్పనిసరిగా చర్య తీసుకోవడం జరుగుతుంది. ఈ ఐదు పది సంవత్సరాల కాలములో ఇంత పెద్ద మొత్తములో కలప

ఎక్కడా ఒకే ప్లేస్‌లో లభ్యం కాలేదు. ఇది ఒక విధంగా చాలా తీవ్రమైన కేసుగానే మేము భావిస్తున్నాము. ఏవిధంగా కూడా ఆయనను వదలిపెట్టేది లేదు. తప్పనిసరిగా ప్రభుత్వపరంగా అన్నిరకాలైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. రాజకీయంగా ఆయన ఎవరయినా రాజకీయ విలువలకు, నైతిక విలువలకు కట్టుబడి ఉండవలసిన అవసరం ఉంది. ఆయన మాజీ పార్లమెంటు సభ్యులు. జడ్‌పిటిసి సభ్యులు, గతములో జిల్లాపరిషత్తు ఛైర్మన్‌గా పనిచేశారు. మరి అనేక రకాలుగా రాజకీయ పదవులను చేసినవారు నైతిక విలువలకు కట్టుబడి ఉండవలసిన అవసరం ఉంది రాజకీయాలలో. అలా కాకుండా మరి ఈ కార్యక్రమానికి పాల్పడ్డట్టుగా ప్రయిమాఫేసీ ఇక్కడ ఉంది. అతనిపైన చట్టరీత్యా చర్య తీసుకోవడం జరుగుతుందని తమద్వారా గౌరవసభ్యులకు తెలియజేసుకుంటున్నాను.

శ్రీ వంకా సత్యనారాయణ:- మంత్రిగారి సమాధానం, అది వాస్తవ పరిస్థితికి దగ్గరగా లేదు. ఎందుకంటే రు. 30 లక్షల విలువైన సరుకు దొరికినప్పుడు తక్షణమే రు. 3 కోట్లు చట్టప్రకారం ఫైన్ వేయవలసిన అవసరం లేదా? ఏ రూపేణా అయినా మొత్తం అడవులను, కోట్లాది రూపాయలు విలువైన వాటిని నరికేస్తున్నారు మరి. మరి ఇంత స్మగ్లింగ్ జరుగుతూ ఉంటే చట్టములో లొసుగులు ఉంటే వాటిని సరిచేసి కఠినమైన శిక్ష వేయకపోతే, మనకు ఇది కాంకరెంట్ సబ్జక్టు అయినా మన సభకు రైట్ ఉంది. మనం చట్టం పాస్ చేయాలి. అందులో లొసుగులను లేకుండా దీనిమీద కఠినమైనటువంటి సెక్షన్స్ పెట్టకపోతే మన అడవులు అన్నీ సర్వనాశనం అయిపోతాయి. రాష్ట్రవ్యాప్తముగా అడవులను ఈవేళ నరికేస్తున్నారు. కోట్లాది రూపాయలు విలువైనటువంటి కలప దుర్వినియోగం అయిపోతోంది. అదే సందర్భములో ఇది కేవలం ఆఫీసర్స్ యొక్క సంబంధం లేకుండా ఈ స్మగ్లింగ్ జరగదు. ఫారెస్టు డిపార్టుమెంటులో ఉన్నటువంటి ఏదో కొంతమంది మనుష్యులు తప్పితే మిగిలిన అందరూ కూడా వీరప్పన్‌లే. నేను మనవిచేస్తున్నాను. రాష్ట్ర మొత్తంమీద అసలు డిపార్టుమెంట్ సహకారం లేనిదే ఎవరూ కూడా కలపను స్మగ్లింగ్ చేయలేరు. అందుచేత ఈ డిపార్టుమెంట్‌ను మీరు స్ట్రీమ్‌లైన్ చేసి, స్ట్రిక్ట్‌గా చట్టాన్నిమార్చి అడవులను కాపాడడం కోసం ప్రభుత్వం ఏమైనా చిత్తశుద్ధితో ప్రయత్నం చేయాలి. మీ సమాచారం ప్రకారం ఎన్నో లొసుగులు ఉన్నాయని అర్థం అయింది. ఏ రకమైన చర్యలు చేయబోతున్నారో తెలియపరుస్తారా?

శ్రీమతి వి. భారతి (సత్తెనపల్లి):- అధ్యక్షా, గౌరవ మంత్రిగారు మాట్లాడుతూ ఇంత పెద్ద నేరస్థుడిని వీరప్పన్‌తో పోల్చినటువంటిది చూస్తే వీరప్పన్ ఇంకా బహిరంగముగా ఉన్నాడు. ఈయన ఇప్పుడు ఇక్కడే ఉంటే ప్రభుత్వం ఎందుకని ఉదాసీనంగా ఉంటోంది? అంటే ఏమి అనుకోవలసి వస్తోంది అంటే ప్రభుత్వంతోటి ఈయనకు అవినాభావ సంబంధం ఉందని అనిపిస్తుంది నాకయితే. లేకపోతే రు. 30 లక్షల విలువైన కలప పట్టుబడిన తరువాత కూడా ఆయన అబ్‌స్కాండ్ అయితే, పోకుండా యధేచ్ఛగా ఉంటే మాత్రం తిరగ వచ్చు అని చెప్పేసి అంటే నేరం చేయమనా దీని అర్థం. ఇప్పటివరకు ఎందుకు అరెస్టు చేయలేదని అడుగుతున్నాను. అంతేకాదు, ట్రయిబల్స్ కష్టార్జితాన్ని, వారిద్వారా అటవీ

1.40 మ. సంపదను కూడా కొల్లగొట్టే ఇలాంటి దొంగలు ఇంకా అనేక రూపాలుగా అటవీ సంపదను కొల్లగొడుతున్నారు. ప్రభుత్వ సంపదనే కాదు. అమాయకులైన పేద ప్రజల్ని కూడా కొల్లగొట్టే ఇలాంటివారిపై చట్టప్రకారం చర్యలు తీసుకొనేబదులు ఇప్పటి దాకా ఎందుకు క్షమించారన్నది ప్రశ్న. వారిపట్ల ప్రభుత్వ ఉదాసీన వైఖరి ఏమాత్రం క్ష క్షమించరానిదిగా ఉంది. వీరప్పన్ రహస్యంగా ఉంటే ఈయన బహిరంగంగా ఉన్నారని చెపు తున్నారు. ఆయనే కాదు, ఆయన కొడుకు కూడా నేరస్థుడిగా రుజువు అయినతరువాత, ఐదు కేసులలో వున్నవాళ్లను ఎందుకు బహిరంగంగా తిరగనిస్తున్నారు? పైగా వారికి పోలీసు రక్షణ కూడా కల్పించడం ఏమిటి? దీనికి మంత్రిగారు సరైన సమాధానం చెప్పాలి.

శ్రీ సిహెచ్. విద్యాసాగర్‌రావు:– అధ్యక్షా, నారాయణరెడ్డిగారికంటేగాని, వీరప్పన్ గారికంటేగాని మన మంత్రిగారు చాలా పెద్దవారుగా కనపడుతున్నారు. ఎందుకంటే వారి గురించి వీరు ఒక విచిత్రమైన విశ్లేషణ ఇచ్చారు. అసలు కలపను స్వాధీనం చేసుకొన్నా రంటే వారు నేరం చేసినట్లు కదా? ఈ నేరం బెయిలబులా లేక నాన్–బెయిలబులా? బెయిలబుల్ అయితే అతన్ని అరెస్టు చేయకపోవడం ఏమిటి? 30 లక్షల రూపాయలు కలప పట్టుబడితే, నేరానికి పాల్పడినవారికి, ఈ నారాయణరెడ్డిగారికే కాదు, ఇంకెవరికైనా సరే నేరానికి పాలుపడినవారు అధికారులకు అందుబాటులో వుంటే చాలు. ఏమీ చేయరనే పద్ధతిలో వ్యవహరించడం నేరం ఎలా కాకుండా ఉంటుంది? మంత్రిగారి విశ్లేషణ చాలావిచిత్రంగా ఉది. ఇందులో అధికారులు తప్పుదారి పట్టిస్తున్నట్టు చాలా స్పష్టంగా కనపడుతోంది. Serious action must be taken against the concerned officials. వారిని నాన్–బెయిలబుల్ క్రింద వెంటనే జైలులో పెట్టవలసివుండింది. లేదా ప్రివెంటివ్ స్టెప్స్ అయినా తీసుకోవలసి ఉండింది. అలాంటిది పోయి రాష్ట్ర శాసనసభలోనే ఇట్లా చెప్పడం, 30 లక్షల రూపాయల విలువైన కలపను పట్టుకొంటే. నేరం చేసినవారు అధికారులకు అందుబాటులో వున్నారు కాబట్టి పట్టుకోలేదంటే నేరస్థుడు అధికారులకు అందుబాటులో వున్నాడనేది చాలా స్పష్టంగా కనబడుతోంది. అందుబాటులో వున్నాడు కాబట్టి ఆయనను మేము అరెస్టు చేయ లేదని చెప్పిన అధికారులను క్షమించకూడదు. Concerned officers deserve immediate suspension by the Government, Sir. అది తప్ప ఇంకోటి లేదు.

శ్రీ కె. ఎర్రన్నాయుడు:– అధ్యక్షా, ఈ రోజు హౌస్‌లో రూల్–304 క్రింద ఇచ్చిన నోటీసుకు సమాధానమిస్తూ, 30 లక్షల రూపాయల విలువగల కలపను స్వాధీనం చేసుకొన్నట్టు ప్రభుత్వం స్పష్టంగా చెప్పింది. ఈ రోజు చట్టం అందరికీ సమానమని మనం చెప్పు కొంటూనే ఇంతనేరం జరిగినా చర్యలేదు అంటే దానితాలూకు ఇంపాక్టు రాష్ట్రప్రజలమీద చాలా పడుతుంది. ఎంత దొంగతనం చేసినా ఫరవాలేదు అనే భావనవస్తే వున్న 20 పర్సెంట్ ఫారెస్టు కూడా ఈ రాష్ట్రంలో లేకుండా పోతుంది. పరిస్థితి ఇట్లాగే ఉంటే వన్ ఇయర్‌లో వున్న ఫారెస్టు కూడా పోతుంది. ఈ రోజున 30 లాక్స్ వర్త్ రోజ్‌వుడ్, కలప పట్టుబడితే ప్రభుత్వం చర్య తీసుకొంటుంటే అలాంటివ్వారిని కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ జనార్ధన్‌రెడ్డిగారు

సమర్థిస్తున్నాను. రేపు నేను కూడా తప్పు చేయవచ్చు. అందువల్ల అలాంటివారిని మీరు సమర్థించకూడదు. ఇది చిన్న విషయం కాదు.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– ప్రభుత్వం చర్య తీసుకోవాలనే అంటున్నాం....

శ్రీ కె. ఎర్రన్నాయుడు:– ప్రభుత్వం అతనిమీద అనవసరంగా చర్య తీసుకొంటోంది. కేసు బనాయిస్తోంది అంటే అర్థం ఏమిటి? ఈ రోజు రు. 30 లక్షల సరుకే కాదు, మాకు వున్న ఇన్ఫర్మేషన్ ప్రకారంగా చాలా ఆరోపణలు ఉన్నాయి. ఇంకా చాలా కలప వేరే ప్రాంతాలకు తరలించి వున్నట్లు మాకు ఖోగట్టా ఉంది. కాబట్టి క్షుణ్ణంగా విచారణ జరపడానికి సి.బి.సి.ఐ.డి. ఎంక్వయిరీ వేయండి. ఈ 30 లక్షలకు సంబంధించి వారు ఛార్జిషీట్ పెడతారు. ఇదేకాకుండా మిగతావాటి గురించి కూడా విచారణ జరిపించడానికి సి.బి.సి.ఐ.డి. ఎంక్వయిరీ వేయమని నా తాలూకు సూచనగా మనవిచేస్తున్నాను.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– అధ్యక్షా, నారాయణరెడ్డిగారి గురించి నేను ఇంతకుముందు కూడా మాట్లాడడం జరిగింది. ఆయన హైకోర్టు పర్మిషన్‌గానీ, కన్సర్వేటర్ పర్మిషన్‌గానీ, డి.ఎఫ్.ఓ. పర్మిషన్‌గానీ తీసుకొని కలపను తేవడం జరిగిందని చెప్పడం జరిగింది. నేను మనవిచేసేది సి.బి.సి.ఐ.డి. ఎంక్వయిరీ కూడా వేయండి, నేను కాదనడం లేదు. తప్పుచేసిన వారిని శిక్షించండి. మేము కాదనడం లేదు. మా పార్టీ చాలా బాధ్యతగల పార్టీ. మేము చాలా బాధ్యతతో మాట్లాడతాం. ఆయనమీద రాజకీయంగా బురద చల్లడం జరిగింది. అందు వల్లే మీ దృష్టికి తీసుకురావడం జరిగింది. మీరు సి.బి.సి.ఐ.డి. ఎంక్వయిరీ వేయండి. అందుకు మేము కూడా డిమాండ్ చేస్తున్నాం. లేక హైకోర్టు సిట్టింగ్ జడ్జితో సి.బి.సి.ఐ.డి. ఎంక్వయిరీ వేయండి. ఈ విషయంలో మేము సి.ఎం. గారికి లెటర్ కూడా వ్రాస్తాం. నారాయణరెడ్డిగారు తప్పు చేసినట్లయితే కేసు పెట్టి చర్య తీసుకొమ్మని మొట్ట మొదటే చెప్పాం, ఇప్పుడే కాదు. కాని ఆయనకు ప్రాణహాని వుంది కాబట్టి సెక్యూరిటీ ఉంది, ఆ సెక్యూరిటీని మాత్రం మీరు విత్‌డ్రా చేయకుండా ఎలాంటి చర్య తీసుకొంటారో తీసుకొమ్మని మనవిచేస్తున్నాను.

శ్రీ పి. రామయ్య:– అధ్యక్షా, ఈ సమస్య అక్కడ విచారణ చేసి పట్టుకోవాలనేది కాదు, రెడ్‌హాండెడ్‌గా పట్టుబడ్డారని ఒప్పుకొన్నదే. కాబట్టి వెంటనే చర్య తీసుకోవాలి. సి.బి.సి.ఐ.డి. ఎంక్వయిర్ వేస్తే వేయండి. మాకు అభ్యంతరం లేదు. మరెన్నో విషయాలు బయటకు వస్తాయి. కాని పట్టుబడిన వారిని వెంటనే అరెస్ట్‌చేసి శిక్షించడానికి ప్లాన్ చేస్తారా లేదా? వారిని అరెస్ట్ చేస్తారా లేదా? అదే పాయింట్. అతను పట్టుబడ్డాడు. నేరస్థుడు అని చెపుతూనే శిక్ష లేదండీ, చర్య లేదండీ అంటే ఎక్కడి పద్ధతి ఇది? వారిని వెంటనే అరెస్టుచేస్తారా? లేదా?

శ్రీ పి. పురుషోత్తమరావు:– అధ్యక్షా, ఆదిలాబాద్ జిల్లాలోగానీ, ఇతర చోట్లగానీ పట్టా ల్యాండ్స్‌ను లీజ్‌కు తీసుకోవడం, చెట్లనుకొట్టి అమ్మివేయడం ఎన్నో సంవత్సరాలనుంచి

జరుగుతోంది. అయితే అక్రమంగా చెట్లు కొట్టివేసి అమ్ముకొంటే ఎవరినీ క్షమించవలసిన అవసరం లేదు. అయితే వారు అనేది ఏమిటంటే మేము కేటిల్‌షెడ్‌లో ఎప్పటినుంచో కలపను పెట్టుకొన్నాం కాని ఇన్‌ఫర్మేషన్ ఇవ్వలేదని అంటున్నారు. అయితే మనవాళ్లేమో ఇల్లీగల్‌గా కలపను తెచ్చిపెట్టుకొన్నారని చెపుతున్నారు. కాబట్టి సిట్టింగ్ జడ్జిని వేసి విచారణ జరిపించండి. ప్రజలలో అనేక అనుమానాలు ఉన్నాయి. ఎన్నో వ్యవహారాలు నడుస్తున్నా యని అనుమానంగా ఉంది కాబట్టి ఎంక్వయిరీ వేసి అన్ని విషయాలూ ప్రజలకు తెలియ జేయవలసిన అవసరం ఉంది. ఇది బెయిలబుల్ ఎఫెన్స్ కాబట్టి అరెస్టుచేస్తే అతను కోర్టుకు పోతే వెంటనే బెయిలు దొరుకుతుంది. అది పెద్ద ముచ్చటకాదు. మీకు వాస్తవాలు కావాలంటే సిట్టింగ్ జడ్జితో ఎంక్వయిరీ వేయండి. వాస్తవాలు బయటకు వస్తాయి.

శ్రీ ఆర్. రవీంద్రనాథ్(తెనాలి):- అధ్యక్షా, మేము కాటగారికల్‌గా ఒక విషయం చెప్పదలచుకొన్నాము. గతంలో చాలా కుంభకోణాలు చూశాం. అధికారుల ఇన్‌వాల్వ్‌మెంట్ కూడా చూశాం. ఉదయం ఒక ఎం.ఆర్.ఓ.ను సస్పెండ్ చేయాలని ఈ సభ దద్దరిల్లేలా అరిచిన గౌరవసభ్యులు 35 లక్షల రూపాయల అక్రమ కలప రెడ్‌హేండెడ్‌గా పట్టుబడితే అతన్ని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేయవలసిందిపోయి సి.బి.సి.ఐ.డి. ఎంక్వయిరీ అనడం ఏమిటి? సి.బి.సి.ఐ.డి. ఎంక్వయిరీగానీ, ఏ ఎంక్వయిరీ అయినా ఎప్పుడు వేస్తామంటే ప్రైమాఫెసి వుండె ఎంక్వయిరీ వేస్తాం తప్ప రెడ్‌హేండెడ్‌గా దొంగతనం చేసినతను పట్టుబడితే దానికి ఎంక్వయిరీ వేస్తారా? ప్రభుత్వోద్యోగి అయితే సస్పెన్షనా? రాజకీయ నాయకులైతే ఎంక్వయిరీనా? ఇదెక్కడి న్యాయం? దానిని వెంటనే అరెస్టు చేసి విచారణ జరిపి శిక్షించాలని కోరుతున్నాను.

శ్రీ గాదె వెంకటరెడ్డి:- అధ్యక్షా, నేను ఒక విషయం కేటగారికల్‌గా చెప్పదలచు కొన్నాను. నేరం చేసినవారిని శిక్షించవలసిందే. అందుకు మా పార్టీగానీ, మేము కానీ అడ్డుకోవడం లేదు. ఇప్పుడే కాదు, ఎప్పటినుంచో ఆయన ఫారెస్టు కాంట్రాక్టరుగా వుండి ఇల్లీగల్‌గా దోచుకొంటున్నారన్న అభిప్రాయం మల్లేష్‌గారు వ్యక్తంచేశారు. ఏది వాస్తవమో ప్రజలకు తెలియవలసిన అవసరం ఉంది. ఇదివరకు ఎంత డబ్బు సంపాదించారు, ఎంతమంది ఫారెస్టు ఆఫీసర్స్‌ను కూడగట్టుకొని ఈ విధమైన వ్యాపారం చేస్తున్నాడు అన్నది ప్రజలకు తెలియజేయవలసిన అవసరం ఉంది. మీరు చర్య తీసుకొంటున్నారు, అది వేరే విషయం. కాని నేను మనవిచేసేది అన్ని విషయాలూ ప్రజలకు తెలియవలసిన అవసరం ఉంది. కాబట్టి సి.బి.సి.ఐ.డి. ఎంక్వయిరీ వేయమంటున్నాం. చీఫ్ విప్ ఎర్రన్నాయుడుగారు సి.బి.సి.ఐ.డి. ఎంక్వయిరీ వేయమన్నారు. మేము పెద్ద ఆఫీసర్స్‌చే ఎంక్వయిరీ చేయ మంటున్నాం లేదా జుడీషియల్ ఎంక్వయిరీ అయినాసరే వేయమంటున్నాం. ప్రజలకు వాస్తవాలు తెలియాలి, నారాయణరెడ్డిగారు దోషా లేక నిర్దోషా అన్న విషయంలో That is a different matter. లెట్ ది లా టేక్ ఇట్స్ ఓన్ కోర్స్. అందువల్ల సి.బి.సి.ఐ.డి. ఎంక్వయిరీ పెట్టండి లేదా జుడీషియల్ ఎంక్వయిరీ పెట్టండి. లేకపోతే స్పెషల్ ఆఫీసర్ -

1.50 మ. సీనియర్ ఐ.ఎ.ఎస్. అధికారిని వేసి విచారణ చెయ్యండి. ప్రజలకు వాస్తవాలు తెలియాలి. నాకు అభ్యంతరం లేదు. మేము అతడిని అరెస్టు చేయ్యవద్దనడం

లేదు. యాక్షన్ తీసుకోరాదని అనడం లేదు. విద్యాసాగరరావుగారు, అధికార పార్టీ సభ్యులు చెప్పారు. మేము యాక్షన్ తీసుకోవడానికి అనుకూలంగానే ఉన్నాము. అయితే మనవి చేసేదేమంటే అతడిని సెక్యూరిటీ ట్రబుల్ ఉందంటున్నారు. ఆ రిక్వెస్ట్‌ని కన్సిడర్ చెయ్యండి. ఈ విషయంలో మేము చెబుతున్నాము. నారాయణరెడ్డిని – కల్‌ప్రిట్‌ని సపోర్టు చెయ్యాలనే ఉద్దేశం మా పార్టీకి లేదు. హవుస్ కమిటీ వెయ్యండి. యాక్షన్ తీసుకోమనే డిమాండ్ చేస్తున్నాము. ఎవరినో షీల్డ్‌చెయ్యాలనే భావం మాకు లేదు. కరప్టెడ్ వారిని సపోర్టు చేసే అభిప్రాయం మా పార్టీకి లేదని చెబుతున్నాను.

శ్రీ కె. రామకృష్ణ:– అధ్యక్షా, ఇది పెద్ద కుంభకోణం. ఆంధ్రా వీరప్పన్ అని చెబుతున్నారు. 30 లక్షల రూపాయల కుంభకోణం కంటే ఆయన ప్రాణాలకు చాలా హాని ఉందని జనార్ధన్‌రెడ్డిగారు అన్నారు. ఏ వ్యక్తయినా బ్రతకాలి. సగౌరవంగా వారిని జైలులో పెట్టి, మంచి రక్షణ కల్పించండి.

(ఇంటరప్షన్స్)

జైలులో ఉండాలి. పెద్ద కుంభకోణం ఇది.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– ప్రూవ్ చెయ్యండి.

శ్రీ కె. రామకృష్ణ:– కుంభకోణం ఆయన చేశారు. కనుక లోపల పెట్టాలి. కొందరు మనుషుల పరిచయం వల్ల, వారు ఏదో విధంగా మేనేజ్ చెయ్యగలం అనే భావం పెద్ద దొంగలలో ఉంది. వీటిని పట్టుకోకపోతే ప్రభుత్వం మీద ప్రజలకు విశ్వాసం పోతుంది. ఇటువంటి కుంభకోణాలు అటవీ ప్రాంతంలో జరగడానికి ఫారెస్టు ఆఫీసర్స్ చేతులు కలుపుతున్నారు. వీటిని బయటకు తీయకపోతే లాభం లేదు. ఈ చర్యలు తీసుకోవాలి.

శ్రీ గోనె హనుమంతరావు:– గౌరవసభ్యులు మాట్లాడుతూ పాత కాలంలో ఆయన ఫారెస్టు కాంట్రాక్టర్, ఆయన తండ్రి కాంట్రాక్టరు అన్నారు. పాత చరిత్రకు వెడితే ఆయన ఒక మర్డర్ చేశారు. కాంగ్రెస్ గవర్నమెంట్‌లో దానిని మేనేజ్ చేసుకున్నట్లు పత్రికలలో వచ్చింది.

(ఇంటరప్షన్స్)

శ్రీ కె. శ్రీహరి:– అధ్యక్షా, ఈ కేసుకి సంబంధించిన సభ్యుల అభిప్రాయాలు, ఆందోళనలతో పూర్తిగా ఏకీభవిస్తున్నాను. పలుకుబడి ఉపయోగించుకుని ఆ ప్రాంతంలో ఈ రకమైన కర్ర స్మగ్లింగ్, అక్రమ నిలువ ఉంచుకున్నట్లు సాక్ష్యం లభించింది. 103 క్యూబిక్ మీటర్స్ టేకు కానీ రోజ్‌వుడ్ కానీ స్వాధీనం చేసుకున్నాము. చట్టంలో కొన్ని లొసుగులున్న మాట వాస్తవమే. వాటిని తిరిగి సవరించుకోవలసి ఉంది. ఏదేమయినా

సభ్యులందరూ కోరిన విధంగా — ఇంత అక్రమానికి పాల్పడినట్లు పత్రికలలో చాలా వ్రాశారు. ఆంధ్రా వీరప్పన్ అన్నారు. ఆ వివరాలకు పోకుండా తప్పకుండా ప్రభుత్వం ఈ కేసుకి సంబంధించి కఠినంగా వ్యవహరిస్తుంది. అరెస్టు వెంటనే చేస్తాము. కాంగ్రెస్ పార్టీకి చెందిన వారు. తెలుగుదేశం పార్టీ వారు అడిగినట్లు కేసు పూర్వాపరాలు బయటకు రావడానికి సి.బి.సి.ఐ.డి. ఎంక్వయిరీ చేయిస్తాము అని తెలియచేస్తున్నాను.

శ్రీ వంకా సత్యనారాయణ:— చట్టంలో లూప్‌హోల్స్ సవరించాలి. అమెండ్‌మెంట్ చెయ్యాలి. లేకపోతే లాభం లేదు.

శ్రీ సిహెచ్. విద్యాసాగర్‌రావు:— ఒక క్లారిఫికేషన్. మంత్రిగారిని కోరుతున్నాను. మంత్రిగారు పట్టుబడ్డ కలపని గౌరవప్రధంగా నారాయణరెడ్డిగారికి ఇప్పించి, క్షమాపణ కోరినా మాకేం అభ్యంతరం లేదు. ఎర్రన్నాయుడుగారు కోరినట్లు నిజానిజాలు ఎంక్వయిరీ చేయించి పూర్వాపరాలు ఆలోచిస్తామన్నారు. టర్మ్స్ ఆఫ్ రిఫరెన్స్‌లో కలప సీజ్ అయితే అదిలాబాద్ నుంచి హైదరాబాదు — బంజారాహిల్స్‌కు స్మగుల్ అయితే అది నేరమా? కాదా? ఈ అంశాలు బయటకి రావాలి. వెంటనే అరెస్టు చేసి ఇటువంటి నేరాలు కాకుండా చర్యలు తీసుకుంటారా? సి.బి.సి.ఐ.డి. అంటే కాదు. వెంటనే అతడిని అరెస్టు చేసేందుకు చర్యలు తీసుకుంటారా? ఈ సాయంత్రం చేస్తారా? రేపు చేస్తారా? అసలు యంత్రాంగం ఉందా? నిద్రపోతోందా? సి.బి.సి.ఐ.డి. ఎంక్వయిరీ చేస్తాము. స్మగ్లింగ్ చేస్తే, అరెస్టు చేస్తే బెయిలబుల్ అంటే — రాష్ట్రంలో ఈ రకమైన వారికి విశృంఖలత ఇవ్వబోతున్నారు అనేది స్పష్టం అవుతోంది. అరెస్టు చేస్తారా, లేదా?

శ్రీ కె. శ్రీహరి:— వెంటనే నారాయణరెడ్డిని అరెస్టు చెయ్యడానికి చర్య తీసుకుంటాము. చట్టంలో లొసుగులను సవరణ చేసి క్రొత్త సవరణ చట్టం తెస్తాము. స్వాధీనం చేసుకున్న కలపను అప్పగించి, క్షమాపణ అడిగినా అభ్యంతరం లేదన్నారు. నాకు అంత చేతగాదు. ఆ సమస్యే లేదు. తప్పకుండా ఉన్న చట్టాలకు లోబడి కఠినంగా చర్య తీసుకుంటాము.

శ్రీ సిహెచ్. విద్యాసాగర్‌రావు:— చట్టంలో లొసుగులను తొలగిస్తామన్నారు. అది మీ పరిధిలోకి రాదు. అది సెంట్రల్ యాక్ట్. ఏం లొసుగులు తొలగిస్తారో వారికే తెలియాలి. మాకు సంబంధం లేదు. 2వ తారీఖునుంచి 12వ తారీఖు వరకు దాదాపు 10 రోజులు అయినా స్మగ్లింగ్ మీద అరెస్టు చెయ్యకపోవడానికి కారణమేమిటి? ఎవరు విఫలం అయినారు? అది చెప్పాలి. సి.బి.సి.ఐ.డి. ఎంక్వయిరీ వేస్తారా? అరెస్టు ఎప్పటిలోగా చేస్తారు? ఈ రోజు చేస్తారా? రేపా? పోలీసుని కాగ్నిజెన్స్‌లోకి తీసుకుంటారా?

శ్రీ కె. శ్రీహరి:— అతి త్వరలోనే అరెస్టు చెయ్యడానికి అన్ని చర్యలు తీసుకుంటాము. సవరణల గురించి మా పరిధిలో ఉన్నాయా అన్నారు. సవరణలు మేము చేసి కేంద్రానికి అనుమతి కోసం పంపుతాము.

(ఇంటరప్షన్స్)

విద్యాసాగరరావుగారికి అన్నీతెలుసు. కావాలని అడుగుతున్నారు. నేను కావాలని సమాధానం చెబుతున్నాను. ఈ కేసుకి సంబంధించి పూర్తి వివరాలు బయటకు వచ్చే విధంగా సి.బి.సి.ఐ.డి. ఎంక్వయిరీ చేసి, విషయాలను మీ ముందుకి తేవడం జరుగుతుంది.

2.00 మ. (2) కర్నూలు జిల్లా కొడుమూరు నియోజకవర్గం, ప్యాలకుర్తి గ్రామంలో లబ్ధిదారులకు పట్టాలనిచ్చుటను గూర్చి:

శ్రీ ఎం. శిఖామణి(కొడుమూరు):- అధ్యక్షా, కొడుమూరు నియోజకవర్గం ప్యాలాకుర్తి గ్రామంలో 14 ఎకరాల 48 సెంట్లు పట్టాలు హరిజనులకు, బి.సి.లకు, మైనారిటీలకు ఇచ్చారు. సుమారు 4 నెలలయింది పట్టాలిచ్చి. హౌదుపు లక్ష్మి పేరుతో రాత్రిపూట పోయి అక్కడ లోకల్ ఎం.ఎల్.ఎ.కు గాని ఎం.పి.ని గాని విచారించకుండా రాత్రిపూట వెళ్లి పట్టాలిచ్చారు. ఇళ్ళు కట్టిస్తామంటే స్థలం చూపించడం లేదు. ఎం.ఆర్.ఓ. ఆర్.ఐ., వి.డి.ఓ. అంతా కుమ్మక్కయి అమాయకులైన ప్రజల వద్ద డబ్బు వసూలు చేసుకుని రాత్రిపూట పోయి డీలర్ద్వారా ఎం.ఆర్.ఓ. పట్టాలిచ్చారు. మేము వెళ్లి ఇళ్ళు కట్టిస్తామంటే స్థలం చూపించమంటే క్రాప్ ఉంది అన్నారు. ఇంత అత్యవసరంగా రాత్రివేళ పట్టాలు హౌదుపులక్ష్మి పేరుతో ఎందుకు ఇచ్చారు? డీలర్తో పంపకాలు చేశారు. లోకల్ ఎం.ఎల్.ఎ.కు ఎం.పి.కి తెలియకుండా డబ్బులు తిని చేశారు. ఇంతవరకూ స్థలం చూపలేదు. కాబట్టి ఎం.ఆర్.ఒ. మీద ఏమి చర్య తీసుకున్నారు? వెంటనే సస్పెండ్ చేసి ఎంక్వయిరీ జరిపించాలని కోరుతున్నాను.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:- అధ్యక్షా, గౌరవసభ్యులు తెలియజేసినట్లు అక్కడ ఉన్నటు వంటి వ్యక్తులకు పట్టాలివ్వడం జరిగింది. స్టాండింగ్ క్రాప్ ఉందన్న ఉద్దేశ్యంతో ఆ పొజిషన్ ఇవ్వలేదు. నేను మీద్వారా గౌరవసభ్యులకు హామీ ఇస్తున్నాను. మంత్ ఎండింగ్ కల్లా వారికి పొజిషన్ హ్యాండోవర్ చేస్తాను.

శ్రీ ఎం. శిఖామణి:- స్టాండింగ్ క్రాప్ ఉంది. రాత్రిపూట వెళ్లి పట్టాలు ఇవ్వ వలసిన పని ఏముందా? లోకల్ ఎం.ఎల్.ఎ.ను ఎం.పి.ని పిలవకుండా డీలర్ ద్వారా ఇచ్చారు. ఏ ఉద్దేశ్యంతో ఇచ్చారు. ప్రజల దగ్గర డబ్బు తీసుకుని స్టాండింగ్ క్రాప్ ఉండగా ఎందుకు ఇచ్చారు? అది ఎం.ఆర్.ఒ. ఎందుకు ఇచ్చారు?

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ఇంతకుముందు అస్సైన్‌మెంట్ కమిటీ ఛైర్మన్‌గా ఎం.ఎల్.ఎ.ను పెడతామన్నారు. ఇంతకుముందు చెప్పి మళ్లీ ఎం.ఎల్.ఎ.కు తెలియకుండా పట్టాలిచ్చారు. ముఖ్యమంత్రిగారు ఆ కానిస్టిట్యుయన్సీ ఎం.ఎల్.ఎ. అస్సైన్‌మెంట్ కమిటీ ఛైర్మన్‌గా ఉండాలన్నారు. ప్రోటోకాల్ ప్రకారం వారే డిస్ట్రిబ్యూట్ చేయాలి. ఎవరయినా మంత్రిగారిని కానీ, ముఖ్యమంత్రిగారిని గాని పిలిచి

పట్టాలు ఇప్పించేది ఉంటే శాసనసభ్యులు ఉండాలి. శాసన సభ్యునికి తెలియకుండా, అస్సైన్‌మెంట్ కమిటీ ఛైర్మన్‌కి తెలియకుండా పట్టాలు ఎందుకు ఇచ్చారు? అర్ధరాత్రిపోయి పట్టాలు పంచడం ఏమిటి? ఇదేమి అలవాటు సార్? అర్ధరాత్రి పోవడం.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:- అది ఎండోమెంట్స్ ల్యాండ్. ప్రభుత్వ భూమి కాదు.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- ఎండోమెంట్స్ ల్యాండ్ అయితే అర్ధరాత్రి పోయి ఇవ్వాలా?

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:- అర్ధరాత్రి పోయి ఇచ్చిన సంగతి నాకు తెలియదు. మీరే ఇప్పుడు చెబుతున్నారు. మేము ఎవరికీ అర్ధరాత్రిపోయి ఇవ్వమని చెప్పలేదు.

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఎం.ఎల్.ఎ. అస్సైన్‌మెంట్ కమిటీ ఛైర్మన్ కాదా అంటున్నారు.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- ప్రోటోకాల్ ప్రకారం ఎం.ఎల్.ఎ.ని పిలవాలి. ఎం.ఎల్.ఎ. డిస్ట్రిబ్యూట్ చేయాలి. రెవిన్యూ డిపార్టుమెంటు ఈ విధంగా పనిచేస్తే ఎలా?

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:- సర్ మన టైంలో చేసిన పనులే ఇవన్నీ.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- ఎం.ఎల్.ఎ.కు తెలియకుండా పట్టాలిచ్చినందుకు ఆ ఆఫీసర్‌ను సస్పెండు చేయాలి కదా? ఏమిటి సార్ ఇది?

(అంతరాయం)

శ్రీ కె. బాపిరాజు:- సర్, గతంలో అత్తిలి నియోజకవర్గంలో శివరామరాజు అన్న మనిషి టి.డి.పి. ఎం.ఎల్.ఎ.గా ఉన్నప్పుడు అప్పుడు ఎం.పి. విజయకుమార్‌రాజుగారు ఎం.ఎల్.ఎ.కి సంబంధంలేకుండా ఫౌండేషన్ వేస్తున్నారంటే అప్పుడు సి.ఎం.గా ఉన్న విజయభాస్కరరెడ్డిగారు జి.ఓ. ఇచ్చారు. ఎం.ఎల్.ఎ.కు సంబంధంలేకుండా జరగడానికి వీలు లేదని చెప్పి ఇచ్చారు.

(అంతరాయం )

శ్రీ కె. ఎర్రన్నాయుడు:- అధ్యక్షా,...

శ్రీ కె. బాపిరాజు:- ఆగవయ్యా స్వామీ..

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- స్వామీ నీవు ఉత్త బట్టల స్వామివేనా ఏమిటి? ఊరికే లేస్తావెందుకు? కూర్చో?

విషయాలు: (2) కర్నూలు జిల్లా
కొడుమూరు నియోజకవర్గం, ప్యాలకుర్తి
గ్రామంలో లబ్దిదారులకు పట్టాలనిచ్చుటను
గూర్చి:

Sri P. Ashok Gajapathi Raju:- Sir, it is the duty of every Government to extend an element of respect to all peoples' representatives, irrespective of whether they belong to Congress, Telugudesam or any other Government of the day. From time to time all Governments have put out orders in this regard. My request is, if the Hon'ble Members bring to our notice as to what order was violated, we will definitely take action.

Sri K. Bapi Raju:- We do not want to take the matter before anybody. You announce your policy first. We are not beggers. We want to know the policy and stand of the Government.

శ్రీ పి. అశోక్‌గజపతిరాజు:- శాసనసభ్యులను బెగ్గర్‌గా చూడడం అంతవరకూ ఆలోచించడంకాని మా తరం కాదు. కనీసం ఆలోచించలేము. మీరు ఆలోచించగలిగారు. We cannot even think of that.

Sri K. Bapi Raju:- It is a clear violation of the G.O., In that case, why should the Minister ask me to bring to his notice? Why should the Minister ask me like that.

Sri P. Ashok Gajapathi Raju:- We are very very clear.

శ్రీ కె. బాపిరాజు:- అటువంటిదేమయినా ఉంటే మా నోటీసుకు తెమ్మన్నారు.

Sri P. Ashok Gajapathi Raju:- Sir, through you, I want to make a representation to he House and particularly to my good friend Sri Bapi Raju Garu. They can freely express their opinions.

Sri K. Bapi Raju:- You are welcome Sir. You have become so noble from the last one week.

Sri P. Ashoka Gajapathi Raju:- Sir, Government Orders are very clear in this regards We have no two opinions about it. From time to time Governments are saying that the Public Representatives should be honoured. Now, if the Hon'ble Member

would bring to our notice as to what order was violated and pass on the details to us, we are willing to take action as per law.

శ్రీ కె. బాపిరాజు:- అటువంటిదేమయినా ఉంటే 'గెట్ టు అవర్ నోటీస్' అన్నారు.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- ఆలోచన లేకుండా చేస్తున్నారు.

శ్రీ కె. బాపిరాజు:- మీ నోటీసుకు రావలసిన పరిస్థితి కాదు కదా? గెట్ టు అవర్ నోటీస్ ఏమిటి సర్? Why should the Minister say like that. ఇది ప్రజల సమస్య. ఎం.ఎల్.ఎ.లు పట్టాలివ్వాలి. మేము మీ నోటీసుకు తెచ్చుకోవాలా? అంత దిగజారిపోయామా? రెవిన్యూ మినిస్టరుగారు చాలా పెద్ద మనిషి. ఎండోమెంట్సు ల్యాండ్ అంటున్నారు. ఎండోమెంట్స్ ల్యాండ్, గవర్నమెంట్ ల్యాండ్ కాకపోతే ఎం.ఎల్.ఏ.లు ప్రైవేట్ ల్యాండ్ ఇవ్వడానికి సాక్రిఫైస్ చేస్తారా? మన ఎం.ఎల్.ఎ.లు ఎవరయినా ప్రైవేట్ ల్యాండ్ ఇస్తారా? ఇచ్చేవారున్నారా? అటువంటి మనస్తత్వం ఉన్నవాడు మొన్నే చచ్చిపోయాడు. సుబ్బరామిరెడ్డిగారు. Sir, the Member has clearly stated that the G.O. was violated. It is a clear case. Without the knowledge of the local MLA, the MRO has distributed pattas in the night time. It is a clear violation of the G.O., issued by the Government. It is a fact. It is there on the face of the record.

Sri P. Ashok Gajapathi Raju:- Sir, he is talking about a G.O., where pattas are given in the night time but not in the day time. I would be very happy if the Hon'ble Member may kindly give us details regarding the violation. We would definitely take action. We are not going to shield anybody.

Sri Gade Venkata Reddy:- Sir, we are very happy that atleast the Hon'ble Legislative Minister has confirmed that instructions are there to give proper respect to the Public Representatives. This is a clear case of violation of G.O. When the MRO intentionally did it, what is the action proposed by the Government against the concerned Officer? That is what we are discussing under rule 304. The Member has clearly

stated that without his knowledge , the concerned officer has distributed the pattas, which is a clear violation of the order issued by the Government. పట్టాలకు సంబంధించినంతవరకు ఎం.ఎల్.ఎ. లకు సంబంధం లేకుండా చేయకూడదు. పట్టాలు డిస్ట్రిబ్యూట్ చేయడానికి ...there was an order issued by the Government. ఎవరయినా మంత్రులు కానీ, పెద్ద వారు కాని మీటింగులకు వస్తే కనీసం కర్టసీగా ఎం.ఎల్.ఎ.లకు తెలియజేయాలి. ఫర్ ఎక్జాంపుల్ శివరామరాజుగారు ఎం.ఎల్.ఎ.గా ఉన్నప్పుడు జరిగినదానిని వారు సభ దృష్టికి తెచ్చారు. ఈ విషయంలో కొడుమూరు ఎం.ఎల్.ఎ. గారికి తెలియకుండా ఎం.ఆర్.ఒ. పట్టాలు డిస్ట్రిబ్యూట్ చేయడం అంటే అధికార దుర్వినియోగం చేశారు. తప్పకుండా వారి పైన యాక్షన్ తీసుకోవాలి. So, we request the Government, and we request the Hon'ble Speaker to safeguard the interests of the MLAs, and their privileges If it is violated, it is a question of privilege and we are going to move a privilege motion, provided the Government fail to take action against the concerned MRO, who distributed pattas without the knowledge of the MLA . We request the Government to respond to it and I request them to honour the G.O. which was issued and I also request them to honour the MLA. That is the only request I want to make through you Sir.

Sri P. Ashoka Gajapathi Raju:- Sir, as far as my memory goes, every Member of this Hon'ble House must be associated in such activities with his prior permission. But that does not mean that if the Legislator does not give prior permission, the Government is impotent to carry out its policy. This Government is committed to the welfare of the weaker sections and we definitely give pattas to the weaker sections, irrespective of the fact as to which MLA is there. Sir, the Member of the Legislative Assembly is to be involved in the developmental process, but he should not be a monarch but a democrat.

2.10 మ. శ్రీ కె. రామకృష్ణ:- అధ్యక్షా, గౌరవసభ్యులు వెంకటరెడ్డిగారు కూడా చెప్పారు. ఇది కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీలకు సంబంధించిన అంశం కాదు.

శ్రీ గాదె వెంకటరెడ్డి:- అధ్యక్షా, ఒక విషయం తమరు దృష్టిలో పెట్టుకోవాలి. వారు సమ్మతి యివ్వకపోతే ఏమి చేయాలనేది సమస్య కాదు. ప్యాలకుర్తి గ్రామంలో పట్టాలు రెడీగా ఉన్నాయి. డిస్ట్రిబ్యూషన్ చేయవలసిన అవసరం ఉన్నది. ఫలానా డేటీన మీరు కన్సెంట్ యివ్వండి అని ఎం.ఎల్.ఏ.గారిని అడిగివుండవలసింది. ప్రభుత్వ విధానం ప్రకారం ఫలానా డేట్ లోపల భూమిని డిస్ట్రిబ్యూట్ చేయవలసి వున్నదని, అందువల్ల ఆ తారీఖులోపల కన్సెంట్ యివ్వవలసిందిగా ఎం.ఎల్.ఎ.గారిని అడగవలసిన బాధ్యత ఎం.ఆర్.వో.గారి పైన, యితర అధికారులపైన ఉన్నది. సంబంధిత ఎం.ఎల్.ఏ. గారికి యిష్టం లేకపోతే, తీరిక లేకపోతే ఆయన రెఫ్యూజ్ చేస్తే ఖచ్చితంగా వారు డిస్ట్రిబ్యూట్ చేయవచ్చు. ఎం.ఆర్.వో. గారో, మంత్రిగారో, యింకొకరో, యింకొకరో, యింకొకరో చేయవచ్చు. కనీసం సమాధానం కూడా యివ్వకుండా పట్టాలు డిస్ట్రిబ్యూట్ చేయడం, ఇది సాంప్రదాయం కాదు. మంచి పద్ధతి కాదు.

శ్రీ కె. రామకృష్ణ:- అధ్యక్షా, ...

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:- అధ్యక్షా, నేను క్లారిఫై చేయదలచుకున్నాను.

(ఇంటరప్షన్స్)

శ్రీ కె. రామకృష్ణ:- అధ్యక్షా, గౌరవసభ్యులు శిఖామణి చెప్పారు. ఆయన చాలా హర్ట్ అయి చెబుతున్నట్లుగా కనబడుతోంది. 304 క్రింద యిచ్చారంటే ఏదో జరిగే ఉంటుంది. ఆయన సభ దృష్టికి తీసుకువచ్చినప్పుడు గ్రావిటీ ఆఫ్ ది సిట్యుయేషన్ చూడవలసి ఉంటుంది. ఇది కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీలకు సంబంధించిన అంశం కాదు. ఎం.ఎల్.ఎ.లు అందరికీ సంబంధించినది. ఎస్సయిన్ కమిటీస్ ఛైర్మన్‌గా ఎం.ఎల్.ఏ.లు వున్నారు. అందువల్ల ఎం.ఎల్.ఏ.గారికి సమాచారం యిచ్చివేయడం, ఆయన అనుమతితో చేయడం మంచిది. ఎం.ఎల్.ఏ. గారిని ఇన్వైట్ చేస్తే మరీ బాగుంటుంది. ఈ సందర్భంగా నేను మనవిచేసేది ఏమంటే రెవిన్యూ మంత్రిగారు ఆ మేరకు సమాధానం యిస్తే బాగుంటుంది.

శ్రీ ఎం.ఎ. గఫూర్:- అధ్యక్షా, ఇప్పుడు సమస్య పట్టాల పంపకం పగలు జరిగిందా లేక రాత్రి జరిగిందా అనేది కాదు. ప్రభుత్వం పాలసీ నిర్ణయంగా ఎస్సయిన్‌మెంట్ కమిటీ ఛైర్మన్‌గా ఎం.ఎల్.ఏ. వుంటారని చెప్పడం జరిగింది. అలా చెప్పకముందు కూడా, పాతకాలం నుండి కూడా సాంప్రదాయం వుంది. కనీసం అధికారులు ఎం.ఎల్.ఏ.తో కన్సల్ట్ చేసి, ఆ ప్రకారం రాత్రో పగలో పెట్టుకోవచ్చు. ఎం.ఎల్.ఏ.తో కన్సల్ట్ చేయకుండా, ఆయనను యిన్వైట్ చేయకుండా, పంపకం చేయడం సమంజసం కాదు. ప్రభుత్వం అధికారుల చర్యను సర్దిచెప్పే చేస్తుందా లేదా అనేది మాకు తెలియదు. అసలు ప్రభుత్వ విధానం ఏమిటి? ఎస్సయిన్‌మెంట్ కమిటీలలో ఛైర్మన్‌గా ఎం.ఎల్.ఏ.లను వేసి, నలుగురు సోషల్ వర్కర్స్‌ను పెడతామన్నారు. వీరంతా ఎవరు?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఆ అంశం రేపు చర్చకు వస్తుంది.

శ్రీ ఎం.ఎ. గఫూర్:- అధ్యక్షా, రేపు చర్చకు వస్తే రేపే మాట్లాడతాము. కొన్ని సబ్‌స్టేషన్స్ కమిటీలు వేశారు. మీ కాన్‌స్టిట్యుయెన్సీలో వేసినప్పుడు మిమ్మలను కన్‌సల్ట్ చేశారా? నిన్న పేపర్లో చూశాను. ఎవరిని కన్‌సల్ట్ చేసి ఆ కమిటీలు వేశారు? ఎం.ఎల్.ఏ.లను కన్‌సల్ట్ చేయకుండా, వారి అప్రూవల్ లేకుండా కమిటీలను వేసుకుంటూ పోతున్నారు. మరొక వంక ఎం.ఎల్.ఏ.లను గౌరవిస్తాము వారు ఫలానా కమిటీకి ఛైర్మన్ అని చెబుతున్నారు. ఈ విధంగా చేయడంలో ప్రభుత్వం ఉద్దేశ్యం ఏమిటి? ఆ సంఘటన విషయంలో ఎంక్వయిరీ చేయించండి. ఎలక్ట్రిసిటీ సబ్‌స్టేషన్స్ విషయంలో వేసిన కమిటీలను గురించి కూడా ఎంక్వయిరీ చేయించండి. ఆర్డర్ నేను చూశాను. తమరి కాన్‌స్టిట్యుయెన్సీ విషయం కూడా ఎలక్ట్రిసిటీబోర్డు అధికారులతో కనుక్కుంటే ఫలానా ఎక్స్ వై, జడ్, చెప్పారని చెప్పారు. మీ కానిస్టిట్యుయెన్సీలో, మీకు తెలియకుండా కమిటీలు ఫార్మ్ అయినాయి. శాసనసభ్యుల, శాసనసభ యొక్క గౌరవం కాపాడవలసిన అవసరం ఉంది. ఈ విషయంలో రూలింగ్ యివ్వవలసిందిగా తమరిని కోరుతున్నాను.

శ్రీ వంకా సత్యనారాయణ:- అధ్యక్షా, ఇది పార్టీల సమస్య కాదు. ఎం.ఎల్.ఏ.లు అందరికీ సంబంధించిన సమస్య. అందరు ఎం.ఎల్.ఏ.లు సమానులే అని మనవిచేస్తున్నాను.

(శ్రీ కె. ఎర్రన్నాయుడు లేచి నిలబడ్డారు.)

స్వామీ, తమరు దయచేసి కూర్చోవాలి. You have got ample time. You have every right to defend. Allow me to speak. ఎర్రన్నాయుడూ, ప్లీజ్ కూర్చో. Why are you objecting me? You please allow me.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:- జవాబు చెప్పడానికి సిద్ధంగా ఉన్నాను.

శ్రీ వంకా సత్యనారాయణ:- అధికారపక్షం వారు కొన్ని నార్మ్స్‌ను దయచేసి అమలు చేయవలసిందిగా కోరుతున్నాను. పాలసీ ప్రకారం ఎం.ఎల్.ఏ.లకు ప్రముఖ స్థానం యిస్తున్నామని అన్నారు. ఛైర్మన్ పదవి యిచ్చారు. ఆయన నాలెడ్జ్ లేకుండా, ఆయనకు చెప్పకుండా, ఒక ఆఫీసర్ చేత పని చేయించారు. ఒక ఆఫీసర్ ఆ రకంగా చేసినప్పుడు దాన్ని మీరు డిఫెండ్ చేసినట్లయితే మొత్తం ఎం.ఎల్.ఏ.లు అందరిమీద ఆఫీసర్ల పెత్తనం చెలామణి అవుతుంది. నా మనవి ఏమంటే, ఈ కేసు విషయంలో ఎం.ఆర్.వో. మీద విచారణ చేసి, యాక్షన్ తీసుకోండి. ప్రభుత్వం యొక్క యాక్సెప్టెడ్ పాలసీని మేము

కోరుతూ ఉంటే దాన్ని అబ్జెక్ట్ చేయడం ఏమిటి? నలుగురిని ఎం.ఎల్.ఏ.కు వ్యతిరేకంగా నామినేట్ చేస్తే నడుస్తుందా? అలా నడవడానికి వీలులేదు. ఎం.ఎల్.ఏ.కు గౌరవస్థానం యివ్వండి. ఒక చేత్తో యిస్తే, మరొక చేత్తో తీసివేస్తారా?

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:- అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు మాట్లాడుతూ, అధికారులు ఎం.ఎల్.ఏ.లను అగౌరవపరుస్తున్నట్లుగా చెప్పారు. నేను తమద్వారా గౌరవసభ్యులకు తెలియజేసేది ఏమంటే, ఈ ప్రభుత్వంలో ప్రజాప్రతినిధులైన ఎం.ఎల్.ఏ.లకు అత్యున్నత మైన గౌరవం యివ్వడం జరుగుతుంది. అధికారులు ఏ స్థాయివారయినా ఒక శాసన సభ్యుని కించపరచినట్లయితే ప్రభుత్వం అటువంటి వారిని బలపరచడం, సమర్థించడం అని తమద్వారా శాసనసభ్యులందరికీ చాలా స్పష్టంగా తెలియజేస్తున్నాను. మన శాసనసభ్యులు రూల్. 304 క్రింద నోటీసు యిస్తూ, to raise the matter regarding the issue of pattas to the beneficiaries by the MRO in Kodumur Constituency, Kurnool District without showing the land, అన్నారు. దానికి తగినట్లు సమాచారం తెప్పించాను. ఎం.ఆర్.వో. పట్టాలు యిచ్చారే తప్ప ల్యాండ్ చూపించలేదని నోటీసు యిస్తే దానికి తగినట్లు అధికారులతో మాట్లాడి సమాచారం తెప్పించాను. ఈ రోజు ఉదయం డి.ఆర్.వో.తో కూడా మాట్లాడాను. అక్కడ స్టాండింగ్ క్రాప్ ఉండడం వల్ల తరువాత యిస్తామని చెప్పారు. మేజర్ యిస్యూగా దాన్ని రెయిజ్ చేశారు. పట్టాలు యిచ్చినప్పటికీ, పొసెషన్ యివ్వలేదనేది రెయిజ్ చేశారు. మంత్ ఎండింగ్ లోపల పొసెషన్ యిప్పిస్తామని చెప్పాము. తమద్వారా సభకు హామీ యిస్తున్నాను. అధికారులు, ఎం.ఎల్.ఏ. పరిధిలో కార్యక్రమాలు ఏవి చేసినా ఎం.ఎల్.ఏ. దృష్టికి తప్పక తీసుకురావాలి. వారిని కన్సల్ట్ చేయాలి. వారిని అన్ని విధాలా ఇన్వాల్వ్ చేయాలి. డెవలప్‌మెంట్ యాక్టివిటీస్‌లో ఎం.ఎల్.ఏ. లేకుండా అధికారులు కార్యక్రమాలు చేయ కూడదు. అటువంటి విధానాన్ని సమర్థించము అని మీద్వారా సభ్యులందరికీ తెలియ జేస్తున్నాను. ఈ యిస్యూలో ఎం.ఆర్.వో., ఎం.ఎల్.ఏ.కు వ్యతిరేకంగా ఏదయినా చేస్తే తప్పకుండా ఎంక్వయిరీ చేయించి తప్పకుండా తగువిధంగా చర్య తీసుకుంటానని తమ ద్వారా గౌరవసభ్యులకు హామీ యిస్తున్నాను.

శ్రీ ఎం. శిఖామణి:- అధ్యక్షా, నన్ను అవమానపరచారు. నాకు న్యాయం జరగ లేదు. నేను దళితుడిని. నాకు అన్యాయం జరిగింది.

(గౌరవసభ్యుడు శిఖామణి పోడియం దగ్గర మెట్లమీద కూర్చున్నారు.)

2.20 మ: శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- మంత్రిగారు రెండు మాటలు మాట్లాడుతున్నారు. మంత్రిగాని, మంత్రులకుగాని మాటలు మార్చే అలవాటు చాలా వున్నదని మీ దృష్టికి తెస్తున్నాను. ఇంతకుముందు, ఐదు నిముషాల క్రితం ఎండోమెంటు లాండ్సును యివ్వవచ్చునని చెప్పడం జరిగింది. మళ్లీ ఇప్పుడు ఎం.ఎల్.ఏ.ల పట్ల ఎంతో ప్రేమ,

అనురాగం ఎట్లా చూపిస్తున్నారో చూడండి? ఎక్కువ ప్రేమ చూపిస్తున్నారు. ఇది మంచిది కాదు. మాటమీద నిలబడండి. శ్రీ బాపిరాజుగారి నియోజకవర్గములో ఒకదానికి రాత్రి 12 గంటలకు ప్రారంభం చేయడం జరిగింది. ఎం.ఎల్.ఏ.లకు అన్యాయం జరుగుతున్నది. ఎం.ఆర్.వో.ను సస్పెండు చేయాలని కోరుచున్నాము.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:- మీద్వారా గౌరవసభ్యులు యిప్పటికి కూడా అడుగవచ్చు. ఏక్చ్యుయల్‌గా ఏమి కోరుతున్నారో చెప్పాలి. పట్టాస్ యివ్వాలని కోరుచున్నారు. ఎం.ఎల్.ఏ. గారిని మాట్లాడనీయండి? వాట్ హి వాంట్స్ ఫస్టు.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- మొదలు మాట్లాడేటప్పుడు వినలేదా? అప్పుడు ఏమి వినిపించింది? మళ్లీ ఎం.ఎల్.ఏ.గారు మాట్లాడాలా?

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:- వాట్ యీజ్ 304? అసలు ఏమి చెప్పాలో చెప్పకుండా, ఏ ఇస్యూ రెయిజ్ చేశారో చూడండి.

(ఇంటరప్షన్స్)

వాట్ యీజ్ ద యిస్యూ ఫస్టు - 304లో ఏమి వున్నది అసలు?

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- మీరు తెలుసుకోకుంటే ఎట్లా?....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ప్లీజ్ సీట్లో కూర్చోండి. అక్కడి నుండి మాట్లాడండి?...

(గౌరవ శాసనసభ్యుడు శ్రీ ఎం. శిఖామణిగారు తమ సీటులోకి వెళ్లారు).

శ్రీ గాది వెంకటరెడ్డి:- నేను ఒక మాట మనవి చేయదలచుకున్నాను. ఎండోమెంటు లాండు అయినా, ప్రైవేటు లాండు అయినా భూమి ఎక్వయిర్ చేయడానికి ప్రభుత్వం డబ్బు చెల్లించాల్సిందే. ఇళ్ల స్థలాలకు సంబంధించి గ్రామాలలో ప్రభుత్వ ఉత్తర్వులు ఎలా వున్నాయంటే, ఎం.ఎల్.ఏ. దృష్టికి తీసుకువచ్చి, వీలుంటే ఆయన అనుమతితో పట్టాలు పంపిణీ చేయాలని స్టాండింగు ఆర్డర్స్ ఉన్నాయి. They are the Government orders. Nobody disputes them. ఇంకొకటి ఏమిటంటే, దేవాదాయ భూములు అయినా ఎం.ఎల్.ఏ.కు తెలియకుండా చేయడం సరైన పద్ధతి కాదు. మంత్రిగారు చెప్పేది ఏమిటంటే, నాకు ఆ విషయం అర్థం కాలేదన్నారు. 304లో పట్టాలు సక్రమంగా పంపిణీ కాలేదని చెప్పారు. అందుగురించి 304 ఇచ్చారన్నారు. ఒకటి మీకు మనవి చేస్తున్నాను. మేము యీ విషయంలో ఒకటి కోరుతున్నాము. 24 గంటల్లో ఇన్‌ఫర్‌మేషన్ తెప్పించండి? రేపు అసెంబ్లీలో ఎనౌన్స్‌చేయండి. ఇది కనుక ట్రూ అయితే ఎం.ఆర్.వో.పై ఏక్షన్ తీసుకోండి.? I request the Hon'ble Minister through you Sir,

to come forward with a statement. "I will get information by tomorrow and I will take action against the concerned official. అని ఎస్యూరెన్స్ ఇవ్వమనండి? We keep quiet and nothing more than that.

శ్రీ ఎం. శిఖామణి:- మంత్రిగారితో కోరేది ఏమిటంటే, రాత్రిపూట పట్టాలు ఇచ్చారు. సుమారు యిచ్చి కూడా నాలుగునెలలు అయింది ఇప్పటికే. మంత్రిగారికి బాగా తెలుసు. మూడు నెలల్లో కొట్టము, ఇళ్ళు కట్టుకోవాలని వున్నది. ఇప్పటికే నాలుగు నెలలు అయిపోయింది. అక్కడ స్టాండింగు క్రాపు ఉంది. ఎం.ఎల్.ఏ. నాకు తెలియకుండా రాత్రుల్లో పట్టాలు పంచాలి ఎందుకు? డబ్బులు వసూలు చేసుకుని చేశారో ఏమో తెలియదు. ఇదివరకు సభ్యులు చెప్పారు. మేము ఇండ్లు కట్టుకుంటాము అంటే ఇంతకు ముందు స్థలం లేదన్నారు. ఇవ్వలేదు. దళితులు చాలామంది అడిగారు. ఇది ఒక దళితుని అవమానపరచడం జరిగింది. నాకు న్యాయం జరిగేవరకూ, ఎం.ఆర్.వో.ను సస్పెండు చేసే వరకూ నేను పోడియం దగ్గర కూర్చుంటాను.

(శ్రీ ఎం. శిఖామణిగారు పోడియంలో వచ్చి కూర్చున్నారు.)

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:- జనార్ధన్‌రెడ్డిగారూ, నేను రిప్లయి ఇస్తాను...

(అంతరాయము)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- మా హక్కులను రక్షించుకోవడానికి ఏ విధంగా చేయాలో ఆ విధంగా చేస్తున్నాము.

Sri P. Ashok Gajapathi Raju:- Even before the Minister answers, the Member comes and occupies the Podium. This is against the Parliamentary practice. I request you sir to bring the House to order. Holding the House to ransom is not good, on the part of the Hon'ble Members.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:- అధ్యక్షా, ఏ శాసనసభ్యున్ని అగౌరవపరచాలని ఉద్దేశ్యం ప్రభుత్వానికి లేదు. లేదా అగౌరవపరచిన వ్యక్తిని, ఏ అధికారి అయినా వెనకేసుకొచ్చేది లేదని చాలా స్పష్టంగా తెలియచేస్తున్నాను. పట్టాలు యిచ్చారు. అందులో అవకతవకలు జరిగాయా? దానిలో ఏమైనా అనుమానం వున్నదా? ఉద్దేశ్యంతో అడుగుతున్నారు. దీనికి సంబంధం లేదు. నన్ను అడగకుండా పట్టాలు యిచ్చారంటున్నారు. ఇది కూడా ఇష్యూ అంటున్నారు.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అవకతవకలు జరిగాయని చెప్పారు. డిప్యూటీ స్పీకర్‌గారిని అడగమనండి.

(అంతరాయం)

మేము చెప్పినవి మినిస్టరుగారికి వినపడవా? ఎన్నిసార్లు చెపుతారు?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- పట్టాలు యిచ్చారు. స్థలం లేదు.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:- పట్టాలు యిచ్చిన విషయం వాస్తవమని మా రిపోర్టులో ఒప్పుకుంటున్నారు. ఇమ్మీడియెట్‌గా పొజిషన్ యివ్వడానికి మంత్రి ఎండింగులోపల యివ్వడం జరుగుతుందంటున్నారు. స్టాండింగు క్రాప్ ఉండడం వల్ల యివ్వలేదని మా అధికారులు చెప్పారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- యిచ్చి నాలుగు నెలలకు పైగా అయింది. ఇప్పుడు స్టాండింగు క్రాప్ వున్నది. మీరు ఎందుకు ఆరు నెలల ముందు ఇచ్చారని అడుగుతున్నారు?

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:- పొజిషన్ ఇవ్వడం జరుగుతుంది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఎం.ఎల్.ఏ.కు తెలియకుండా ఇచ్చారు...

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:- వారు కోరుతున్న విధంగా వెంటనే పొజిషన్ యివ్వడం జరుగుతుంది. అధికారులమీద చర్య తీసుకుంటాము. ఇందులో అగౌరవపరచినట్లు వుంటే, వెంకటరెడ్డిగారు చెప్పినట్లు కలెక్టరుగారితో మాట్లాడి ఇమ్మీడియెట్‌గా తెలుసుకుని వారిపై ఏక్షన్‌కు చర్యలు తీసుకుంటామని తెలియచేస్తున్నాను.

Mr. Deputy Speaker:- Now, the House is adjourned to meet again at 5.00 P.M. today.

(The House then adjourned at 2.29 P.M. to meet again at 5.00 P.M. on the same day)

The House met at 5.00 p.m.

(Mr. Deputy Speaker in the Chair).

Sri Asaduddin Owaisi:- Speaker Sir, I would like to draw the attention of the House to one important matter.

Mr. Deputy Speaker:- Now, the Calling Attention Matters will be taken up.

Sri P. Ashok Gajapathi Raju:- The idea of convening the Afternoon Session is to take up Government Bills first and any other business thereafter.

Sri Asaduddin Owaisi:- Sir, one Athlete was murdered in Kachiguda...

## ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన అత్యవసర ప్రజాప్రాముఖ్యముగల విషయము:
## (1) గ్రూపు-4వ సర్వీసులకు ఎంపికచేయబడిన పన్నెండువేల మంది అభ్యర్థులను నియమించుటను గూర్చి.

Sri P. Ashok Gajapathi Raju (Deputising the Chief Minister):- Speaker Sir, on behalf of the Hon'ble Chief Minister, I beg to submit:

Consequent to amendment to Andhra Pradesh Public Service Commission Regulations, 1963 in G.O.Ms.No. 259, General Administration (SER.4) Department, dt. 4.6.1985, recruitment to Group-IV Services by the Andhra Pradesh Public Service Commission is made only to the following posts:-

(1) Junior Stenos in Secretariat Subordinate Services.

(2) Junior Stenos and Typists in Andhra Pradesh Ministerial Services in Heads of Departments.

(3) Typists, Junior Stenos and Junior Assistants in Andhra Pradesh Judicial Ministerial Service.

2. In the year 1989 the Andhra Pradesh Public Service Commission issued a notification vide Advertisement No. 1/89 inviting applications for recruitment to the posts falling under Group-IV Services. The Commission held an examination for the said service on 31.5.1989. 2,26,225 candidates appeared for the said examination. The results of the recruitment were first published in December, 1991. As per the Commission's Rules and Procedure, the waiting list will be valid for a period of one year from the date of publication of results i.e., upto December, 1992. It was noticed by the Commission that the candidates have not furnished the correct particulars in the application forms as expected from them and this led to difficulty in processing the selection. The Commission, therefore, addressed about 14,000 candidates to furnish their

full bio-data particulars. This was misconstrued by candidates that they were provisionally selected and aggrieved by the process followed by the Commission, writ petitions and O.As have been filed before the High Court and Andhra Pradesh Administrative Tribunal. The main contention of the petitioners is that they have been provisionally selected and have been asked to furnish the full bio-data particulars and as such they are entitled for the selection to the posts.

3. The Andhra Pradesh Administrative Tribunal after considering the several grievances putforth by the petitioners through its interim order dated 1.12.1993 in O.A.No. 2683/93 and batch gave certain directions, which have a bearing on the mode of furnishing the estimate of vacancies and the process of recruitment to the posts included under Group-IV Services. Among other directions, the main portion of the judgement is extracted below:-

> "We consider it appropriate that the vacancies which have arisen and which ought to have been notified to the Commission by 30.6.1993 should be filled from the ranking list prepared by the Commission i.e., out of 14,000 candidates who have been asked to submit their main application forms and none beyond that. To avoid any further controversy we direct that the vacancies arising after 1.7.1993 are calculated in accordance with the statutory provisions including rule 4 and 6 of the General Rules, instructions in G.O.Ms.No. 103, dt. 3.2.1967, and should be filled in the result of next examination to be held by the Commission, as early as possible and following the directions to the two respondents".

The above interim order have been made absolute on 9.8.1995.

4. According to the above directions of the Tribunal, the vacancies available upto 30.6.1993 will have to be filled

in from the waiting list prepared in pursuance of the Advertisement No. 1/89 and a fresh notification has to be issued for the vacancies arising after 1.7.1993. Accordingly, the Commission and the Government addressed the various Unit Officers for notifying the vacancies.

5. The Public Service Commission had earlier selected 886 candidates against the 1026 vacancies reported upto 10.12.1992. Out of these 140 unfilled vacancies, 118 S.T. vacancies could not be filled up for want of candidates. Subsequently, 22 S.T. vacancies were filled up in a limited recruitment. The further vacancies available upto 30.6.1993 have been determined as 461 in pursuance of the directions of the Andhra Pradesh Administrative Tribunal. Thus, the total number of vacancies remained to be filled are 579, which includes 96 S.T., 22 S.C., and other vacancies indicated above. As against these vacancies, 369 candidates were selected, while 125 vacancies could not be filled in for want of S.C./S.T. candidates. 51 vacancies in District Courts of Khammam and Vizianagaram Districts could not be filed due to stay orders of the Courts. For the remaining 34 vacancies, the Commission is taking action by going down the ranking list to fill up these vacancies.

6. Further, the Andhra Pradesh Public Service Commission has also issued Notification vide Advertisement No. 4/95 for the vacancies available after 1.7.1993 as per the directions of Andhra Pradesh Administrative Tribunal.

5.10 సా. | శ్రీ పి. నాగేశ్వరరావు:- అధ్యక్షా, అశోక్‌గజపతిరాజుగారు - వారంతా ఇటువైపు ఉన్నప్పుడు మేము, వారు అందరం కలసి గ్రూప్- IV సర్వీసెస్ విషయంలో ఆందోళనచేశాము. ఇప్పుడు వారు అధికారంలోకి వచ్చారు కనుక సమస్య పరిష్కారం అవుతుందనే భావంతో వెయిట్‌చేశాము. దురదృష్టవశాత్తు, మంత్రిగారి స్టేట్‌మెంట్‌తో నిరాశ కలుగుతోంది. డిటెయిల్స్‌కి వెళ్ళేముందు ఒకవిషయం ప్రస్తావిస్తాను 1989లో ఎగ్జామినేషన్

జరిగింది. 31.5.1989న 2,26,225 మంది క్యాండిడేట్స్ అప్పియర్ అయ్యారు. వారు చెప్పినట్లుగా కేవలం ఈ పోస్టులకే అయితే, మీరు ఏ రేషియోప్రకారం ఇంతమందిని పిలిచారో చెప్పండి. స్ట్రెయిట్ ఆన్సర్ చెప్పాలి. 500, 800 ఖాళీలకోసం అంటే, లక్షల సంఖ్యలో ఆ సమయంలో పిలిచి ఉండవలసింది కాదు. ఇప్పుడు 30వేల వరకు ఖాళీలున్నాయి. సబార్డినేట్ ఆఫీసెస్‌లో కూడా చాలా ఉన్నాయి. జిల్లా సర్వీసెస్ ఫిలప్ చెయ్యడానికి ఆనాడు 1989లో వీరిని పిలిచారు. ఆన్సర్‌లో రెండు లేకునాలు ఉన్నాయి. చూడండి. "It was noticed by the Commission that the candidates have not furnished the correct particulars in the Application Forms as expected from them and this led to difficulty in processing the selection." "After saying this, it is mentioned: "The Commission, therefore addressed about 14,000 candidates to furnish their full Bio-Data" What does it mean Sir? 2,26,000 మందిలో 14 వేల మందిని మాత్రమే బయోడేటా ఇవ్వమని అడిగారు. మిగతా వారంతా ఇచ్చారా? దీనిని ప్రూవ్ చెయ్య గలరా? ఆ సమయంలో గవర్నమెంట్ ఇంటెన్షన్ అది. కావాలని ఇప్పుడు వాష్అవుట్ చెయ్య డానికి కావలసిన ఏర్పాటు చేస్తున్నారు. డ్విల్యూట్ చెయ్యడానికి చూస్తున్నారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు అప్లయ్ చేస్తే, పాస్ కావడమే గొప్ప. పాసయిన వారికి సహజంగా జాబ్ వస్తుందని ఎవరైనా – మీరయినా, మేమయినా ఆశిస్తాము. ఆ సమయంలో వెయిటింగ్ లిస్టులో ఈ 14వేల మంది ప్రొవిషినల్‌గా సెలెక్ట్ అయినారు. అందుకే వారి పర్టిక్యులర్స్‌ని తీసుకున్నారు. మంత్రిగారంటున్నారు. సంవత్సరం వరకు వ్యాలిడ్ అన్నారు. 1980వ సంవత్సరంలో సర్వీస్ కమిషన్‌వారు జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగాలకు పరీక్షలు నిర్వహించారు. ఆ జాబితాను 1986 వరకు అమలులో ఉంచారు. 1980లో పరీక్ష జరిగింది. 1986 వరకు అదే లిస్టును మెయిన్‌టైన్ చేశారు. ఇన్‌వేలిడ్ చెయ్యలేదు. అప్పుడు సంవత్సరం కాగానే ఎందుకు ఇన్‌వేలిడ్ చెయ్యలేదు? ప్రిసిడెంట్ ఉంది. ఇదేం కొత్త కాదు. ఒక సంవత్సరంవరకే అని చెప్పనవసరం లేదు. ఇంకోవైపున గ్రూప్-IV క్రింద 14వేల మందిని నియామకం చేసుకోవాలని బయట ఆందోళన జరుగుతోంది. వారు ట్రిబ్యునల్‌కు వెళ్లారు. హైకోర్టుకు వెళ్లారు. ఫైనల్ జడ్జిమెంట్ గురించి మంత్రిగారు చెప్పారు. ఇంటీరియం ఆర్డర్ 9.8.95న వచ్చింది. అది చదివారు.

"We consider it appropriate that the vacancies which have arisen and which ought to have been notified to the Commission by 39.6.1993 should be filled from the ranking list prepared by the Commission i.e., out of 14,000 candidates who have been asked to submit their main application forms and none beyond that........."

మీరు 2,26,000 మందికి ఇవ్వలేరు. 14వేల మందికి ప్రస్తుతం కావాలంటున్నారు. వారిది ప్రొవిషినల్ లిస్ట్ అని మేము అంటున్నాము. కనుక వారికోసం ఈ జాబ్స్‌ని రిజర్వ్ చెయ్యండి. ఈ లిస్టులో అంటే 30.6.93 వరకు ఎన్ని ఖాళీలు వున్నాయో, జిల్లాలనుంచి తెప్పించుకుని మీరు రిక్రూట్ చెయ్యాలి. అది కోర్టు డైరెక్షన్. దీనికి మంత్రిగారు 500 మందిని రిక్రూట్ చేశాము. ఎస్.సి., ఎస్.టి.లు లేరు అని చెప్పే వాదన సరైనది కాదు. 1989లో పరీక్ష వ్రాశారు. కొందరిని సెలెక్టెడ్ అన్నారు. వారు ఉద్యోగాలు వస్తాయనే ఆశతో ఆరు సంవత్సరాల నుంచి ఎదురుచూస్తున్న వారి నోట్లో మట్టి కొట్టే పరిస్థితి తెచ్చారు. ఇది భావ్యం కాదు. జాబ్స్ లేవు. వయసు దాటిపోతోంది. ఇక్కడ వారున్నప్పుడు వారు కూడా ఆందోళన చేశారు. పాసయ్యాము, ఉద్యోగం వస్తుందని ఎంతో ఆశతో బయట గల వారున్నారు. వారికి ఉద్యోగాలివ్వండి. ఎవరు అడ్డం వస్తారు? నాకు అర్థం కావడం లేదు. గ్రూప్(IV)అని గ్రూప్ IV సి అని అంటున్నారు. రెండింటికి మధ్య తేడా ఏమిటి? నాకు అర్థం కావడం లేదు. మీరు ఇచ్చినప్పుడు గ్రూప్-IV(సి) అనే అన్నారు. 2,26,000 మందికి టెస్ట్ పెట్టారు. ప్రొవిషినల్ లిస్ట్ ఇచ్చారు. కోర్టు డైరెక్షన్ క్లియర్‌గా ఉంది. బయట చాలామంది ఎదురుచూస్తున్నారు. వారిలో అన్ని పార్టీలకు చెందినవారు ఉంటారు. టి.డి.పి. వారికి చెందిన పిల్లలు ఉండవచ్చు. మా పార్టీ వారికి చెందినవారు. కాంగ్రెస్ వారి పిల్లలు ఎవరయినా ఉండచ్చు. ఇది గవర్నమెంట్ మోరల్ రెస్పాన్సిబిలిటీ. కమిట్‌మెంట్ అయిన దానినుంచి ప్రక్కకు తప్పుకోకండి. ఖాళీలు భర్తీ చెయ్యడానికి మీకు అధికారం ఉంది. చెయ్యండి. 31.7.95 నోటిఫికేషన్ ఉందని ప్రక్కదారి పట్టించడానికి చూడరాదు. వేలమంది పొట్టలు కొట్టే ప్రయత్నం చెయ్యవద్దు. చాలా ఆశపెట్టుకుని ఉన్నారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్‌లో పాసయిన వారికి ఉద్యోగాలు ఇస్తామని మీ మేనిఫెస్టోలో ఉంది. ఆనాడు రామారావుగారు చెప్పారు. మీరు ఎక్కడకు వెళ్ళినా చెప్పారు. మేమూ చెప్పాము. మీరు అధికారంలోకి వస్తే గ్రూప్-IV(సి)కి సెలెక్ట్ అయిన వారికి ఇస్తామని రికార్డుకు వెళ్ళారు. ఆ డాక్యుమెంట్ ప్రొడ్యూస్ చెయ్యగలను. గౌ. మంత్రిగారు దయచేసి కన్సిడర్ చెయ్యాలి. లేకపోతే ప్రిసిడెంట్ చూడండి. ఆ విధంగా ముందు జరిగిందో లేదో చూడండి. నేను అడిగిన రెండు లేక్యునాలకు సమాధానం చెప్పాలి. 2,26,000 మందికి మీరెందుకు నోటీసులు ఇవ్వలేదు? 14,000 మందికే ఎందుకు ఇచ్చారు? మీ కంటెన్షన్ కరెక్టు కాదు. ఆల్‌రెడీ 1980 నుండి 86 వరకూ ఆరు సంవత్సరాలపాటు పి.ఎస్.సి., లిస్టునుంచి తీసుకున్నారు. ప్రిసిడెంట్ ఉంది. కనుక ఆ లిస్టు నుంచి తీసుకోండి. ఆందోళన చేసే గ్రూప్ IV అభ్యర్థులు చాలా ఆశతో ఉన్నవారికి మీరు ఉద్యోగాలు ఇవ్వాలని మరీ మరీ మీద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ ఎస్. వెంకట వీరయ్య:- అధ్యక్షా, ఈనాడు గ్రూప్-4(సి) కి సంబంధించిన 14వేల మందికి పైగా సెలెక్ట్ అయినవారు సెక్రటేరియట్ వద్ద టెంట్ వేసుకుని, వారి కుటుంబ సభ్యులతో, పిల్లలతో సహా ధర్నా చేస్తున్నారు. కనుక ఈ సమస్యను ప్రభుత్వం

(1) గ్రూపు- IV సి సర్వీసులకు ఎంపికచేయ బడిన పన్నెండువేల మంది అభ్యర్థులను నియమించుటను గూర్చి:

సానుభూతితో అర్థం చేసుకోవాలి. మంత్రిగారు సెలెక్టు కాలేదని ఒక వాదన వినిపించారు. నేను అడుగుతున్నాను. నోటిఫికేషన్ నెం. 1/89 ప్రకారం కాలమ్ నెం. 71లో ఎవరి కయితే ప్రొవిషినల్ సర్టిఫికెట్స్ పంపారో వారంతా సెలెక్టు అయినట్లే లెక్క. పంపడమే కాకుండా ఏ జోన్‌లో ఉద్యోగం చెయ్యడానికి ఇంట్రెస్టు ఉందో, ఏ డిపార్టుమెంటుకి వెళ్ళ అవకాశం ఉందో అని వారినుంచి వివరాలు సేకరించి, ఈనాడు వారు సెలెక్టు కాలేదని చెప్పడం నిరుద్యోగులను మోసం చెయ్యడమే.

5.20 సా. ఈ విషయాన్ని కూడా అర్థం చేసుకోవాలని నేను కోరుతున్నాను. అదే విధంగా ఇప్పటికే రాష్ట్రప్రభుత్వ రంగంలో ఉన్న అనేకపోస్టు 30వేలకు పైగా ఖాళీ లున్నాయి. వేళ్ళ కొత్తగా ఏమీ కోరడం లేదు. డి.ఎమ్.హెచ్.ఎస్‌లో కాని ఆర్ అండ్ బి. శాఖల్లో, పి.డబ్ల్యు.డి లో మొత్తం డిపార్టుమెంట్లలో 30 వేలకుపైగా ఖాళీలున్నాయి. 1970 నుంచి ఇప్పటివరకు సెలెక్టు కమిటీలు ఏర్పాటుచేయని కారణంగా నియామకం జరగలేదు. ఇప్పటికే ప్రణాళికలో డబ్బు కేటాయించడం జరిగింది. సెలక్టయిన అభ్యర్థులకు కొత్తగా సృష్టించాలని కోరడం లేదు. ఇప్పటికే ఉన్న ఖాళీలను నింపడానికి అవకాశం ఉంది. ఈ విషయాన్ని పరిగణనలోకి తీసుకోవాలని కోరుతున్నాను. 1990 నుంచి ఇప్పటివరకూ ఎవరయితే సెలక్టయి లిస్టులో ఉన్నారో వారికి ఉద్యోగాలు లేకుండా ఉన్నారు. మహా అయితే 4, 5 వేలమంది వివిధ రంగ డిపార్టుమెంటుల్లో ఉండి ఉంటారు. ఇంకా 12 వేల మందికి ఇవ్వవలసిన అవసరం ఉంది. ఈ విషయాన్ని సానుభూతితో అర్థం చేసుకోవాలని, వయసు పైబడి ఉన్నవారిని తీసుకోకపోతే చదివిన చదువు ఉపయోగం లేకుండా ఉండి కూలీలుగా మారే పరిస్థితి ఉంది. వయోపరిమితి దాటిపోయి ఉన్న వారి విషయం అర్థం చేసుకుని ఆ అభ్యర్థుల పట్ల సానుభూతితో ఆలోచన చేయాలని కోరుతున్నాను.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- అధ్యక్షా, మమ్మల్ని మాట్లాడనివ్వండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- క్లారిఫికేషన్ అడుగుదురు కాని, కాల్ అటెన్షన్ మీద ఎంతమంది మాట్లాడతారు? ఓన్లీ సిగ్నటరీస్.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- ఈ కొత్త పద్ధతి ఏమిటి? ఇంతకు ముందు 10 మందికయినా అవకాశం ఇచ్చారు. క్లారిఫికేషన్ ఎందుకు అడుగుతాను. మేము మాట్లాడతాము. పార్టీకి ఒకరికి అవకాశం ఇవ్వండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మంత్రిగారిని సమాధానం చెప్పనివ్వండి. మీకు క్లారిఫి కేషన్‌కు అవకాశం ఇస్తాను.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- మేము మాట్లాడితే తప్పేముంది? నిన్న కాల్ అటెన్షన్‌లో 10 మందికి అవకాశం ఇచ్చారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మీరు కూర్చోండి.

Sri P. Ashok Gajapathi Raju:- Speaker Sir, if they have any doubts they can get them clarified. They are most welcome.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- పబ్లిక్ సర్వీస్ కమీషన్‌కు సంబంధించిన సమస్య అందరికీ సంబంధించినది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మినిస్టరుగారు సమాధానం చెప్పిన తరువాత క్లారిఫికేషన్ అడగండి.

Sri P. Ashok Gajapathi Raju:- Speaker sir, the Hon'ble and good friend of my own, Sri P. Nageswara Rao and others have given a notice. In that notice, the stress is that the Hon'ble Andhra Pradesh Administrative Tribunal has given its interim verdict and this has not been implemented so far. Unfortunately, for us, Sir, the A.P.A.T.'s verdict has been made absolute and now that is made available to us. The notified vacancies are about 1026 viz., Junior Stenos in Secretariat, Sub-ordinate Services, Junior Stenos and Typists in Andhra Pradesh Ministerial Services. Now that the interim order of the Tribunal has been made absolute, our Government has implemented that order in toto. The vacancies were valid upto 30.6.1993. Filling-up of vacancies beyond 1026, and vacancies that fall under the purveiw of the District Selection Committees would be depriving the employment of the other unemployed youth. There is no point in robbing Peter and giving it to paid. We do not solve any problem like that . We will implement the Andhra Pradesh Administrative Tribunal order in toto and we will try to do our level best. Unfortunately, unemployment is a reality in our country. It cannot be vanished. We also feel sympathetic to them. But, we cannot cut somebody else's job and provide it somebody else.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- అధ్యక్షా, ఎన్నికలు కాకముందు ఏ ప్రభుత్వం అయినా అధికారంలోకి రావడానికి ఎన్నో వాగ్దానాలు చేస్తుంది. నిరుద్యోగ సమస్య ముందు తెలుగు దేశం ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ప్రభుత్వంలో ఉన్న ఖాళీలను భర్తీ చేస్తామని

వాగ్దానం చేసి అధికారంలోకి వచ్చింది. మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను. అన్ని డిపార్టుమెంటులు కలిపి ఇప్పటివరకు ఎన్ని ఖాళీలున్నాయి? వాటిపైన వైట్‌పేపర్ విడుదల చేయాలని అడుగుతున్నాను. ఇవ్వాళ నిజంగా చెప్పాలంటే రెండు లక్షలా 25 వేల మంది పరీక్షలకు కూర్చుంటే కేవలం 13 వేల మంది మాత్రమే పాస్ కావడానికి అర్హత ఏర్పడింది. అయితే 13 వేలలో ఇప్పటివరకు ఉద్యోగాలు ఇచ్చింది 866 మందికి మాత్రమే. దాదాపు 12వేల పైచిలుకు ఇవ్వాలి. ఎస్.సి., ఎస్.టి. అభ్యర్థుల ఖాళీలు ప్రభుత్వ సంస్థలలో 25 వేలకు పైగా ఉన్నాయి. బ్యాక్‌లాగ్ ఉంది. ఎన్నికల వాగ్దానాలలో అన్ని ఫిలప్ చేస్తా మన్నారు. ఎస్.సి., ఎస్.టి వారే కాక బి.సి.లు పేదవారు ఉండవచ్చు. కనుక వీరందరికి ఉద్యోగాలు ఇవ్వవలసిన అవసరం ఉన్నదా, లేదా? ఉంటే ఏ సంవత్సరం వరకు పరిమితి ఉంటుంది? నేను అడగదలచుకున్నాను. పబ్లిక్ సర్వీస్ కమీషన్ అన్నది స్వయం ప్రతిపత్తి లేక మీయొక్క చెప్పుచేతలలో పని చేస్తున్నదా? నిజంగా మన రాష్ట్రంలో ఏ ప్రభుత్వం వచ్చినా, పోయినా వీరిని పట్టించుకోవడం లేదు. గతంలో 1989లో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నది. ఎలక్షన్లు వస్తున్నాయని వీరిని పరీక్షకు కూర్చోపెట్టలేదు. వీళ్ళు ఆశించి ఉండవచ్చు కాని అక్కడున్న అధికారులు కాని, పరీక్షకు వచ్చిన విద్యార్థులు కాని కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తామని పరీక్షకు కూర్చోలేదు. వాళ్ళు ఉద్యోగాలిస్తామని చెప్పలేదు. కాని ఆ ప్రభుత్వం పోగానే మన పట్టించుకోలేదు. తరువాత తెలుగుదేశం పార్టీ వచ్చింది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– క్లారిఫికేషన్ అడగండి.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– అడుగుతున్నాను సర్. ఎన్నికలలో వాగ్దానం చేస్తారు. ఇక్కడనే కాదు. కేంద్రప్రభుత్వంలో రాజీవ్‌గాంధీ రాకముందు సంవత్సరానికి కోటి ఉద్యోగా లిస్తామన్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష ఉద్యోగాలిస్తామన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం ఉన్న ఖాళీలను భర్తీ చేస్తామని చెప్పింది. వీరూ మాట నిలబెట్టుకోరు. వారూ మాట నిలబెట్టుకోరు. వారు సతమతమవుతున్నారు. పేద ప్రజల పొట్ట కొట్టి వారిని ఇబ్బందులకు గురి చేస్తున్నారు. పబ్లిక్ సర్వీస్ కమీషన్ స్వయం ప్రతిపత్తి లేక ప్రభుత్వ తొత్తులుగా పనిచేస్తున్నదా? నిజంగా కమీషన్ స్వయం ప్రతిపత్తి లేక ప్రభుత్వ తొత్తులుగా పనిచేస్తున్నదా? నిజంగా స్వయం ప్రతిపత్తి కలిగి ఉంటే పరీక్షలలో పాసయిన వారికి కాల పరిమితి ఉండకూడదని పెద్దలు నాగేశ్వరరావు చెప్పారు. గతంలో అలాగే 6 సంవత్సరాలు ఇచ్చారు. ఈ పరీక్షలలో కూర్చున్నవారు పాస్ అయి ఉన్నారు. వారి ఏజ్ బార్ కావచ్చు. చాలామంది పేదవారున్నారు. మహిళలున్నారు. నిరాహార దీక్షలు చేస్తున్నారు. మహిళలకు 33 శాతం ఇస్తామంటున్నారు. నిరుద్యోగులుగా ఉన్నవారిలో చాలామంది మహిళలున్నారు. వారికందరికీ ఉద్యోగాలిస్తామని స్పష్టంగా తెలియచెప్పాలి. పబ్లిక్ సర్వీస్ కమీషన్ మీ చెప్పు చేతలతో ఉండాలని చెప్పి వత్తిడి తీసుకువచ్చి మళ్ళీ ఒకసారి పరీక్షలకు కూర్చోపెట్టడం సమంజసం కాదు. వాళ్ళకందరకూ ఉద్యోగలివ్వాలని కోరుతున్నాను. వైట్‌పేపర్ విడుదల చేయాలని కోరుతున్నాను.

(1) గ్రూపు-IV సి సర్వీసులకు ఎంపికచేయబడిన పన్నెండువేల మంది అభ్యర్థులను నియమించుటను గూర్చి:

Sri P. Ashok Gajapathi Raju:- Speaker Sir, the Hon'ble Member is asking for 'White Paper'.

శ్రీ ఎం.ఎ. గఫూర్:- అధ్యక్షా, ఇప్పుడు టెక్నికల్‌గా మాట్లాడడం కాదు. ఎందుకంటే మంత్రిగారి సమాధానంలో ఒక సంవత్సరం వ్యాలిడిటీ ఉంటుందని చెప్పారు. ఈ రోజు వారంతా వీధిన పడ్డారు. ఇది కేవలం ఇప్పుడు వచ్చిన సమస్య కాదు. మూడు ప్రభుత్వాలు మారాయి. ఆ రోజు నుంచి కూడా వారు నిరుద్యోగులుగా బజారులో ఉన్నారు. ఈ వైపు ట్రెజరీ బెంచెస్‌లో ఉన్న వారు మేము పరిష్కారం చేస్తామన్నారు. వాగ్దానం చేసిన దానిని నిలుపుకోవలసిన నైతిక బాధ్యత వారిపైన ఉంది.

5.30 సా. ఆనాడు మేము పరిష్కారము అని ఈ రోజు ట్రెజరీబెంచెస్‌లో కూర్చున్నవారు దీనికి నైతికబాధ్యత వహించవలసి ఉంది. 1989లె పరీక్ష జరిపారు. మరల ఇంత వరకు జరపలేదు. ఆ రోజు సెలక్టు అయినవారు నిలబడిపోయారు. ప్రభుత్వం వారిని మోసం చేసింది. దగా చేసింది? అని చెప్పదలచుకున్నాను. సెలక్టు అయినవారికి ప్రొవిజన్ ఇస్తున్నాము అని చెప్పి ఇండ్లకు పంపిన తరువాత వారు ఉద్యోగాలు వస్తాయని ఎదురు చూస్తున్నారు. ఇప్పుడు కొత్తగా నోటిఫై చేస్తామని అంటున్నారు. వాళ్లకు ఏజ్‌బార్ అయింది. వాళ్ళు బజారుపాలు అయ్యారు. ఇది న్యాయం కాదు. పాస్ అయిన వాళ్లను తీసుకోండి. ప్రభుత్వానికి నా మనవి ఏమిటంటే ఎగ్జామినేషన్ పాస్ అయి ఎలిజిబిలిటీ వున్న వాళ్లను తీసుకోండి. మిగిలిన ఖాళీలు ఉంటే తరువాత చూసుకోండి. వాళ్ళను బజారు పాలు చేయవద్దు. వారికి ఏజ్‌బార్ అయింది. కాబట్టి వారిని జీవితాంతమూ సఫర్‌చేసిన వారవుతారు. కాబట్టి ఇది పునః పరిశీలన చేయాలని కోరుతున్నాను.

శ్రీ కె. రామకృష్ణ:- మంత్రిగారు సమాధానంలో మంచి లాయర్‌గా ఆర్గ్యూ చేశారు. ఆయన ఇంతకుముందు ప్రతిపక్ష ఎం.ఎల్.ఏ.గా వున్నారు. ఎన్నికలు అయిన తరువాత 6 నెలల్లో భర్తీచేస్తామని చెప్పేవుంటారు. ఇప్పటికి వారు వచ్చి 12 నెలలు కావచ్చింది. మీతో కలిసి మేము కూడా వెళ్ళాలి కాబట్టి ముందు జాగ్రత్త ఉండాలి. ఇప్పుడు అంతా అయిపోయిన తరువాత ఆ 12 వేల మంది అభ్యర్థుల తల్లిదండ్రులు అబ్జర్వ్ చేస్తున్నారు. ఇప్పుడు ఏమి నిర్ణయం చేయబోతున్నారు అనే దానిమీద అంతా ఆదుర్దాగా ఎదురుచూస్తున్నారు. సెక్రటేరియట్ వైపువోతే అడుగుతున్నారు. అసెంబ్లీకి వస్తుంటే అడుగుతున్నారు. 1987 నుండి డిస్ట్రిక్టు సెలక్షన్ కమిటీలు వేయలేదు. ఇప్పుడు ఏర్పాటుచేయండి. 30వేల ఉద్యోగాలు ఖాళీగా వున్నాయని మీకు తెలుసు. బడ్జెట్‌లో కేటాయింపులు చేస్తున్నారు. కనీసం ఆ పోస్టులలో ఫిలప్ చేయండి. వారు చెప్పడం ఎట్లా వుందంటే ఆ అభ్యర్థుల బయోడేటా కోరితే ఎంపిక అయ్యామని అపోహ పడ్డారని అన్నారు. ఇది సమంజసం కాదు. ఆ రోజు మీరు, మేము అందరం కలిసి వారికి తప్పకుండా

ఇవ్వాలని చెప్పాము. ఇప్పుడు అధికారం వచ్చిన వెంటనే, వారు అపోహపడ్డారని అధికారులు రాసి ఇస్తే మీరు చదవడంవలన ఉపయోగం లేదు. వాళ్ళకు ఏడీబార్ అయింది. వారు సెలక్ట్ అయ్యాము కదా అని ఇతర ఉద్యోగాలకు ప్రయత్నం చేయలేదు. ఆ రోజే ఈ మాట చెబితే ఇంతకంటే చిన్న ఉద్యోగాలో, లేక వ్యాపారమో చేసుకొని బ్రతికేవారు. కాబట్టి గవర్నమెంట్ మానవతా దృక్పథంతో సామరస్యంగా ఆలోచించాలని మనవిచేస్తున్నాను.

Sri Gade Venkat Reddy:- Speaker Sir, the mistake that has been committed by the Sercice Commission in this regard is, inviting the Bio-datas from 14000 people. The Government has notified them in Notification No. 1/89 about 2026 vacancies. Alright, you are inviting Bio-datas for these 14000 people. In fact, I know the procedure as I have worked in Service Commission in 1960s. Generally, we invite applications for various grades of posts with all details and those details have to be fulfilled by the applicants. Then, where is the question by asking again Bio-datas from these 14000 people? Examinations are over. There is no question of inviting Bio-datas again. As far as these posts are concerned, the minimum qualification is gradulation and for heads of departments also it is graduation and for judicial service and for Collectorates, the minimum qualification prescribed by the Service Commission is S.S.C.

Sir, as per the notification, the Hon'ble Minister may be right. As per the judgment delivered by the Andhra Pradesh Administrative Tribunal also, he might be right. But, I would like to bring to the kind notice of the Hon'ble Minister that there are larlge number of vacancies in various departments under different heads in various districts. So, on humanitarian grounds, as per the judgment, you have to consider their cases also as you have already considered and issued appointment orders to about 461 people. But the Judgment was delivered in the year 1995. Hence, atleast, if you are not going to accept all the people those who are eligible for the vacancies upto 1995 on the date of Judgment, you consider and give them

appointments. There are large number of people who are seeking employment outside. Many people are on fast and it is true that there are about 30,000 vacancies which are necessarily to be filled-in. Othrwise, unemployment problem cannot be solved. In this connection, I would like to remind that you have played an active role when you were in opposition at that time. The same subject has come up now. Morally, it is your bounden duty to provide employment.

Sri P. Ashok Gajapathi Raju:- Speaker Sir, now and in the past there is a difference. The Administrative Tribunal has made its interim verdict absolute on 9.8.1995. We are implementing the Tribunal order in toto. They are suggesting that the vacancies which are to be filed by the District Selection Committees, should be made available to these people. This is a new contention they are putting up.

Sri Gade Venkat Reddy:- Sir, atleast, you provide them some employment.

Sri P. Ashok Gajapathi Raju:- Sir, this will effectively deprive the vacancies that are in existence in various districts. How is it possible to rob the job of 'A' to provide it to 'E'? This way we cannot solve the unemployment problem. We are sympathetic towards them. There are lots of unemployed people in our State. Sir, I am making it clear that we will implement the Tribunal order in toto with firm determination.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు:- అధ్యక్షా, గౌరవనీయులైన మంత్రిగారి సమాధానాన్ని చాలా జాగ్రత్తగా చదివాను. విన్నాను. ఎడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్‌గానీ, ప్రభుత్వంగానీ ఈ రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగాలను వివిధ దశలలో, వివిధ లెవెల్స్‌లో ఎలా ఇవ్వాలి. వాటి తర్వాత ఏమిటి అని బాధ్యత తీసుకొని సెలక్టు చేస్తున్నారు. పబ్లిక్ సర్వీస్ కమీషన్‌వారు గ్రూప్-IV వారినందరినీ దృష్టిలో పెట్టుకొని ఒక లెవెల్‌గా ఏవిధంగా సెలక్టు చేశారు? మంత్రిగారి ఆర్గ్యుమెంట్ ఏమిటంటే డిస్ట్రిక్టు సెలక్షన్ కమిటీలు కాకుండా కేవలం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న రెండు మూడు క్యాడర్లలో వాళ్ళు సెలక్టు చేయాల్సిన అవసరం వున్నా

చాలా పరిమితంగా ఇస్తున్నారు. ఇవ్వబోతున్నారు అంటున్నారు. అంటే అందరికి రాదు అని చెబుతున్నారు. డిస్ట్రిక్ట్ సెలక్ట్ కమిటీ వాళ్ళకు ఇది అబ్జార్బ్‌చేస్తే 'ఎ' కి ఇవ్వాల్సింది మరి 'బి' కి వస్తుంది. ఇది చట్టవ్యతిరేక నిబంధన అని లీగలిస్టిక్‌గా ఆర్గ్యుమెంట్ చేస్తున్నారు. అసలు వీళ్ళ క్యాడర్ ఏమిటి? ఎడ్యుకేషనల్ క్వాలిఫికేషన్సు ఏమిటి? జిల్లాల్లో ఏర్పడబోతున్న ఖాళీలు ఎన్ని? ఎన్నివేలు ఉన్నాయి? ఏ ఏ జిల్లాలలో ఏ ఏ క్యాటగరీలో ఎన్ని ఖాళీలు ఉన్నాయి? ఏ విధంగా కాబోతున్నాయి? దానికి సరిపడే సంఖ్య ఉందా లేదా అని ఆ పోరాటం చేస్తున్న యువతీ యువకులను అడిగితే ఈనాడు జిల్లావ్యాప్తంగా, రాష్ట్ర వ్యాప్తంగా ఎంతమంది నిరుద్యోగులుగా ఉన్నారో, అంతకుమించిన ఉద్యోగాలు ఖాళీగా వున్నాయి. కాబోతున్నాయి.

5.40 సా. అలాంటప్పుడు 30,000 కానివ్వండి. 2,000 తక్కువ ఎక్కువ కానివ్వండి. ఇవి రాబోతున్న దానికి సంబంధించిన విద్యార్హతను కలిగినవారు సెలెక్టెడ్‌గా ఉండి, రెడీగా ఉన్నపుడు, ప్రెసిడెన్షియల్ ఆర్డర్ ప్రసక్తే రావడానికి వీలులేదు. ఈ క్యాటగిరీలో ప్రెసిడెన్షియల్ ఆర్డర్ ప్రసక్తే రాదు. వీరందరూ వేరే క్యాటగిరీవారు. డెప్యూటీ కలెక్టర్ క్యాటగిరీ, ఆ పై క్యాటగిరీకి వస్తుంది తప్ప ఈ క్యాటగిరీకి రాదు. ప్రభుత్వం కనుక తలుచుకుంటే – తలచుకుంటే కాదు, తలచుకుని తీరాలి – వారంతా క్వాలిఫైడ్ అయి ఉండి, ఇంటర్వ్యూకు 2,20,000 మందిని పిలిచి, ఇన్ని రకాలుగా చేసిన తరువాత, వారికి విశ్వాసం కల్పించిన తరువాత హైకోర్టు నిర్దేశం ఇచ్చిన తరువాత, అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ స్పష్టంగా చెప్పిన తరువాత, మీరు వారిని అబ్జార్బ్ చేసుకోవడానికి ఆస్కారం ఉన్నదా లేదా? లీగల్‌గా, సోషల్‌గా, పబ్లిక్ లైఫ్‌లో, తరువాత జనరల్‌గా కూడా వారి క్వాలిఫికేషన్సును బట్టి, హ్యూమేనిటేరియన్ గ్రౌండ్స్ మీద ఇచ్చే అవకాశం ఉందా? లేదా; ఆఫ్టరాల్, అది పబ్లిక్ సర్వీస్ కమీషన్. మీరు దానికి సలహా ఇవ్వవచ్చు, మీరు అడ్వైజ్ చేయవచ్చు. మీ అడ్వైజ్ పాటిస్తారు. ఎంత ఇండిపెండెంట్ ట్రిబ్యునల్ అయినా ఎంప్లాయిమెంటు ఇచ్చే విషయంలో గవర్నమెంటుకు కూడా కొన్ని పరిమితులున్నాయి కాబట్టి కేవలం ప్యూర్‌లీ టెక్నికల్, లీగలిస్టిక్ ఆర్గ్యుమెంట్స్ మీద గవర్నమెంటు ఆధార పడడం అనేది సాధ్యపడేది కాదు, మంచిది కాదు.

కావలసిన ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి, ఉద్యోగం చేయడానికి యువతీ యువకులు తయారుగా ఉన్నారు. జిల్లాల తారతమ్యం లేదు. ప్రెసిడెన్షియల్ ఆర్డర్ అడ్డం రాదు. ఇన్ని అవకాశాలున్నప్పుడు మీరు ఫ్లెగ్జిబుల్‌గా ఉండి, అవసరమైన సవరణలు ఇచ్చి, సర్దుబాటు చేసి, వీరిని క్రమానుగుణంగా 1 సంవత్సరం, 2 సంవత్సరాలలో వేకెన్సీలు అరైజ్ అయినపుడు ఇప్పుడు ఉన్నవాటిని కూడా భర్తీ చేయడానికి ప్రభుత్వం ఒక పొలిటికల్ డెసిషన్ తీసుకుని ఇన్నివేలమంది నిరుద్యోగుల క్షోభను అరికట్టి, వారి మనసులకు సంతృప్తిని కల్పించి నిరుద్యోగాన్ని నివారించవచ్చు కదా? మీరు అనేకానేక వాగ్దానాలు చేస్తున్నారు కదా – అందులో ఇది వాగ్దానమే కాదు, చేయబడిన వాగ్దానము. దానిని ఆచరించవలసిన గురుతర బాధ్యత కలిగిన ప్రభుత్వం కదా? ఎందుకు మీరు లీగల్, టెక్నికల్

అర్గ్యుమెంట్సుమీద దాటవేస్తున్నారు? వారు మనవారు కదా, మన యువతీ యువకులు కదా, అర్హతలు పొంది ఉన్నవారు కదా? ఎందుకు ఇవ్వడంలేదు? మీకు ఇష్టంలేక ఇవ్వడం లేదు. ఇష్టం ఉంటే, అడ్జస్టు చేయవచ్చు. సవరణ చేసుకోవచ్చు. ఫ్లెగ్జిబుల్గా ఉండవచ్చు.

ట్రిబ్యునల్ మీకు అడ్వైజ్ యిచ్చింది కాబట్టి ప్రభుత్వం ఎలాంటి ప్రిస్టేజ్ పాయింటు పెట్టుకోకుండా, ప్రాక్టికల్గా యువతీ యువకులకు ఉద్యోగాలు కల్పించే మానవతా దృక్పథంతో తక్షణమే మీరు చేసిన వాగ్దానానికి అనుగుణంగా, వేకెన్సీలు అరైజ్ అయినపుడు, జిల్లాలవారీగా లిస్టు తెప్పించుకుని, ఒక కాలపరిమితిలో వారిని కూడా, అబ్జార్బ్ చేసుకుని వాగ్దానాన్ని నెరవేర్చడం ఈ ప్రభుత్వానికి ధర్మమని భావిస్తున్నాను. చంద్రబాబునాయుడుగారు ముఖ్యమంత్రిగా చేస్తున్న ప్రయాణంలో ఇంతటి న్యాయ సమ్మత మైన విషయం ఇంకొకటి ఉండదు. వారు ఇక్కడ ఉంటే, వారూ, మీరూ కలిసి, తప్పకుండా దీనిని ప్రకటించే అవకాశం ఉంది. మీరు అమాంతంగా 30,000 మందికి ఇవ్వమని అనడం లేదు. ఇస్తామని ఒక ప్రిన్సిపుల్గా ఒప్పుకోండి. మరొసారి సర్వే చేయించండి. ఆ ప్రకారంగా క్రమానుబద్ధంగా ఇష్యూ పొండి. అందులో మేము సహకరిస్తాము. వారూ సహకరిస్తారు కాని నిరుద్యోగులకు ఈ టెక్నికల్ కారణాలుగా తీసుకోము అంటే సరి కాదు కాబట్టి గవర్నమెంటు మానవతా దృక్పథంతో పరిశీలించి ఒక సరియైన సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ పి. అశోకగజపతిరాజు:- సర్, నాకు ఎవరిప్పైనా ద్వేషం లేదు. 'ఎ' మా చుట్టమనీ, 'బి' మా బంధువు కాదని కాదు. నిరుద్యోగ సమస్య విపరీతంగా మనదేశ వ్యాప్తంగా ఉంది. దురదృష్టవశాత్తు మనరాష్ట్రంలో కూడా ఉంది. Sir, it is an unfortunate fact, unfortunate in the sense that one advertisement has led to receipt of two lakhs twenty six thousand and odd applications for about one thousand and odd jobs. This was the level of un-employment in 1989. Certain actions were taken by the A.P. Public Service Commission. These actions were questioned not only in this August House but also in the A.P. Administrative Tribunal as well as High Court. The Administrative Tribunal gave an interim order and made it absolute. The Tribunal's order is being implemented in toto by the Government. The Tribunal had said by 30.6.1993 all those candidates who were eligible should be absorbed in

those vacancies in these three categories. Now what the request that is thrown up is that all the vacancies which do not come under the purview of the A.P. Public Service Commission but come under the purview of the District Selection Committee be made available to these candidates. This was what I understood. Suppose, if this request is acceded to, does it now amount to depriving an equally un-employed person of his employment? We are not here to create a problem at another place to solve a problem at one place. This is my humble submission sir.

Sri P. Nageswara Rao:- There are also candidates from districts sir.

Sri P. Ashok Gajapathi Raju:- There is also a population-recruitment procedure. We would like to use that procedure for filling up the vacancies. We can't give jobs deviating this procedure. It is a fact that there is un-employed which creates problems and we are all facing it. We cannot blame anybody.

శ్రీ సిహెచ్. విద్యాసాగర్‌రావు:- అధ్యక్షా, నిరుద్యోగ సమస్య విషయమై ఆంధ్రప్రదేశ్ కాని, భారతదేశంలో కాని ఉన్న పరిస్థితుల గురించి మనం అందరమూ, చింతిస్తున్నాము కాబట్టి మీరు బాధపడకండి అని అశోక్ గజపతిరాజుగారు చెప్పడం చాలా విచిత్రంగా ఉంది. మీ ముందు ఉన్న సబ్జెక్టుకు వారు చెప్పేది సంబంధం లేకుండా ఉంది. వారు అందరి గురించి రాష్ట్ర శాసనసభలో ఒకసారి బాధపడతాము అనే పద్ధతి సరియైనది కాదు.

ఇంక రెండో విషయం, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారు రాష్ట్ర శాసనసభలో ప్రతి రోజూ మహిళల గురించి కాని, దళిత సోదరుల గురించి కాని కొన్ని ప్రకటనలు చేస్తున్నారు. ఈ సమస్యను బహుశ, అశోక్‌గజపతిరాజుగారు అదే మాదిరిగా ఒక ప్రకటనగా తీసేస్తున్నారు. కాని వారి వెనుక బాధ్యత ఉంది. వారు ఒక పొరపాటు చేశారు. క్షమించరాని పొరపాటు చేశారు. Now he is Accused before the people అనేది మరచిపోతున్నారు. The A.P. Public Service Commission, the officials and the Government are guilty. దీనిని వేరేవిధంగా ఇంటర్‌ప్రెట్ చేస్తున్నవారు అందరూ కూడా దోషులుగా సమాజంముందు నిలబడ్డారు. దానిని మీరు ఒప్పుకుని ఏ విధంగా పరిష్కారం చేయాలని అనుకోవాలి. ఇది చాలా ముఖ్యం కాబట్టి నేను

 ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన అత్యవసర ప్రజాప్రాముఖ్యముగల విషయము: (1)గ్రూపు-IV సి సర్వీసులకు ఎంపికచేయబడిన పన్నెండువేల మంది అభ్యర్థులను నియమించు టను గూర్చి:

మంత్రిగారికి నేను పదే పదే చెబుతున్నాను. మంత్రిగారి ఇంగ్లీషులో ఇది చదువుకుని, తెలుగులో సమాధానం ఇచ్చారు. కాని మంత్రిగారికి నేను ఒకటి మనవిచేస్తున్నాను. మీరు ఒక అడ్వర్టైజ్‌మెంట్ ఇచ్చారు. నిరుద్యోగం అనేది చాలా బాధాకరమైన విషయమని చెబుతూ, మిమ్మల్ని ఎవరు అడ్వర్టైజ్‌మెంట్ ఇవ్వమన్నారు? పబ్లిక్ సర్వీస్ కమీషన్ నుంచి ఒక నోటిఫికేషన్ ఇచ్చారు. Unfortunately, that Notification attracted morethan two lakh applicants. What is unfortunate? You yourself gave a Notification. నోటిఫికేషన్ తరువాత 2 లక్షలకు పైగా వారు అప్పియర్ అయ్యారు. ఈ రోజు రాష్ట్ర శాసనసభలో మనం ఆలోచించవలసిందేమిటంటే, ఇన్ని లక్షలమంది అప్లికేషన్లు పెట్టుకున్న తరువాత ఎవరినైనా సెలక్టు చేశారా? లేదా అనేది. మీద్వారా మంత్రిగారు, వారికి హృదయం ఉంటే చేయి వేసుకుని చెప్పమనండి. అసలు సెలక్టు కాలేదు. కేవలం 14,000 మందిని సర్వీసు కమీషన్ బయోడేటా పర్టిక్యులర్స్ పంపమని వ్రాస్తే, వారు సెలక్టు అయినట్లుగా భావిస్తున్నారు అని అన్నారు. దానిని గురించి వివరణ ఇవ్వలేదు. దానిని కొట్టి పారేస్తున్నారు. రాష్ట్ర శాసనసభలో తప్పించు కోడానికి చేసే ప్రయత్నం. అది సరియైన పద్ధతి కాదు. 14,000 మందిని బయోడేటా పంపించమంటే తప్పుగా భావించారు అంటే, ఇంతవరకూ ఒక్కరినైనా, ఇద్దరినైనా సెలక్టు చేశారా? కొంతమందినైనా సెలక్టు చేశారని అనుకోడానికి అవకాశం ఉంటుంది. ఇంత జరిగిన తరువాత, ఇంతమందిని సెలక్టు చేశామని ఖచ్చితంగా చెప్పలేదు.

ఒకవేళ సెలక్టుకాలేదని అనుకుంటే, ట్రిబ్యునల్ ఆర్డర్స్‌లో స్పష్టంగా ఉంది. ఆ పాసేజీవారే ఇచ్చారు. "We consider it appropriate that the vacancies which have arisen and which ought to have been notified to the Commission by 30.6.1993 should be filled from the ranking list prepared by the Commission i.e., out of 14,000 candidates who have been asked to submit their main application forms and none beyond that." మీరు ఈ పార్టు తీసుకోండి. ట్రిబ్యునల్ కూడా ఇచ్చింది. అది వ్యతిరేకంగా ఉందని.

Sri P. Ashok Gajapathi Raju:- We are implementing the Tribunal's order. We are not acting beyond that.

Sri Ch. Vidyasagara Rao:- How are you interpreting? I want to know. You are implementing against the interests of the candidates.

5.50 సా. వారు సెలెక్టు చేసింది నామమాత్రం కాదు. 14,000 మంది కేవలం బయోడేటా పబ్లిష్ చేయమంటే వారు సెలెక్టు అయినట్లు భావిస్తున్నారని ఇచ్చిన స్టేట్‌మెంట్‌లో చాలా స్పష్టంగా ఉంది. ఏదో విధంగా సెలెక్టు కాబడ్డారనేది వివాదం లేదు. 14,000 మంది సెలెక్టు అయితే వీరి భవిష్యత్తు ఏమిటి? జిల్లాలవారీగా అని మంత్రిగారు అంటున్నారు. అలా అయితే మిగతా నిరుద్యోగాలు పోతారు. జిల్లాలవారీగా ఖాళీలు ఉన్నాయి. 93 వరకూ ఫర్నిష్ చేసి చెప్పమనండి. ఈ 14,000 మందిలో 5 సంవత్సరాలు ప్రయత్నాలు చేసి చేసి చనిపోయిన వారుంటారు. మానసిక క్షోభ భరించలేక హైదరాబాదుకు రాకుండా కొందరు ఉంటారు. అంతమందిలో ఐదారువేల మంది మాత్రమే ఉండి ఉంటారు. వెంటనే ఒక సమావేశం ఏర్పాటు చేయమనండి. 14,000 మంది అని ఒక లక్ష్మణ రేఖ గీయబడింది. వారికి ఏ విధంగా అయినా ఉద్యోగభృతి కల్పించండి. ఏ విధంగా అయినా చేయడానికి వారు సిద్ధంగా ఉన్నారు. హైదరాబాదుకు పిల్లా పాపలతో వచ్చి చేరడానికి వారంతా సిద్ధంగా ఉన్న పరిస్థితి కల్పించారు. దానిని వారు హాస్యాస్పదంగా తీసుకొని ట్రిబ్యునల్ ఆర్డర్‌ని తప్పుగా భావించారంటే ఎలా? రెండు లక్షల మందిని పిలిచి బయోడేటా పంపమంటే సెలెక్టు అయినట్లుగా వారనడం, ఇదంతా చూస్తుంటే ప్రభుత్వం కావాలని చేసిందని అనిపిస్తోంది. కాబట్టి ఒక సమావేశం ఏర్పాటు చేయమనండి. ఒక హామీ ఇవ్వమనండి. రేపు కాని ఎల్లుండి కాని ఏర్పాటు చేయమనండి. అంతకు ముందు మంత్రిగారు సమావేశం ఏర్పాటు చేశారు. పి.వి. రంగారావు వారంతా కూడా హాజరయినారు. కాబట్టి ఇప్పుడు కూడా ఈ విషయమ్మై అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయమనండి. వీరందరిని తీసుకోవడం కోసం సలహాల నిమిత్తం ఏర్పాటు చేయమనండి. జిల్లాలవారీగా 30,000 ఖాళీలు ఉన్నాయి. ఖాళీలు లేకపోతే ఏ.పి.పి.ఎస్.సి. ఎందుకు నోటిఫికేషన్ ఇస్తుంది? 14,000 మంది కూడా ఉద్యోగాలు వస్తాయనే ఆశతో ఉన్నారు. వీరందరికీ ఉద్యోగాలు చట్టబద్ధంగా కల్పిస్తామనే హామీ కావాలి. అంతేకాక ఇందులో ఉన్న ఇబ్బందులు పరిశీలించడానికిగాను సమావేశం ఏర్పాటుచేసి వారిని కొందరిని పిలిచి ఒక నిర్ణయం తీసుకుంటే బాగుంటుంది. శాసనసభ జరుగుతున్నప్పుడు ఇటువంటి ప్రధానమయిన సమస్య ఒకదాని మీదయినా నిర్ణయం తీసుకోకపోతే ప్రజలు మనలను క్షమించరు. మేము, ప్రతిపక్షాలు అసలు శాసనసభ కార్యక్రమాలు నడవడం అవసరం లేదని అనుకుంటున్నాము. ఖచ్చితంగా ఈ అంశం మీద ఏదో ఒకటి తేల్చుకున్న తరువాతనే మిగతా అంశాలు చర్చిస్తే బాగుంటుందని కౌల్ అటెన్షన్‌కో టైమ్ అయ్యిందని అనడం బాగా లేదు. ఇది ప్రధానమయిన విషయం. ఖచ్చితంగా ఒప్పుకుని తీరాలి. లేకపోతే మిగతా ప్రొసీడింగ్స్ ప్రక్కనబెట్టి దీనిమీద చర్చించడానికి కోరుతున్నాము.

Sri P. Ashok Gajapathi Raju:- Speaker sir, what do I answer when Hon'ble Member tells us that no other business of this August House should be taken up?

Sri Vanka Satyanarayana:- I want one clarification, Sir.

Sri P. Ashok Gajapathi Raju:- I can make only one submission. The District Selection Committees in the State of A.P. have not made selections after 1986. They know it. We know it. Now, if those people who are eleigible for those jobs are deprived, I think, we are doing gave injustice to them.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- ఇది పేపర్లో వోతే ఎలా ఉంటుందంటే....

(అంతరాయం)

Sri P. Ashok Gajapathi Raju:- Sir, I am not entitled to make my submission? The Andhra Pradesh Administrative Tribunal have given an interim verdict. This has not been implemented so far. The interim order has been made absolute. The Government will implement the order in toto. If you have any feeling that the Tribunal's order was not implemented in X Y Z fashion, please let us know. The un-employment problem is very serious problem. Over the years, we are trying to solve it. I am a human-being sir. Robbing Peter and paying paid does not solve the problem.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు:- టెక్నికల్‌గా, లీగలిస్ట్‌గా మంత్రిగారి అభిప్రాయంతో మేము ఏకీభవిస్తే, ఈనాడు పరిస్థితి ఆలోచించాలి. డి.ఎస్.సి.లో సెలెక్ట్ చేసుకోవలసిన విషయం ఒకటి ఉంది. వీరు కూడా మన రాష్ట్రం వారే. వీరి అర్హతలు ఏమిటో మనం దృష్టిలో పెట్టుకొని జిల్లాలవారీగా కేటాయించి డి.ఎస్.సి.లో వీరికి కూడా వెయిటేజ్ ఇచ్చి నిరుద్యోగాన్ని తొలగించవలసిన బాధ్యతని ప్రభుత్వం నిర్వర్తించగలుగుతుంది. వీరు చేయవలసిన ఫ్లెక్సిబుల్ డెసిషన్. ఏ.పి.పి.ఎస్.సి. వేరు, ప్రభుత్వం వేరు. ఏమయినప్పటికి ఈ పబ్లిక్ సర్వీస్ కమీషన్‌లో సెలెక్ట్ కాబడి ఉన్నారు. అనేక పొరపాట్లు, గృహపాట్లు అయి ఉండవచ్చు. అందరిని పిలవకుండా ఉండి ఉండాలి. పిలిచిన అందరిని అబ్సార్బ్ చేయక పోవచ్చు. ఆ చర్చల గురించి మేము పోము. వారంతా సెలెక్ట్ చేయబడ్డామనే విశ్వాసంతో ఉన్నారు. హైకోర్ట్, ట్రిబ్యునల్ కూడా వారికి ఒక రకమయిన ప్రోత్సాహాన్ని కల్పించింది. కాబట్టి వారంతా మన స్థానానికి చెందిన "వివిధ జిల్లాలకు సంబంధించిన నిరుద్యోగులే. వారిని ఎనలైజ్ చేసి వారిని ఆయా జిల్లాలకు పంపించి అక్కడి డి.ఎస్.సి. సెలెక్షన్‌లో

వెయిటేజ్ ఇప్పించి ఎంప్లాయిమెంట్ కల్పించాలి. ప్రాక్టికల్‌గా ప్రాబ్లమ్ అర్థం చేసుకుని సాల్వ్ చేసే అవకాశం ఉంది.

Sri P. Ashok Gajapathi Raju:- I will make one suggestion sir.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, ఇందులో 2 అంశాలున్నాయి. ఈ 14,000 మందిని ఖచ్చితంగా సెలెక్టు చేయబడ్డవారుగా గుర్తించి వెంటనే ఉద్యోగాలు ఇప్పించడం మొదటిది. ఇక రెండవ అంశం, జిల్లాలవారీగా సెలెక్షన్ కమిటీలో వీరికి వెయిటేజ్ ఇప్పించి రెగ్యులర్ పోస్టులలోకి తీసుకోవడం. ఇవి రెండు మా సూచనలు. దీనిని మెటీరియలైజ్ చేయాలంటే ఒక సమావేశం సంబంధిత అధికారులతో ఏర్పాటుచేసి మమ్ములను పిలిస్తే ఒక సొల్యూషన్ అనేది వస్తుంది. దానికిగాను ఈనాడు కష్యూరెన్సు ఇచ్చినా మరిచి పోయే పరిస్థితి ఉంది. సరిగ్గా ముందుకు కొనసాగదు. కాబట్టి వెంటనే ఒక సమావేశం ఏర్పాటు చేసి నిర్ణయం తీసుకోమనండి. When you have agreed in principle, it is not difficult for convening a meeting.

Sri P. Ashok Gajapathi Raju:- Whatever suggestion that has been given by Sri Puvvada Nageswara Rao will be examined.

6.00 సా. శ్రీ పి. నాగేశ్వరరావు:- అధ్యక్షా, అధికారులను, మమ్ములనందరినీ పిలవండి. That was the assurance that we wanted. అందరం కలసి కూర్చుని ఆలోచిద్దాము. ఎలా చేయాలో ఏమి చేయాలన్నదానిని. We will sort out the problem. లేకపోతే some other course we have to adopt.

Sri P. Ashok Gajapathi Raju:- Sir, I have no objection. We can informally sit and interact. We are friends and we can informally sit and interact. We can also invite the officers to come and join us and try in understanding the problems and there is no problem at that.

శ్రీ పి. నాగేశ్వరరావు:- రంగారావుగారు వున్నప్పుడు మీటింగ్స్ పెట్టారు. దాదాపు మేమంతా 20 మీటింగుల దాకా పెట్టించాము. you also invite us. Not only us, you have involve the people.

Sri P. Ashok Gajapathi Raju:- Mr. Speaker Sir, they wanted interaction with us. I said I will O.K. it. Fine Sir.

We will sit over a cup of tea. I will invite them and that over a cup of tea to understand this problem better to serve our fellowmen better Sir. We have no objection for that.

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు:- అధ్యక్షా, యిప్పుడు గౌరవ మంత్రిగారు ఈ సమస్యను పరిష్కరించడానికి చాలా ప్రాక్టికల్‌గా జిల్లాలవారీగా సమాచారం సంపాదించి సెలక్షన్ కమిటీని పెట్టి పరిశీలిస్తామనడం ఒక హామీగా తీసుకుంటున్నాము. దీనిని హామీగా తీసుకున్నట్లయితే మీరు యిందుకోసం తగు సమాచారం సేకరించి సార్టౌట్ చేసి, తమరి ఛాంబర్‌లోగానీ, లేక మంత్రిగారితోగానీ, అధికారులతో కూర్చుని చర్చించి, యింకా ముందుకు తీసుకుపోయి ఆచరణాత్మకంగా వుండేలా చేయాలి. That is in pursuance of the assurance given by the Hon'ble Minister.

Sri P. Ashok Gajapathi Raju:- Mr. Speaker Sir, I do not mean casually coming and going. I do not mean that at all. You have given us a suggestion and in all seriousness, what I understand is - in all seriousness we will get it examined on Government side. That is one angle. The other angle is Sir, this is a tricky problem. We can all sit together, interact, try in finding solution. Because we cannot be devoid of consultations at all stages. There are certain things which we will bring up in the suggestions and chat. We have no objection. We can sit and interact. I have no objection.

Sri Gade Venkat Reddy:- Sir, the Government need not feel difficult. In this aspect, an advertisement was called for. Sir, you kindly go through the advertisement. I will read out:- Junior Steno and Typists in A.P. Ministerial category in the Heads of Departments etc. Sir, there are numbder of vacancies in some heads of departments. So far as steno-typist posts are concerned and typists posts are concerned you need not feel difficulty in filling up those posts. ఇవన్నీ చాలా టెక్నికల్ పోస్టులు. ఈ విషయంలో ప్రభుత్వం వెనుకాడకూడదు. కనీసం మేము చెప్పినప్పుడు వినకపోయినా, ఒప్పుకోకపోయినా, రాజేశ్వరరావుగారు చెప్పినప్పుడయినా మీరు దానికి ఒప్పుకున్నారు. చాలా సంతోషం. We will be happy. Let the Minister be not rigid and conservative. Let him always be flexible and on

humanitarian consideration I hope that he will do the job.

Sri P. Ashok Gajapathi Raju:- Sir, I am a human being just as much as my friend here is. You are a human being. I am a human being. We are all human beings. We are humane in our approach...and we will continue to be humane in our approach.

శ్రీ గాదె వెంకటరెడ్డి:- అధ్యక్షా, ఉదయం అసెంబ్లీలోనూ, యిప్పుడూ కాల్ అఫ్ అటెంన్షన్ అయిపోయిన తరువాత, షార్ట్ డిస్కషన్స్ అయిపోయిన తరువాత రెండు జీల్స్ చేయాలని శ్రీ ఎర్రన్నాయుడుగారు చెప్పారు.

Sri P. Ashok Gajapathi Raju:- Sir, through you I want to make an appeal to This House.

శ్రీ గాదె వెంకటరెడ్డి:- ఈ రోజు ఉదయం కూడా చెప్పారు. స్వామి అయివుండి యిలా మీరు చేయకూడదు. స్వామి మాట తప్పకూడదు.

శ్రీ ఎర్రన్నాయుడు:- రేపు తీసుకుందాము.

శ్రీ గాదె వెంకటరెడ్డి:- మీరు అబద్ధం చెప్పి పొరపాటు చేయకూడదు. మీరు కూడా అప్పుడు అంగీకరించారు. అందుకే కాల్ అటెంన్షన్‌కు మేము అంగీకరించాము.

శ్రీ కె. ఎర్రన్నాయుడు:- ఉదయం జనార్ధన్‌రెడ్డిగారితో ఒక అగ్రిమెంటుకు సివిల్ సప్లయ్ కార్మికుల విషయంలో రావడం జరిగింది. అప్పుడు ఈ కాల్ అటెంన్షన్ లేదు.

(అంతరాయం)

6.10 సా. మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఇది కాల్ ఎటెంన్షనండీ. ప్లీజ్, వెంకటరెడ్డిగారూ, మీరు కోఆపరేట్ చేయండి.

(అంతరాయం)

శ్రీ గాదె వెంకటరెడ్డి:- స్పీకర్‌సార్, నేను దీనివిషయంలో చాలా పట్టుదలతో వున్నాను. ఒక మాట మనవిచేస్తున్నాను...ముందు నన్ను మాట్లాడనివ్వండి. మమ్ములను మాట్లాడమంటే మాట్లాడుతాము లేకపోతే బయటకు వెళ్ళిపోతాము. ఏమిటండీ ఇది? ప్రజా సమస్యలకు సంబంధించినంతవరకు మాట్లాడతాము అంటే వద్దు అనేవారం కాము. ఊరికే కేకలు వేస్తే ప్రయోజనం లేదు. పొద్దున ఏమన్నారు? సాయంత్రం షార్ట్ డిస్కషన్‌లో

బిల్స్ పెట్టుకుందాము అన్నారు. ప్రభుత్వం బిల్స్ పాస్ చేసుకొనేందుకుగాను ప్రభుత్వంతో సహకరించడానికి మాకు ఎలాంటి అభ్యంతరం లేదు. సాయంకాలము కాల్ ఎటెన్షన్ ఉంది అది యూత్‌కు సంబంధించింది అని నాగేశ్వరరావుగారు అంటే సరే అని ఒక కండిషన్ పెట్టాము. ఫెయిర్‌ప్రైస్ షాపుల మీద డిస్కషన్ జరగాలి. సుమారు 30 వేలమంది డీలర్స్ ప్రొసెషన్ వేశారు, దానికి కాంగ్రెస్, సి.పి.ఐ.వారు కూడా వచ్చారు. ఇది చాలా ఇంపార్టెంట్ ఇష్యూ. మళ్ళీ ఇందాక ఏమన్నారు అంటే రెండు బిల్సు పెట్టుకుందాము అన్నారు. బిల్స్ పాస్ చేయండి. మాకు అభ్యంతరం లేదు. రెండవ కాల్ ఎటెన్షన్ ఎలొచేయం అనడం ఏమి ధర్మం చెప్పండి. I do not think I am questioning the authority of the Hon'ble Speaker but the decision which has been taken has been flouted. This is not a good practice. అని మనవిచేస్తున్నాను.

శ్రీ కె. ఎర్రన్నాయుడు:- అధ్యక్షా, ఏదయితే వెంకటరెడ్డిగారు చెప్పారో అది వాస్తవం. ఉదయం కాల్ ఎటెన్షన్ తీసుకోవాలని అనుకోలేదు. ఇప్పుడు కాల్ ఎటెన్షన్ ఒక గంట అనుకున్నాము. నాగేశ్వరరావుగారు కాల్ఎటెన్షన్ అయిన తరువాత గవర్నమెంట్ బిజినెస్ బాగుంటుంది అని అన్నారు. అందువలన నేను రిక్వెస్టు చేసేది ఏమిటంటే, ఆర్డినెన్స్ స్థానంలో బిల్స్ పెట్టాము కాబట్టి యునానిమస్‌గా అప్రూవ్‌చేద్దాము. తరువాత డిస్కస్ చేద్దాము. అన్నీ చర్చిస్తాము అంటే ఎట్లా అవుతుంది?

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, ఇప్పుడు మీరు వెంకటరెడ్డిగారు, ఎర్రన్నాయుడుగారు మాట్లాడింది విన్నారు. ఇక ఒక క్షణం కూడా వృథా చేయకుండా మీరు ఒక నిర్ణయం తీసుకుంటే దానికి మేము కట్టుబడి ఉంటాము. బిల్స్ తీసుకుందామా? వద్దా?

శ్రీ గాదె వెంకటరెడ్డి:- స్పీకర్ సార్ ఒక్కటిమాత్రం మనవిచేస్తాను. అక్కడ ప్రభుత్వ బెంచెస్, ఇక్కడ అపోజిషన్ బెంచెస్ కలిసిన నిర్ణయం అమలుజరగకపోవడం చాలా దురదృష్టకరం. ఉదయం అనుకున్నా, సాయంత్రం తిరిగి కొత్త అజెండా తెచ్చారు. అసలు రెండు కాల్ ఎటెన్షనులు ఏ పద్ధతిలో తీసుకుంటున్నారు? This practice is very bad. Unfortunate. We strongly protest the attitude of the House. We strongly protest and we will not participate in the debate as it is.

Sri P. Ramaswamy:- This practice is not healthy and not good.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మాధవరెడ్డిగారూ, బిల్ మూవ్ చేయండి.

(2) నల్గొండ జిల్లా మునగాల గ్రామంలో ఇళ్ళు కూల్చివేయుటను గూర్చి.

శ్రీ కె. మాధవరెడ్డి:- బిల్ ఆల్‌రెడీ మూవ్ చేశాను. మళ్ళీ మూవ్ చేయమంటారా?

(సి.పి.ఐ. పార్టీకి చెందిన గౌరవసభ్యులు అభ్యంతరం తెలిపిరి).

శ్రీ ఎ. మాధవరెడ్డి:- సార్ మీరు ఏదో ఒక నిర్ణయం చేయండి. మా ఇద్దరినే డ్యాన్స్ చేయిస్తున్నారు.

శ్రీ పి. రామస్వామి:- అధ్యక్షా, ఒక క్లారిఫికేషన్. మంత్రిగారి బిల్ మూవ్ చేయమన్నారు. మళ్ళీ అయ్యన్నపాత్రుడు గారిని కాల్ అటెన్షన్ మూవ్ చేయమని అంటున్నారు. ఈ పద్ధతి మంచిది కాదు. మీద ఏదన్నా రూలింగ్ ఇవ్వండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మళ్ళీ మూవ్ చేస్తారు. అందులో ఏముంది? ముందు కాల్ అటెన్షన్ తీసుకుందాము. ఆర్.అండ్.బి. మంత్రిగారూ చెప్పండి.

## నల్గొండ జిల్లా మునగాల గ్రామంలో ఇళ్ళు కూల్చివేయుటను గూర్చి.

రోడ్లు, భవనాలు, ఓడరేవుల శాఖమంత్రి (శ్రీ సిహెచ్. అయ్యన్నపాత్రుడు):- 9వ జాతీయ రహదారిలోని హైదరాబాదు-విజయవాడ సెక్షనులోని 152 కి.మీ. వద్ద మునగాల గ్రామం ఉంది. జాతీయ రహదారి హద్దులలో శ్రీ నల్లపాటి వెంకటరామ నరసయ్య అనే వ్యక్తి దుకాణాలను అక్రమంగా నిర్మించారని ఆరోపిస్తూ, మునగాలలోని బి.జె.పి. మండల ప్రెసిడెంటు శ్రీ ఎ. హనుమంతరావు, హైదరాబాదులోని లోకాయుక్తకు 1994, అక్టోబరులో ఫిర్యాదును దాఖలు చేశారు.

లోకాయుక్త, దానిని నెం. 2959/94 ఫిర్యాదుగా రిజిష్టరు చేసి. హైదరాబాదులోని జాతీయ రహదారుల సర్కిలు సూపరింటెండింగు ఇంజనీరుకు ఫిర్యాదు ప్రతిని పంపి, నాలుగువారాలలోను, రిమార్కులను పంపవలసిందిగా ఆదేశించారు.

26.7.1985 తేదీనాటికి జాతీయ రహదారి హద్దులోపల వున్న అక్రమ నిర్మాణాలను చూపే వివరణను తయారుచేసి, రోడ్లు, భవనాల శాఖ అధికారులకు ఆక్రమణలను తొలగించడానికి అధికారాలు లేనందున, ఆ ఆక్రమణలను తొలగించడానికి అవసరమైన చర్య తీసుకోవడం కోసం రెవిన్యూ అధికారులకు పంపడమయిందని సూపరింటెండింగు ఇంజనీరు (ఆర్.అండ్.బి), తమ లేఖ నెం. 988/టి6/ఎస్.ఇ.ఎన్.హెచ్‌లలో, లోకాయుక్తకు నివేదించారు. కాని, రెవిన్యూశాఖ అధికారులు ఆ ఆక్రమణలను తొలగించలేదు.

దరిమిలా, మిర్యాలగూడలోని ఆర్.డి.ఓ., 23.5.1995 తేదీగల తమ లేఖ నెం. ఎఫ్. 3865:93లో, ఈనాటి వరకు వున్న ఆక్రమణలను తాజా జాబితాను సమర్పించవలసిందిగా

కోరారు. తదనుసారంగా హైదరాబాదులోని జాతీయ రహదారి సర్కిలు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (ఆర్.అండ్.బి.) 27.6.1995 తేదీగల తమ లేఖ నెం. ఎన్.హెచ్/డి.బి./డి.1/95/1535లో ఆక్రమణ తాజా జాబితాను మిర్యాలగూడలోని ఆర్.డి.ఓ. కు సమర్పించారు.

20.10.1995 తేదీన లోకాయుక్త జారీచేసిన తాత్కాలిక ఉత్తరువులను పురస్కరించుకొని, నల్లగొండ జిల్లాలోని మునగాల ప్రధాన కార్యస్థానంలో 9వ జాతీయ రహదారి ఆర్.అండ్.బి. రోడ్డు హద్దుపై ఆక్రమణను అంటే కీర్తిశేషులు ఎన్. వెంకటరాం నరసయ్య నెలకొల్పిన హోటల్ని మునగాల మండల రెవిన్యూ అధికారిచే 26.10.1995 తేదీన తొలగింపచేయడమయిందని, మిర్యాలగూడలోని ఆర్.డి.ఓ. 29.10.1995 తేదీగల తమ లేఖ నెం. ఎఫ్/3865/93లో లోకాయుక్త కార్యాలయంలోని రిజిస్ట్రారుకు తెలియపరిచారు. ఆ లేఖ ప్రతిని హైదరాబాదులోని జాతీయ రహదారి డివిజను ఎగ్జిక్యూటివు ఇంజనీరుకు పంపారు.

లోకాయుక్తపై కేసుకు సంబంధించి, రెవిన్యూ డివిజనల్ అధికారిని 20.10.95 తేదీన పిలిపించి 25.11.95తేదీ నాటికి రోడ్డు హద్దులపై గల అన్యాయ ఆక్రమణలను తొలగించవలసిందిగా ఆదేశించి, 27.11.95 తేదీకి ఈ కేసును వాయిదా వేసినందున, మునగాల మండల రెవిన్యూ అధికారి కోరినప్పుడు అన్యాయ ఆక్రమణలను తొలగించడానికి అవసరమయిన సిబ్బందిని, యంత్రాంగాన్ని సమకూర్చవలసిందని మిర్యాలగూడ రెవిన్యూ డివిజనల్ అధికారి, 31.10.95 తేదీగల లేఖ నెం. పి/3868/93లో సూర్యాపేటలోని సబ్ డివిజనల్ పోలీసు అధికారిని కోరారు. ఈ లేఖ ప్రతిని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (యన్.హెచ్)కు కూడా పంపడం జరిగింది.

ఆంధ్రప్రదేశ భూ ఆక్రమణల చట్టంలోని నిబంధనల క్రింద నోటీసులను జారీచేయడం జరిగిందని తెలియచేసి, సిబ్బందిని, యంత్రాంగాన్ని సమకూర్చవలసిందిగా మునగాల మండల రెవిన్యూ అధికారి 5.11.95 తేదీగల తమ లేఖ నెం. బి/1793/91లో కోరారు.

జాతీయ రహదారి శాఖ అధికారులు అవసరమైన సిబ్బందిని, యంత్రాంగాన్ని సమకూర్చిన పిదప, మునగాల మండలం రెవిన్యూ అధికారి, మిర్యాలగూడ రెవిన్యూ డివిజనల్ అధికారి, 16.11.95 తేదీన మిగిలిన 129 అన్యాయ ఆక్రమణలను తొలగించారు.

హైకోర్టు స్టే ఉత్తరువులను మంజూరు చేసినందున, రెవిన్యూ అధికారులు మిగిలిన మరో 9 అన్యాయ ఆక్రమణలను తొలగించలేక పోయారు.

శ్రీ ఎన్. నరసింహారెడ్డి:- అధ్యక్షా, 16.11.1995న నల్గొండ జిల్లా మునగాల గ్రామంలో...

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- కధంతా చెప్పకు.

శ్రీ ఎస్. నరసింహారెడ్డి:- ఆ వివరాలు చెప్పకపోతే ఎట్లా? మేము వెళ్ళి చూశాము.

6.20 సా. 16.11.95వ తేదీన నల్గొండ జిల్లా, మునగాల గ్రామంలో రెవిన్యూ అధికారులు ఆర్.అండ్.బి. అధికారులు సుమారు 200-300 మంది పోలీసు సిబ్బందితో కలసి పెద్దెత్తున భీభత్సం సృష్టించి 127 మంది గృహాలలోపలకు వెళ్ళి వారి వస్తువులను తొలగించడం జరిగింది. లోకాయుక్త ఆక్రమణలను తొలగించమని తీర్పు ఇచ్చిందని అన్నారు. వాస్తవంగా నల్లపాటి వెంకటరామ నరసయ్యగారు ఒక సత్రాన్ని ఆక్రమించుకొన్న సందర్భములో బి.జె.పి.కి చెందిన ఒక వ్యక్తి లోకాయుక్తకు వెళ్ళగా, లోకాయుక్త ఆక్రమణలను తొలగించమని తీర్పు చెప్పడం జరిగింది. నేషనల్ హైవే రోడ్డు 100 ఫీట్స్ వుందని అధికారులు అంటున్నారు. వాస్తవంగా మునగాల పట్టణం కృష్ణా పాత జిల్లాలో ఉంది. మ్యాప్ చూస్తే తెలుస్తుంది. 100 ఫీట్ రోడ్డు లేదు. 70 ఫీట్సనో, 50 ఫీట్సలో ఉంది. ఆర్.అండ్.బి. అధికారులు ఎక్వయిర్ చేయలేదు. తత్ఫలితంగా ఎవరి భూమిలో వారు గృహాలను నిర్మించుకోవడం జరిగింది. వారికి నష్టపరిహారము ఇవ్వకుండా తొలగించారు. లక్షల రూపాయల ఆస్థి నష్టం జరిగింది. వాళ్ళందరిని రోడ్డుమీద పడేశారు. కొంతమంది హైకోర్టు నుండి స్టే తెచ్చుకొని వున్నారు. వారిలో కొందరు సంపన్నులున్నారు. వారి ఇండ్ల జోలికి పోలేదు. ఎం.ఆర్.ఓ. ఒక ఇంటిలో కిరాయికి వుంటున్నాడు. 50 ఫీట్ మీరు చెప్పిన పరిధిలోపలనే ఉంది. బౌండరీ లోపలనే ఉంది. దాన్ని తొలగించలేదు. అట్లాగే మునగాల ఊరు ప్రక్కనే ఉంది మరొకటి. అది వంద ఫీట్స్ లోపలనే ఉంది. దాన్ని తొలగించ లేదు. అలాగే సి.పి.ఎం. పార్టీ కార్యాలయం మునగాల గ్రామంలో ఉంది. 50 ఫీట్స్ నుంచి వంద ఫీట్స్ లోపలనే బయటనే ఉంది. కాంపౌండు వాల్ వంద ఫీట్స లోపలనే వచ్చే అవకాశం ఉంది. దానివరకే నోటీసు ఇచ్చారు. కాంపౌండువాల్‌కు నోటీసు ఇస్తే, కూలగొట్టింది ఆఫీసు బిల్డింగును. కావాలని, పార్టీ అవమానపరచాలని భీభత్సం సృష్టించారు. రోడ్డుమీద కూడా నిలువనీయకుండా, 144 సెక్షన్ ప్రకటించారు. కర్ఫ్యూలాగా పరిస్థితిని సృష్టించడం జరిగింది. ఇది సమంజసం కాదు అని సభాముఖంగా మనవిచేస్తున్నాను. వాస్తవంగా ఆర్.అండ్.బి. వారి భూమి అయితే ఆధారాలు చూపాలి. ప్రజలను కన్విన్స్ చేసిఉంటే తప్పకుండా వాళ్ళు ఖాళీ చేసేవారు. వాళ్ళ భూమి కాబట్టి వారి కిప్పుడు నష్టపరిహారము చెల్లించాలి. వారి భూమిలో వాళ్ళు వుండడం జరిగింది. కృపమ్మ అనే ఆమెకు ప్రభుత్వము వారే 15వేల డబ్బు ఇచ్చి ఇల్లు నిర్మించారు. దాన్ని కూడా తొలగించారు. ఈ విధంగా సుమారు 10 లక్షలకు పైగా నష్టము జరిగింది. ఈ నష్టానికి బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవడమే కాకుండా, వారికి నష్టపరిహారం చెల్లించాలి. బాధ్యులైన వారిని సస్పెండ్ చేయాలి. నష్టపోయిన పేద ప్రజలకు నష్టపరిహారంతోపాటు వారికి ఇప్పుడయినా ప్రభుత్వము భూమి ఆక్రమించుకొన్నంతమేరకు తీసుకోనివ్వండి. అందుకు ప్రభుత్వానికి అధికారాలున్నాయి. ప్రజలకోసం ప్రభుత్వముంది. వాళ్ళు ప్రభుత్వ చర్యలద్వారా అపఖ్యాతిపాలు కాకూడదు. వాళ్ళిప్పుడు వీధిన పడ్డారు. వాళ్ళనిప్పుడు ఆదు కోడానికి ప్రభుత్వము తక్షణమే చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎన్· రాఘవరెడ్డి:- అధ్యక్షా, ఆ ఇళ్లు పూర్వం ఎప్పుడో కట్టుకొన్నటువంటివి· నేషనల్ హైవే కటంగూరు ఉంది· అక్కడ రోడ్డు 20 మీటర్సు కూడా లేదు· కారణం ఏమిటంటే రోడ్డుకన్నా ఎప్పుడో పూర్వం పుట్టిన ఇళ్లు అవి· తరువాత నేషనల్ హైవే అయింది· కనుక వాళ్లకు నష్టపరిహారము ఇవ్వాలి· వాళ్లను పంపించమని ముందు ప్రకటించనూ లేదు· మునగాల రోడ్డు చూచినట్లయితే ఒకచోట 100 ఫీట్స్, యింకొకచోట 50 ఫీట్స్, 70 ఫీట్స్ ఒకచోట అయినట్లయితే 200 ఫీట్ కూడా వెడల్పు వుంది· తరువాత కట్టిన వారిని వదలి వేశారు· ఇచట చూచినట్లయితే అంతటా అకే సూత్రం పెట్టి, అన్నింటిని కూలగొట్టారు· దీనిని దయచేసి చూడండి· కావాలంటే మ్యాప్‌తో సహా ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాము· పూర్వపు రికార్డుంది· దాన్ని చూడవలసిన అవసరముంది· నల్లపాటి వెంకట రామ నరసయ్య చచ్చిపోయి ఎంతో కాలమైంది· ఆయన కట్టిన హోల్టి ఇప్పుడు అడ్డం వచ్చిందట· అందుకు దాన్నికూలగొట్టడం ఆశ్చర్యంగా ఉంది· ఆయనది కృష్ణా జిల్లా, నల్గొండ జిల్లాకు వచ్చి 20-25 ఏండ్లయింది· అటువంటి దాన్ని ఏమీ లేకుండా "వాళ్ల అన్నారు కాబట్టి కూలగొట్టాము" అని చెప్పే పద్ధతి బాగలేదు· ఎఫ్·ఎం·బి· ఏమిటి? అందులో ఏముంది? దయచేసి సరియైన ఎంక్వయిరీ చేయించండి· బాధ్యతగల ఐ·ఎ·ఎస్· అధికారిని పంపించి, నిజానిజాలు వెరిఫయి చేయించండి· ఒకవేళ అధికారులు హద్దుమీరి ప్రవర్తించినట్లయితే, ఆ విధంగా విచారణలో తేలితే సంబంధిత అధికారులను శిక్షించడానికి సిద్ధపడతారా?

శ్రీ జె· రంగారెడ్డి:- అధ్యక్షా, సమస్య ఏమంటే హైదరాబాదు, విజయవాడ రోడ్డు మొత్తం చూస్తే అనేకచోట్ల 50 అడుగులు, 60 అడుగులు, 40 అడుగులు ఉన్నట్లుగా రోడ్డు పరిస్థితి కనిపిస్తుంది· అక్కడ తొలగించకుండా, ఒక్క మునగాల గ్రామంలోనే పని గట్టుకొని అధికారులు, పోలీసు యంత్రాంగాన్ని పెద్దెత్తున రంగములోకి దించి, దౌర్జన్యంగా వారిని తొలగించారంటే, అర్థం అయ్యేది ఏమిటంటే కావాలని చేశారనేది తెలుస్తున్నది· ఎందుకంటే హైదరాబాదు నుండి విజయవాడకు 100 ఫీట్స్ రోడ్డు వుండాలని పనికట్టుకొని కార్యక్రమం పెట్టుకున్నారు· అన్నిచోట్ల అదే పరిస్థితి ఉందని చర్యలు తీసుకొని వుంటే మేము అభ్యంతరం పెట్టేవాళ్లము కాము· కానీ అన్నిచోట్ల ఇదే పరిస్థితి వుండగా ఒక మునగాల గ్రామంలోనే పనికట్టుకొని తొలగించడం అంటే దానిలో కుట్ర వున్నట్లుగా కనబడుతున్నది· దీనివల్ల 127 కుటుంబాలవారు వీధినపడ్డారు· అందువల్ల వారు మన ఎడల వారి వైఖరి ఉంటుందో గమనించండని మనవిచేస్తున్నాను· కనుక వారికి నష్టపరిహారము చెల్లించాలని, సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రత్యేకంగా మంత్రిగారిని కోరుతున్నాను·

శ్రీ సిహెచ్· అయ్యన్నపాత్రుడు:- అధ్యక్షా, గౌరవసభ్యులు నరసింహారెడ్డిగారు రాఘవరెడ్డిగారు, రంగారెడ్డిగారు మాట్లాడుతూ కొన్ని విషయాలు తెలిపారు· నేను క్లియర్‌గా చెప్పాను· పార్టీని అవమానపరచాలని ఉద్దేశపూర్వకంగా చేసింది కాదు· ఒక బి·జె·పి· సభ్యులు లోకాయుక్తకు వెళ్లడంవల్ల, లోకాయుక్త డైరెక్షన్‌వల్ల తొలగించడం జరిగింది· అంతేతప్ప వేరే ఉద్దేశము లేదు· రోడ్డు విస్తీర్ణము తాలూకు రికార్డుల

ప్రకారం చూచినట్లయితే, ఎన్.హెచ్. రోడ్డు స్టార్టు అయినప్పటి నుండి 30 మీటర్స్ కంపల్సరీగా వుండాలి. రికార్డు ఉంది. స్టేట్ రోడ్డు 20 మీటర్స్ వుండాలి తప్పనిసరిగా. 30 మీటర్స్ అంటే వంద అడుగులు వస్తుంది. వంద ఫీట్స్‌కు లోపల వచ్చిన ఆక్రమణలను ఆర్.అండ్.బి.కి లేదా వారిద్వారా రెవిన్యూవారికి తొలగించే అధికారం ఉంది. రాష్ట్రము మొత్తం మీద అనాధరైజుడు ఆక్యుపేషన్స్ అందరికి తెలుసు. ఎన్.హెచ్. రోడ్డును చూచినట్లయితే 14 వేల మంది ఆక్రమించుకొని వున్నారు. స్టేట్ హైవేస్ చూచి నట్లయితే 83 వేల మంది ఆకుపై చేశారు. లోకాయుక్త డైరెక్షన్ ఇవ్వడంవల్ల ఇది చేయడం జరిగింది.

నష్టపరిహారము ఇస్తారా అని అడిగారు. ఈవాళ ప్రభుత్వం ల్యాండ్ ఎక్వయిర్ చేస్తే నష్టపరిహారము ఇవ్వడం అనవాయితీగా ఉంది. ప్రభుత్వ భూమినే ఆక్రమించుకొని నష్ట పరిహారము అడిగితే అది సమంజసంగా లేదు. ఈ విషయంలో ఆర్.అండ్.బి. రోడ్డు ఎక్కడయితే ఆక్రమించుకోబడిందో, వారికి మేము కాంపెన్‌సేషన్ ఇవ్వలేము. పోతే రైస్ మిల్లు, ఎం.ఆర్.ఓ. ఇల్లు వీటిని ఎందుకు తొలగించలేదని అన్నారు. అవి ఆర్.అండ్.బి. పరిధిలో వున్నా తొలగించలేదని చెప్పారు. మా సి.ఇ.ని. గాని, లేదా నేనే స్వయంగా వెళ్లి ఇన్‌స్పెక్టు చేస్తాను. ఒకవేళ ఆర్.అండ్.బి. వారు అన్యాయంగా పడగొట్టినట్లు కనబడితే అధికారులపై చర్యలు తీసుకొంటాను. వారికి కావలసిన న్యాయము చేకూర్చుతానని మనవి చేస్తున్నాను.

6.30 సా.

(అంతరాయం).

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- సీనియర్ ఆఫీసర్‌ని పంపించండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మంత్రిగారే పోతాము అన్నారు.

శ్రీ సిహెచ్. అయ్యన్నపాత్రుడు:- మా సీనియర్ ఆఫీసర్ ఐఎస్‌సి(అడ్మినిస్ట్రేషన్) మురారిరెడ్డిగారిని నేను స్వయంగా పంపించడం జరుగుతుంది.

## సభా సమక్షములో ఉంచిన పత్రములు

Mr. Deputy Speaker:- All the papers are deemed to have been laid on the Table of the House.

(1) A copy of the Report of the Commission of Enquiry to enquire into the Communal Violence that occurred in the twin cities of Hyderabad, Secunderabad and Ranga Reddy Districts during October-December, 1990, together with Memorandum of action taken thereon, in accordance with Section 3(4) of the Commissions of Inquiry Act, 1952.

(2) A copy of the Annual Report of Vigilence Commission for the year 1993-94 (from 1.7.1993 to 31.3.1994), together

with Memorandum as required under Para 6 (XVI) of the Scheme of the Vigilance Commission.

(3) A copy of the 2nd Annual Report of Allwyn Watches Limited for the year 1993-94, in compliance with Section 619(A)(3) of the Companeis Act, 1956.

(4) A copy of the 18th Annual Report and Audit Accounts of Andhra Pradesh State Seeds Development Corporation Limited for the year 1994-95, as required under Section 319-A of the Companies Act, 1956.

## ప్రభుత్వ బిల్లులు:

(1) 1995, ఆంధ్రప్రదేశ్ క్రీడాప్రాధికార సంస్థల (సవరణ) బిల్లు.

Sri A. Madhava Reddy:- Sir, I beg to move:

"That the Andhra Pradesh Sports Authorities (Amendment) Bill, 1995 be taken into consideration."

Mr. Deputy Speaker:- Motion moved.

శ్రీ పి. నాగేశ్వరరావు:- వారిలాగ అప్పాయింట్‌మెంట్స్ చేయకండి. కొద్దిగా మంచి వారిని అప్పాయింట్ చేసుకోమని చెపుతున్నాము. in view of the direction given by the High Court.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- స్పోర్ట్స్ అధారిటీకి ఛైర్మన్‌గా మంచివారినే అప్పాయింట్ చేసుకుంటాము.

(అంతరాయం)

శ్రీ పి. నాగేశ్వరరావు:- అమెండ్‌మెంటు ఉంది వంకా సత్యనారాయణ గారిది...

(అంతరాయం)

శ్రీ ఎ. మాధవరెడ్డి:- వంకా సత్యనారాయణగారి రిక్వెస్ట్ ఏమిటంటే వన్‌థర్డ్ అపోజిషన్‌కి కూడా ఇస్తే బాగుంటుందని, మనము బిల్లులో పెట్టుకోవలసిన అవసరం లేదు. మనసులు కలసినవారం. అవసరం అనుకుంటే వేసుకోవచ్చు, అందులో ఏమీ లేదు.

శ్రీ పి. నాగేశ్వరరావు:- మహిళలకు వన్‌థర్డ్ ఇస్తామన్నారు. వీటి అన్నిటిలో ఇవ్వాలి.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- తప్పకుండా గౌరవిస్తాము. మొట్టమొదటిసారిగా మహిళలకు వన్‌థర్డ్ ఇవ్వాలన్నది మేమే. నామినేట్ చేసేటప్పుడు అందులో తప్పకుండా గౌరవస్థానం కల్పించడం జరుగుతుంది.

Mr. Deputy Speaker:- Now the question is:

"That the Andhra Pradesh Sports Authorities (Amendment) Bill, 1995 be taken into consideration."

(Pause)

The motion was adopted and the Bill was considered.

Clause - 2

Sri Vanka Satyanarayana:- Sir, I beg to move:

"That add the following at the end of Clause 13-A of Clause 2 'allowing' at least 1/3rd members to members of political parties other than ruling party."

Mr. Deputy Speaker:-. Amendment moved. Now the question is :

"That add the following at the end of Clause 13-A of Clause 2 'allowing at least 1/3rd memebrs to members of political parties other than ruling party."

(Pause)

The motion was negatived and the amendment was lost.

Mr. Deputy Speaker:- Now the question is:

"That clause-2 do stand part of the Bill."

(Pause).

The motion was adopted and clause-2 was added to the Bill.

Mr. Deputy Speaker:- Now, the question is:

"That clauses 3 to 6, clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

The motion was adopted and clauses 3 to 6, clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

Sri A. Madhava Reddy:- Sir, I beg to move:

"That the Andhra Pradesh Sports Authorities (Amendment) Bill, 1995 be passed."

Mr. Deputy Speaker:- Motion moved. Now the question is:

"That the Andhra Pradesh Sports Authorities (Amendment) Bill, 1995 be passed."

(Pause)

The motion was adopted and the Bill was passed.

**(2) 1995, ఆంధ్రప్రదేశ్ పురపాలక శాసనాలు (మూడవ సవరణ) బిల్లు.**

Sri T. Seetharam:- Sir, I beg to move:

"That the Andhra Pradesh Municipal Laws (Third Amendment) Bill, 1995 be taken into consideration."

Mr. Deputy Speaker:- Motion moved.

శ్రీ టి. సీతారాం:- ఇప్పుడు ఏదయితే కొన్ని కార్పొరేషన్స్‌కి, తరువాత కొన్ని మునిసిపాలిటీలకు ఫర్ వేరియస్ రీజన్స్ ఎన్నికలు జరగకుండా ఉన్నాయి. వాటికి స్పెషల్ ఆఫీసర్స్‌గా ఉన్నటువంటి కమిషనర్స్ టైమ్ ఎక్స్‌టెండ్ చేస్తూ, సిక్స్ మంత్స్...

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- ఎంత కాలం పొడిగిస్తారు? వారు మూడు నాలుగేళ్ళు పొడిగించారు. మీరు కూడా అదే పనిచేస్తారా? ఎంతకాలం, ఒక ఆరునెలల లోపల ఎన్నికలు పెడతారా?

శ్రీ టి. సీతారాం:- ఇందులో ఎన్నికలు జరిపించకూడదనేటటువంటి దురుద్దేశం ప్రభుత్వానికి లేదు. అసలు మున్సిపల్ ఎన్నికలు, పంచాయతీ ఎన్నికలు, స్థానిక సంస్థలకు ఎన్నికలు జరిపించింది ఈ ప్రభుత్వమే. ఈ 14 మునిసిపాలిటీలకు, 3 కార్పొరేషన్స్‌కు ఎన్నికలు జరిపించకూడదనేటటువంటి ప్రత్యేకమైన అభిప్రాయం లేదు. వేరియస్ టెక్నికాలిటీస్, కోర్టు పెండింగులో కొన్ని ఉన్నాయి. కొన్ని కార్పొరేషన్స్, సపోజ్ హైదరాబాదు ఉంది. గ్రేటర్ హైదరాబాదు అనేటటువంటిది డెసిషన్ తీసుకోవలసిన అవసరం ఉంది. కొన్నికొన్ని మున్సిపాలిటీలలో గ్రామాలు మెర్జ్ చేశారు. వారు కోర్టుకి వెళ్లారు.

అయితే కొన్నిటికి కోర్టు తీర్పు రావలసిన అవసరం ఉం - ...ఎకల్‌గా, లీగల్‌గా ఆగాయి తప్ప ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా ఎన్నికలు జరిపించకూడదు అనేటటువంటిది లేదు. ఇప్పుడు కొన్నిటికి క్లియరెన్స్ అయ్యాయి. మరి కొన్నిటికి ఏమంటే - తిరుపతి అయితే అది బాలాజీ దివ్యక్షేత్రం అనేటువంటి పేరుతో దానిమీద ఆలోచనతో అది స్క్రాప్ చేయడం జరిగింది. అలాగే గ్రేటర్ హైదరాబాదు పేరుతో హైదరాబాదు స్క్రాప్ చేయడం జరిగింది. హిందూపూర్‌కి సంబంధించి కొన్ని విలేజెస్ కలపడం వల్ల వారు స్టేకు వెళ్ళారు. అట్లాగే రాజమండ్రికి సంబంధించి స్టేకి వెళ్ళారు. ఈ విధంగా లీగల్‌గా ఉన్నటువంటి అభ్యంతరాలు తప్ప ప్రభుత్వానికి మాత్రం ఎటువంటి దురుద్దేశం లేదు. The moment all these clearances come, certainly the Government is very much interested in conducting elections to these bodies.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- ప్రభుత్వానికి దురుద్దేశం ఉందని మేము అనలేదు. ఆపాదించడం లేదు. కాని ఇక్కడ సమస్య ఏమిటంటే హైదరాబాదు విషయములో ఇప్పటికి ఒక ఆలోచన లేదు. గ్రేటర్ హైదరాబాదుగా ఉంచుతారా లేక 3,4 కార్పొరేషన్స్ చేస్తారా? ఇప్పటికి ఒక ఆలోచనకు రాలేదు. కనీసం 6, 8 మాసాలలో ఎన్నికలు జరుపుతామని చెప్పమన్నాము తప్ప మీ ఉద్దేశాలు మేము అడగలేదు.

శ్రీ టి. సీతారాం:- గతములో ఒకసారి దీనిమీద - గత ముఖ్యమంత్రిగారు, ది దెన్ గవర్నమెంటు ఇక్కడ ఉన్నటువంటి మొత్తం అందరు రాజకీయ పార్టీల నాయకులతో, అలాగే ఎమ్.ఎల్.ఏస్‌తో చర్చించడం జరిగింది. వారివారి అభిప్రాయాలు, డిఫరెంట్ ఒపీనియన్స్ ఎక్స్‌ప్రెస్ చేయడం జరిగింది. దానిమీద ఏది మనము చేస్తే వయబుల్‌గా ఉంటుంది ఏదయితే పరిపాలనాపరమైనటువంటి దానికి అనువుగా ఉంటుంది. రేపు ఉదయం హైదరాబాదు నగరములో మనము చేసేటప్పుడు అనేక అంశాలను దృష్టిలో పెట్టుకొని చేయాలి. రేపు మనము డైవర్సిఫికేషన్స్, డిలెషన్స్, ఎడిషన్స్ చేసేటప్పుడు చాలా సెంటిమెంటల్ రయిట్స్ చేసే అవకాశాలు కూడా ఉన్నాయి. పొలిటికల్ మైలేజ్ తీసుకుని అనవసరంగా లేనిపోని అడ్వాంటేజ్ తీసుకొనే అవకాశం ఉంటుంది. వీటిని అన్నిటిని దృష్టిలో పెట్టుకొని ఒక చక్కనైనటువంటి వయామీడియా మరల మన రాజకీయ పార్టీలన్నిటితో చర్చించిన మీదట విదిన్ ఎ షార్ట్ టైమ్, ఒక నెల రోజుల లోపల, ముఖ్యమంత్రిగారితో చర్చించడం జరిగింది వారు వీలు చూసుకొని ఒక డేట్ ఇస్తామన్నారు. ఎప్పుడు డేట్ ఇస్తే అప్పుడు కూర్చుని వెంటనే దీనిమీద చర్చించి ఫైనలైజ్ చేస్తామని తమద్వారా గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- హైదరాబాదు కార్పొరేషన్‌కి ఎన్నికలు జరిగి ఆరు సంవత్సరాలు అవుతోంది. మరి ఎన్నికలు జరపడం లేదు. అయితే గత ప్రభుత్వం ఏమో ఎన్నికలు జరపకుండా కాలయాపన చేసింది. మొదలు ఈ ప్రభుత్వం రాగానే ఎన్నికలు జరుపుతుంది ఏమోనని మేము ఆశించాము. మొత్తం మున్సిపాలిటీ ఎన్నికలు జరుపుతాము అనేటటువంటి ప్రకటన చేస్తే ఆ రోజులలో హైదరాబాదు కార్పొరేషన్ ఎన్నికలు కూడా జరుగుతాయని

కళించిన దానికి భంగం కలిగింది హైదరాబాదు ప్రజలకు మొత్తంపైన తెలుగు దేశం అధికారంలోకి వచ్చిన తరువాత మరి మెగాసిటీ యొక్క ఫండ్స్ ఖర్చు పెట్టేటప్పుడు కొంత మధ్య పెట్టడానికి ప్రయత్నం చేస్తే ఇది గ్రేటర్ హైదరాబాదుగా తీర్చిదిద్దాలని వీరి ఆశయం. అయితే సరౌండింగ్స్ ఉన్నటువంటి 9 మునిసిపాలిటీలను కలిపి గ్రేటర్ హైదరాబాదు చేస్తారని ఒక ఆశ కల్పించడం, లేకపోతే దీనిని మూడు కార్పొరేషన్స్‌గా చేపడతామని మళ్లీ సూచించడం అనేది జరుగుతూ ఉంది. దీనిని కూడా స్పష్టం చేయకుండా వీరు ఎప్పటికి దీనిని తప్పించుకోడానికి హైదరాబాదు కార్పొరేషన్‌కు ఎన్నికలు జరపకుండా కాలయాపన చేయడం జరుగుతూ ఉంది. మొదటి నుంచి భారతీయ జనతా పార్టీ తరఫున గ్రేటర్ హైదరాబాదుకు వ్యతిరేకత కాదనే విషయం కూడా స్పష్టముగా చెపుతున్నాము. కాని రంగారెడ్డి జిల్లా అస్థిత్వాన్ని పోగొట్టకుండా వారి సిక్స్‌పాయింట్ ఫార్ములా క్రింద ఆ జిల్లాకు ఎలాంటి నష్టం కలగకుండా చూడవలసిన బాధ్యత ప్రభుత్వంపైన ఉంది. అందు గురించి అఖిలపక్ష పార్టీల తరఫున సమావేశాలు ఏర్పాటు చేయమని మేము పదేపదే చెపుతూ ఉన్నప్పటికి కూడా ఒకరోజు అయినా అఖిలపక్ష సమావేశాలు మాతో జరపలేదు. అయితే మేము ఈనాడు మీద్వారా కోరుతున్నాము. త్వరలోనే ఎలక్షన్స్ పెట్టాలని మా యొక్క ఉద్దేశం. ముఖ్యంగా రీజియన్‌వైజ్‌గా మూడు కార్పొరేషన్స్ మీరు పెంచినందుకు మిమ్ములను అభినందిస్తున్నాము. కాంగ్రెస్‌లో నిర్ణయం జరిగింది మీరు ఎన్నికలు జరిపారు.

(శ్రీమతి వై. సీతాదేవి అధ్యక్ష స్థానములో వున్నారు.)

6-40 సా. శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- వరంగల్, గుంటూరు, కర్నూలులో ప్రాంతాలవారీగా ఒక్కొక్క కార్పొరేషన్ తీసుకోవడం జరిగింది. నేను ఒక విషయాన్ని తమ దృష్టికి తీసుకురాదలచాను. ఈ గ్రేటర్ హైదరాబాదు విషయమై మూడు కార్పొరేషన్లు పెట్టడం అంటే విభజించి పరిపాలించే పద్ధతి కాదు. అంటే చిన్న చిన్న రాష్ట్రాలను బి.జె.పి. వ్యతిరేకించడం లేదు. చిన్నచిన్న రాష్ట్రాలకు అనుకూలమయిన సిద్ధాంతం మాది. ఇక్కడ కార్పొరేషన్ మూడుగా విభజించడం మంచిది కాదు. మన ఆంధ్రరాష్ట్రాన్ని రాయలసీమ, తెలంగాణా, కోస్తా అన్నట్లు, ఈ మూడు ప్రాంతాలకు ముగ్గురు ముఖ్యమంత్రులు కావాలనే ఉద్దేశ్యం వారికి ఉందా? ఈ విషయాన్ని స్పష్టం చేయవలసిన అవసరం ఎంతయినా ఉంది. 3 కార్పొరేషన్లుగా విభజించవద్దని గ్రేటర్ హైదరాబాదుని సమర్థిస్తున్నారు. రంగారెడ్డి జిల్లాకు ఉన్న అస్థిత్వాన్ని కాపాడాలి. అక్కడ మునిసిపల్ ఎన్నికలు జరగాలి. కేవలం తాండూరు, వికారాబాద్‌లలో జరిపారు. మిగతా 9 మున్సిపాలిటీలలో ఎన్నికల జరప లేకపోతున్నారు. ఈ విషయమై వివరించాలి. ఈ సమస్య వచ్చి ఒక సంవత్సరమయ్యింది. తెలుగుదేశం ప్రభుత్వంలోకి వచ్చిన తరువాత 6 నెలల తరువాత ఎన్నికలు జరుపుతామని అన్నారు. మళ్లీ ఇప్పుడు చంద్రబాబునాయుడుగారు 6 నెలలదాకా పొడిగించడం సమంజసం కాదు. ముఖ్యమంత్రిగారు రాగానే ఎన్నికలు పెడతామని అన్నారు. పెడతారనే నమ్మకం లేదు. ఈ కార్పొరేషన్ ఎన్నికలు ఎప్పటిలాగా పెడతారు? గ్రేటర్ హైదరాబాదు విషయంలో

ఎప్పటిలోగా నిర్ణయం తీసుకుంటారు. మూడీ కార్పొరేషన్లకు స్వస్తి చెబుతున్నారా లేదా అనేది జవాబు చెప్పమనండి.

శ్రీ ఎం.ఎ. గఫూర్:- మంత్రిగారు చాలా ఆదర్శంగా చెప్పారు. ఎన్నికలు పెట్టామన్నారు. దురుద్దేశ్యం లేకపోవచ్చు. కాని రాజకీయ ఉద్దేశ్యాలు ఉన్నాయి. గతంలో ప్రభుత్వం మారింది. చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయినారు. ఆ రోజుల్లో మేము చాలా విషయాలు చెప్పాము. తొందరపడుతున్నారని అన్నాము. కర్నూలుని కార్పొరేషన్ చేశారు. రాజమండ్రికి సంబంధించి చుట్టూ ఉన్న పరిసర గ్రామాలు కలపాలని అన్నారు. మరి కర్నూలు ప్రజలు ఏమి పాపం చేశారు? ఈ రోజు కర్నూలు కార్పొరేషన్ చేసి దానికి ఫైనాన్షియల్ బడ్జెట్ పెట్టారు. పెద్ద అధికారులను పెట్టారు. జీతాలు ఇచ్చుకునే పరిస్థితిలో కార్పొరేషన్ని పెట్టారు. కార్పొరేషన్ని ఏర్పాటు చేసి చుట్టూ ఉన్న పరిసర ప్రాంతలను కలపాలని ఎందుకు హడావిడిగా నిర్ణయం చేశారు. రిజర్వేషన్ పేరుతో కార్పొరేషన్ని సెట్టి వేయాలని అనుకున్నారు. రిజర్వేషన్ పేరుతో ఎలక్షన్స్ పెట్టాలని ఎస్.సి.లకు రిజర్వ్ చేసి ఆ విధంగా చేశారు. ఇది అన్యాయం కాదా? అది గతానికి సంబంధించింది. అది ఆదర్శంగా లేదు. వీరు కూడా రాజకీయ ఉద్దేశ్యాలతో వ్యవహరిస్తున్నారని తెలియజేస్తున్నాను. ఈ బిల్లుకి సంబంధించినంతవరకు ప్రభుత్వానికి ప్రికాషన్ మాత్రమే ఇస్తున్నాను. సవరణ కాదు. గతంలో ఎన్నికలు జరిగినప్పుడు బి.సి. రిజర్వేషన్కి సంబంధించి ముస్లిమ్ మైనారిటీలకు సంబంధించి చాలా అన్యాయం జరిగింది. ముస్లిం మైనారిటీస్ మెజారిటీగా ఉండే ప్రాంతాలలో లాటరీవేసే సిస్టంవల్ల అవి బి.సి.వార్డ్సు కావడంతో రిప్రజెంటేషన్ పోయింది. మిగతా చోట్ల ముస్లిం మైనారిటీస్ పోటీచేసి గెలిచే పరిస్థితి లేదు. మంత్రిగారిని కోరేదేమంటే, హైదరాబాదులో మిగతా చోట్ల ఎన్నికలు జరపబోతున్నారు. దయచేసి ముస్లిం మైనారిటీల రిప్రజెంటేషన్ దెబ్బతినకుండా ఉండే పద్ధతిలో ఏదయినా జనాభా పర్సంటేజ్ పెట్టమనండి. అందులో వాడే వార్డ్సు రిజర్వ్ చేయకుండా ఓపెన్ కాంపిటీషన్ పెట్టమనండి. అప్పుడు ఎవరయినా గెలవవచ్చు. అలాకాకుండా రిజర్వేషన్ పెట్టి పొలిటికల్ రిప్రజెంటేషన్ దెబ్బతీస్తే అదొక మచ్చగా వీరికి మిగులుతుంది. పోయినసారి చాలా జరిగింది. భవిష్యత్తులో అటువంటివి జరగకుండా చర్యలు తీసుకోవాలని తమద్వారా మంత్రిగారికి విన్నవిస్తున్నాను.

శ్రీ కె. సుబ్బరాజు:- ఈ బిల్లుకి సంబంధించినంతవరకు ప్రధానంగా హైదరాబాదు నగర పాలక సంస్థ, రాజమండ్రి అలాగే 14 మున్సిపాలిటీలకు సంబంధించి ఎన్నికలు జరిపే విషయంలో ఏ కారణం చేతనయినా ఈ స్పెషల్ ఆఫీసర్స్యొక్క పరిపాలన కొనసాగించాలనే ఉద్దేశ్యం ప్రధానంగా కనబడుతోంది. ఈ స్పెషల్ ఆఫీసర్స్ కాలపరిమితి పెంచే విషయంలో అనేక ప్రాంతాలలో ఈ కార్పొరేషనే కావచ్చు. మున్సిపాలిటీ కావచ్చు. స్పెషల్ ఆఫీసర్ దయా దాక్షిణ్యాలమీద ఎలెక్టెడ్ బాడీస్ ఆధారపడే విషయం ఉందని గౌరవ మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. ప్రజలచేత ఎన్నుకున్నవారికి అధికారాలు కుదింపబడి కమీషనర్కు అధికారాలు కట్టబెట్టడం ప్రజాస్వామ్య చర్య కాదు. అలాగే ఈ కార్పొరేషన్, మున్సిపాలిటీలకు

సంబంధించి ఒక ప్రధానమయిన విషయం చెప్పదలచాను. ఈ రోజు పారిశుధ్య పరిస్థితులు అనేక ప్రాంతాలలో క్షీణిస్తున్నాయి. ఇటీవల కాలంలో రాష్ట్రంలో వేలాదిమంది బదిలీ కార్మికులని సర్వీసులో కొనసాగించకుండా తీసుకున్న నిర్ణయం కారణంగా పారిశుధ్య పరిస్థితులు క్షీణించి ఈ రోజు అనేక ప్రాంతాలలో ఇబ్బందికరమయిన వాతావరణం నెలకొన్నది.

Sri T. Seetharam:- Madam, the Hon'ble Member should confine himself to the provisions of the Bill. What he says does not pertain to this Bill at all. The main objective is to extend the tenure of the Special Officer until he conduct of elections to the municipalities.

శ్రీ కె. సుబ్బరాజు:- కమీషనర్ యొక్క కాలపరిమితి కొనసాగుతున్న పరిస్థితి కాబట్టి అనేక ప్రాంతాలలో కమీషనర్స్ అనుసరిస్తున్న విధానాల గురించి ప్రశ్నించదలచాను. ఎలెక్టెడ్ బాడీస్‌కి ఉండే పవర్స్ హరింపవేసి కమీషనర్స్ పవర్ విపరీతమయిన పద్ధతిలో పెంచడం జరిగింది. వీలయినంత త్వరలో ఈ కార్పొరేషన్‌కి మున్సిపాలిటీస్‌కి ఎన్నికలు జరప డానికి చర్యలు తీసుకోవాలని మనవిచేస్తున్నాను.

శ్రీ టి. సీతారాం:- బాల్‌రెడ్డిగారు చెప్పడం జరిగింది. మున్సిపాలిటీస్‌ని గ్రేటర్ హైదరాబాదులో కలపడం మంచిపద్ధతి కాదని మూడు ముక్కలు చేయడం అని అన్నారు. ఇంతవరకు ప్రభుత్వపరంగా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను. అప్పుడున్న ముఖ్యమంత్రి దగ్గరకు అన్ని రాజకీయ పార్టీల నాయకులు వెళ్ళి అలా కలపకూడదనే అభిప్రాయాన్ని వ్యక్తపరిస్తే ఆ నిర్ణయాన్ని ఆనాడు తాత్కాలికంగా నిలిపివేయడం జరిగింది. ఈ విషయమ్మై ముఖ్యమంత్రి సమక్షంలో అఖిలపక్ష నాయకులతో సమావేశం ఏర్పాటుచేసి అందులో ఆమోదయోగ్యమయిన నిర్ణయం ఈ ప్రభుత్వం తీసుకోవడం జరుగుతుంది తప్ప ఇందులో ప్రజలకు వ్యతిరేకంగా వారి మనోభావాలకు వ్యతిరేకంగా నిర్ణయం తీసుకోవడం జరగదు. గఫూర్‌గారు మాట్లాడుతూ రాజకీయ ఉద్దేశ్యమని అన్నారు. అలాంటిది ఏమీ లేదు. మనకేమున్నా సంతోషించవలసింది ప్రజలు. ఈనాడు రాజకీయంగా దీనిని వెనకపెడుతున్నామని వారన్నారు. ఒకవేళ ప్రజలు వ్యతిరేకిస్తూ అది మాకు మైనస్ పాయింట్ కాదా? హైదరాబాదు మహానగరానికి స్పష్టమయిన రూపు రేఖలు దిద్దితే ఖచ్చితంగా అభివృద్ధి సాధ్యపడుతుంది. కేవలం కమీషనర్స్ పరిపాలిస్తే స్పెషల్ ఆఫీసర్స్ దృష్టిలో అభివృద్ధి అవుతుందనే కాన్సెప్ట్‌తో ఈ ప్రభుత్వంలో ఖచ్చితంగా ఎలక్షన్స్ జరిపించి పాలకవర్గాల ద్వారా ప్రజలు ఇచ్చిన అధికారంద్వారా అభివృద్ధి సాధ్యమవుతుందని వారు చెప్పినట్లు మేము అనుకోవడం లేదు. అధికారాల గురించి గౌరవసభ్యులు సుబ్బరాజుగారు చెప్పారు. 1987లో మున్సిపాలిటీ పాలకవర్గాలకు అధికారాలు ఇచ్చింది ఆనాటి తెలుగుదేశం పార్టీ ప్రభుత్వమే అని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. కారణాలు ఏమయినా 1994లో ఆనాటి ప్రభుత్వ అధికారంలో దీనిని ఉపసంహరించిందని తమద్వారా

మనవిచేస్తున్నాను. ఈనాడు చంద్రబాబునాయిడుగారి ప్రభుత్వంలో వారికి అధికారాలు ఇవ్వడం జరిగింది. ఈ రోజు మున్సిపాలిటీస్ అస్థిపంజరంలో ఉండాలని వాటికి అస్థిత్వం లేకుండా ఉండాలని, పాలకవర్గానికి ప్రజలు ఇచ్చిన అధికారాలను ఈనాడు ధారాదత్తం చేసుకోవాలని ఈ ప్రభుత్వం అనుకోవడం లేదు. ముఖ్యంగా ఈ ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో ఈనాడు భారతదేశం బలంగా ఉంటుంది. దానిని విశ్వసించి ఈ ప్రభుత్వం పూర్తిగా దానికి బద్ధకంకణమయి ఉంది. వారికి విధులతోబాటు నిధులు సమకూర్చే ప్రయత్నం అన్వేషిస్తుందని మనవిచేస్తున్నాను. ఎన్నికలు నిర్వహించడం 6 నెలల్లో కాదు కాబట్టి పొడిగించడం తప్ప అంతకన్నా వేరే దురుద్దేశం లేదు.

6.50 సా. మేడమ్, స్పీకర్ సార్, ఇది కేవలం ఎన్నికలు జరిపించడానికి 6 నెలల వ్యవధి పొడిగించడానికే కాబట్టి, గౌరవసభ్యులందరూ ఈ బిల్లును ఆమోదించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎం.ఎ. గఫూర్:– ముస్లిం మైనార్టీ గురించి...

శ్రీ టి. సీతారాం:– తప్పనిసరిగా పరిశీలన చేస్తాం. సెన్సస్ ప్రకారం, పాప్యులేషన్ బట్టి ముస్లింలకు రిజర్వేషన్ కల్పించి, ఎన్నికలు జరిపించడం జరుగుతుందని మీద్వారా మనవిచేస్తున్నాను.

శ్రీ కె. సుబ్బరాజు:– గౌరవ మంత్రివర్యులు అధికారాల గురించి చెప్పుకొన్నారు. మున్సిపాల్టీల ఛైర్మన్‌లకు సంబంధించి అధికారాలన్నీ ఇటీవల నూతన ప్రభుత్వం ప్రకటించింది. చాల సంతోషం...

శ్రీ టి. సీతారాం:– దాని గురించి కూడ వేరే బిల్లు ఉంది. అది అజెండాలో ఉంది. అప్పుడు చర్చించండి.

శ్రీ కె. సుబ్బరాజు:– సంతోషం అధ్యక్షా, నేను ప్రస్తావించబోయేది ఏమిటంటే, రాష్ట్రంలోని అయిదు కార్పొరేషన్ల మేయర్లకు కనీస అధికారాలు కూడ లేవు. దానిని గురించి కూడ మంత్రివర్యులు చెప్పాలి.

శ్రీ పి. నాగేశ్వరరావు:– మంత్రిగారూ, వెస్ట్‌బెంగాల్ యాక్ట్‌ను స్టడీ చేయండి.

శ్రీ పి. పురుషోత్తమరావు:– ఎన్నికలు జరిపించడానికి గాను గడువు పెంచడం కోసమే ఈ బిల్లు అని గౌరవ మంత్రివర్యులు చెప్పారు. అయితే తొందరలోనే ఎన్నికలు జరిపించడానికి ప్రయత్నించండి. ఇకపోతే, గతంలో వార్డు ఎన్నికలప్పుడు మనకు అనుభవం ఉంది. రిజర్వు చేయబడిన ఆయా వార్డుల్లో సంబంధిత క్యాస్ట్ అభ్యర్థి లేకపోతే, ఎక్కడో బయటి నుండి పట్టుకొని వచ్చి నామినేషన్ వేయించిన సంఘటనలు చూశాం. కాబట్టి ఆ అనుభవాన్ని ఉపయోగంలోకి తీసుకొని జాగ్రత్త పడవలసిందిగా గౌరవ మంత్రివర్యులకు సూచిస్తున్నాను.

శ్రీ టి. సీతారాం:- గౌరవసభ్యులు పురుషోత్తమరావుగారు చెప్పినట్లు లోకల్ క్యాండిడేట్ దొరకపోతే, బయటివారు వచ్చి నామినేషన్ వేస్తున్నప్పుడు, లోకల్‌బాడీ ఎలక్షన్స్ కాబట్టి, స్థానిక ప్రజలు, ప్రజాప్రతినిధులు వెంటనే దానికి సంబంధించిన అధికారులకు తెలియపరచవలసిన అవసరం ఉంది. కార్పొరేషన్స్ మేయర్స్ గురించి చెప్పారు. దానికి సంబంధించి ఈ చట్టంలో వారికి ప్రత్యేకమైన అధికారాలను దాఖలుపరుస్తూ ఉన్న సంఘటనలు లేవు. వారు కూడ ప్రభుత్వానికి ప్రతిపాదనలు ఇవ్వడం జరిగింది. దాని గురించి ముఖ్యమంత్రిగారితో చర్చించడం జరిగింది. దానిని వర్క్అవుట్ చేస్తున్నాం. బెంగాల్ యాక్ట్ స్టడీ చేయమని నాగేశ్వరరావుగారు చెప్పారు. That Act is entirely different. కాబట్టి, అది కూడ పరిశీలన చేస్తామని తమరిద్వారా గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను.

Chair-person:- Now, the question is:

"That the Andhra Pradesh Municipal Laws (Third Amendment) Bill, 1995 be taken into consideration."

(Pause)

The motion was adopted and the Bill was considered.

**CLAUSES 2 to 4**

Chair-person:- There are no amendments to Clauses 2 to 4. Now, the question is:

"That Clause 2 to 4 do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clauses 2 to 4 were added to the Bill.

**NEW CLAUSE 5**

Sri T. Seetharam:- Madam, I beg to move:

| | |
|---|---|
| "5 Repeal of Ordinance 13 of 1995. | "That after clause 4 add the following Clause. 'The Andhra Pradesh Municipal Laws (Third Amendment) Ordinance, 1995 is hereby repealed." |

Chair-person:- Motion moved. The question is:

| | |
|---|---|
| "5 Repeal of Ordinance 13 of 1995. | "That after clause 4 add the following Clause. 'The Andhra Pradesh Municipal Laws (Third Amendment) Ordinance, 1995 is hereby repealed'." |

(Pause)

The motion was adopted and the amendment was carried.

Chair-person:- The question is:

"That New Clause 5 do stand part of the Bill."

(Pause)

The motion was adopted and New Clause 5 was added to to the Bill.

CLAUSE - 1

Sri T. Seetharam:- Madam, I beg to move:

"That for sub-clause (2) of Clause 1 substitute the following:

'(2) It shall be deemed to have come into force with effect from the 27th September, 1995!."

Chair-person:- Motion moved. The question is:

"That for sub-clause(2) of Clause 1 substitute the following '(2) It shall be deemed to have come into force with effect from the 27th September, 1995."

(Pause)

The motion was adopted and the amendment was carried.

Chair-person:- The question is:

"That clause 1 as amended do stand part the Bill."

(Pause)

The motion was adopted and Clause 1 as amended was added to the Bill.

ENANCTING FORMULA AND LONG TITLE:

Chair-person:- There are no amendments to Enacting Formula and Long Title. The question is:

"That Enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Enacting Formula and Long Title were added to the Bill.

Sri T. Seetharam:- Madam, I beg to move:

"That the Andhra Pradesh Municipal Laws (Third Amendment) Bill, 1995 be passed."

Chair-person:- Motion moved. The question is:

"That the Andhra Pradesh Municipal Laws (Third Amendment) Bill, 1995 be passed."

(Pause)

The motion was adopted and the Bill was passed.

(3) 1995, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వరంగ సంస్థల (యాజమాన్య పునర్నియామకము) బిల్లు:

(4) 1995, ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సొసైటీల (యాజమాన్య పునర్నియామకము)బిల్లు:

Sri T. Devender Goud (Deputising the Chief Minister):- Madam, I beg to move:

"That the Andhra Pradesh Public Sector Undertakings (Reconstitution of Management) Bill, 1995 be taken into consideration."

"That the Andhra Pradesh Public Societies (Reconstitution of Management) Bill, 1995 be taken into consideration."

Chair-person:- Motion moved. Discussion.

శ్రీ వంకా సత్యనారాయణ:- బిల్లుల యొక్క ఆబ్జెక్ట్స్ చెప్పమనండి.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:- మేడమ్ స్పీకర్, మీద్వారా గౌరవసభ్యులకు తెలియచేసేదేమిటంటే, పబ్లిక్ సెక్టార్ అండర్‌టేకింగ్స్‌లో క్రొత్తగా నాన్-అఫీషియల్ మెంబర్స్‌ని నియమించడానికిగాను ఈ బిల్లులు తీసుకొని రావడం జరిగింది.

ప్రభుత్వ బిల్లులు: (3) 1995, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వరంగ సంస్థల (యాజమాన్య పునర్నియామకము) బిల్లు: (4) 1995, ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సొసైటీల(యాజమాన్య పునర్నియామకము) బిల్లు:

శ్రీ. ఎం. ఆంజనేయులు:- అధ్యక్షా, ఇది చాల సింపుల్ బిల్లుగా కనపడుతున్నది కాని చాల డేంజరస్ ట్రెండ్‌ను కొనసాగిస్తున్నట్లుగా కనపడుతున్నది. సరే, వారు దీనిని ఏమి చేసుకొంటారో వారి విజ్ఞతకే వదిలిపెడుతున్నాం కాని, యాజమాన్యంలో క్రొత్తగా అనధికారులను నియమిస్తూ ఈ బిల్లు తెచ్చారు. సరే, ఇంతకు ముందు ఎన్.టి.రామరావుగారు ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఇప్పుడు ప్రభుత్వం మారింది. అయితే పాలసీలు ఏవీ మారలేదని నేను అనుకొంటున్నాను. సరే కొంతమంది రిజైన్ చేశారు. కొంతమంది చేయలేదు... కాని ఇప్పుడు మీరు అవలంభిస్తున్న ధోరణి మాత్రం బాగోలేదు. ఈ పద్ధతి ప్రారంభించడం కాంగ్రెస్ పార్టీ. పార్టీ కార్యకర్తలకు రీహాబిలిటేషన్ క్రింద పబ్లిక్ సెక్టార్ అండర్‌టేకింగ్సులో అవకాశం కల్పించడం గత 20, 25 సంవత్సరాల క్రిందట నుండి ప్రారంభమైంది. గతంలో ఈ విధంగా చేయడానికి రూలింగ్ పార్టీవారు ఎంబరాస్‌గా ఫీల్ అయ్యేవారు. ఇప్పటికే పబ్లిక్ సెక్టార్ అండర్‌టేకింగ్స్ చాల ఇబ్బందుల్లో నష్టాల్లో ఉన్నాయి. వాటి నిర్వహణలో మార్పులు తీసుకొని రావాలి గాని, ప్రొఫెషనల్ అండ్ స్పెషలైజేషన్ లేనివారిని తీసుకొని వచ్చి, పబ్లిక్ సెక్టార్స్‌లో రాజకీయ కార్యకర్తను తీసుకొని రావడం వల్ల అవి మరింత నష్టాలపాలయ్యే అవసరం అవుతుందో, అక్కడ వాటన్నింటిని వదిలిపెడుతున్నాం. అసెంబ్లీలోనూ, బయట చెప్పుకొంటున్నారు "మా పార్టీ కార్యకర్తలకు, సీనియర్ కార్యకర్తలకు పదవులు కల్పించాలి. అటువంటి నియామకాల్లో కార్యకర్తల్ని గుర్తుపెట్టుకొంటాం" అని రూలింగ్ పార్టీ వాళ్లు చెప్పుకొంటున్నారు. ఈ ధోరణి మాత్రం చాల ప్రమాదకరం. పార్టీ వ్యవహారంగా కాకుండా, ప్రొఫెషనల్‌గా, స్పెషలైజేషన్‌గా ఉండాలి కనీసం. ఇప్పటికే నష్టాల్లో ఉన్న పబ్లిక్ సెక్టార్ అండర్‌టేకింగ్స్‌ను సమర్థవంతంగా నిర్వహించాలంటే అటువంటి ప్రొఫెషనల్స్ కావాలి. సరే దానికొరకు సుబ్రహ్మణ్యం కమిటీ వేశారు. ఆ రిపోర్టును ఇంకా పరిశీలన చేయవలసి ఉంది. ఛైర్మన్లను మార్చితే, పబ్లిక్ సెక్టార్స్ బాగు పడతాయని, అది చేస్తే సరిపోతుందని మాత్రం అనుకొంటే ప్రమాదం. కాంగ్రెస్ పార్టీ అటువంటి చెడు పనులు చేయబట్టే అక్కడ నుండి ఇక్కడకు వచ్చారు. మీరు కూడ దానిని కొనసాగిస్తే, మీరు కూడ ఇబ్బందులు పడవలసి వస్తుంది. పార్టీవారిని నియామకం చేసుకొన్నా, సీనియర్, జూనియర్ కార్యకర్తలని కాకుండా, కనీసం ఆ సంస్థను అర్థం చేసుకొని, ప్రొఫెషనల్‌గా ఆలోచించగల వారిని నియమిస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను. మీ ఇష్టం వచ్చినట్లు చేసుకోండి. కాని చేసేటప్పుడు, పొలిటికల్ డెసిషన్‌తో కాకుండా, ప్రొఫెషనల్ అండ్ స్పెషలైజేషన్ ఉన్నవారిని తీసుకొంటే మంచిదని మనవిచేస్తే ముగిస్తున్నాను.

7.00 రా.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- అధ్యక్షా, ఇప్పుడు ప్రభుత్వం కార్పొరేషను అధ్యక్షులను తీసి కొత్తవాళ్లను తీసుకోడానికి యిది తీసుకుంది. నాకేమనిపిస్తోందంటే, పూర్వం రాజుల కాలంలో వాళ్లకిష్టమైన సన్నిహితులకు జాగీర్లు, మక్తాలు యిచ్చి సత్కరించేవారు. కాని ప్రజాస్వామ్య కాలంలోని వాటిస్థానే కార్పొరేషన్లు వచ్చాయి. వీరికి

సన్నిహితులు, హితులు అయిన వారికి కార్పొరేషన్లు యిచ్చే కార్యక్రమం ప్రారంభమైంది. తేడా ఏమిటంటే, రాజుల కాలంలో స్వతంత్రంగా హెరిడిటరీగా వుండేది. ఇప్పుడైతే తొందరగా పనిచూసుకుపోతే బాగుంటుందనే తీరు వచ్చింది. అందుకే అవి లోపలకు పోతున్నాయి. కాబట్టి దానిమీద ఆలోచించి బాగు చేయడానికి చూడండి. ఏడాది వుంటామో, ఎన్నాళ్ళు వుంటామో అనుకుంటూ, బాగుచేసే సంగతి ఏమో కాని వాళ్ళకు తినడానికి మాత్రం అవకాశం కోసం చూస్తున్నారు. ఓడిపోయిన వాళ్ళను యిందులో పెడితే, అందులో నష్టపోయినదానిని యిందులో పూడ్చుకోడానికి చూస్తున్నారు. నష్టపరచడమే గాని లాభం చేయడం లేదు. పబ్లిక్ సెక్టార్ నష్టపోతోంది. చివరకు దానిని ప్రైవేటువాళ్ళకు అమ్ముతున్నారు. ఆల్విన్, సరిసిల్క్, రిపబ్లిక్‌ఫోర్జ వంటివి నష్టాల్లో నడుస్తున్నాయని అమ్మివేసే స్థితికి వచ్చాము. అమ్ముకోడానికి మనందరమూ ఎందుకు? వాటిని బాగు చేయడానికి మనం కావాలి గానీ, ఏ రకంగా పెడితే బాగుంటుందో చూడాలి. మంచి దోవలో పెట్టండి. (కాంగ్రెస్ పక్షంవైపు చూపిస్తూ) వారిలాగా నడవకండి. వచ్చినప్పటి నుంచి వాళ్ళు దాని బాగోగులు చూసేవాళ్ళుగా వుండాలి. కాని రాజులు యిచ్చిన జాగీరుల్లా అయితే మంత్రిపదవి రాగానే మనవాడు మనకొక కార్పొరేషను పదవి యిస్తాడు. తిని మొత్తం లోపలకు పంపుదాం అనుకునే కార్యక్రమాలకు అవకాశం యివ్వకుండా చూడాలి. అర్హులైనవాళ్ళను, అంతో యింతో తెలిసిన వాళ్ళను పెడితే ఉపయోగకరంగా వుంటుంది తప్ప పొలిటికల్ పెడితే ఈ కార్పొరేషన్లు అతి త్వరలోనే అమ్ముకునే పరిస్థితి వస్తుందని చెబుతూ, ఈ బిల్లు ఎట్లాగు పెడతారు కాబట్టి, మంచివాళ్ళను పెట్టాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- అధ్యక్షా, కార్పొరేషన్లు డెవలప్ కావాలనే ఉద్దేశంతో 'డెవలప్‌మెంట్ కార్పొరేషన్లు' అని ప్రభుత్వం ఒక మంచి ఉద్దేశంతో కొనసాగిస్తున్నది. ఈ కార్పొరేషన్లకు చంద్రబాబునాయుడుగారి ప్రభుత్వం వచ్చేక డబ్బు యిస్తోందా? వారికి చాలాచోట్ల జీతభత్యాలు లేవు. లేనప్పుడు కార్పొరేషన్లు మూతపడే ప్రమాదం ఉంది. 3-4 నెలలు కూడా జీతాలందకపోతే కార్పొరేషన్లు మూతపడే ప్రమాదం ఉంది. 3-4 నెలలు కూడా జీతాలందకపోతే కార్పొరేషన్లు దివాళా తీసే స్థితికి చేరుకుంటాయి. ఆ పరిస్థితి వున్నప్పటికీ ఛైయిర్‌మెన్లను ఎందుకు నామినేట్ చేస్తున్నారు? మంచి ఉద్దేశంతో అప్పట్లో చిత్తశుద్ధి ఉన్న వ్యక్తులను పెట్టారు. ఈవేళ రాజకీయం చేస్తున్నారు. ఎన్.టి.ఆర్. గవర్నమెంటులో వేసిన వారిని చంద్రబాబునాయుడుగారు రాగానే హెచ్చరిక చేశారు. వారు స్వచ్ఛందంగా దిగి పోవాలని, లేకపోతే ఆర్డినెన్సు ద్వారానైనా వారిని తొలగిస్తామని అన్నారు. చివరకు ఈ బిల్లు తెచ్చి తొలగించబోతున్నారు. ఇది ఎంతవరకూ సమంజసం? పదవుల విషయంలో ఎవరూ న్యాయస్థానాలకు పోకుండా చేయడం ఎంతవరకూ సమంజసం? ప్రజాస్వామ్యంలో అన్యాయం జరిగితే న్యాయస్థానాలకు న్యాయంకోసం పోతాము. ఆ విధంగా రాజ్యాంగంలో అంబేద్కర్ మనకు హక్కు కలిగించాడు. ఆ హక్కులను కాదంటే దీనిని ఎంతవరకూ

సమర్థించాలి? ఈ రోజు అధికారంలోకి వచ్చిన పార్టీ తాలూకు ఓడిపోయిన నాయకులు కారు, ఆ కారుకు జండా, ల్యాంపు పెట్టుకొని తిరుగుతున్నారు. కారు లేకపోతే జీవితం గడవదా? జెండా, ల్యాంపు వుంటే గాని గడవదా? చంద్రబాబుగారు చెబుతున్నారు, శ్రమ దానం అని, ఎమ్మెల్యేలందరూ ప్రజలవద్దకు పాలనకు పోవాలని, ఈ ప్రజలవద్దకు పాలన పార్లమెంటు ఎన్నికలవరకే అనుకుంటాను. తర్వాత ప్రజలే పాలకుల ముందుకు వచ్చి చెప్పులరిగేలా తిరిగినా కూడా పని జరగదు.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:– ఈ బిల్లులో సబ్జెక్టుకు వారు చెప్పేదానికి సంబంధం వుందా అధ్యక్షా?

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– ఏది ఏమయినా ఛెయిర్‌మెన్‌ని తొలగించరాదని మనవి చేస్తున్నాను. మా పార్టీ కులవృత్తుల్ని ప్రోత్సహించడం లేదు గానీ, వాళ్ళకున్న కుటీర పరిశ్రమలను మాత్రం ప్రోత్సహిస్తున్నాం. చేతివృత్తుల వారు వారి వృత్తుల్ని డెవలప్ చేసుకోవాలి. ఉదాహరణకు లిడ్‌క్యాప్ వుంది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– లిడ్‌క్యాప్ ఉందంటారేమిటి? లిడ్‌క్యాప్ లేదు, ఒక్క బోర్డు మాత్రమే అక్కడ మిగిలింది.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– డబ్బులు లేనిదే ఛెయిర్‌మెన్‌లు ఎందుకని అడుగుతున్నాను. రెవిన్యూ మినిస్టరుగారు జవాబు చెప్పాలి. ఇలాంటి కార్పొరేషన్లకు డబ్బులు లేని స్థితిలో ఛెయిర్‌మెన్ల అవసరం లేదు. కక్ష సాధింపులు వద్దు. మంచిగా పనిచేసేవారు కావాలి. ఛెయిర్‌మెన్లు వాళ్ళంతట వారే స్వచ్ఛందంగా విరమించుకుంటే మంచిది. ఆర్డినెన్సుల ద్వారా తొలగించడం మంచిది కాదు. అలా తొలగించడం గొడ్డలిపెట్టు వంటిదని, దానిని ఖండిస్తూ విరమిస్తున్నాను.

శ్రీ వంకా సత్యనారాయణ:– అధ్యక్షా, సుబ్రహ్మణ్యం కమిటీని ఒకదానిని వేశారు. కార్పొరేషన్సును ప్రైవేటుపరం చేయడం గురించే దాని డైరెక్షను ఉంది. వాస్తవంగా కార్పొరేషన్లు దివాళా తీయడానికి, నష్టాలు రావడానికి కారణం వాటిల్లో ఎటువంటి నిపుణుల్ని పెట్టకుండా రాజకీయనాయకుల్ని పెట్టడం జరుగుతోంది. అందువల్లనే ఈ దశ ఏర్పడు తోంది. ఈ అనుభవాలతో కమిటీలను రద్దు చేస్తున్నారు. మళ్ళీ నామినేట్ చేస్తున్నారు. ఇవి బాగుచేయాలనుకుంటే, లాభాలు సంపాదించాలనుకుంటే వాటికి తగిన వ్యక్తుల్ని నామినేట్ చేయాలి. టెక్నోక్రాట్స్ వున్నారు. వారికి బదులుగా బ్యూరోక్రాట్స్ వస్తున్నారు. వారికి

7.10 రా.

ఏమీలేదు. వారి బుర్రకు ఏమి తోస్తే అదే చేస్తారు. అదేరకంగా ఇందులోకి వారికిష్టమైన పొలిటీషియన్సుని తెస్తున్నారు. అది కేవలం డి.ఎ.కోసము, టి.ఎ. కోసము తప్ప మరొకటి కాదు. సైంటిస్ట్సుని వేయడం లేదు. అలాగే సైంటిఫిక్

యాస్పెక్ట్‌లో చూచినట్లయితే – ఒక పరిశ్రమ డెవలప్ కావాలంటే అందులోకి వర్కర్స్ పార్టిసిపేషన్ వుండాలి. టెక్నోక్రాట్స్ ఉండాలి: ఇవన్నీ వున్నప్పుడు మాత్రమే పరిశ్రమ డెవలప అవటానికి స్కోపు వుంటుంది. ఇటువంటి ఎప్రోచ్ లేకుండా, మీకు కావలసిన వారిని వేసుకొన్నట్లయితే ఆ పరిశ్రమ బాగుపడదు. సుబ్రహ్మణ్యం కమిటీ రికమండేషన్స్‌ని స్టే చేశారు. ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికంగా డెవలప్ కావాలంటే ఫిలాసఫీ మారాలి. అది మారాలంటే వారు రేపు వేసే కమిటీలలో ఇట్లాంటి వర్కర్స్‌ని వేయడంవల్ల పరిశ్రమలను బాగుచేయగలుగుతాము. వర్కర్స్‌ని వేయడంవల్ల వారి మంచి ఎక్స్‌పీరియన్స్‌ని తీసుకొని పరిశ్రమను డెవలప్ చేయవచ్చు. ఈ ఫిలాసఫీని ఆమోదించాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ పి. పురుషోత్తమరావు:– అధ్యక్షా, సుబ్రహ్మణ్యం కమిటీని రద్దు చేయాలి. లాసెస్ వున్నాయి. మూసివేయాలని అన్నారు. ఏవిధంగానైనా రాజకీయం చేయకుండా, నష్టపోయిన దాన్ని వీడిచిపెట్టకుండా, వున్నటువంటివ కొద్దిపాటి లాభాలతో ప్రస్తుతానికి రన్ అవడానికి పాలకవర్గాన్ని వేసుకోండి. రాష్ట్రప్రభుత్వ ఆర్థిక పరిస్థితి గుదిబండగా తయారవుతున్నది. దానిని గమనించి కార్పొరేషన్స్‌ని ప్రయివేటుపరం చేయాలని అంటున్నాను. దీన్ని ప్రభుత్వము గుర్తించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:– అధ్యక్షా, గౌరవసభ్యులు సలహాలిచ్చారు. దాన్ని దృష్టిలో పెట్టుకొని తప్పనిసరిగా రేపు బోర్డు చేసేటప్పుడు గౌరవసభ్యుల అభిప్రాయాలను దృష్టిలో పెట్టుకొని, ఆ విధంగా చేస్తామని మనవిచేస్తున్నాను.

**Chair-person:- The question is:**

**"That the Andhra Pradesh Public Sector Undertakings (Reconstitution of Management) Bill, 1995 be taken into consideration."**

**(Pause)**

**The motion was adopted and the Bill was considered.**

**<u>Clauses 2 and 3</u>**

**Chair-person:- There are no amendments to clauses 2 and 3. The question is:**

**"That clauses 2 and 3 do stand prt of the Bill."**

**(Pause)**

**The motion was adopted and clauses 2 and 3 were added to the Bill.**

## Clause - 4

## Non-official amendment

Sri Vanka Satyanarayana:- Madam, I beg to move:

"That add the following at the end of Clause 4:

'Of whom atleast 1/3rd shall be from members belonging to political parties other than the ruling party.'

Chair-person:- Motion moved. The question is:

"That add the following at the end of Clause 4:

'of whom atleast 1/3rd shall be from members belonging to political parties other than the ruling party."

(Pause)

The motion was negatived and the amendment was lost.

Chair-person:- The question is:

"That clause 4 do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clause 4 was added to the Bill.

## Clauses 5 to 8 and Schedule

Chair-person:- There are no amendments to Clauses 5 to 8 and Schedule. The question is:

"That Clauses 5 to 8 and Schedule do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clauses 5 to 8 and Schedule were added to the Bill.

## Clause - 1

## Official Amendment

Sri T. Devender Goud:- Madam, on behalf of Hon'ble Chief Minister, I beg to move:

"That for sub-clause(2) of Clause 1 substitute the following:

"(2) Items 18 and 19 of the Schedule appended to the Act shall be deemed to have come into force on the 25th November 1995 and the remaining provisions shall be deemed to have come into force on the 13th November, 1995."

Chair-person:- Motion moved. The question is:

"That for sub-clause(2) of Clause 1 substitute the following:

"(2) Items 18 and 19 of the Schedule appended to the Act shall be deemed to have come into force on the 25th November, 1995 and the remaining provisions shall be deemed to have come into force on the 13th November, 1995."

(Pause)

The motion was adopted and amendment was carried.

Chair-person:- The question is:
"That Clause 1, as amended, do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clause 1 as amended was added to the Bill.

**Enacting Formula and Long Title**

Chair-person:- There are no amendments to Enacting Formula and Long Title. The question is:

"That Enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Enacting Formula and Long Title were added to the Bill.

Sri T. Devender Goud:- Madam on behalf of Chief Minister, I beg to move:

"That the Andhra Pradsh Public Sector Undertakings (Re-constitution of Management) Bill, 1995 be passed."

Chair-person:- Motion moved. The question is:

"That the Andhra Pradesh Public Sector Undertakings (Re-constitution of Management) Bill, 1995 be passed."

(Pause)

The motion was adopted and the Bill was passed.

Chair-person:- The question is:

"That the Andhra Pradesh Public Societies (Reconstitution of Management) Bill, 1995 be taken into consideration."

(Pause)

The motion was adopted and the Bill was considered.

**Clause 2 to 8**

Chair-person:- There are no amendments to Clauses 2 to 8 which are before the House. The question is:

"That Clauses 2 to 8 do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clauses 2 to 8 were added to the Bill.

**Schedule**

Chair-person:- There is one official amendment given notice by the Hon'ble Chief Minister which is before the House.

Sri T. Devender Goud:- Madam on behalf of the Hon'ble Chief Minister, I beg to move:

"That for item 13 in the Schedule(1), substitute the following:

"13. Andhra Pradesh Geetha Parishramikula Sahakara Arthika Samkshema Samstha."

(2) Omit items 14 and 15;

(3) Re-number items 16, 17 and 18 as items 14, 15 and 16.

(4) Omit items 19 and 20;

(5) Re-number item 21 as item 17;

(6) Omit item 22; and

(7) Re-number item 23 as item 18."

Chair-person:- Motion moved. The question is:

"For item 13 in the Schedule, (1) substitute the following:

"13. Andhra Pradesh Geetha Parishramukula Sahakara Arthika Samkshema Samstha."

(2) Omit items 14 and 15;

(3) Re-number items 16, 17 and 18 as items 14, 15 and 16;

(4) Omit items 19 and 20;

(5) Re-number item 21 as item 17;

(6) Omit item 22; and

(7) Re-number item 23 as item 18."

(Pause)

The motion was adopted and the amendment was carried.

Chair-person:- The question is:

"That schedule, as amended, do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Schedule, as amended, was added to the Bill.

Clause - 1

Clause - 1

Sri T. Devender Goud:- Madam, on behalf of the Hon'ble Chief Minister, I beg to move:

"That for sub-clause(2) of Clause 1 substitute the following:-

"(2) Item 18 of the Schedule appended to the Act shall be deemed to have come into force of the 25th November, 1995 and the remaining provisions shall be deemed to have come into force on the 13th November, 1995."

Chair-person:- Motion moved. The question is:

"For sub-clause (2) of Clause 1 substitute the following:-

"(2) Item 18 of the Schedule appended to the Act shall be deemed to have come into force on the 25th November, 1995 and the remaining provisions shall be deemed to have come into force on the 13th November, 1995."

(Pause)

The motion was adopted and the amendment was carried.

Chair-person:- The question is:

"That clause 1, as amended, do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clause 1, as amended, was added to the Bill.

Enacting Formula and Long Title

Chair-person:- There are no amendments to Enacting Formula and Long Title. The question is:

"That Enacting Formula and Long Title do stand part of the Bill."



(Pause)

Sri T. Devender Goud(Revenue Minister):- Madam, on behalf of the Hon'ble Chief Minister, I beg to move:

"That the Andhra Pradesh Public Societies (Reconstitution of Management) Bill, 1995 be passed."

Chair-person:- Motion moved. The question is:

"That the Andhra Pradesh Public Societies (Reconstitution of Management) Bill, 1995 be passed."

(Pause)

The motion was adopted and the Bill was passed.

## ముఖ్యమంత్రిగారి ప్రకటన: ఢిల్లీ పర్యటన విషయాల గురించి.

Chair-person: The Hon'ble Chief Minister will make a statement now.

శ్రీ వంకా సత్యనారాయణ:- ముఖ్యమంత్రిగారు ఇప్పుడే వచ్చారు. ఏమైనా మంచి వార్తలు తెలియజేస్తారని...

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, నేను ఉదయమే ఢిల్లీ నుండి వచ్చాను. బయట చాలామంది నన్ను కలిశారు.

మేడర్ ఛెయిర్ పర్సన్ అందరికీ స్టేట్‌మెంట్ ఇవ్వడం జరిగింది. దీనిలో చాలా డిటెయిల్స్ – ఢిల్లీలో నిన్న ప్రధానమంత్రి మొదలుకొని, చాలామంది మంత్రులను కలిశాను. రాష్ట్రానికి సంబంధించిన వివిధ సమస్యలపై వారందరికి వివరించడం జరిగింది. విజ్ఞాపన పత్రాలు కూడా ఇవ్వడం జరిగింది. వాటన్నింటిలో కొన్నింటిపై యాక్షన్ తీసుకొంటామని హామీ ఇచ్చారు. అవన్నీ సర్క్యులేట్ చేశాను. మీరు అందరూ చదువుకొంటారని ఆశిస్తున్నాను. నిన్న మీరు అందరూ ఈ హౌస్‌లో రైస్ మిల్లర్స్ స్ట్రయిక్ చేస్తున్నారు. దానిమీద ఒక తీర్మానము పాస్‌చేస్తూ, కేంద్రానికి యాక్షన్ తీసుకోవలసిందని విజ్ఞప్తి చేయడం జరిగింది. నేను కూడా ఢిల్లీలో ముఖ్యంగా ఈ పని, మిగిలిన పనులపై అక్కడకు వెళ్ళడం జరిగింది. అక్కడ అజిత్‌సింగ్ వారిని కలిసి వారితో మాట్లాడడం జరిగింది. ఈ రోజు అధికారులను అక్కడే పెట్టాను. మన రాష్ట్రమే కాకుండా, పంజాబు రాష్ట్రము కూడా ఇదేవిధంగా కొన్ని కన్సెషన్స్ కావాలని అడగడం జరిగింది. ఆ ముఖ్యమంత్రి గారిని కూడా నేను కలిసి, మధ్యాహ్నానికి మొత్తం మానిటర్‌చేసి ఇన్‌ఫర్మేషన్ తెప్పించుకొన్నాము. వారిచ్చిన కండిషన్స్ ఈ విధంగా వున్నాయని తెలియజేస్తున్నాను:-

డిహస్కింగ్ ....10 శాతం నుండి 13 శాతానికి పెంచడం జరిగింది. సన్ననూకలు 1 శాతం నుండి 2 శాతానికి పెంచడం జరిగింది. దెబ్బతిన్న ధాన్యము 2 శాతం నుండి 3 శాతంనకు పెంచడం జరిగింది. ఉప్పుడు బియ్యం విషయంలో డౌన్‌గ్రేడింగ్ చేయడం వుండదని హామీ ఇచ్చారు.

కస్టమ్స్ డ్రియ్యేజీ ఎలొవెన్స్ 1 శాతం నుండి 2 శాతానికి పెంచారని తెలియ జేస్తున్నాను. రైస్‌మిల్లర్స్ వారిని పిలిచి చర్చించాను. వారు కూడా విన్న తరువాత తప్పకుండా రేపటి నుండి స్ట్రయిక్ విరమించుకొంటున్నామని చెప్పారు. హామీ కూడా ఇచ్చారు. ఆ విధంగా రాష్ట్ర రైస్‌మిల్లర్స్ వారి స్ట్రయిక్ ఈ రోజుతో ఎండ్ అవుతున్నది. రేపటి నుండి మనకు కావలసిన పి.డి.ఎస్.కానీ రైతులు ఎవరయితే బాధపడుతున్నారో వారికి అనుకూలంగా వుండేవిధంగా ప్యాడీ ప్రొక్యూర్ చేస్తామని తెలియజేస్తున్నాను. మిగిలిన విషయాలపై నేను నోటు ఇచ్చాను. మీరు చూసుకొన్నారు. ఎక్కడికక్కడ మంత్రులతో సంప్రతింపులు పెట్టుకొని నెలకొకసారి వెళ్ళడం, పెండింగున్న మన వర్కుపై వివిధ డిపార్ట్‌మెంటల్ మినిస్ట్రితో సంప్రతింపులు పెట్టుకొని, ఫాలో చేయడం జరుగుతుంది. ఇంకా కొన్ని సమస్యలు వీలైనంత త్వరలో పరిష్కారమవుతాయని తెలియజేస్తున్నాను.

శ్రీ వంకా సత్యనారాయణ:- ఫ్లడ్ రిలీఫ్ ఎసిస్టెన్స్ గురించి అడుగుతున్నాను?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- సత్యనారాయణగారూ. ఫ్యాక్చువల్ పొజిషన్ పెట్టాను. చూచాను. ప్రధానమంత్రిగారితో నేను చెప్పడం జరిగింది. 585 కోట్లు అడిగితే ఇప్పటికి వచ్చిన విషయం చెప్పాను. సుమారు రు.21 కోట్లు ఈ సంవత్సరం సెంట్రల్ ఎసిస్టెన్స్ రు.23 కోట్లు వచ్చే సంవత్సరం నుండి వచ్చే నాచురల్ కెలామిటీస్ ఫండు నుండి దాన్ని ఎడ్వాన్స్‌గా ఇచ్చారు. ఇది కాకుండా యింకో రు.20 కోట్లు ఈ సంవత్సరం మనకు రావలసిన అంటే లాస్టు క్వార్టర్ కూడా రిలీజ్ చేశారని తెలియజేస్తున్నాను. అయితే మనం
7.20 అడిగింది రు. 585 కోట్లు. వారు రెండింటికి కలిపి నెక్స్టు ఇయర్ రు.47కోట్లు
రా. మరియు సెంట్రల్ ఎసిస్టెన్సుకుగాను రు.45 కోట్లు ఇచ్చారు. ఆ విషయం ప్రధానమంత్రికి చెప్పాను, ఆర్థిక పరిస్థితి కూడా చాలా గడ్డుగా వున్నది. మీరు తప్పకుండా లిబరల్‌గా హెల్పు చేయాలని చెప్పడం జరిగింది. తొందరలో మాట్లాడతాను అని హామీ ఇచ్చారు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- హర్యానా చిన్న రాష్ట్రానికి రు. 500 కోట్లు ఇచ్చారు; మనకు రు. 60 కోట్లు. యిది ఏమి సూత్రము? ఆ జనాభాకు యీ జనాభాకు ఎక్కడ పోలిక వున్నది?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ఆ ఫిగరు కరెక్టు కాదు. మొత్తం నేషనల్ కలామిటీ ఫండు రు.180-200 కోట్లు కంటే తక్కువే ఉంది. ప్రైంమినిష్టరుతో మాట్లాడి, సంప్రదించి వీలైనంతవరకు ఎక్కువ డబ్బులు తేవడానికి ప్రయత్నం చేస్తామని తెలియ

చేస్తున్నాను. మీరు అంతా సహకరించండి? ఇచ్చిన ఫిగర్స్ ఒకసారి చూడండి. మనకు రు.21.97 కోట్లు నాలుగవ ఇన్‌స్టాల్‌మెంటు కింద యీ సంవత్సరం రావలసిన డబ్బు వచ్చింది. నెక్స్ట్ ఇయర్ రావలసింది వచ్చింది. ఇంకా రు.21 కోట్లు సెంట్రల్ ఎసిస్టెన్సు వస్తుందని ఆశిస్తున్నాను. ఇన్‌ఫార్మల్‌గా ఇన్‌ఫర్‌మేషన్ తెలిసింది. యీ మూడు వచ్చాయి. అంటే రావలసింది రు.21. 97 పోతే సుమారు రు.44 కోట్లు మాత్రం సెంట్రల్ గవర్నమెంటు యిచ్చినట్లు అవుతుంది. నెక్స్ట్ ఇయర్ రు.23.28 కోట్ల రూపాయలు అడ్వాన్సు మాత్రం యిచ్చారని మీకు తెలియచేస్తున్నాను. యిది 69 లక్షల రూపాయలు ప్రైం మినిస్టరు రిలీఫ్ ఫండు నుంచి ఎక్స్‌గ్రేషియా కింద ఇవ్వడం జరిగింది. ఇది కాకుండా రెండున్నర కోట్ల రూపాయలు నేషనల్ హౌసెస్ రిపేర్‌కు ఇచ్చారు. అదేవిధంగా 40వేల ఇళ్లు ఫ్లడ్ డామేజ్ కింద ఇచ్చారు. ఆ విధంగా ప్రయత్నం చేస్తున్నాము. మీరు కూడా సూచనలు యిచ్చారు. మీరు కూడా సహకారం అందించి రాష్ట్రానికి ఎక్కువ నిధులు రావడానికి ప్రయత్నం చేయాలని మిమ్మల్ని కోరుతున్నాను. ఆ విధంగా నేను ప్రయత్నం చేస్తున్నానని హామీ ఇస్తున్నాను.

## ప్రభుత్వ బిల్లులు:

## (5) 1995, ఆంధ్రప్రదేశ్ గృహ నిర్మాణమండలి (సవరణ) బిల్లు:

## THE ANDHRA PRADESH HOUSING BOARD (AMENDMENT) BILL, 1995
## L.A. BILL No. 43 of 1995)

Sri K. Jayaram:- Chairperson, with your permission, I beg to move:

"That the Andhra Pradesh Housing Board (Amendment) Bill, 1995" be taken into consideration.

Chairperson:- Motion mvoed.

Sri K. Jayaram:- Chairperson, with your permission, I will now explain the salient features of the Bill.

శ్రీ కె. జయరాం:- అధ్యక్షా, సెక్షన్ 7, ఆంధ్రప్రదేశ హౌసింగు బోర్డు ఏక్టు 1956 ప్రకారం అధ్యక్షున్ని, సభ్యులను నియమించడం జరుగుతుంది. కొన్ని పరిస్థితులలో, వేరిప్లై వచ్చిన ఆరోపణలతో వారిని మార్చాలంటే కొన్ని ఇబ్బందులు వున్నాయి. అలాంటి పరిస్థితులలో ప్రభుత్వానికి హౌసింగుబోర్డు నిర్వహించవలసిన బాధ్యతను ప్రభుత్వం అప్పగించినపుడు సరిగా పని జరగకపోవచ్చు. అలాంటి ఇబ్బందులు ఎదురౌతున్నందువల్ల దీనిని మార్చాలనే ఉద్దేశ్యంతో యీ ఎమెండుమెంటు తేసుకురావడం జరిగింది. కొత్త ఎమెండుమెంటు ప్రకారం

"The Chairman and every Member of the Board, other than Ex-officio Members, shallhold office during the pleasure of the Government". ఈ కష్టాన్ని తొలగించడానికి ఎమెండుమెంటును ప్రపోజ్ చేయబడింది. దీనిని సభ్యులంతా ఆమోదింపవలసిందిగా కోరుచున్నాను.

శ్రీ ఎం.ఎ. గఫూర్:- హౌసింగు బోర్డుకు యాక్టివిటీస్ వున్నాయా? హౌసింగు కనస్ట్రక్షన్ పనులు హౌసింగు కార్పొరేషన్ వారు చేస్తున్నారు. యీ బోర్డుకు పెద్దగా ఏమి పనివున్నది? ఇది అంతా అనవసరం. గవర్నమెంటు ఎక్స్‌చెకర్‌కు ఎక్స్‌పెండిచరు బర్డెన్ అవుతుంది. ఒకసారి పునరాలోచించాలని కోరుచున్నాను.

శ్రీ కె. జయరాం:- హౌసింగు బోర్డులో ఎక్టివిటీస్ లేవు అనడం నిజం కాదు. దీనిద్వారా అనేక ఇళ్ళు కట్టిస్తున్నాము. హైదరాబాదులో, రాష్ట్రం మొత్తంమీద ఇళ్ళ నిర్మాణం జరుగుతున్నది. ఏక్టివిటీస్ జరుగుతున్నాయి. కాబట్టి యీ బిల్లును పాసు చేయవలసిందిగా కోరుచున్నాను.

Chairperson:- The question is:

"That the Andhra Pradesh Housing Board (Amendment) BIll, 1995 be taken into consideration".

(Pause)

The motion was adopted and the Bill was considered.

Clause - 2

Chairperson:- There are no amndments to Clause-2. The question is:

"That Clause-2 do stand part of the Bill".

(Pause)

The motion was adopted and Clause-2 was added to the Bill.

Clause - 3

Sri Vanka Satyanarayana:- Madam Chairperson, I beg to move:

After sub-clause(ii) of Clause-3, insert:-

"By appointing atleast 1/3rd thereof from among Members belonging to political parties other than the ruling party'.

Chairperson:- Motion moed. The question is:

After sub-clause(ii) of Clause-3 insert:-

"By appointing atleast 1/3rd thereof from among Members belonging to political parties other than the ruling party'.

(Pause)

The motion was negatived and the amendment was lost.

Chairperson:- The question is:

"That clause-3 do stand part of the Bill.

The motion was adopted and Clause-3 was added to the Bill.

Clause 4 to 6

Chairperson:- There are no amendments to Clauses 4 to 6, Clause-1 Enacting Formula and Long Title.

The question is:

"That Clauses 4 to 6. Clause-1, Enacting Formula and Long Title do stand part of the Bill".

(Pause)

The Motion was adopted and Clauses 4 to 6, Clause-1 Enacting Formula and Long Title were added to the Bill.

Sri K. Jayaram:- Madam Chairperson, I beg to move:

"That the Andhra Pradesh Housing Board (Amendment) Bill, 1995 be passed".

Chairperson:- Motion moved. The question is:

"That the Andhra Pradesh Housing Board (Amendment) Bill, 1995 passed".

(Pause)

The motion was adopted and the Bill was passed.

Chairperson:- The House is now adjourned to meet again at 9.30 a.m. tomorrow.

(The House then adjourned at 7.28 p.m. to meet again at 9.30 a.m. on Friday, the 22nd of December, 1995.)

పేజి నెం.

7. రూలు-304 క్రింద సభదృష్టికి తెచ్చిన విషయాలు:

1. అటవీశాఖ అధికార్లు శ్రీ జి. నారాయణరెడ్డి నివాసంపై దాడిచేసి కలపను స్వాధీనం చేసుకొనుట గూర్చి. 1029

2. కర్నూలు జిల్లా కొడుమూరు నియోజకవర్గం పైలకుర్తి గ్రామంలో లబ్దిదారులకు పట్టాలనిచ్చుటను గూర్చి. 1041

8. ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన అత్యవసర ప్రజా ప్రాముఖ్యముగల విషయములు:

1. గ్రూపు-IV -సి-సర్వీసులకు ఎంపిక చేయబడిన పన్నెండువేల మంది అభ్యర్థులను నియమించుటను గూర్చి. 1052

2. నల్గొండ జిల్లా, మునగాల గ్రామంలో ఇళ్ళుకూల్చి వేయుటను గూర్చి. 1073

9. సభా సమక్షములో ఉంచిన పత్రములు 1077

10. ప్రభుత్వ బిల్లులు:

1. 1995, ఆంధ్రప్రదేశ్ క్రీడాప్రాధికార సంస్థల (సవరణ) బిల్లు: (1995 సం.పు 40వ నెం. ఎల్.ఎ. బిల్లు) - (ఆమోదించబడినది). 1078

2. 1995, ఆంధ్రప్రదేశ్ పురపాలక శాసనాల (మూడవ సవరణ) బిల్లు: (1995 సం.పు 39వ నెం. ఎల్.ఎ. బిల్లు). - (ఆమోదించబడినది). 1080

3. 1995, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వరంగ సంస్థల (యాజమాన్య పునర్నియామకము) బిల్లు: 1995 సం.పు 45వ నెం. ఎల్.ఎ. బిల్లు) - (ఆమోదించబడినది). 1088

(తరువాయి 4వ కవరులో)

4. 1995, ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సొసైటీల 1088
(యాజమాన్య) పునర్నియామకము) బిల్లు
1995 సం.పు.46వ నెం. ఎల్.ఎ. బిల్లు).
— (ఆమోదించబడినది).

11. ముఖ్యమంత్రిగారి ప్రకటన: 1098

ఢిల్లీ పర్యటన విషయాల గురించి.

12. ప్రభుత్వ బిల్లులు:

5. 1995, ఆంధ్రప్రదేశ్ గృహ నిర్మాణమండలి 1100
(సవరణ) బిల్లు (1995 సం.పు
43వ నెం. ఎల్.ఎ. బిల్లు).
— (ఆమోదించబడినది).